ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 19, 2002

11శా. స. VII స. వాల్యూం -- IV నంబరు -- 2

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 28

## TUESDAY, THE 19th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- IV No. - 2**

28 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| | | |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము ః ఇరవయ్యవరోజు )**

**మంగళవారము, మార్చి 19, 2002**

**సభ ఉ. గం. 8. 30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

### విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. సభా కార్యక్రమము

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. వ్యవసాయశాఖా మంత్రి స్టేట్‌మెంట్

    15.3.02వ తేదీన కరీంనగర్ జిల్లాలో ప్రత్తిరైతుల ధర్నాగురించి

6. ప్రకటన

    సభాసమక్షంలో ఉంచిన పత్రముల గురించి

    1. లోక్‌సభలో ప్రవేశపెట్టిన 2000, రాజ్యాంగ రూపంలో (తొంభై ఒకటవ సవరణ) బిల్లు

    2. లోక్‌సభ చర్చలు

    3. రాజ్యసభ చర్చలు

    4. పార్లమెంటు ఆమోదించిన రూపంలో, 2001, రాజ్యాంగ (ఎనభై నాల్గవ సవరణ) బిల్లు

7. 2002–2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

    అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం

    అభ్యర్థన నెం . XLVIII (48) – చిన్నతరహా నీటిపారుదల

    అభ్యర్థన నెం . XLVI (46) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల వరద నియంత్రణ

    అభ్యర్థన నెం . XLIX (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఎన్.హెచ్. 7 పై ప్రమాదాల నివారణ

ప్రశ్న నెం.187(3873)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. ఎన్.హెచ్. 7పై వాహనాల ప్రమాదాల వలన చాలా మంది వ్యక్తులు మరణిస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ. అట్టి ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం ఏవేని ప్రత్యేక చర్యలు తీసుకుంటుందా? అయితే వాటి వివరాలు ఏమిటి?
ఇ. ప్రమాదాలకు గురైన వ్యక్తులకు చికిత్స చేయడానికి, ఎన్.హెచ్. 7 వెంబడి మొబైల్ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా ?

**హోం శాఖ మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్ )**

అ. అవునండి.
ఆ. అవునండి.
ఎన్.హెచ్.7 పైన తరచూ ప్రమాదాలకు గురిఅయ్యే ప్రాంతాలను గుర్తించడమయింది. రోడ్లపై ఉన్న లోపాలను సరిదిద్దడానికి తగు నివారణ చర్యలను తీసుకోవలసినదిగా హైదరాబాదులోని జాతీయ రహదార్ల చీఫ్ ఇంజనీరును కోరడమయింది. జిల్లాలో లభ్యంగా ఉన్న వాహనాలతో రోడ్లపైన హైవే పెట్రోలింగ్‌ను సమర్ధవంతముగా అమలు చేయమని సూచించడమయింది. నేషనల్ హై వే అథారిటి ఆఫ్ ఇండియా, ఎన్.హెచ్. 7 ను నాలుగు లేన్ల హైవేగా చేస్తునా, మొత్తం తరచూ ప్రమాదాలకు గురయ్యే పూర్తి స్ట్రెచెస్‌లను ప్రమదాలను తగ్గించడానికి వీలుగా ఆ రోడ్లను స్ట్రెట్‌గా మార్చడమవుతుంది.
ఇ. లేదండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఎన్.హెచ్.7 అత్యంత పొడవైన రహదారి. మన రాష్ట్రములో 733 కి.మీ ఉంది. హైదరాబాదు నుండి నాగపూరు, హైదరాబాద్ నుండి బెంగుళూరు వైపు ఉండి 8 జిల్లాలకు వెళుతుంది. తరచూ హైదరాబాదు–కర్నూలు జిల్లాల మధ్య ఈ హైవేపై జరిగే ప్రమాదాల గురించి చెపుతాను. హైదరాబాదు– కర్నూలు జిల్లాల దూరం 210 కి.మీ. ఉంది. హైదరాబాదు సిటీ, రంగారెడ్డి రహదారిని తీస్తే, మహబూబ్ నగర్ జిల్లాలో 165 కి.మీ. దూరం ఉంది. గత నెలలో ఈ దారిలో యాక్సిడెంట్స్ జరిగి 18 మంది చనిపోయారు. అందు 17 మంది స్పాట్‌లోనే చనిపోయారు. 36 మందికి సీరియస్ ఇంజురీస్ అయ్యాయి. ఏ ఏ వెహికల్స్ ప్రమాదానికి గురైనాయో కూడా చెపుతాను. ఒక ఆర్‌టిసి బస్సు, ఆరు లారీలు, ఒక ట్రాక్టరు, రెండు టిప్పర్లు, రెండు కార్లు, రెండు టాటా సుమోలు, ఒక సుజుకీ వెహికిల్, ఒక స్కూటరు, అన్‌నోన్ వెహికిల్స్ రెండు. ఈ రోడ్డుపై శంషాబాదు మండలం పాల్మకుల్ గ్రామం సమీపంలో చేవెళ్ల శాసనసభ్యుడు, సోదరుడు ఇంద్రారెడ్డి గారు యాక్సిడెంట్‌లో మరణించారు. ప్రస్తుత శాసనసభ్యురాలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు తన భర్తను కోల్పోవడం జరిగింది. ప్రకాశం జిల్లా, శాసనసభ్యురాలు శ్రీమతి సాయి కల్పనా గారి బావగారు, ఆడపడుచు, ఒక పసిబాలుడు కుడా చనిపోయారు. ఇక్కడున్న శాసనసభ్యులు కూడా ఆ రహదారి బాధితులనే తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా శాసన సభ్యులందరు ఈ రహదారిలోనే ప్రయాణము చేస్తూ ఉంటారు. అనునిత్యం జరిగే ప్రమాదాలను చూస్తున్నారు. ఈ జాతీయ రహదారి ఎన్.హెచ్.7 అనే పేరుని తీసేసి '' నేషనల్ హెవీ యాక్సిడెంట్ వే '' అంటే సమంజసంగా ఉంటుందేమో. ఈ రహదారి పైన ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియంత్రించడానికి గాను మీరు క్రమబద్ధీకరణేమైనా చేస్తారా రాత్రి వేళల్లో అర్ధరాత్రి నుండి మూడు గంటల వరకు ప్రమాదాలు జరుగుతుంటాయి. డ్రయివర్స్ మద్యం సేవించి, రెస్ట్ లేకుండా రాత్రిళ్లు ప్రయాణం చేయడం వల్ల ఇవి సంభవిస్తున్నాయి. నేషనల్ హై వే పై ఉన్న దాబాలో మత్తు పదార్ధాల సరఫరాను నిలిపి వేస్తారా ?

డ్రైవర్స్ మధ్యం సేవించకుండా చూడడానికి గాను స్పెషల్ స్క్వాడ్‌ని పెట్టి చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తారా?

డ్రైవర్స్ రెస్ట్ తీసుకోడానికి, జాతీయ రహదారి నిర్ణీత దూరంలో రెస్ట్ హౌస్‌లు ఏర్పాటు చేస్తున్నారా? ఇప్పుడు నాలుగు లైన్స్ వేస్తున్నారని అన్నారు. ఈ నాలుగు లైన్స్ పైన రెస్ట్ హౌస్ ఏర్పాటు చేస్తున్నారా? అడుగుతున్నాను.

ఎన్.హెచ్.7 పైన రెండు పెద్ద వాహనాలు యాక్సిడెంట్ఐనప్పుడు రోడ్డుపై అడ్డంగా పడడం వల్ల గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఔతున్న దృష్ట్యా, వీటిని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయడానికి సర్కిల్ పాయింట్ లు ఏవైనా ఏర్పాటు చేస్తున్నారా అని అడుగుతున్నాను.

డా. పి. శంకర్ రావు(షాద్‌నగర్) :- అధ్యక్షా, 1992వ సంవత్సరంలో పార్లమెంటులో ఒక ప్రశ్నకు సర్ఫేస్,ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ సమాధానం ఇస్తూ, మొత్తం భారతదేశంలో ఎన్.హెచ్. 7 లో శంషాబాద్ - పెబ్బేరు మధ్యలో అత్యధిక యాక్సిడెంట్లు జరుగుతున్నాయని చెప్పారు. సంబంధిత విషయాన్ని, ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జనార్ధనరెడ్డి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. యాక్సిడెంట్ అయిన వారిని వెంటనే షిఫ్ట్ చేయడానికి నేషనల్ హై వేలో ఎక్కడా కమ్యూనిటీ హాస్పిటల్స్ లేవు. షాద్‌నగర్‌లో ఒక కమ్యూనిటీ హాస్పిటల్ ఉంది. అక్కడ కూడా అంబులెన్స్ లేదు. అంబూలెన్స్‌ని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- హైదరాబాద్ చుట్టూ ఉన్న నేషనల్ హై వే లో కనీసం 50 కి.మీ. వరకు నాలుగు లైన్స్ చేసే ఆలోచన ఉందా ? ఉంటే, విజయవాడ రోడ్డులో ఉన్న నేషనల్ హైవే ను ఎప్పటివరకు చేపడతారు? నేషనల్ హై వేలపై రోడ్డు ఎంక్రోచ్‌మెంట్ లేకుండా, రోడ్డుపై ట్రాఫిక్ లేకపోతే పార్కింగ్ లేకుండా ఏమి చర్యలు తీసుకొంటారు.

ఉ.8.40

శ్రీ గద్దె బాబూ రావు(చీపురుపల్లి) :నేను మంత్రి గారితో మనవి చేసేది ఎన్.హెచ్. -5 మద్రాస్ నుండి హౌరా వే ఒక్క మన రాష్ట్రంలోనే 800 కిమీ ఉంది అన్నిటికన్నా పెద్ద రహదారి అయిన ఈ నేనల్ హైవే 5 పైన నాకు తెలిసినంతవరకూ యాక్సిడెంట్స్ ఎక్కువ అవుతున్నాయి. ఒక్క ఎచ్చెర్ల నియోజక వర్గంలో 42 కి.మీ పొడవునా ఈ హైవే వుంది . ఇది సముద్ర తీరం వెంబడి వుండటం వల్ల డ్రైవర్స్ నిద్రలేమితో ఈ ప్రాంతంలోకి రాగానే చల్లగాలి సోకడంతో నిద్ర వచ్చి యాక్సిడెంట్స్ అవుతున్నాయి. వీటిని అరికట్టడానికి రెస్ట్ హౌస్‌లను ఏర్పాటు చేస్తారా? ఈ ఎన్.హెచ్.- 5 లో యాక్సిడెంట్స్ అయిన ప్రాంతాలలో ఎక్కడైతే పిహెచ్‌సిలు అందుబాటులో ఉన్నాయో అక్కడ నేషనల్ హై వే లలో మీరు పిహెచ్‌సిలలో అంబులెన్స్‌లను పెట్టినట్లయితే , యాక్సిడెంట్స్ అయిన బాధితులను వెంటనే దగ్గరలోని హాస్పటల్స్‌కు తరిలించడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఏర్పాటు చేస్తారా? తర్వాత మంత్రి గారు చెప్పినట్లు హైవేలలో పోలీసు ఫ్లైయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేస్తారా? చేస్తే ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు? రాత్రి 12.00 గంటల తర్వాత లారీలను తిరుగకుకుండా ఏవైనా నిబంధనలను పెట్టే విధంగా ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, నెషనల్ హైవే -7 నాగపూర్ తర్వాత మొదలవుతుంది. మన వద్ద ఆదిలాబాద్ జిల్లా నుండి మొదలవుతుంది నిజామా బాద్ బాలకొండ నియోజక వర్గం వరకు దాదాపు 110 కిమీ వరకు ఈ రహదారి ఉంది. టేల్ రైట్ అయిన తర్వాత డ్రైవర్స్ వెహికల్స్ స్పీడ్ అన్నది ఎక్కువ అవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నది. ముఖ్యంగా చల్లా రామకృష్ణా రెడ్డి గారు చెప్పినట్లు సాధారణంగా రాత్రి పూట ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి 12.00 గంటల నుండి ఎర్లీ మార్నింగ్ 3.00 గంటల లోగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆసమయంలో యాక్సిడెంట్స్ జరిగిన బాధితులను ఎవరూ ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు తీసుకువెళ్లే అవకాశం ఉండటం లేదు. ఎవరూ ముందుకు రావడం లేదు. అలాగే ప్రభుత్వ

హాస్పటల్స్‌లో డాక్టర్స్ సరిగా ఉండటం లేదు. అందువల్ల ప్రమాదాల నివారణకు రాత్రి పూట హెవీ వెహికల్స్ జర్నీని కనీసం ఒక మూడుగంటలు ఆపి వారికి రెస్ట్ తీసుకునేందుకు రెస్ట్ హౌస్‌లను నిర్మించాలి. నేషనల్ హై వేలో ఉన్న తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో హాస్పటల్స్‌ను ప్రొవైడ్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, జాతీయ రహదారులపైన యాక్సిడెంట్స్‌కు ప్రధాన కారణం డ్రైవర్స్ యొక్క ఓవర్ స్పీడ్ డ్రైవింగ్. కనుక ప్రతి డ్రైవర్ యొక్క లైసెన్స్‌ను చెక్‌చేస్తూ , 24 గంటలలో డ్రైవింగ్ లిమిట్‌ను పెట్టే ఆలోచన తమకు ఏమైనా ఉందా? అలాగే 24 గంటలలో పది, పన్నెండు లేక 15 గంటల తర్వాత కంపల్సరీ రెస్ట్ యిచ్చే ప్రతిపాదన ఏదయినా ఉందా? సాధారణంగా రాత్రిపూట ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. అందుకు కారణం పార్క్ చేయబడిన వెహికల్స్‌కు పార్కింగ్ లైట్ బ్లింక్ కాకపోవడమే. దాని వల్ల ఈ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. టేల్ లైట్స్, హెడ్ లైట్స్ ఉంటున్నాయి. కానీ టేల్ లైట్స్ సరైన అవగాహన లేక చాలా ప్రమాద పరిస్థితులు వస్తున్నాయి. దానిపైన మీరు ఏమి యాక్షన్ తీసుకుంటారు? మంత్రి గారు మాట్లాడుతూ హైవేలలో వెహికల్స్ కొరకు పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉంది అన్నారు. మరి మీరు ఎప్పటి నుంచి దానిని మొదలు పెట్టబోతున్నారు?

ప్రధానంగా శ్యాండ్ ట్రక్స్ అన్నవి శ్యాండ్ తీసుకుని వస్తున్నాయి. కానీ వాటిపైన కవర్ చేయబడటం లేదు. అందుచేత ప్రత్యేకంగా టూ వీలర్స్ ప్రయాణీకులకు చాలా ఇబ్బందులు కలగడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. కనుక ఈ శ్యాండ్ ట్రక్స్ పై కంపల్సరీ కవర్ చేసిన తరువాతనే వాటిని హైవేలపై ప్రయాణం చేయాలన్న నిబంధనలు గల ఆదేశాలను యిస్తారా?

శ్రీ టి. వెంకట రమణా రెడ్డి (మెట్‌పల్లి):- అధ్యక్షా, హై వేలపై ప్రమాదాలు ప్రధానంగా డే టైములో అవుతున్నాయి. కారణం లారీ టాక్సీ, కారు డ్రైవర్స్ ఇండికేషన్ వేసి సైడ్ యిస్తున్నారు. ఓవర్ టేక్ చేస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వం సూచన ఇచ్చిందా? మరి దీని వల్ల ప్రమాదాలు కావడానికి అవకాశాలున్నాయి. రైతులు పంటలు పండించి పండించిన వడ్లు తదితరాలను , మొక్కలను రోడ్లపై వేసి ఎండబెట్టుకుంటున్నారు. దానితో కూడా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కనుక రైతులు ప్రత్యేకించి పండించిన పంటను ఆరబెట్టుకునేందుకు వేరే ఏర్పాట్లు ప్రతిపాదన ఏమైనా ఉందా? సురేష్‌రెడ్డి గారు చెప్పినట్లుగా రాత్రిపూట పార్క్ చేసిన వెహికల్స్‌కు పార్కింగ్ లైట్స్ రావడం లేదు. దీని కోసం మనం లైట్స్‌ను పెట్టినా, మనది డస్ట్ కంట్రీ కాబట్టి డస్ట్ ఎక్కువగా ఉండటం వల్ల ఆ లైట్స్ చెడిపోతున్నాయి. మరి అక్కడ పెద్దపెద్ద రిఫ్లెక్టర్స్ పెట్టానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అదే విధంగా ట్రాలీలకు లైట్స్ ఉన్నాయి. వాటి వెనుక పెద్ద రిఫ్లెక్టర్స్‌ను పట్టించినట్లయితే డ్రైవర్స్ స్ట్రైన్ కారు. ఆవిధంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రా రెడ్డి (చేవెళ్ల):- అధ్యక్షా, నేషనల్ హై వే -7 రోడ్డు పైన ప్రమాదాలను నివారించడానికి నాలుగు లైన్స్ చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. కానీ ఇలా చేయంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ విషయాలు మంత్రి గారి దృష్టికి వచ్చాయా? తెలియజేయవలసింది. రోడ్డు వెడల్పు చేసే పనిని ( రెండు వైపులా 60, 60 అడుగులు వుండే విధంగా చేసే పనిని మొదలు పెట్టడం ) ఒక్కసారిగా టేకప్ చేయడం వలన రోడ్డు మధ్య నుంచి వెహికల్స్ ఫాస్ట్‌గా రావడంతో , మరో వైపు నుంచి వచ్చే వెహికల్స్ తప్పించుకునే పరిస్థితులు లేక ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొత్తూరు నుంచి షంషాబాద్ రోడ్‌ను పూర్తి చేయడానికి కనీసం మూడు , నాలుగు సంవత్సరాల కాలం పట్టింది. ఇప్పుడు షంషాబాద్ నుంచి సిటీకి రోడ్ వెంచే పని చేస్తున్నారు. దానిని వీలైనంత తొందరలో పూర్తి చేస్తే ఈ ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి అవకాశం వుంటుంది. ఆవిధంగా చేయాలని, లేదా రోడ్ వేయడంలో ఒక వైపు పని ఒకసారి, మరో వైపు పని మరొకసారి చొప్పున

వేస్తే ప్రమాదాలను అరికట్టే అవకాశం వుంటుంది. కనుక ఆవిధమైన చర్యలు ఎప్పుడు తీసుకుంటురో తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని అడుగుతు న్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):– అధ్యక్షా, రహదారిలో జరిగే యాక్సిడెంట్స్ లను గుర్తించే బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇల్లీగల్గా జాతీయ రహదారిపై పార్కింగ్లు ఉండటం వల్ల కూడా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. సహజ మరణాల కన్నా, రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే మరణాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటోంది. అలాగే ప్రమాదాలు జరిగే కార్నర్స్ ఎక్కడయితే వున్నాయో అక్కడ సిగ్నల్ లైట్స్ పెట్టవలసి వుంది. ఆ సిగ్నల్ లైట్ వున్న ప్రాంతంలో వేస్తున్న ఫ్లడ్ లైట్స్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు మంత్రి గారు దీనిని గమనించవలసి వుంది. ఈ విషయమై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నది . భవిష్యత్తులో భారత దేశంలో జరిగే యాక్సిడెంట్స్ ఎన్నో వాటిని మించి ఆంధ్ర దేశంలో ఎక్కువ వుంటాయి.

శ్రీమతి బి. శోభా నాగి రెడ్డి (ఆళ్లగడ్డ):– అధ్యక్షా, చల్లా రామకృష్ణా రెడ్డి గారు చెప్పినట్లు ఎన్.హెచ్. వే – 7 లో మేము కర్నూలు నుంచి హైదరాబాదు ప్రయాణం చేయాలంటే మాకు చాలా టెన్షన్గా ఉంటోంది. ఆ విధంగా హైదరాబాద్ చేరుకుంటున్నాము ముఖ్యంగా లైట్ ఫెయిల్ అయితే మాత్రం చాలా ఇబ్బందులు , అవస్తలు పడే పరిస్థితి మాకు ఎదురవుతోంది. ప్రమాదాలు జరిగినపుడు అక్కడ ఫ్లైయింగ్ స్క్వాడ్ వుంటే బాగుంటుంది . ట్రాఫిక్ క్లియర్ చేసే వారు లేక మేము ఎన్నో సార్లు ట్రాఫిక్లో ఇరుక్కుపోవడం జరిగింది . దానితోబాటు హై వేలో సెవెన్ సీటర్ ఆటోలు నడవడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. హై వేలలో వాటిని నిషేధించేందుకు గాను చర్యలు తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా జి. కుతూహలమ్మ (వేపంజేరి):– అధ్యక్షా, ఎన్.హెచ్ – 4 గానీ, 5 గానీ లేదా 7 గానీ ఎక్కడ అన్న ప్రశ్న కాదు. రోడ్ల మీద యాక్సిడెంట్స్ వల్ల నెత్తుటి మడుగులు తయారవుతున్నాయి. వాటికి సంచార హాస్పటల్స్ ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడిగినపుడు వారు లేదని వారు సమాధానం ఇచ్చారు. అందుకుగాను తప్పకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇంకోటి ఎన్.హెచ్ – 7 అని కాకుండా ఏ రోడ్డు మీద అయినా సూచిక బోర్డ్లను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. దాని వలన ప్రమాదాలు తగ్గుతాయి. కొత్త మలుపుల వద్ద, కొత్తగా ఆ రోడ్లో ప్రయాణం చేసే వారి మూలంగాను రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయి. కనుక ఈ సూచీ బోర్డ్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. వాటి మీద మళ్లీ పోస్టర్స్ అంటించకుండా కూడా ఆ ప్రాంతం వారు తగు శ్రద్ధ తీసుకోవాలి. అందుకు అవసరమైన నిధులను ఇవ్వాలి. స్పీడ్ బ్రేకర్స్ ఎక్కడ ఉంటాయో వాటి మీద జీబ్రా లైన్స్ వేస్తారు. అవి సరిగా కనపడటం లేదు. వాటిని వేసి ఎన్నో సంవత్సరాలు అయింది. అందువల్ల అవి మరకలుగా కనిపిస్తున్నాయి. అక్కడికి వస్తేనే గానీ అక్కడ స్పీడ్ బ్రేకర్స్ వున్న విషయాన్ని గుర్తించలేక పోతున్నారు.

ఉ.8.50

చిన్నప్పుడు కారులు, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు ఎదురెదురు వెహికల్సు వచ్చేటప్పుడు హెడ్లైట్సుకు అర్ధ చంద్రాకారంగా బ్లాక్ పెయింట్సు వేసేవాళ్లు. దానివల్ల రిఫ్లక్షన్ బండ్లకు పడకుండా కళ్లు చెదరకుండా కరెక్టుగా డ్రైవ్ చేసేదానికి అవకాశం ఉండేది. అటువంటిది ఏమైనా ఏర్పాటు చేస్తారా?

శ్రీ టి. దేవేందర్గౌడ్:అధ్యక్షా, మీరు చాలా ఉదారంగా చాలామంది సభ్యులతోటి మాట్లాడనిచ్చారు. ఈ విషయం లోపల మన నేషనల్ హైవేస్ ఒకసారి చూసినట్లయితే మొత్తం 777 కిలోమీటర్లు మ నరాష్ట్రం నుంచి నేషనల్ హైవే బైపాస్ అవుతుంది.

ఈ నేషనల్ హైవే 7 సంబంధించినంతవరకు 4 లైన్సుగా మార్చడానికి చర్యలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా నా నియోజకవర్గం అయిన మేడ్చల్ పని పూర్తి అయి దాటి పోయింది. ఇటు షంషాబాదు నుంచి కూడా వర్కు స్టార్టు అయినది. వర్కు కూడా చాలా ఫాస్టుగా జరుగుతున్నది, శాసన సభ్యులు చూస్తావున్నారు. కొన్ని ప్లేసెస్‌లలో కొద్దిగా హుడా పర్మిషన్‌పతో చెట్లు పూర్తిగా తీసివేయడానికి, వాటికి కొంచెము డిలే అయినది. నేను పర్శనల్‌గా చాలా సార్లు రెవ్యూ చేశాను. అదిలాబాదు, నిజామాబాదు, మెదక్, రంగారెడ్డి, హైద్రాబాదు, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపూర్, ఈ జిల్లాలు అన్నీ కవర్‌అవుతూ వెళుతున్న ఇంపార్టెంటు రోడ్డు. మన రాష్ట్రంలో నేషనల్ హైవేస్ వచ్చేసి 4,104 కిలోమీటర్లు వుంది. స్టేట్ హైవేస్ వచ్చేసి 7,952 కిలో మీటర్లు ఉన్నాయి. జరుగుతున్న యాక్సిడెంట్సులో 30 శాతం నేషనల్ హైవేస్, ఇంపార్టెంటు హైవేస్ పైన జరుగుతున్నాయని మీ ద్వారా తెలియచేస్తున్నాను. గత సంవత్సరం 36 వేల యాక్సిడెంట్సు అయినాయి. అందులో 8,288 మంది చనిపోయారు. లాస్టు 2 1/2 ఇయర్సు నుంచి కాన్‌స్టెంటుగా దీనిపైన రెవ్యూ పెట్టి ఎస్.పి.లతో నేను చాలా సార్లు మాట్లాడాను. 1999లో 8,263 మంది చనిపోయారు, రెండు వేల సంవత్సరంలో 8,263 మంది చనిపోతే ఈ సంవత్సరం 8,208 మంది చనిపోయారు. స్లైట్ డిక్రీజ్ కూడా జరిగింది. కొంతవరకు పెట్రోలింగ్ సదుపాయాలు కొన్ని పెంచడం జరిగింది.చల్లా రామకృష్ణారెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. ఇన్‌క్లూడింగ్ నేచర్ ఆఫ్ వెహికల్సు , ఈ వివరాలు చక్ పోస్టు దగ్గర తీసుకున్నారో ,ఎక్కడ తీసుకున్నారో కాని వివరాలు మాత్రం బాగా సేకరించారు. వెహికల్సు పర్టిక్యులర్స్‌తో సహా పూర్తిగా వారు ఇవ్వడం అనేది హోం వర్కు బాగా చేశారు. ముఖ్యమైన సమాచారం వారు ఇచ్చారు, వారు చెప్పిన దాంట్లో నైట్ చెకింగ్ , లిక్కర్ షాప్సు, చెక్‌పాయింట్సు , డ్రైవర్సుయొక్క రెస్టు హౌసెస్, స్టాపింగ్ ఆఫ్‌ద ట్రాఫిక్, ఇంచుమించు అందరూ కూడా చాలా రిపిటీషన్సు ఉన్నాయని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

స్టేటులో హైవేఅథరాటిని క్రియేటు చేయాలని చెప్పి మేము ప్రపోజ్ చేసి డ్రాఫ్టు యాక్టు కూడా తయారు చేశాము. ఒక్క డిపార్టుమెంటు లేదు. అందుకనే మాకు డిలే అవుతుంది. వచ్చే శాసన సభలో ఖచ్చితంగా దాని పైన యాక్టు అయిన తీసుకొచ్చి లేకపోతే ఇంతలోపల కూడా రెగ్యులేషన్సుతో అథరాటిని క్రియేట్ చేయించి దానికి మెయిన్ ఫంక్షనింగ్ చేయించి మొదలు పెట్టిస్తామని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. పోలీసు డిపార్టుమెంటు, ఆర్ అండ్‌బి., మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు,రెవెన్యూ డిపార్టుమెంటు, ఇవి అన్నీ డిపార్టుమెంట్సు ఇన్‌వాల్వు అవుతున్నాయి. ఎందుకంటే ఎన్‌క్రోచ్‌మెంట్సు ఉన్నాయి . రోడ్సు ఒకసారి చూసినట్లయితే పరఫెక్టు ఇంజనీరింగ్ లేదు. రోడ్సు వేయడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాము తప్ప, రోడ్డు యాక్సిడెంట్సు, కర్వ్స్ ఇటువంటి దానిలో రోడ్డు ఇంజనీరింగ్ అనేది బాగా స్టేటులో ఇంప్రూవ్ కావలసిన అవసరం వుంది. ఆ విషయంలో కూడా చాలా సార్లు డిస్‌కషన్‌లో ఆ పాయింట్ రెయిజ్ చేయడం జరిగింది. నేషనల్ హైవేస్ పైన ప్రోన్ ఏరియాస్‌ను ఐడెంటిఫై చేశాము. ఆర్ అండ్ బి డిపార్టుమెంటు నేషనల్ హైవేస్ అథారిటీస్ దృష్టికి తీసుకొనివచ్చాము. వాటిని ఇంప్రూవ్ ఏ విధంగా చేసుకోవాలో చెప్పి కొన్ని సజిషన్సు హోం డిపార్టుమెంటు తరుపున వారికి ఇవ్వడం జరిగింది. నేషనల్ హైవేస్ అథారిటీ లోపల అంబులెన్సు ఒకటి. ఎక్కడైనా యాక్సిడెంటు జరిగినట్లయితే 5,10 నిముషాలలోపు అక్కడకు చేరే విధంగా స్టడీ తేలింది. అరగంటలోపల యాక్సిడెంటు జరిగిన ప్రదేశం నుంచి ఆ వ్యక్తిని హాస్పటలో జాయిన్ చేయించి ఆదుకున్నట్లయితే చాలా మటుకు అనేక మంది ప్రాణాలు కాపాడుకోడానికి అవకాశం వుంది. హాస్పటల్సు అంబులెన్సు We are identifying private hospitals. ప్రయివేటు హాస్పటల్సు కూడా ఐడింటిఫై చేయమని ఇన్‌సూరెన్సు కంపెనీతో కూడా నేను ఒకసారి ఇంటర్‌యాక్టు అయ్యాను. ఎంతవరకు యాక్సిడెంట్సు తప్పితే ఇన్‌సూరెన్సు ఎమౌంటు వాళ్లకి తగ్గుతుంది. ప్రయివేటు అంబులెన్సు, వాళ్లతో కూడా ఇంటర్ యాక్టు చేస్తున్నాను. We are requesting them to provide some ambulances. ఆ విధంగా నేషనల్ హైవేస్‌పైన ఉన్న హాస్పటల్సు, ఇన్‌క్లూడింగ్ ప్రయివేటు హాస్పటల్సును కూడా ఐడింటిఫై చేసి వీటి అన్నీటిని కూడా ఉపయోగించుకోడానికి వర్కౌటు చేస్తున్నాము. ఇంతలోపల మాత్రం కొంతవరకు పెట్రోలింగ్ పెంచమని చెప్పాము. ఇంపార్టెంటు నేషనల్ హైవేస్‌పైన అన్నింటికి కూడా సైన్‌బోర్డ్సు వేయడం జరుగుతుంది. నేషనల్ హైవే 7పైన ఆల్‌రెడీ వేయడం జరుగుతోంది. కేర్ తీసుకోమని చెప్పాము. పోలీసు కూడా వాళ్లతో పూర్తిగా టచ్‌లో ఉన్నామని మీ ద్వారా గౌరవ

శాసన సభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవ శాసన సభ్యులు ఆంధోళన చెందుతున్నారు, కరక్టుగా మేము తగ్గించడానికి అన్నీ ప్రయత్నాలు చేస్తున్నాము. పెద్ద సబ్జెక్టు అనేక డిపార్టుమెంట్సు ఇన్ వాల్వు అయి ఉన్నాయి. దీంట్లో సెన్సటైజ్ చేసి వాటిని ఇన్‌వాల్వు చేసిన తరువాత కొద్దిగా ఫలితాలు వస్తాయని మేము ఆశిస్తున్నాము.

## తూర్పు గోదావరి జిల్లా , ఐ.టి.డి.ఎ.లో ఎత్తిపోతల పథకాలు

ప్రశ్న నెం .188(4454)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ.సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీ పర్యవేక్షణ క్రింద తూర్పు గోదావరి జిల్లాలో ఎన్ని ఎత్తిపోతల సాగునీటి పథకాలను నిర్వహించారు.
ఆ. ఆ ఎత్తిపోతల పథకాలపై ఖర్చు చేసిన మొత్తం ఎంత?
ఇ. ఆ ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు క్రిందకు వచ్చిన ఆయకట్టు వివరాలు ఏమిటి?

**గిరిజన సంక్షేమశాఖ మాత్యులు (శ్రీమతి ఎం .మణికుమారి)**

అ. ఐటిడిఎ ఏజన్సీ ప్రాంతంలోని 7 మండలాల్లో 36 ఎత్తి పోతల పథకాలను నిర్వహించడమయింది.
ఆ. రూ.314.139 లక్షల అంచనాలకుగాను రూ.280.81 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయినది.
ఇ. 36 ఎత్తిపోతల సాగునీటి పథకాల క్రిందకు వచ్చే ప్రతిపాదిత ఆయకట్టు 3,556 ఎకరాలు. ప్రస్తుతం పథకాలు ఏవీ పనిచేయడం లేదు.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, నా నియోజకవర్గంలోని రంపచోడవరం మండలంలో 9, మారేడిమిల్లి 1, దేవిపట్నం 2, గంగవరం 6, వైరామవరం2, అడ్డతీగల 9, రాజోంగి 2, మొత్తం 36 పథకాలకు గాను 3 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఒక్క పథకం కూడా పనిచేయడం లేదు. ఇది అంతా కూడా గిరిజన ప్రాంతం, ఎపిఎస్ఐడిసి అధికారులు ఎస్.ఇ, ఇ.ఇ, డి.ఇ.ఇ.ల నిర్లక్ష్యం . వారి పైన ఏమి చర్యలు తీసుకుంటారు. 36 పథకాలకు విద్యుత్ మోటార్లు కొనుగోలు చేశారు. మోటార్లు ఫిట్ చేశారు. దానికి ఇంకా బాకీ వుందా లేదా? 36 పథకాలకు అదనంగా సొమ్ము మంజూరు అయినట్లయితే ఏమైనా రిపేరు చేయడానికి అవకాశం ఉందా? సొమ్ము మంజూరు చేస్తే పని పూర్తి చేస్తారా అని అడుగుతున్నాను. ఉ.9.00

ఎత్తిపోతల పథకాల విషయం ఇరిగేషన్‌కు సంబంధించినది కాబట్టి ఇది చిన్న తరహా నీటిపారుదల శాఖామంత్రిగారికి వెళ్లవలసి ఉండగా గిరిజన సంక్షేమశాఖా మంత్రిగారికి వెళ్లింది. ఎత్తిపోతల పథకాలు ఎ.పి.ఐ.డి.సి.కి సంబంధించినవి. దీనిపై మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. అదనంగా నిధులు సమకూర్చి పథకాలు మంజూరుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. మణికుమారి: అధ్యక్షా, మొత్తం 36 ఎత్తిపోతల పథకాల్లో 24 ఎత్తిపోతల పథకాలకు రిపెయిర్స్ చేస్తే పనిచేస్తాయి. ఇది ఐ.టి.డి.ఎ. అధీనంలో జరిగింది కాబట్టి మేము చేసిన ఎంక్వయిరీలో తేలింది. మొత్తం రిపెయిర్స్ కొరకు

రూ.42 లక్షలు కావాలి. కరెంట్‌కు కట్టవలసినది రూ.14.80 లక్షలు. ఆవిధంగా డబ్బు కేటాయించి రిపెయిర్స్ చేయించినట్లయితే ఈ 24 ఎత్తిపోతల పథకాలు పనిచేస్తాయి. మైనర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారికి సంబంధించినది కాబట్టి వారి దృ ష్టికి తీసుకెళ్లటం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు: సంబంధిత ఇ.ఇ., ఎస్.ఇ.లను సస్పెండ్ చేస్తారా? రూ.3 కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క ఎకరం కూడా సాగులోకి రాలేదు.

శ్రీ ఎన్. స్వామిదాస్(తిరువూరు): ఎత్తిపోతల పథకాలకు ఎనర్జైజేషన్ విషయంలో మోటార్లు వచ్చినప్పటికీ కరెంట్ కనెక్షన్స్ ఇవ్వటంలేదు. దానికి ఎక్కువ మొత్తంలో ఖర్చు ఉంటుంది. ట్రైబల్ ఏరియాస్‌లో ఇరిగేషన్‌కు సంబంధించి జీవనధార బావులు ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా ఎనర్జైజ్ చేయవలసిన అవసరం ఉన్నది. 10, 15 సంవత్సరాల క్రితం త్రవ్విన బావులకు కూడా కనెక్షన్ ఇవ్వలేదు. అటువంటి బావులు ఎన్ని ఉన్నాయి? ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి? ట్రైబల్ ఏరియాస్‌లో ఎన్ని పనిచేస్తున్నాయి? ఇయర్‌వైజ్ డీటెయిల్స్ తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. మణికుమారి: ఇది తూర్పుగోదావరికి సంబంధించిన ప్రశ్న. 36 ఎత్తిపోతల పథకాలు అక్కడ ఉన్నాయని తెలియచేస్తున్నాను.

## పంచాయతీరోడ్ల అధ్వాన్న స్థితి

ప్రశ్న సంఖ్య.189 (4551)

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి – గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. మరమ్మతులు ఏవీ చేపట్టనందున రాష్ట్రంలోనది పంచాయతీర్పోడ్లు అధ్వాన్నమైన స్థితిలో ఉన్న విషయం
వాస్తవమేనా?
ఆ. రాష్ట్రంలోని పంచాయితీ రోడ్లకు మరమ్మత్తులు చేయడానికి ఏదేని సమయాన్ని నిర్థారించారా?
ఇ. పంచాయితీరోడ్ల మరమ్మత్తుకోసం మంజూరుచేస్తున్న ఆర్.ఆర్.ఎం. గ్రాంట్లను జిల్లాలలో క్రొత్త రోడ్లను వేయడానికి
వినియోగిస్తున్న విషయం వాస్తవమేనా?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి):**

అ. లేదండీ.
ఆ. గ్రామీణ రోడ్లకు ప్యాచ్‌వర్క్స్, పాట్‌హోల్స్ ప్యాచ్‌వర్క్స్‌ను నింపడంవంటి మామూలు నిర్వహణను ప్రతి ఏడాది చేపట్టడం జరుగుతున్నది. రోడ్లపై తారువేసే పనిని ప్రతి 4 నుండి 8 సంవత్సరాలకు, డబ్ల్యు.బి.ఎం. రోడ్లను ప్రతి 2 నుండి 6 సంవత్సరాలకు చేపట్టడమవుతున్నది. మట్టరోడ్ల మరమ్మత్తులను ప్రతి 2 నుండి 5 సంవత్సరాలకు నియతకాలికంగా చేపట్టడం జరుగుతోంది.
ఇ. లేదండీ.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదండీ అని సమాధానం చెప్పారు. నా నియోజకవర్గంలోనే దాదాపు 5, 6 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లపై ఏ ఒక్క రూపాయిని కూడా ఖర్చుపెట్టలేదు. ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి పంచాయితీ రోడ్లకు రెం డు సెంటీమీటర్ల మందం వేస్తే దాని లైఫ్ పీరియడ్ 5 సంవత్సరాలని చెబుతున్నారు. ఈవిధంగా మరమ్మత్తులకు నోచుకోని రోడ్లు ఇప్పటిదాకా ఏమైనా ఉన్నాయా? ప్రతి సంవత్సరం జిల్లాలకు ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ రిలీజ్ చేస్తున్నారు. దాని శాంక్షన్ అథారిటీ జిల్లాపరిషత్‌లకు ఇచ్చారు. అక్కడ స్థానికంగా ఉన్న రాజకీయ ఒత్తిడుల మేరకు పాత రోడ్ల రిపెయిర్‌చేయకుండా క్రొత్త రోడ్లు వేయటానికి ఈ గ్రాంట్‌ను వాడుకుంటున్నారు. అందువల్ల పంచాయితీ రోడ్లన్నీ అధ్వాన్న స్థితిలోనే మిగిలిపోతున్నాయి. కేటాయించిన డబ్బులన్నీ రోడ్ల మరమ్మత్తులకే వాడాలని మీరు జిల్లాపరిషత్‌లకు నిర్దిష్టంగా జి.ఓ. ఇస్యూ చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. జగన్మోహనరావు(బొబ్బిలి): అధ్యక్షా, నాకంటే ముందు మాట్లాడిన సభ్యురాలు చెప్పినట్లు నా నియోజకవర్గంలో మాత్రమే కాదు, జిల్లాలో కూడా మంత్రిగారు చెప్పినట్లు పంచాయితీ రోడ్ల రిపెయిర్ జరగలేదు. ఇది వాస్తవం. ఆ రోడ్ల తాలూకా రిపెయిర్స్ తక్షణమే తీసుకోండి. బి.టి. రోడ్లు 6 నుండి 8 సంవత్సరాలకు ఒకసారి చేస్తామన్నారు. రికార్డ్స్ తెప్పించుకుని చూడండి, అలా జరగలేదు. డబ్లు.బి.ఎం. రోడ్లు 2 నుండి 6 సంవత్సరాలలో చేపట్టడం జరుగుతుందన్నారు. మంచి నిబంధనే, తప్పకుండా చేయాలి, కాని ఆవిధంగా జరగలేదు. మట్టిరోడ్ల మరమ్మత్తులు 2 నుండి 5 సంవత్సరాల లోపు చేపట్టవలసి ఉన్నప్పటికీ అది కూడా జర గటంలేదు. నా నియోజకవర్గంలో ఈవిధంగా రిపెయిర్స్‌కు నోచుకోనివి చాలా ఉన్నాయి. వాస్తవానికి ఈ సంవత్సరం మార్చ్, ఏప్రెల్ వరకు పనులు చేయించటానికి అగ్రిమెంట్ ఉన్నది. అయితే మార్చ్ 11 తరువాత చేసే పనులకు డబ్బులు లేవని అంటున్నారు. గ్రామాలలో ప్రజలందరూ వర్షాకాలంలో వ్యవసాయ పనుల్లో ఉంటారు. అన్ని గ్రామాల్లో పనులు ఇప్పుడే జరుగుతాయి. మార్చ్ 11 నాటికి దీనిని క్లోజ్ చేస్తే పనులు ఎవరూ చేయరు. కాస్త దీనిపై దృష్టి సారించాలి. ఈవిధంగా చేయటంవల్ల రోడ్లు ఏవీ తయారుకావు. రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. ఈవిధమైన పరిస్థితివల్ల బాగుచేయమని డబ్బులు ఇచ్చినప్పటికీ బాగయ్యే పరిస్థితిలో లేవు.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): పంచాయితీరాజ్ రహదార్లు ఒకసారి బి.టి. అయిన తరువాత గతంలో 5 సంవత్సరాలు అయిన వెంటనే రెన్యువల్ జరిగేవి. కాని గత కొన్ని సంవత్సరాలనుండి ఒకసారి వేసిన రహదార్లకు 10, 15 సంవత్సరాలకు కూడా రెన్యువల్ లేకపోవటంవల్ల అవి పూర్తిగా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. గతంలో మాదిరిగా మీ నిబంధనల ప్రకారం 5, 6 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసే ఆలోచన ఏమైనా మీవద్ద ఉన్నదా? ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద గ్రామీణ ప్రాంతాల్లో పంచాయితీ రోడ్లు వేస్తున్నారు. మనం ఇస్తున్న డబ్బు సరిపోకపోవటంవల్ల 10 కిలోమీటర్ల రోడ్డులో 2 కిలోమీటర్లు బి.టి. రోడ్డుగా, 8 కిలోమీటర్లు మట్టిరోడ్డుగా వేస్తున్నారు. దానివల్ల ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ఈ నిబంధనను సడలించి రోడ్డు మొత్తం కనీసం 2 లేయర్స్‌గా వేసినచో పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవటానికి అవకాశం ఉన్నది. మీరు ఆలోచన చేసి 10 కిలోమీటర్ల రోడ్డును బస్సులు వెళ్లే స్థాయికి తీసుకువస్తే బాగుంటుంది.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం): కరీంనగర్ జిల్లా ప్రత్యేకమైన జిల్లా. గతంలో ఉన్న రాజేశంగౌడ్‌గారు 5 ఏళ్లదాకా సరిపడే రోడ్లు శాంక్షన్ చేశారు. అయితే ఇప్పుడు మా పరిస్థితి ఎట్లా ఉందంటే ఒక్క పైసా కూడా శాంక్షన్ చేసే పరిస్థితి లేదు. మా ఏరియాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఉన్నందువల్ల లింక్ రోడ్లు చాలా వేశారు. అచ్చన్నాయుడుగారు చెప్పినట్లు వాటికి రిపెయిర్స్ చేపట్టటంలేదు. ఆ రోడ్లన్నీ మట్టి రోడ్ల మాదిరిగా తయారయ్యాయి. రిపెయిర్స్ కోసం అడిగితే డబ్బు లేదని చెబుతున్నారు. దీనిగురించి తప్పనిసరిగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఉ.9.10

డా.జి.ఉమ(తెనాలి): అధ్యక్షా, డెల్టా ప్రాంతంలో కాలువల ప్రక్కనున్న రోడ్లు చాలా వాటికి సరియైన మెయింటెనెన్స్ లేకుండా, సరియైన రిపేర్లు చేయకుండా వదిలేసినందున ఆ ప్రాంతంలో బస్సులు కాలువల్లో పడిపోయే పరిస్థితి ఉంది. అటువంటి రోడ్లను సక్రమంగా కనీసం రెండేళ్లకొకసారైనా రిపేర్లు చేయిస్తే బాగుంటుంది. కాబట్టి వీటినిర్వహణ కోసం ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, పంచాయతిరాజ్ రోడ్లు దాదాపు 10/15 సంవత్సరాల నుండి ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాల్లోనూ, మారుమూల గిరిజన ప్రాంతాల్లోనూ సరియైన నిర్వహణ లేకపోవడం వల్ల అసలు నడవడానికే వీలులేని విధంగా చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి. ఖమ్మం జిల్లాలోని భద్రాచలం నియోజకవర్గంలోని చింతూరు టు కన్నులూరు, దుమ్ముగూడెం మండలంలోని నర్సాపూర్ టు సింగవరం మరియు ఆర్నగూడెమ్‌లోని రోడ్లు గత 10/15 సంవత్సరాల నుండి రిపేర్లు లేక అధ్వాన్నంగా తయారయ్యాయి. కాబట్టి అటువంటి రోడ్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(నర్సాపూర్): అధ్యక్షా, గ్రామీణ రోడ్ల మరమ్మతులకు కాని, నిర్వహణకు గాని ఈ ఆర్.ఆర్.ఎమ్.గ్రాంటును ఇవ్వడం జరుగుతున్నది. అయితే ఇందుకు కేటాయిస్తున్న నిధులు ఏమూలకూ సరిపోవడం లేదు. అందువల్ల చాలా రోడ్లు సరిగా నిర్వహించబడక పాడైపోతున్నాయి. నా నియోజకవర్గంలోని గుమ్మడిదల-కానుకుంట రోడ్డు ఎటువంటి రిపేర్లు లేకున్నందువల్ల గుంతలు పడిపోయి అధ్వాన్నంగా తయారైనందువల్ల ఆ రోడ్డుపైన వెళ్లే వాహనాలకు తరచుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కాబట్టి అటువంటి రోడ్లను రిపేర్ చేయించడానికి చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఆర్.శోభ(మదనపల్లి): మేడమ్ స్పీకర్, మన రాష్ట్రంలో ఈ పంచాయతిరాజ్ రోడ్లు ఎన్ని కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి? మా చిత్తూరు జిల్లాలోని మదనపల్లి నియోజకవర్గానికి ఈ రోడ్ల నిర్వహణకు మరమ్మతులకు ఆర్.ఆర్.ఎమ్.గ్రాంటు కింద ఎంత మొత్తాన్ని కేటాయించడం జరిగిందో తెలుపవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో పంచాయతిరాజ్ విభాగం క్రిందనున్న రోడ్లు మొత్తం 1,03,970 కిలోమీటర్లు. వాటిలో ఏప్రిల్,2001 వరకు తీసుకున్న ఫిగర్స్ ఆధారంగా 365 కిలోమీటర్లు సి.సి.రోడ్లు వేయడం జరిగింది. 10,307 కిలోమీటర్లు తారు రోడ్లుగా మార్చడం జరిగింది. 35,067 కిలో మీటర్లు WBM రోడ్లు. ఇంకా గ్రావెల్ మరియు మట్టి రోడ్లు కలిపి 58,201 కిలో మీటర్లున్నాయి. 1995-96 నాటికి పంచాయతిరాజ్ బి.టి.రోడ్లు కేవలం 870 కిలో మీటర్ల పైచిలుకు మాత్రమే ఉండేవి. ఈ ఐదేళ్ల కాలంలో బి.టి.రోడ్లు దాదాపు 9,600కిలో మీటర్ల పైచిలుకు ఉన్నాయి. WBM రోడ్స్, అర్తెర్న్ రోడ్స్ అన్నింటినీ బి.టి.రోడ్స్‌గా మార్చడం జరిగింది. శ్రీమతి శోభానాగిరెడ్డి గారడిగినట్లు ఆర్.ఆర్.ఎమ్.గ్రాంటుతో ఇదివరకు కొత్త రోడ్లు

వేయడం జరిగేది. ఆ గ్రాంటును కొత్త రోడ్లకు వినియోగించకుండా కేవలం నిర్వహణ కొరకే వినియోగించాలని ఒక జి.ఓ.ద్వారా జిల్లా అధికారులను స్పెసిఫిక్‌గా ఆదేశించడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గానికి ఆర్.ఆర్.ఎమ్.గ్రాంటు క్రింద 1999-2000 సంవత్సరానికి మూడు బి.టి.రోడ్ల కొరకు రు.7.47 లక్షలు, 2000-01 సంవత్సరానికి ఒక బి.టి.రోడ్డు కొరకు రు.1.40 లక్షలు, 29 WBM రోడ్ల నిర్వహణ కొరకు 1999-2000 సంవత్సరంలో రు.87.00 లక్షలు, 2000-01 సంవత్సరానికి23 WBM రోడ్ల నిర్వహణ కొరకు రు.21.70 లక్షలు, 2001-02 సంవత్సరానికి35 WBM రోడ్ల నిర్వహణ కొరకు రు.18.40 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా జగన్మోహన్ రావు గారుపెండింగ్ బిల్స్ విషయం అడిగారు. బిల్లుల చెల్లింపు కొరకు ఆర్.ఆర్.ఎమ్.గ్రాంటు రిలీజ్ చేసిన దానినుండి చెల్లించబడుతుంది. అదేవిధంగా అచ్చెన్నాయుడు గారు ఐదు సంవత్సరాల కొకసారి మరమ్మతులు చేయాలని అన్నారు. ఒకవేళ తారు రోడ్డు అయితే 4-8 ఏళ్ల మధ్య, WBM రోడ్లయితే 2-6 ఏళ్ల మధ్య, మట్టి రోడ్లయితే 2-5 ఏళ్ల మధ్య ఒకసారి సర్ఫేస్ చేయించడం జరుగుతుంది. ఈ పంచాయతిరాజ్ రోడ్లను నబార్డు మరియు PMGSY క్రింద నబార్డు మరియు వరల్డ్ బ్యాంకు నిధులతో మూడు జిల్లాలలోనూ వారిచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం రిపేర్లు చేయించడం జరుగుతుంది. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం బరస్ పార్ట్‌హోల్స్ కాని, ప్యాచ్‌వర్క్స్ కాని, జంగిల్ క్లియరెన్స్ కాని ఇవన్నీ ఖచ్చితంగా చేయించడం జరుగుతుంది. ఇదివరకు లాగా ఆర్.ఆర్.ఎమ్.గ్రాంటు క్రింద కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టకుండా ఆ గ్రాంటును కేవలం మరమ్మతులకే వినియోగించాలని ఖచ్చితమైన ఆదేశాలివ్వడం జరిగింది. PMGSY క్రింద నబార్డు ఆర్థిక సహాయంతో 5,431 కిలోమీటర్ల రోడ్లు బి.టి.రోడ్లుగా మార్చవలసివుండగా ఇప్పటివరకు 3,425 కిలోమీటర్లు వేయమార్చడం జరిగింది. అదేవిధంగా PMGSY ఫేజ్-1 క్రింద 3,383 కిలోమీటర్ల రోడ్డు వేయవలసివుండగా ఇంతవరకు 2,150 కిలోమీటర్లు వేయడం జరిగింది. అదేవిధంగా PMGSY ఫేజ్-2 క్రింద 3,200 కిలో మీటర్ల రోడ్డు వర్క్‌కు టెండర్లు పిలవడం జరిగింది. శోభ గారు పంచాయతిరాజ్ రోడ్లు ఎన్ని కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయని అడిగారు. నేను చెప్పిన సమాధానంలోనే ఆ విషయం చెప్పడం జరిగింది. సునీతా లక్ష్మారెడ్డి గారు ఆర్.ఆర్.ఎమ్.గ్రాంటు మొత్తాన్ని పెంచాలని అన్నారు. ఈ గ్రాంటును ఆర్.అండ్.బి. మరియు పంచాయతిరాజ్ డిపార్ట్‌మెంట్లు నిబంధనల మేరకు రిలీజ్ చేయడం జరుగుతుంది. శ్రీ రాజయ్య గారు ఏజన్సీ ప్రాంతాలలోని రోడ్ల మరమ్మతుల గురించి అడిగారు. వాటిని మరమ్మతులు చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## స్వాతంత్ర్య సమరయోధుల పింఛనును పెంచుట

ప్రశ్న నెం . 190(4395)

Sri D.Nagender (Asifnagar) Will the Minister for Revenue be pleased to state:

a) Whether there are any proposals with the Government for increasing the Freedom Fighters' Pension (State Pension), and
b) if so, when it will be implemented.

MINISTER FOR REVENUE ( SRI P. ASHOK GAJAPATHI RAJU ):

a) No
b) Does not arise.

శ్రీ డి.నాగేందర్: మేడమ్ స్పీకర్, మన దేశ స్వాతంత్ర్యం కొరకు ఎన్నో త్యాగాలు చేసిన ఫ్రీడమ్ ఫైటర్స్ గురించి నేను వేసిన ప్రశ్నకు గౌ.రెవిన్యూ మంత్రి అశోక్ గజపతి రాజు గారంటే గతంలో చాలా మంచి అభిప్రాయముండేది. కాని వారి నెగటివ్

థింకింగ్ వల్ల కొంచెం ఇబ్బంది కలుగుతుంది. వారికి ఎప్పుడు ప్రశ్న వేసినా "No" అని "Does not arise" అని చెబుతుంటే మాకు అసలు క్వశ్చన్సే వేయకూడదనిపిస్తుంది. అధ్యక్షా మనం ఈనాడు ఇంత స్వేచ్ఛగా తిరుగుతున్నామంటే దానికి కారణం స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాల ఫలితమేన చెప్పకతప్పదు.
ఉ 9.20

అధ్యక్షా, స్వాతంత్ర్య సమరయోధుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పెసిఫిక్‌గా కొన్ని గైడ్‌లైన్స్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం వారికి ఇచ్చే పింఛన్‌ను పెంచడం జరిగింది. ఆవిధంగా పెంచే ప్రతిపాదన మన రాష్ట్రంలో కూడా ఏదైనా వుందా? అని అడిగాము. రెండవదేమంటే ఎక్స్‌సర్వీస్‌మెన్ దేశంలో గాని, రాష్ట్రంలోగాని తిరగడానికి(1+1) పాస్‌ను ఫ్రీగా కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. అదే విధంగా వాళ్లకు మన రాష్ట్రంలో కూడా ఆర్‌టిసిలో గాని, వేరే ట్రాన్స్‌పోర్టేషన్‌లో గాని ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా? మా నియోజకవర్గంలో మసాబ్‌ల్యాండ్స్, ఎసి గార్డ్స్, ఎస్.డి. లైన్స్, సెకండ్ లాన్సర్ తదితర ప్రాంతాల్లో ఎక్‌సర్వీస్‌మెన్ గత నలభై, యాభై సంవత్సరాల నుంచి వుంటున్నారు. మీరు రెగ్యులరైజేషన్ స్కీమును పెట్టారు కదా, ఆ స్కీము క్రింద వీళ్లు కట్టుకున్న ఇళ్లను రెగ్యులరైజ్ చేస్తారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. ఆ సంవత్సరం తర్వాత స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసిన వాళ్లున్నారా? ఆ రకంగా 1947 తర్వాత మేము జైళ్లకు వెళ్లామని చెప్పి సర్టిఫికేట్స్ తీసుకొచ్చిన వాళ్లకు మీరు పెన్షన్స్ ఇస్తున్నారా? 1947 తర్వాత పోరాటం చేశామని చెప్పి ఈరోజు పెన్షన్స్ తీసుకుంటున్న వాళ్ల విషయం మీదృష్టికి వచ్చిందా? వస్తే ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వాళ్ల ఎడల దురుద్దేశ్యం ఎందుకుంటుందో తెలియదు, ఏదో రకమైన గిట్టని అభిప్రాయం వుంటే వుండవచ్చు. మేము స్వాతంత్ర్య సమరయోధులం, మాకు పెన్షన్స్ ఇవ్వండని దరఖాస్తులు పెట్టుకుంటే, వాటిని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పంపి చేతులు ఎత్తేసింది. ఒక మిత్రుడు చెప్పినట్లుగా అనేక రకాలుగా యక్ష ప్రశ్నలు వేస్తున్నారు. ఆఖరికి వృద్ధాప్య పింఛను అయినా ఇవ్వమని కోరుతున్నారు. వీళ్లలో కొందరు చివరికి మందులు లేక చచ్చిపోయిన విషయం పేపర్లలో రావడం జరిగింది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కనీసం మందులు కొనే స్తోమత కూడా వీరికి లేదు. వ్యవసాయ కూలీలకు ఇచ్చే పెన్షన్ అయినా ఇవ్వమని అభ్యర్థిస్తున్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకు పెన్షన్ ఇవ్వడానికి సిద్ధంగా లేదు. స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నాం గాని స్వాతంత్ర్యం తెచ్చిన వాళ్లను మరచిపోతున్నాం . వీరి పట్ల ప్రభుత్వానికి సరైన శ్రద్ధ లేదని మేము అనుకుంటున్నాం, వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావుః అధ్యక్షా, నేను కూడా స్వాతంత్ర్య సమరయోధుల్నే. నేను పెన్షన్ కొరకు స్వాతంత్ర్య సమరయోధున్ని కాలేదు. పెన్షన్ కొరకు అప్లికేషన్ పెట్టుకోలేదు, అది రాలేదు. కాని ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. కర్రె నరసయ్యగారు 1957లో ఎంఎల్‌ఏ గా వున్నారు, వారు స్వాతంత్ర్య సమరయోధులు. వీరికి పెన్షన్ రాలేదు. సిహెచ్.రాజేశ్వరరావుగారికి, ఆనందరావు గారికి పెన్షన్ వచ్చింది గాని ఇప్పటివరకు కర్రె నరసయ్యగారికి పెన్షన్ రాలేదు. కాబట్టి ఈవిషయంపై తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, there are no two opinions that the whole nation owes a debt of gratitude to those who fought for our freedom. There are no two opinions there. The crucial dates for the State scheme for Andhra area is 15th August, 1947 and for Telangana area it is 17th September,1948. There are Government of India scheme and also State Government scheme. The last enhancement for the State Government was made from Rs. 500/- to Rs. 1000/- per month in 1997.

Madam, my good friend, Sri Nagender has branded me as negative. Probably, it is positive to be sitting on the Speaker's Podium, which he always does. I don't want to comment on that. That is his Parliamentary practice.

The State pensioners are eligible to travel in APSRTC buses in the State.

He has asked about ex-servicemen. I think it is a different question and it can be looked into differently.

అలాగే ఇంద్రసేనారెడ్డిగారు అడిగారు. 17 సెప్టెంబర్, 1948 నుంచి ఈరోజు వరకు స్టేట్ స్కీములో 2054 మంది గౌరవ పెద్దలు పెన్షన్‌ను స్వీకరిస్తున్నారు . I don't have the break-up of what he asked. నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ, కనీసం వ్యవసాయ కూలీలకు ఇచ్చే పెన్షన్ అయినా వారికి ఇవ్వమని అడిగారు. I don't think we should denigrate our freedom fighters. They deserve respect. We have to give them respect. గౌరవసభ్యులు రత్నాకర్‌రావు గారు ఒక ఎంఎల్‌సి గారి గురించి చెప్పారు, దాని గురించి నేను తెలుసుకుంటాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మినిష్టర్‌గారు సమాధానం చెబుతూ, ఆంధ్రకు 15 ఆగస్ట్, తెలంగాణాకు సెప్టెంబర్ 17, 1948 డేట్స్‌ను ఫిక్స్ చేశామన్నారు. అయితే 1948, సెప్టెంబర్ 17 తర్వాత కూడా మేము జైళ్లలో వున్న వాళ్లమని ఎవరైనా సర్టిఫికేట్స్ తెచ్చారా? వాళ్లను కూడా కన్సిడర్ చేస్తున్నారా? 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చింది. 1948 తర్వాత కూడా జైళ్లలో వున్నట్లుగా సర్టిఫికేట్స్ తీసుకొచ్చిన వాళ్లను మీరు కన్సిడర్ చేస్తున్నారా? ఆ తర్వాత కూడా ఉద్యమం జరిగిందా? సెకండ్ ఫ్రీడమ్ స్ట్రగుల్ 1975లో వచ్చింది. ఆ టైములో జైళ్లకు వెళ్లిన వాళ్లను కూడా పెన్షన్‌కు సంబంధించి కన్సిడర్ చేస్తున్నారా?

SRI D.NAGENDER: Madam Speaker, with due respects to Ashok Gajapathi Raju garu, వారికి నెగెటివ్ థింకింగ్ వుందని చెప్పాను. ఎవరైతే ఎక్స్‌సర్వీస్‌మెన్ వున్నారో వారిమీద అపారమైన గౌరవం వుందని వారు చెబుతున్నారు. మసాబ్‌ట్యాంక్స్, ఎ.సి. గార్డ్స్, ఎస్.డి .లైన్స్, సెకండ్ లాన్సర్ ప్రాంతాలలో ఎక్స్‌సర్వీస్‌మెన్ గత 50 సంవత్సరాల నుంచి వుంటున్నారు. వారు కట్టుకున్న ఇళ్లను రెగ్యులరైజేషన్ స్కీములో రెగ్యులరైజ్ చేస్తారా? అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఎ. పెరిగినప్పుడెల్లా, రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఆటోమేటిక్‌గా పెరుగుతోంది. కాని అది మన గవర్నమెంటులో గత అయిదు సంవత్సరాల నుంచి జరగడం లేదు. అదే నెగెటివ్ థింకింగ్ అని చెప్పాను. మేము అడిగేదేమంటే, కేంద్ర ప్రభుత్వం ఈ పెన్షన్‌ను ఎన్‌హ్యాన్స్ చేసింది, మీరు చేస్తున్నారా? లేదా? అని అడిగాము. మంత్రిగారు సమాధానం చెబుతూ, మేము 1997లో రూ. 1000లు ఇచ్చామని అంటున్నారు, దాని తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎన్‌హ్యాన్స్ చేసింది, మీరు కూడా ఆవిధంగా చేస్తారా? చెప్పండి.

మినిష్టర్‌గారు మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పోడియం వద్దే కూర్చుంటానని అన్నారు. మీరు అపోజిషన్‌లో వున్నపుడు. Kindly remember those days when you used to sit on the Podium. Marshals used to lift you. You always used to sit there only.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజుః అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటు స్కీము వుంది. అక్కడ they are giving rs.3000/- per month and D.A. of rs.600/-. For those who are eligible there are certain conditions. Those who are not eligible can apply for State pension of Rs.1000/- per month as of now.

Sir, I don't write the questions. They are written by the Hon'ble Members. In this instant case, నాగేందర్ గారు క్వశ్చన్ వేశారు "Whether there are any proposals with the Government for increasing the freedom fighters' pension(State pension) and if so, when it will be implemented? ఎక్స్‌సర్వీస్‌మెన్ గురించి

ఎటువంటి క్వశ్చన్ వేయలేదు.  Probably, it is positive thinking not to write a question and demand an answer, I do not know, Madam.  He has been extremely uncharitable and I cannot be uncharitable to him.

MADAM SPEAKER:  Question No.191(4462) is postponed at the request of the member.

## హైదరాబాదు నగర శివారులలో నకిలీ సిమెంటు తయారీ

**ప్రశ్న నెం . 192( 4594)**

సర్వశ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి, కె. లక్ష్మణ్(ముషీరాబాద్)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ.  హైదరాబాద్ నగర శివార్లలో ముడిసరుకులను తెచ్చి నకిలీ సిమెంటును తయారుచేసి ప్రసిద్ధి చెందిన బ్రాండు పేరుతో సంచులలో నింపుతున్న విషయం వాస్తవమేనా?
ఆ.  రంగారెడ్డి జిల్లా, కోహెడ పంచాయితీ హద్దులలో చిన్న గోదామును నెలకొల్పి కల్తీకి పాల్పడుతూ అక్రమ వ్యాపారాన్ని జరుపుతున్న విషయం వాస్తవమేనా?
ఇ.  అయితే ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**భారీ పరిశ్రమల శాఖా మంత్రి(శ్రీ కె. విద్యాధరరావు)**

అ. లేదండీ
ఆ. లేదండీ
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ 9.30

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– అధ్యక్షా, ఈ హైదరాబాదు చుట్టుప్రక్కల,  పూర్తిగా నా నియోజక వర్గంలో క్లింకర్ తీసుకు వచ్చి క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేయకుండా వారు అమ్ముతున్నారని చెప్పి పేపర్లలో వచ్చింది.  దాని తరువాత వీరు చిన్న చిన్న మినీ సిమెంట్ ఫ్యాక్టరీస్ తీసుకు వచ్చి క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేయకుండా తక్కువ ధరకు అమ్ముతున్నారు.  దాని వల్ల బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్స్ కూలిపోతున్నాయని చెప్పి పేపర్లలో రాశారు.  కాబట్టి ఆ రకంగా సేల్స్ టాక్స్, ఎక్సైజ్ డ్యూటీ కూడా ఎగగొట్టి క్వాలిటీ చెక్ చేయకుండా ఉండడం కోసం ఈ రకమైన చిన్న చిన్న ఇండస్ట్రీస్ వస్తున్నాయి.  దాని వల్ల ప్రజలు ప్రభుత్వం నష్టపోతున్నారు. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?  ఇప్పటి వరకు ఎవరిపైన అయినా కేసులు పెట్టారా?  కేవలం పేపర్లో వచ్చింది మా కాన్‌స్టిట్యుయన్సీ కోహెడ కాకుండా చుట్టుపక్కల కూడా ఎన్నో ఇండస్ట్రీస్ ఉన్నాయి.  ఎంత సేల్స్ ఉన్నాయి, ఎంత ఐఎస్ఐ మార్క్‌కు లోబడి పని చేస్తున్నాయో చెప్పండి.

శ్రీ కె. విద్యాధర రావు:– ప్రెస్‌లో రిపోర్టు వచ్చింది అన్నారు. వార్త పేపర్లో ఈ సిమెంటు వాడితే కట్టడాలు నేలమట్టం అని ప్రెస్‌లో వచ్చిన మాట వాస్తవం. This is regarding an industry called Ketiki Cements Limited located in Upperguda village, Hayatnagar mandal, RR district. This is a unit registered under SSI and it started production on 27-04-1997. It went into a MOU with Kakatiya Cements Ltd., which provides them with clinker and they pack the cement and sell it in the name of Kakatiya cement. ఇది కాకుండా ఇప్పుడు ఈ సిమెంట్ కూడా క్వాలిటీ ఎప్పటికప్పుడు పరీక్ష చేయడానికి, స్టాండర్డ్స్ ఫిక్స్ చేయడానికి గవర్నమెంటాఫ్ ఇండియా స్టాండర్డ్స్ ప్రకారం వీరికి లైసెన్సు ఇచ్చారు. They are regularly visiting this cement factory and reviewing the licence of the cement factory. Licence is renewed upto 15.10.2002. 29.10.2001 న జిఐఎస్ వారు ఇది కూడా విజిట్ చేసి లైసెన్సు రెన్యూ చేయడం జరిగింది. ఈ రకంగా సిమెంటు ఫ్యాక్టరీస్ విషయంలో స్టాండర్డ్స్ వెరిఫై చేయడం జరిగింది. జిఐఎస్ వారు వెరిఫై చేయడం జరిగింది. స్టాండర్డ్స్ ఆ రకంగా ఫిక్స్ చేయడం జరిగింది. Regarding Press item, this was immediately inspected. 29 న ఇఇ పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ వెరిఫై చేశారు. మా జిఎమ్ ఇండస్ట్రీస్ వెరిఫై చేయడం జరిగింది. సర్పంచ్ రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది. I have a copy of the report with me also. He contacted the sub-contractor, one of the Members of the Committee, అంబేడ్కర్ కమిటీ మెంబర్స్ సబ్ కంట్రాక్ట్ కు ఇస్తే సబ్ స్టాండర్డ్స్ కన్‌స్ట్రక్షన్ వల్ల సెంట్రింగ్ సరిగా లేక, సజ్జా క్రింద బ్రిక్‌వాల్ లేక అది కూలిపోయింది అని ఇచ్చారు. సిమెంటులో లోపం కాని, ఎటువంటి కంప్లయింట్స్ కాని లేవు. స్టాండర్డ్స్ సరిగా రెవ్యూ చేయడం జరిగింది.

## వృద్ధాప్య పింఛనుల మంజూరు

ప్రశ్న నెం. 193 (4220)

సర్వశ్రీ ఎ. ప్రభాకర్ రెడ్డి(అల్లూరు), నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి(కోవూరు), ఎన్.స్వామిదాస్ – గౌరవనీయులైన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఉపాధి కల్పన, డ్వాక్రా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ఆరు నెలలకు ఒకసారి ఇస్తున్న వృద్ధాప్య ఫించను, వితంతవు ఫించనును ప్రతి రెండు నెలల కొకసారి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమేనా?
ఆ. సంబంధిత మండల పరిషత్తు కార్యాలయాలలో ఈ ఫించనును చెల్లించాలని ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసిన మాట వాస్తవమేనా?
ఇ. అయితే, సదరు విధానాన్ని ఎప్పటి లోగా అమలు పరుస్తారు?
ఈ. ప్రతి పంచాయితీలో కొత్తగా పది మందికి వృద్ధాప్య ఫించనును మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఉపాధి కల్పన, డ్వాక్రా శాఖ మంత్రి( శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి)**

అ. లేదండీ.
ఆ. లేదండీ.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఈ. ఖాళీ ఏర్పడినప్పుడల్లా వృద్ధాప్య ఫించనును మంజూరు చేయడమవుతుంది.

శ్రీ ఎ. ప్రభాకర రెడ్డి:- అధ్యక్షా, మనం జన్మభూమిలో వృద్ధాప్యపు పెన్షన్స్ ఇవ్వడం అన్నది చాలా మంచి కార్యక్రమం. చాలామంది వృద్ధులకు మనం సహాయం చేస్తున్నాము. కాని ఇంకా చాలా మంది వృద్ధులు జన్మభూమి కార్యక్రమంలో ప్రొద్దున వచ్చి సాయంత్రం వరకు కూర్చుని పోతున్నారు. చాలా బాధగా ఉంది. వారికి కూడా ఏదైనా ఇవ్వడానికి అవకాశం ఉంటే 4, 5 పంచాయతీలకు ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. మన రాష్ట్రంలో మొత్తం ఎంతమంది వృద్ధులకు పెన్షన్స్ ఇస్తున్నాము, ఎంతమంది వితంతువులకు పెన్షన్స్ ఇస్తున్నామో అది కూడా తెలియజేయాలి. ఇంతకు ముందు మనం ఎమ్ఆర్ఓల ద్వారా పెన్షన్స్ ఇచ్చేవారం. దానిని ఎమ్‌డిఓలకు మార్చడానికి కారణం ఏమిటో తెలియజేయాలి. కనీసం ప్రతి జన్మభూమిలో 3, 4 పంచాయతీలలో ఇచ్చినా ఎలిజిబిలిటీ ఉన్న వారికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. మంత్రి గారు దీనిని ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి:- వృద్ధులకు మన రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో వృద్ధాప్యపు పెన్షన్స్ ఇస్తున్నాము. దానికి 4,66,000 మందికి రు. 41.94 కోట్లు కేంద్రం నుంచి వస్తే మన రాష్ట్రం 8,53,000 మందికి రు.76.80 లక్షలు జత చేర్చి దాదాపు 12,94,000 మందికి రు.126.4 కోట్లు ఈ రోజున పెన్షన్ ఇస్తున్నాము. ఇంత పెద్ద సంఖ్యలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు. ఎక్కడైనా ఖాళీ అయితే అక్కడ జన్మభూమి సమితులలో ఇవ్వడం జరుగుతున్నది. ఎమ్ఆర్ఓ, ఎమ్‌డిఓ అని కాకుండా గ్రామంలో వృద్ధాప్యపు పెన్షన్ ఖాళీ ఏర్పడినప్పుడు అందులో వచ్చినా కానీ ఎవరు రికమెండ్ చేసినా ఇస్తున్నాము. ఎందుకంటే అక్కడి ముసలి వాళ్లు, చుట్టుపక్కల వాళ్లు నిరుపేద, నిర్భాగ్యుడు వీరికి ఇవ్వాలి అని చెబితే ఇస్తున్నాము. ఆ విధంగా ట్రాన్స్‌పరెంట్ పే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది అని చెప్పి తెలియజేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడుః అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యం గలదని దీని పైన అనుబంధ ప్రశ్నలు వేయడానికి అవకాశం ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్:- డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడండి. కూర్చోండి.

## ప్రాజెక్టుల క్రింద మునిగిపోయిన భూములకు నష్టపరిహారం

ప్రశ్న నెంబరు 194 (3812-ఎస్)

సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల), జి.చిన్నా రెడ్డి(వనపర్తి), పి. జగన్‌మోహన రావు, కె.ఆర్. సురేష్ రెడ్డి, టి.జీవన్ రెడ్డి(జగిత్యాల), పి.కిష్టా రెడ్డి(నారాయణఖేడ్), బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి) - గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సింగూరు ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పి, దిగువ మానేరు డ్యామ్, వెంగళరాయ సాగర్ డ్యామ్ క్రింద ముంపుకు గురైన భూమికి నష్టపరిహారం చెల్లించారా?

ఆ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

ఇ) ఎప్పటి లోగా చెల్లిస్తారు?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

అ), ఆ), ఇ) – సింగూరు ప్రాజెక్టు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, దిగువ మానేరు డ్యాము కోసం భూమి నష్టపరిహారాన్ని చెల్లించడమయింది. వెంగళరాయ సాగర్ విషయంలో మొత్తం 2084.19 ఎకరాల విస్తీర్ణానికి గాను 1956.97 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించడమైనది. మిగిలిన 128 ఎకరాలకు నష్టపరిహారం త్వరలో చెల్లించడమవుతుంది. వీటిలో 46.77 ఎకరాలు అవార్డు దశలో ఉన్నాయి. మరో 59.25 ఎకరాలు కోర్టు దావా క్రింద ఉన్నాయి. కోర్టు కేసు పరిష్కారమైన తర్వాత నష్టపరిహారం చెల్లించడమవుతుంది. మిగిలిన 22.00 ఎకరాలు 'డి' ఫారం పట్టాభూములు. వీటికి ఎక్స్‌గ్రేషియా మాత్రమే చెల్లించడమవుతుంది.

ఉ. 9.40

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః మేడమ్, ఇది మేజర్ క్వశ్చన్. నాలుగు ప్రధానమైన ప్రాజెక్టులకు సంబంధించినది. సభ్యులను దయచేసి సప్లిమెంటరీస్ అడగనివ్వండి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో కానీ లోయెర్ మానేరులో కానీ సింగూరులో కానీ వెంగళరాయసాగర్‌లో కానీ – ఈ సమస్యకు సంబంధించి హౌస్ టు హౌస్, దశాబ్దాలుగా పోస్ట్‌పోన్ అవుతూ వస్తోంది. ప్రధానంగా 30 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతాలు ముంపుకు గురి అయినాయి. కాంపెన్‌సేషన్ విషయంలో ల్యాండ్ ఎక్విజిషన్ యాక్ట్ స్పష్టంగా చెబుతోంది. ముంపుకు గురి అయిన భూములకు సంబంధించిన వారిని రీహ్యాబిలిటేట్ చేస్తారు. ఆ వ్యక్తులు జీవన భృతిని కోల్పోతే, సరిగ్గా కాంపెన్‌సేట్ చెయ్యాలని యాక్ట్‌లో ఉంది. వేలాది మంది రైతులు ఈ నాలుగు ప్రధానమైన ప్రాజెక్టుల క్రింద వ్యవసాయ భూములను కోల్పోయారు. ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం డబ్బుతో వేరే చోట భూములు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి ఉంది. జీవనభృతిని కోల్పోయారు. వారికి న్యాయం జరిగిందా లేదా, సరిగ్గా కాంపెన్‌సేషన్ ఇచ్చారా, లేదా అనేది తెలుసుకోడానికి స్టడీ చేశారు. రైతులకు ఇచ్చిన డబ్బు చాలదని చెప్పగలిగారు. దానిపై లోయర్ కోర్టుకు, హైకోర్టుకు, చివరకు సుప్రిం కోర్టుకు పోయిన దాని మీద డిక్రీస్ క్లియర్ చెయ్యాలని వచ్చిన మాట వాస్తవం. అటువంటి కేసులు క్లియర్ చెయ్యడానికి, ప్రత్యేకంగా డ్రైవ్ తీసుకుని రాబోయే ఆరు మాసాలలోనో, సంవత్సరంలోనో అని స్పెసిఫిక్‌గా ఒక డేట్‌లో కోర్టు తీర్పులను అమలు చెయ్యడానికి చర్యలు తీసుకుంటారా? చాలా మంది పేదలకు ఆ రోజున అవగాహన లేక కోర్టులకు పోని పరిస్థితి ఉంది. అటువంటి వారికి లోక్‌అదాలత్‌ల ద్వారా లేదా స్పెషల్ కోర్టుల ద్వారా న్యాయం చెయ్యడానికి చూస్తారా? మరొక విషయం. రీహ్యాబిలిటేషన్ మెజర్స్ తీసుకోడానికి కమిటీలను ఏర్పాటు చేస్తారా? పెద్ద ప్రాజెక్టుల క్రింద ముంపుకు గురి అయితే రీహ్యాబిలిటేషన్ కమిటీలు వేస్తారు. రీహ్యాబిలిటేషన్ మెజర్స్ అన్నీ పూర్తి అయ్యే వరకూ ఆ కమిటీలు ఫంక్షన్ అవుతాయి. ఈ నాలుగు ప్రాజెక్టులకు కమిటీలు లేవు.అటువంటి కమిటీలు వేసి , ఆ కార్యక్రమం పూర్తిగా అయ్యేవరకూ కొనసాగించే ఆలోచన ఉందా? ఈ సమస్య మీద ముఖ్యమంత్రిగారు చాలా సార్లు స్పందించి ప్రత్యేకంగా చర్య తీసుకుంటామని చెప్పారు. కానీ వాస్తవంగా ఆశించిన తీరులో చర్యలు తీసుకోలేదు. దాని కోసం మంత్రిగారు ఈ సెషన్ అయ్యేలోగా ప్రత్యేకంగా ఆ ప్రాజెక్టులకు సంబంధించిన శాసన సభ్యులతో సమావేశం పెట్టి, నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ కడియం శ్రీహరిః ఇది ల్యాండ్ ఎక్విజిషన్, రిలీఫ్ అండ్ రీహ్యాబిలిటేషన్‌కు సంబంధించిన ప్రశ్న. నాలుగు ప్రాజెక్టులకు సంబంధించి అడిగారు. బహుశా వివరంగా సమాధానం చెప్పడానికి కొంచెం ఇబ్బందికరంగా ఉంటుంది. సభ్యులు అడిగినట్లుగా,

సభ ద్వారా కాకుండా ఎం.ఎల్.ఎలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమస్యలను పరిష్కరించడానికి ఈ నెల 30 వ తేదీ సమావేశాలు ముగిసే లోగా ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేస్తాను. గతంలో కూడా ఒకసారి ఏర్పాటు చేశాను. వారి నుంచి రిప్రజంటేషన్స్ తీసుకున్నాను. వాటి మీద రు. 5 కోట్ల 75 లక్షల విలువ గల కొన్ని పనులు రికమెండ్ చేస్తూ, వాటి శాంక్షన్ కోసం ప్రపంచ బ్యాంక్‌కు పంపాము. మిగతా వర్క్స్ ఉంటే, వివరంగా చర్చించుకోడానికి శాసన సభ్యులతో కూర్చుని సలహాలు తీసుకుంటాము. ఇంతకు ముందు కూడా ఆ రకంగా సమావేశమయి, కొన్ని ఆర్ అండ్ ఆర్ వర్క్స్ కంప్లీట్ చేశాము. గవర్నమెంట్ కమిటెడ్‌గా ఉంది. ప్రాజెక్టులు కట్టిన చోట ల్యాండ్ కాంపెన్‌సేషన్ చెల్లించే విషయంలో, రీహ్యాబిలిటేట్ చేసే విషయంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. ఎ.ఐ.బి.పి, ఎ.పి ఐఐఐ, స్టేట్ ఫండ్స్ ద్వారా ఈ కార్యక్రమాలను చేపడుతున్నాము. ఎట్టి పరిస్థితిలోను అన్ని చర్యలనూ తీసుకుంటాము. గౌరవ సభ్యులతో సమావేం ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకుంటాము. లేదా మీరు పర్మిషన్ ఇస్తే ప్రాజెక్టవైజ్ సమాచారం ఉంది. చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః గౌ. మంత్రిగారి అప్రోచ్‌ను అప్రీషియేట్ చేస్తున్నాము. వారి డెసిషన్‌ను వెల్‌కం చేస్తున్నాము. ఆ సమావేశం త్వరలోనే ఏర్పాటు చేసి, మీటింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, చర్యలు అమలు జరిగేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః నేను ఇంతకు ముందే చెప్పాను. గౌరవ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు వారి నుంచి 277 పనులకు ప్రతిపాదనలు వస్తే, వాటిలో 145 పనులు ఆర్ అండ్ ఆర్ గైడ్‌లైన్స్ క్రింద రు. 5 కోట్ల 57 లక్షల 45 వేలు విలువ గలవి మంజూరు కోసం ప్రపంచ బ్యాంకుకు పంపాము. త్వరలోనే వాటికి అప్రూవల్ వస్తుంది. చేపడతాము. మిగతా పనుల కోసం సంబంధిత శాసన సభ్యులతో ఈ శాసన సభ సమావేశాలు ముగిసే లోగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, వారి సూచనలు తీసుకుని, తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## శ్రీకాకుళం జిల్లాలో బందరువానిపేటకు వంతెన నిర్మాణం

ప్రశ్న నెం 195 (4178)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. శ్రీకాకుళం జిల్లా, గార మండలంలోని మత్స్యకారుల గ్రామమైన బందరువానిపేటను చేరుకోడానికి ఒక వంతెనను నిర్మించడం కోసం నాబార్డ్ నిధులను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే ఈ వంతెనను ఎప్పటిలోకా పూర్తి చేస్తారు?

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః**

అ. అవునండీ.
ఆ. ప్రాజెక్ట్ కోసం టెండర్‌ను పిలవడమయింది. వాటిని 28.3.2002 వ తేదీన తెరవడమవుతుంది. ఈ వంతెనను 18 మాసాల కాలం లోపలపూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః మేడమ్ స్పీకర్, శ్రీకాకుళం జిల్లాలోని గార మండలంలో వంతెన శాంక్షన్ అయినదని చెప్పారు. చాలా సంతోషం. టెండర్స్ పిలుస్తామని అన్నారు. క్రీక్ ఆ విలేజ్‌కి, కళింగపట్నానికీ మధ్యలో ఉంటుంది. ఆ క్రీక్‌లో వేసవి కాలంలో తప్ప ఎప్పుడూ నీరు నిలువ ఉంటుంది. కనుక వెంటనే టెండర్స్ కన్‌ఫర్మ్ చేసి అనతి కాలంలోనే చేపట్టాలని, పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః గత 28వ తేదీన టెండర్స్ తీసుకున్నాము. వర్షాకాలంలోగానే ఫౌండేషన్ వేసి, చేస్తాము.

## వాటర్ రెగ్యులేటరీ కమీషను

ప్రశ్న నెం.196 (3808 కె)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య - గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. త్రాగు నీరు లేదా సాగునీరు కోసం వాటర్ రెగ్యులేటరీ రెవ్యూ కమిషన్ల ద్వారా నీటి ఛార్జిలను పెంచడం, ప్రైవెటీకరణ ప్రతిపాదనలు వంటి వాటిని నియమించుకోవడం ద్వారా ప్రభుత్వం తన నీటి విధానాన్ని పునఃపరిశీలించడం జరుగుతుందా?
ఆ. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?
ఇ. ప్రస్తుత విధానం వల్ల స్వేచ్ఛగా నీటిని పొందే జన్మహక్కును కోల్పోయే అవకాశాలు లేవా?

**శ్రీ కడియం శ్రీహరిః**

అ. నీటి విధానాన్ని నిర్ణయించడానికి వాటర్ రెగ్యులేటరీ రివ్యూ కమిషన్లను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ విషయం ఇంకా పరిశీలనలోనే వున్నది.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు మేము వేసిన ప్రశ్నకు సమాధానంగా రెవ్యూ కమిషన్ ఏర్పాటు పరిశీలనలో ఉందని అన్నారు. సూటిగా రెండు విషయాలు అడుగుతున్నాను. Agenda for Economic Reforms - 39 page - Water will be supplied to Water Users' Association on value matric basis and Water Users' Association would have the freedom to decide how the cost should be distributed among the members. మీరు ఇచ్చిన జి.వొ 225, తేదీ 8.12.97 ప్రకారం ఉందా, లేదా? మరొకటి.

ఉ. 9-50

బోలెడంత సీపేజ్ వాటర్ వెళ్లిపోతుందనేది వాస్తవం. ఆ విధంగా నీరు దుర్వినియోగం అవుతున్నది. నిజమే. దానిని అరికట్టడంలో విఫలం అవుతుందన్నారు. శాసన సభ్యులు మాట్లాడుతున్న సందర్భంలో కూడా సీపేజ్ వాటర్ విషయం చెప్పారు.

మీరు వేసిన రివ్యూ కమీషన్ ఈ రకంగా రైతులను ముంచబోతున్నది. వాస్తవ విషయాలను చెప్పడాకి సిద్ధంగా వున్నారా, లేదా? రివ్యూ కమీషన్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఛార్జీల వసూలు ప్రభుత్వ విధాన పత్రంలో వివరంగా వ్రాసి పెట్టి వున్నది. ప్రభుత్వ విధాన పత్రంలో ఈ మాట వున్నదా, లేదా అనేది వివరంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. పైలట్ ప్రాజెక్ట్‌ను మీరు అమలుచేయబోతున్నారా, లేదా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- నర్సింహయ్యగారు చెప్పినట్లుగా జి.ఓ.ఎంఎస్. నెం.225 ద్వారా వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీ 1997వ సంవత్సరం డిసెంబర్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధానంగా ఈ వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీ మన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫైనాన్స్ కమీషన్‌ను చాలా సందర్భాలలో అబ్జర్వ్ చేయడం జరిగింది. ఏమని అంటే Expenditure on maintenance of irrigation sources should be met by the corresponding increase in levy and collection of watert charges from the beneficiaries of the Irrigation system. Though the State Government has been increasing periodically, it has been found to be inadequate to meet the full requirement of maintenance which includes staff salaries and wages of labour. దానిని బేస్ చేసుకుని వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేసుకోండని గైడ్ చేశారు. దాని ప్రకారం ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుని ఈ ఛార్జెను పెంచడం కానీ లేకపోతే ఓ అండ్ ఎమ్‌ను మీట్ అయ్యే విధంగా సెస్ కలెక్ట్ చేయడం కానీ చేయాలని చెప్పారు. దానిని ఆధారంగా చేసుకుని ఈ వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీ ఎలాంటి రెకమెండేషన్స్‌ను గవర్నమెంట్‌కు ఇవ్వలేదు. ఇప్పుడు దానిపైన ఏ రకమైన నిర్ణయాన్ని ప్రకటించడాకి అవకాశం లేదు. ఉదాహరణకు ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ వన్‌కు సంబంధించి రూ. 950 కోట్లు సిస్టం మోడర్నైజేషన్‌కు ఖర్చు పెడుతున్నాము. మనకు సెస్ రూపంలో ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ వన్‌కు సంబంధించి దాదాపు రూ. 70 కోట్లు, రూ. 80 కోట్ల కంటె ఎక్కువ రావడం లేదు. సెస్ ద్వారానే ఇంతో, అంతో చేయగలుగుతున్నామనేది కరెక్ట్ కాదు. ఆ సెస్ మెనిమమ్ మెయిన్‌టెనెన్స్‌కు అయినా వాళ్లకే ఇచ్చి చేయాలనేది ప్రభుత్వం యొక్క నిర్ణయం. వాటర్ సెస్ ఏ రకంగా కలెక్ట్ కాబడుతున్నదో అది ప్రభుత్వానికి రావడం లేదు. వాటర్ యూజర్స్ ద్వారానే ఓ అండ్ ఎమ్ వర్క్స్ చేయించాలనేది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన కాబట్టి ఇంకా ఈ వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీ ఎలాంటి రెకమెండేషన్స్ ప్రభుత్వానికి చేయలేదు. రెకమెండేషన్స్ చేయకుండానే ఏ రకమైన చర్యలు తీసుకుంటారనే ప్రశ్న ప్రస్తుతం ఉత్పన్నం కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మంత్రిగారికి తమ స్వంత ఉద్దేశ్యం అయితే రెవ్యూ కమిటి వచ్చిన తరువాత వేస్తామనేది నేను ఒప్పుకుంటున్నాను. స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ లోను విషయంలో కానీ ఎజెండా ఫర్ ఎకనమిక్ రిఫార్మ్స్ విషయంలో కానీ మీరు క్లియర్‌గా ఒప్పుకున్న మాట వాస్తవమా, కాదా? మీరు ఒప్పుకున్నది అమలుచేయబోతున్నారా? మీరు వేసిన కమీషన్ రిపోర్టు ఎంతసేపు కన్నీటితుడుపుగా, ప్రజలకు చెప్పలేదు అనుకోకుండా చెబుతున్నామని అనడమే వున్నది. అది కూడా ఇంగ్లీషులో వున్నది. ఎజెండా ఫర్ ద ఎకనమిక్ రిఫార్మ్స్ ప్రకారంగా మీరు ఈ పని చేస్తున్నారు. వారు ఇచ్చిన జి.ఓ.నే అమలు కాలేదని మంత్రిగారు అంటున్నారు. జి.ఓ.లోనే క్లియర్‌గా వున్నది. ఆ జి.ఓ. మీరు ఇచ్చినది కాదా? మీరు ఒప్పుకునన షరతుల ప్రకారంగా వున్నది. వాటిని ఆధారం చేసుకుని చేస్తున్నారా, లేదా? పాపం రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో దేవుడిచ్చిన భూమికి పన్నులా, అని తీసి వేస్తే భూమి మీద వున్న నీటికి మొత్తం ప్రపంచ బ్యాంకుల షరతుల ఆధారంగా డబ్బు తీసుకునేందుకు వెళ్లబోతున్నారని చెబుతున్నాను. అది కాదని చెప్పండి.

ఉ. 10-00

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు షరతులకు, వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీకి సంబంధం లేదు. వాస్తవంగా ఇరిగేషన్ సిస్టమ్స్ మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించిన సమస్య ఇది. ఓ అండ ఎం రాను, రాను చాలా కష్టం అవుతుంది. వాటర్ మేనేజ్‌మెంట్ చాలా కష్టమవుతుందని ఆలోచించి మనం వాటర్ రెగ్యులేషన్ యాక్ట్‌ను తీసుకురావడం జరిగింది. దాని

ద్వారా మనం డబ్ల్యు.యు.ఎ. ఏర్పాటు చేస్తున్నాము. ఎకరానికి రూ. 200 మాత్రమే వాటర్ సెస్ కలెక్ట్ చేయడం జరుగుతుంది. కలెక్ట్ చేసిన సెస్ మనం ఫార్మర్స్ బాడీస్‌కు ఇస్తున్నాము. వాళ్ల ద్వారానే ఓ అండ్ ఎం చేస్తున్నాము. ఒక్కొక్క ప్రాజెక్ట్ పైన సాలీనా ఉదాహరణకు నాగార్జునసాగర్ ప్రాజెక్టుపైన ఒక్క ఓ అండ్ ఎం కు వంద కోట్ల రూపాయలకు పైన ఖర్చు పెడుతున్నాము. మనకు సెస్ రూపంలో వచ్చేది చాలా తక్కువగా వున్నది. అయితే ఇక్కడ ప్రధానమైనది ఏమిటంటె వాటర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి జాగ్రత్తగా కెనాల్స్ లోపల వాటర్ డిస్‌ఛార్జ్ అయ్యేటట్లు చివరి వరకు టేలెండ్ భూములకు వాటర్ వెళ్లే విధంగా వాటర్ మేనేజ్‌మెంట్ చేయాలంటే ఓ అండ్ ఎం ను కూడా మనం చేయవలసిన అవసరం వున్నది. ఆ ఓ అండ్ ఎం కు సంబంధించి వాటర్ ఛార్జెస్ రివ్యూ కమిటీ ఆ ఓ అండ్ ఎం కు సరిపోను ఈ ఛార్జెస్‌ను కూడా పెంచుకుంటే బాగుంటుందనే ప్రతిపాదన ఫైనాన్స్ కమీషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చింది. అది ఇంకా పరిశీలనలో వున్నది. పెంచాలనే ఆలోచన కానీ, పెంచవద్దు అనే ఆలోచన కానీ ప్రస్తుతం మా దగ్గర లేదు. ఆ రివ్యూ కమిటీ ఏదైనా రెకమెండేషన్స్ ఇస్తే దాని పైన నిర్ణయం తీసుకుంటాము తప్ప రివ్యూ కమిటీ ద్వారా రెకమెండేషన్స్ రాక ముందే చేస్తారా, చెయ్యరా అనేది చెప్పడానికి సమాధానం ఇప్పుడు ఉండదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: - అధ్యక్షా, సుమారుగా 75 శాతం ప్రజలు నీరు మీద, వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. ఇది చాలా ప్రాధాన్యత గల అంశం. ఇరిగేషన్‌కు సంబంధించి ఇవిడుదల చేస్తున్న విధానపత్రంలోనే మీరు వ్యాలీ మీటర్స్ ద్వారా డబ్బు వసూలు చెప్పారు. అదే గాకుండా మీరు చెప్పిన ప్రకారంగానీ పేజ్ నెం. 39 ఎజెండా ఫార్ ఎకనమిక్ రిఫార్మ్స్‌లో మనం ఆంధ్ర దేశానికి సంబంధించి 40 వేల ఎకరాలకు ఈ రకంగా ఇస్తున్నామని చెప్పారు. మీరు ఒప్పుకున్న మాటే ఇది. నేను చెప్పేది కాదు. మీరు సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారు. ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్నారు. ఇది వాస్తవం కాదా చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, రాష్ట్రంలో ఎక్కడా కూడా వాల్యూ మీటర్స్ మెజర్‌మెంట్స్ మీద ఛార్జెస్ కలెక్ట్ చేయడం లేదు. ఎకరానికి రూ. 200 చొప్పున మాత్రమే వాటర్ సెస్ కలెక్ట్ చేయబడుతున్నది. సిస్టమ్స్ మోడరనైజేషన్ కొరకు ఎ.పి. త్రీ ద్వారా ఎస్.ఆర్.ఎస్.పి. మోడర్నైజేషన్ చేస్తున్నాము. జె.బి.ఐ.సి. సహాయంతో కె.సి. కెనాల్ మోడర్నైజేషన్ చేస్తున్నాము. ఎ.పి.ఇ.ఆర్.పి. ద్వారా చాలా ప్రాజెక్టుల క్రింద మనం మోడర్నైజేషన్ చేస్తున్నాము. వర్క్స్ టేకప్ చేస్తున్నాము. కెనాల్ సిస్టమ్‌ను మోడర్నైజేషన్ చేసి టేలెండ్ వరకు వున్న ఫార్మర్స్‌కు కూడా నీరు ఇవ్వాలనేది వాటర్ మేనేజ్‌మెంట్ చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన. ఆ వాటర్ మేనేజ్‌మెంట్ చేయాలి అంటే ఓ అండ్ ఎం ను కూడా ఎఫెక్టివ్‌గా మెయిన్‌టైన్ చేయవలసిన అవసరం వున్నది. దాని కొరకు ఈ వాటర్ మేనేజ్‌మెంట్‌కు తదనుగుణంగా వాటర్ ఛార్జెస్‌ను పెంచవలసిన అవసరం వున్నదని అనేక సందర్భాలలో అభిప్రాయ పడడం జరిగింది. ఆ అభిప్రాయాలకు అనుగుణంగానే వాటర్ రివ్యూ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ ఎలాంటి రెకమెండేషన్స్‌ను చేయలేదు. మేము ఏ రకమైన నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటి లాగే వచ్చే 1, 2 సంవత్సరాల లోపల వాటర్ ఛార్జెస్ పెంచే ఆలోచన కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేదు.

మేడమ్ స్పీకర్:- షార్ట్ నోటీస్ క్వశ్చన్ 4552-బి ............

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ...

మేడమ్ స్పీకర్:- రెండు సార్లు సమయం ఇచ్చాను. మీరు అడిగేది అడిగారు. వారు చెప్పేది చెప్పారు. ఇంకా ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను వివరంగా పేజ్ నెంబరుతో సహా చెప్పాను. ప్రపంచ బ్యాంకు అప్పుకు ఈ ప్రభుత్వం బానిస అయింది. వాస్తవంగా మీరు చేయబోయేది నిజం. రైతులను ముంచబోతున్నారు. 'ఆడలేక మద్దెల ఓడు ' అని

మీరు కావాలని రైతులను ముంచబోతున్నారు. పారిశ్రామిక వేత్తలకు రూ. 200 కోట్లు డిపర్మిషన్ ఒక్క సిమెంట్ కంపెనీకి ఇచ్చారు. అందుకని మంత్రిగారు సరైన సమాధానం చెప్పనందులకు నిరశనగా వారు చెప్పిన సమాధానానికి మేము సంతృప్తి చెందక మా సి.పి.ఐ. పక్షాన నిరశన తెల్పుతున్నాము.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, వారు ఒక ఛార్జ్ రైజ్ చేశారు. నేను దానికి సమాధాం చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్య:– ప్రొటెస్ట్ మేము చెప్పిన తరువాత మరల వారు చెప్పేది ఏమిటి మేడమ్.

మేడమ్ స్పీకర్:– మీరు రిప్లయ్‌లో చెప్పారు గదా?

శ్రీ కడియం శ్రీహరి:– కాదు మేడమ్. రాంగ్ మెసేజ్ వెళ్లింది. ఆయన చాలా తప్పు మాట్లాడారు. ఆయన తప్పు సమాచారం ఇచ్చారు. అది ప్రజలకు వెళ్లింది. రాష్ట్రంలోని ఇరిగేషన్ సిస్టమ్స్ అన్నిటిని మోడర్నైజేషన్ చేస్తున్నాము. ఫార్మర్ బాడీస్‌ను స్ట్రెంగ్తన్ చేస్తున్నాము. టేలెండ్ వరకు నీరు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి ప్రాజెక్టు క్రింద వున్న గ్యాప్ ఆయకట్టును బ్రిడ్జ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ రకంగా రైతులకు ఉపయోగపడుతున్నాము. ప్రపంచ బ్యాంక్ నిధులను తీసుకువచ్చి ఇరిగేషన్ సిస్టంను ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మేము రైతులను మోసం చేయడం లేదు. అది అర్థం చేసుకుంటే మంచిది.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, .....

మేడమ్ స్పీకర్:– నర్సింహయ్యగారు కూర్చోండి. మీరు ప్రొటెస్ట్ చెప్పారు గదా?

SRI ASADUDDIN OWAISI (Charminar): You tell the Government. Why only Members? What about Ruling Party? You tell them. Do the rules not apply to them?

శ్రీ నోముల నర్సింహయ్య:– ఇది పద్ధతి కాదు మేడమ్. ఆయనను మాట్లాడడానికి ఎలా ఎలౌ చేస్తున్నారు? నాకు ఒక్క నిమిషం సమయం ఇవ్వండి. ఆయన ఆరోపణలు చేశారు.

మేడమ్ స్పీకర్:– నర్సింహయ్యగారు నేను ఎలౌ చేయడం లేదు. మీరు ప్రొటెస్ట్ చేశారు గదా? మీ పైన ఏమి ఆరోపణలు చేశారు? మీ పైన ఆరోపణలు చేయలేదు గదా?

శ్రీ నోముల నర్సింహయ్య:– నేను తప్పు మాట్లాడినట్లు చెప్పారు.

మేడమ్ స్పీకర్:– మీరు ప్రొటెస్ట్ చేశారు. నేను చెప్పేది వినండి. అందుకని నేను చాలా సందర్భాలలో సభ్యులకు చెబుతున్నాను. మీరు ప్రొటెస్ట్ చేస్తే ఫరవాలేదు కానీ ప్రొటెస్ట్ చేసేటప్పుడు సబ్జెక్ట్ లోకి వెళ్లి మాట్లాడిన తరువాత గవర్నమెంట్ క్లారిఫై చేయాలి గదా?

శ్రీ నోముల నర్సింహయ్య:– ఇదెక్కడి సాంప్రదాయం?

మేడమ్ స్పీకర్:- నేను వెరిఫై చేస్తాను. నర్సింహయ్యగారు నన్ను చెప్పనియ్యండి. నేను ఒకానొక సందర్భంలో ఫ్లోర్ లీడర్స్ అందరిని పిలిచి చెప్పాను. ప్రొటెస్ట్ చేసిన తరువాత గవర్నమెంట్ దగ్గర నుంచి మరల వస్తే నేను అప్పుడు కూడా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఏమి చెప్పామంటె మనం మాట్లాడుతున్నప్పుడు కానీ, ప్రొటెస్ట్ చేస్తున్నప్పుడు కానీ తిరిగి గవర్నమెంట్‌ను ఏదో ఒక విదంగా అనకుండా ప్రొటెస్ట్ చేస్తే ఫరవా లేదు కానీ మరల మీరు స్పీచ్‌లోకి వెళ్లి ప్రొటెస్ట్ అనేది చెబితే దానికి గవర్నమెంట్ క్లారిఫై చేయాలి గదా? మీరు సబ్జక్ట్‌లోకి వెళ్లకపోతే ఫరవాలేదు. సబ్జక్ట్‌లోకి వెడతారు. మరల గవర్నమెంట్ దగ్గర నుంచి తిరిగి ఏమీ చెప్పవద్దు అంటారు. ఇది కరెక్ట్ కాదు. రికార్డులు వెరిఫై చేయనియ్యండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- నేను ప్రొటెస్ట్ చేశాను మేడమ్. తప్పు మాట్లాడినట్లు వారు చెప్పారు కాబట్టి ఒక్క నిమిషం నాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- నేను రికార్డ్స్ వెరిఫై చేస్తాను. మీరు ప్రొటెక్ట్ చేసేటప్పుడు మరల సబ్జక్ట్‌లోకి వెడితే ఎలా? సబ్జక్ట్‌లోకి వెళ్లకూడదు గదా? ఇప్పటికే మూడు సార్లు అవకాశం ఇచ్చాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- నేను సబ్జక్ట్‌లోకి వెళ్ల లేదు. నేను ప్రొటెస్ట్ చెప్పిన తరువాత వారికి అవాకాశం ఇచ్చారు. ఇది అన్యాయం.

మేడమ్ స్పీకర్:- మీరు సబ్జక్ట్‌లోకి వెళ్లి ప్రొటెస్ట్ చెబితే వాళ్లు జవాబు చెప్పాలి గదా? దయచేసి కూర్చోండి. అవకాశం మరల ఎలా ఇస్తాను? ప్రొటెస్ట్ చెప్పారు. దానికి ఎలాంటి అభ్యంతరం లేదు. దయచేసి వినండి. రికార్డ్స్ వెరిఫై చేస్తాను. జీరో అవర్ అయిన తరువాత రికార్డ్స్ వెరిఫై చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- రికార్డ్స్ వెరిఫై చేయవలసిన అవసరమే లేదు మేడమ్. ఆఫ్ మినిట్ సమయం ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మేడమ్ స్పీకర్:- ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్. మీరు ప్రొటెస్ట్ చెప్పడం లేదు గదా? నన్ను రికార్డ్స్ ఎందుకు వెరిఫై చేయనియ్యరు?

Dr. Y.S.RAJASEKHARA REDDY: In 10th Assembly a ruling was given by the Chair on 31-03-1999 with regard to making comments on the Members who staged walk-out or who were suspended from the House. Almost in a similar situation like this, the ruling was given on the point raised by Sri M.Kodanda Reddy.

ఉ.10.10

Regarding the other point raised by Sri M.Kodanda Reddy to restrain members from making comments on the walkouts and suspensions, I would like to draw the attention of the house to my earlier ruling given on 28th April, 1998 wherein I ruled that if any allegation of defamatory or incriminatory nature is made while registering the protest before walkout the Chief Minister or Minister or any other Member affected by such remarks has a right to rebut comment elucidate or explain to make the record straight even though the Member who made such comment did not present in the

House. ప్రొటెస్టు చేసేటప్పుడు కాని, వాకౌట్ చేసేటప్పుడు కాని , "if the Member makes any allegation of defamatory or incriminatory nature", you have to clearly look into this. నోముల నరసింహయ్యగారు ప్రొటెస్టు చేసేటప్పుడు గవర్నమెంట్ పాలసీని గురించే మాట్లాడాడా? లేకపోతే గవర్నమెంట్‌కు సంబంధించి మినిస్టర్ పైన డిఫమ్యాటరీగాగాని లేక ఇన్‌క్రిమినేటరీగాగాని ఏదైన మాట్లాడారా అన్న విషయాన్ని మీరు చెక్ చేయాలి. To preserve the reputation and to prevent the floor being used for levelling unsubstantiated charges it is not possible to impose total embargo to comment on protest and suspensions as suggested by Sri Kodanda Reddy unless the protest is free from personal charges and accusations. ఈ ప్రొటెస్టులో మంత్రిగారిపైన పర్సనల్ ఛార్జెస్ కాని అక్యుజేషన్స్ గాని లేదా అలిగేషన్స్ ఆఫ్ డిఫమ్యాటరీగా గాని లేక ఇన్‌క్రిమినేటరీ నేచర్‌గా గాని లేకపోతే ఆయనగారు మాట్లాడటం తప్పు అవుతుంది. you have to clearly look into this.

MADAM SPEAKER: That is why I wanted to verify the records.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- వెరిఫై చేయవలసిన అవసరం లేదు. మనమందరం కూడ ఇక్కడే ఉన్నాం . శ్రీహరిగారి పైన నరసింహయ్యగారు కొంచెం కూడ పర్సనల్ ఛార్జెస్ గాని ఇతరత్రా గాని అలిగేషన్స్ చేయలేదు.

MADAM SPEAKER: Let me verify the records.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- లెట్ మి వెరిఫై అని ప్రతిసారి చెప్పి అప్పటికప్పుడు ఆ ఇష్యూని సబ్‌సైడ్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. No, no, this is just not correct. ఇప్పుడు ఈ సభలోనే జరిగింది. ఆయన ఏమైన మినిస్టర్‌గారి మీద పర్సనల్ అలిగేషన్స్ చేశాడా? ప్రతిసారీ ఇట్లాగే చేస్తున్నారు అధ్యక్షా . ఇది అన్యాయం .

(అంతరాయం )

MADAM SPEAKER: I will call Narasimhaih Garu and I will call the Minister. ....నరసింహయ్యగారు వినండి. వినకపోతే ఎట్లా? Let me verify the records. Please listen.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రొటెస్టు చేశాక మాట్లాడవద్దు అని మీరు రూలింగ్ ఇవ్వండి.

MADAM SPEAKER: You want my Ruling. Then, I will give my Ruling.

శ్రీ నోముల నర్సింహయ్య : అవును మేడమ్. ఇప్పుడే రూలింగ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :- మీరు ఇప్పుడే కదా చెప్పింది. నేను రికార్డ్సు వెరిఫై చేస్తాను. మిమ్మల్ని, మినిస్టర్‌గారిని కూడ పిలుస్తాను. వెరిఫై చేశాక I will give my Ruling.

DR.Y.S.RAJASEKHARA REDDY: This is not correct.

SRI ASADUDDIN OWAISI: How can the Minister speaks after protest?

MADAM SPEAKER: Let me verify the records. What is wrong in it?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, you should not allow them.

మేడమ్ స్పీకర్ :- నేను వెరిఫై చేస్తానన్నాను కదా !

(అంతరాయం )

మీరు వినాలి కదండీ ! నేను రికార్డ్స్ వెరిఫై చేస్తాను. Let me have a look into it. What is wrong in it?

శ్రీ నోముల నర్సింహయ్య :- మేము ప్రొటెస్టు చేశాక, వాకౌట్ చేశాక కామెంట్ చేయడం ఏమిటి?

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు (సిద్ధిపేట):- అధ్యక్షా .....

MADAM SPEAKER: No, I will not allow anybody. నేను లోపలకు వెళ్లి రికార్డ్స్ వెరిఫై చేస్తాను. I will call Narasimhaiah Garu and the Minister to my Chambers.

(అంతరాయం )

Remaining questions are deemed to have been answered. Question House is over. Now, tea break for ten minutes.(The House then adjourned for a tea break at 10.16 a.m. )

( తేనీటి విరామం తర్వాత ఉ.  గం .10.52 ని.లకు సభ తిరిగి సమావేశమైంది.)
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)
**సభా కార్యక్రమము**

శ్రీ నోముల నర్సింహయ్య :– అధ్యక్షా, వాటర్ రెగ్యులేటరీ కమిషనుకు సంబంధించిన విషయంలో నేను ప్రొటెస్టు చెప్పిన తర్వాత కూడా మినిస్టరు గారు తిరిగి మాట్లాడటం అనేది సభా సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉందని నేను భావిస్తున్నాను. ప్రొటెస్టు చేసి,వాకవుట్ చేశాక కూడా ఇలా చేయడం వల్ల ప్రతిపక్షాల వాకవుట్‌కు, ప్రొటెస్టుకు విలువ లేని పరిస్థితి ఉంది.  దయచేసి మిమ్మల్ని రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: I give my ruling.

డా.ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– ఈ శాసనసభ అయిపోయేలోగా ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :– ఈ శాసనసభ అయ్యేలోగా ఇస్తాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :– మేడమ్ స్పీకర్, నేను సబ్జెక్టు లోకి పోవడం లేదు.  ఎందుకంటే, వాకవుట్, ప్రొటెస్టు అనేవి ప్రతిపక్ష సభ్యులకుండే సాంప్రదాయం.  వారికి ప్రొటెస్టు చేసే అంశం ఉంటే ప్రొటెస్టు చేస్తారు.  చేశాక మళ్ళీ మినిస్టర్లు కామెంట్ చేయడం అనేది మంచిది కాదు.

MADAM SPEAKER: I will give my ruling.ఈ సెషను అయ్యేలోగా I will give my ruling.
డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అంతకోపమైతే ఎట్లాగమ్మా?

మేడమ్ స్పీకర్ :– నాకెందుకు కోపం వస్తుంది?  మీరు స్పీకరు పైన మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేస్తున్నారు.  I will not allow anybody.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– మీరు రూలింగ్ ఇచ్చేటప్పుడు ..

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

MADAM SPEAKER: I will give you opportunity.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, మీరు రూలింగ్ ఇచ్చేటప్పుడు నేను ఇంతకు ముందు కోట్ చేసిన పేజీ 25లో, ఎట్టి పరిస్థితులలో Unless a protest is free from personal allegation and accusation. అనేది గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను.  అట్లాగే, ప్రొటెస్టు చెప్పినపుడు గాని, వాకవుట్ చేసేటప్పుడు గాని If at all, an allegation of defamatory or incriminatory nature is made while registering protest before walk-out the Chief Minister or any Minister or any other Member affected by such remark has a right to rebut the comment.  ఆ విషయాన్ని గుర్తు

పెట్టుకోమని కోరుతున్నాను. ఎందుకంటే, నాకు తెలిసి It is an established parliamentary practice. వాకవుట్ గాని, ప్రొటెస్టు గాని, ఒక పర్టిక్యులర్ సమస్య గురించి అర్ధ గంటో, గంటో చర్చ జరుగుతుంది. చర్చ జరిగేక, ఉదాహరణకు రైతుల ఆత్మహత్యల గురించి .. ..

మేడమ్ స్పీకర్ ః– సబ్జెక్టులోకి వెళ్లకండి. I will not allow.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– మీరు రూలింగ్ ఇచ్చేటప్పుడు దీనిని కన్సిడరేషనులో పెట్టుకుని రూలింగు ఇవ్వమని కోరుతున్నాను. అందుకనే ఈ చిన్న ఉదాహరణ మీ దృష్టికి తెస్తున్నాను.

మేడమ్ స్పీకర్ ః– ఉదాహరణలు అక్కరలేదు. మళ్లీ ఎమోషన్సు వస్తాయి. అవసరం లేదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– వినండమ్మా. మీకు ఓపిక లేకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్ ః– ఎలాగండీ? రూలింగు ఇస్తానని చెప్పాను. ఇదేం సంప్రదాయం?

(కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుంచి అంతరాయం)

రూలింగిస్తానని చెప్పాను. మళ్లీ పత్తి రైతుల దగ్గరకెడతారెందుకు? I will not allow to speak on the subject. మళ్లీ సబ్జెక్టులోకి వెళ్లడం ఏమిటి? What is this? I will give my ruling. రూలింగిస్తాను.

(అంతరాయం)

I will not allow to speak on the subject.

ఎజెండాలో ఉండే ఇష్యూల మీద డిస్కస్ చేసే ఉద్దేశం మీకు లేదు. ఎన్నో ఇష్యూస్ ఉన్నాయి. నేను రూలింగ్ ఇస్తాను. I will give ruling. రూలింగిస్తానన్నాను. ఏం సంప్రదాయమండీ.

రూలింగ్ ఎలా ఇవ్వాలో కూడా మీరే చెబితే ఎట్లా? I will give ruling. కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః–How can they do that? మైకు ఎట్లా కట్ చేస్తారు? How can you switch off the mike to our leader?

MADAM SPEAKER: Please resume your seats.

## రాజీవ్ రహదారిని రోడ్ డివైడర్‌తో నాలుగు లేన్ల రోడ్డుగా మార్చుట

సల్ప వ్యవధి ప్రశ్న –196 ఎ(4552–ఎ)

సర్వశ్రీ బొమ్మా వెంకటేశ్వర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు(మంథని), జె. రత్నాకరరావు, ఎన్. దివాకరరావు(లక్సెట్టిపేట), టి. జీవన్‌రెడ్డి, ఆర్. పాపారావు(సిరిసిల్ల), కె. సత్యనారాయణగౌడ్(చొప్పదండి) – రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలను తెలిపెదరా ? ః

అ. తొలుత, రాజీవ్ రహదారిని రోడ్ డివైడర్‌తో నాలుగు లేన్ల రోడ్డుగా హైదరాబాదు నుండి గోదావరిఖని వరకూ నిర్మించాలని డిజైన్ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. ఆ రోడ్డును రోడ్ డివైడర్ లేకుండా రెండు లేన్ల రోడ్డుగా నిర్మించారా?

ఇ. ఆ రోడ్డుపై ట్రాఫిక్ చాలా రెట్లు పెరిగిన విషయం, ప్రతిరోజు అనేక ప్రమాదాలు జరుగుతున్న విషయం వాస్తవమేనా?

ఈ. అయినచో ఆ రోడ్డును రోడ్ డివైడర్లతో నాలుగు లేన్ల రోడ్డుగా చేయాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ) ః–**

అ. లేదండీ.

ఆ. అవునండి.

ఇ. మరియు ఈ . లేదండీ

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ ః– అధ్యక్షా, ఇది తెలంగాణా డిస్ట్రిక్ట్‌లో 5 జిల్లాలకు సంబంధించిన రోడ్డు. ఇది హైదరాబాదు, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలకు సంబంధించిన రోడ్డు. ఎడిబి ప్రాజెక్టు నుంచి 1992 నుంచి 1998 వరకూ కంప్లీట్ చేయడం జరిగింది. ఒరిజినల్‌గా 4 లేన్‌గా ప్లాన్ చేయడం జరిగింది. ట్రాఫిక్ డెన్సిటీ బాగా పెరిగింది. జ్యామెట్రికల్ మెయింటెనెన్సు చేయకుండా యు–టైపు, వి–టైపు కర్వ్స్, హైర్‌పిన్ బెండ్ కర్వ్స్ చాలా ఉన్నాయి. దీని వల్ల ప్రతిరోజూ దాదాపు 15 నుంచి 20 యాక్సిడెంట్సు అవుతున్నాయి. దీన్ని గురించి పిడబ్ల్యుడి మంత్రి గారికి సరైన ఇన్ఫర్మేషను ఇవ్వలేదు. 21 పోలీసు స్టేషన్స ఏరియా కవర్ అవుతోంది. చాలా యాక్సిడెంట్సు రిపోర్టవుతున్నాయి. మేము పెళ్లిళ్ల కంటే కూడా చావులకే ఎక్కువ వెళ్లే పరిస్థితి వచ్చింది. ఇంట్లో ఫోన్ ఫెసిలిటీ ఉంటే కరీంనగరు నుంచి హైదరాబాదుకు వెళ్లేక క్షేమంగా చేరినట్టు ఫోను చేయాలనే పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో పార్కింగ్ జోన్స్ లేవు. 4 లేన్సు చేయాల్సిన అవసరం ఉంది. మాకు రైల్వే లైను లేదు. ఏర్‌బేస్ లేదు. దయచేసి తెలంగాణా ప్రాంతం, 5 జిల్లాలకు సంబంధించిన రోడ్డును ఇంప్రూవ్‌మెంటు చేయాల్సిన అవసరం ఉంది. దయచేసి, చిత్తశుద్ధి లేదని అనడం లేదు. కాని నేషనల్ హైవే అథారిటీ నుంచి గాని, నేషనల్ హైవేగా చేయడం గాని చేసి, బిఓటి స్కీంగా కర్వ్స్ డెవలప్ చేసి, 4 లేన్‌గా చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణ చెబుతాను. మాప్రాంతాన్ని నెగ్లెక్టు చేశారనడానికి కారణం ఏమిటంటే, నేషనల్ హైవే విజయవాడ నుంచి పూనా వయా హైదరాబాదు వేసి, మచిలీపట్నం వరకూ 60 కిలోమీటర్లు ఎక్స్టెండ్ చేశారు. దానిని ఇంప్రూవ్‌మెంటు చేశారు. విజయవాడ నుంచి మచిలీపట్నం అవసరం ఉంది కాబట్టి ఇంప్రూవ్ చేశారు. కాని మాది 5 జిల్లాల హెడ్‌క్వార్టరు గురించి అడుగుతున్నాము.

ఉ . 11 .00

అదేవిధంగా, ఢిల్లీ, బాంబే, బెంగుళూరు పద్ధతిలో ప్రైంమినిస్టర్ స్క్వాడర్యాంగిల్ టైప్ స్కీం ఉంది . ఢిల్లీ నుండి బాంబే, బెంగుళూరు, చెన్నై, ఈ విధంగా ఢిల్లీ నుండి దేశమంతా బాంబే టు బెంగుళూరు నుండి హైదరాబాదు కవర్ అయేవిధంగా గోదావరిఖని రోడ్ 225 కిలోమీటర్లు కవర్ అయే అవకాశం ఉంది . ఇందులో డిజయిన్ బాగుంటుంది . బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ క్రింద ప్రభుత్వానికి ఇన్వెస్ట్‌మెంట్ ఉండదు . ఆ విధంగా అయినా చేయవచ్చు . నేనల్ హైవే ఆఫ్ ఇండియాను రిక్వెస్ట్‌చేసి చేయడానికి కూడా అవకాశం ఉంది . మంత్రిగారి చిత్తశుద్ధిపై ఎలాంటి అనుమానాలు లేవు .

కాని అధికారులు మిమ్ములను సరిగా గైడ్ చేయడంలేదు . మీరు దయచేసి పి డబ్ల్యుడి డిపార్ట్మెంట్, ముఖ్యంగా రోడ్స్, అసిస్టెంట్ ఇంజనీర్, కంట్రాక్టర్లు చెప్పినవిధంగా పనులు చేస్తున్నారు తప్ప ఎంఎల్ఏలు, ప్రజాప్రతినిధులు చెప్పినవి మంత్రిగారి దృష్టికి రావడంలేదు . మీరు చాలామంచి పనులు చేస్తున్నామని అనుకుంటున్నారు . వారు చెప్పిన ప్రపోజల్స్ను ఆలోచించండి . ప్రజాప్రతినిధుల రిప్రజెంటేషన్ తప్పకుండా కన్సిడర్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ జి రామకృష్ణా రెడ్డి : మేడమ్ స్పీకర్, కరీంనగర్ జిల్లాలో మొన్న 6 . 3 . 2002 నాడు కోడుముంజాలో జరిగిన బ్లాస్టింగ్ వలన కాంక్రీట్ క్రషింగ్ గానీ , స్టోన్ క్రషింగ్ గానీ ఎటువంటి పనులు జరగకుండా అన్ని రకాలుగాను సీజ్ చేశారు . మా జిల్లాలో పూర్తిగా వరల్డ్ బ్యాంకు నిధులతో రు 630 కోట్లతో ఒక కెనాల్ లైనింగ్ ప్యాకేజీ నడుస్తున్నది . మరొక రు 400 కోట్లతో స్పెషల్ రోడ్ ప్యాకేజి నడుస్తున్నది .

శ్రీ టి జీవన్ రెడ్డి : ఈ ప్రశ్నతో సంబంధం లేదు మేడమ్ .

శ్రీ జి రామకృష్ణా రెడ్డి : స్పెషల్ మెన్షన్ మేడమ్ .

శ్రీ జె రత్నాకర రావు : మేడమ్, హైదరాబాదు నుండి గోదావరి ఖని రోడ్ నేషనల్ హైవే రాజీవ్ రహదారిలో చాలా ఎక్కువగా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి . యాక్సిడెంట్స్ చూడని రోజు లేదు . అందువలన రాత్రులు ఆ రోడ్లో ప్రయాణం చేయాలంటే కూడా ఇబ్బందికరంగా ఉంది . అందువలన మంత్రిగారిని కోరేది రోడ్ను వీలయినంతవరకు వెడల్పు చేయాలని కోరుతున్నాను . ప్రతిరోజూ యాక్సిడెంట్సు జరుగుతుండడం వలన చాలా ఇబ్బందికరమైన పరిస్థితి అక్కడ ఉంది . కొన్ని రోడ్లు వేసేప్పుడు శాసనసభ్యుల సూచనలు కూడా తీసుకుని వేస్తే బాగుంటుంది . వరంగల్ నుండి రాయపట్నం వరకు రు 100 లతో వేసిన రోడ్ ఈనాడు బండ్లు కూడా పోయే పరిస్థితి లేదు . అవసరం లేని చోట ఖర్చు చేయడం కాకుండా ప్రజలకు ఎక్కడ అవసరమో అక్కడ పనులు చేస్తే అవి ప్రయోజనంగా ఉంటాయి . ప్రతిరోజు అక్కడ జరుగుతున యాక్సిడెంట్స్కు , వాసనకు ముక్కుమూసుకుని పోవలసిన పరిస్థితి ఉంది కాబట్టి ఈ విషయంపై మంత్రిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ టి జీవన్ రెడ్డి : అధ్యక్షా, రాజీవ్ రహదారి ఉత్తం తెలంగాణా జిల్లాలను కలిపే ప్రధాన రహదారి . మిత్రులు చెప్పినట్లు అక్కడ రైల్వే సౌకర్యం లేదు . పూర్తిగా రోడ్ సౌకర్యాలపై ఆధారపడి ప్రయాణం చేస్తున్నవాళ్లం . ఈ రోడ్లో ప్రతినిత్యం యాక్సిడెంట్లు జరగని రోజు లేదంటే అతిశయోక్తి కాదు . దానికితోడు హైదరాబాదు నగరానికి వచ్చే ఇసుకలారీలు కూడా దీనిపై ప్రయాణం చేస్తుంటాయి . దీనిని 4 లైన్ల రోడ్గా చేయాలని కోరుతున్నాను . మలుపులలో ఓవర్టేకింగ్లను అదుపుచేయడానికి రోడ్ డివైడర్లను ఏర్పాటుచేయండి . హెవీ వెహికల్స్కు సంబంధించి స్పీడ్ చెకింగ్ స్క్వాడ్లను ఏర్పాటుచేసి స్పీడ్ కంట్రోల్ చేయడానికి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ ఆర్ పాపారావు : అధ్యక్షా, కరీంనగర్ వెళ్లే రాజీవ్ రహదారిపై ప్రయాణం చేయడానికి, వెనుకటి రోజుల్లో కాశీకి వెళ్లినవాడు తిరిగి వస్తారో రారోననే పరిస్థితి ఇప్పుడు రాజీవ్ రహదారిపై ప్రయాణం చేస్తున్న పరిస్థితి . కరీంనగర్ చేరేవరకు ఎన్నో యాక్సిడెంట్లు జరుగుతాయి . దీనిని నాలుగు లైన్లుగా చేయాల్సిన అవసరం ఉంది . సింగరేణి కాలరీస్, మంచిర్యాలకు కూడా దీనితో కనెక్షన్ ఉంది . కరీంనగర్కు రైల్వేసిస్టం లేదు . తప్పకుండా 4 లైన్ల సిస్టం చేయాలని కోరుతున్నాను .

శ్రీ డి శ్రీధర్‌బాబు ః ఈ రాజీవ్ రహదారి నెం. 17 చంద్రాపూర్ పాత నేషనల్ హైవే. ఇప్పుడు కూడా నేషనల్ హైవే చేసి ఇంటర్ స్టేట్ రోడ్‌గా చేసే ప్రతిపాదన ఉందా ? రాజీవ్ రహదారి వేసినప్పటి నుండి ఇప్పటివరకు చిన్న చిన్న కల్వర్ట్‌లు, బ్రీచెస్‌కు తగు జాగ్రత్తలు తీసుకోనందువలన చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. దీనిపై ఎక్కువ స్పీడ్‌లో వెళ్లే మోటారు వాహనాలను కంట్రోల్ చేసే ప్రతిపాదన ఉందా ? రోడ్ మొబైల్ పోలీస్ పార్టీలను పెడితే, రోజూ అక్కడ 10, 20 యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి కాబట్టి నివారించడానికి అవకాశం ఉంటుంది. దీనిపై శ్రద్ధ వహించి గౌరవ మంత్రిగారు, హోంమంత్రిగారు రెండు డిపార్ట్‌మెంట్స్ కలిసి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ దివాకర రావు ః అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత గల రోడ్డు. ముఖ్యంగా ఈ రోడ్డు మంచిర్యాల మీదుగా పోతుంది. 16 హై వే నిజామాబాద్ నుండి జగదల్‌పూర్ టచ్ అవుతుంది. మధ్యప్రదేశ్, నాగపూర్ ఈ ప్రాంతం నుండి పోతుంది. దీనిని 4 లైన్ చేయాలని కోరుతున్నాను. ఇక్కడ యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి తప్పకుండా సూచనబోర్డులు పెట్టడంతో పాటు, స్పీడ్ పోకుండా కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది. మూడు రోజుల క్రితం ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు అన్సారీ యాక్సిడెంటులో చనిపోవడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకుని తప్పకుండా రోడ్ వైడెనింగ్ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ టి వెంకట రమణా రెడ్డి ః రాజీవ్ రహదారి కరీంనగర్ నుండి వెళుతుంది. నా మెట్‌పల్లి నియోజకవర్గానికి ఈ రోడ్ నుండి వెళ్లవలసి ఉంటుంది. నిన్న నాకు వచ్చిన ఆలోచన ఏమిటంటే, నా వెల్‌విషర్ ఒక పెద్దమనిషి చనిపోతే రాత్రి 11 . 00 గంటలకు వెళ్లి చూడవలసి వచ్చింది. అక్కడనుండి ఎన్ హెచ్ 7 మీదుగా రావాలి. రాజీవ్ రహదారి మీదనుండి పోదామని మా తమ్ముడు అన్నప్పుడు నేను అన్నాను. ఆ విధంగా పోతే రేపు నా సంతాపసభ జరుగుతుంది అని. అక్కడ కల్వర్ట్స్ వెడల్పు చేయడం మాత్రమే కాకుండా ప్రతి గ్రామంలోనూ గ్రిల్స్ పెట్టి ప్రజలు రోడ్‌మీదకు రాకుండా తగుచర్యలు తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె సత్యనారాయణ గౌడ్ ః రాజీవ్ రహదారి రోడ్‌ను ఆనుకుని 12 కిలోమీటర్ల దూరంలో నా నియోజకవర్గంలోని చిలువకోడూరు వద్ద ఒక ప్రాజెక్టును ప్రతిపాదించిరు. ఇది దాదాపు 3 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉంది. ఇది నిర్మాణం చేస్తే ఆదిలాబాద్ పోవడానికి ఇది దగ్గరి దారి అవుతుంది అనే ఉద్దేశ్యంతో దీనిని ప్రతిపాదించడం జరిగింది.
ఉ.11.10

ఇది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వుంది. దయచేసి మంత్రిగారు దానిని క్లియర్ చేయాలని మనవి చేస్తున్నాను. రోడ్డు డివైడర్లను ఏర్పాటు చేయాలని, రోడ్లపై సైన్ బోర్డ్‌లను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ఇప్పుడు సభ్యులందరూ వారి యాంగ్జైటీని చెప్పారు. బేసిక్ ఇష్యూ ఏమిటంటే, ఇతర దేశాలతో మనం పోల్చి చూసుకుంటే, ప్రధాన హైవేస్ కాని, ఇంపార్టెంట్ హై ట్రాఫిక్ కారిడార్ రోడ్స్ కాని, the very approach of the Department is unscientific. అశాస్త్రీయమైన అప్రోచ్ వుంది. టౌన్స్‌లో బైపాస్ రోడ్లు వేస్తున్నారు. రోడ్డు వేసిన కొద్ది రోజుల పాటో, కొద్ది నెలల పాటో అది ఫ్రీగా వుంటుంది. తరువాత పర్మిషన్స్ ఇవ్వడం, రష్ కావడం, రోడ్డు మీదకు వెళ్లలేకపోవడం జరుగుతోంది. ఈనాడు రాజీవ్ రహదారిపై భయంకరమైన యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కర్వ్స్ రిమూవ్ చేసి ఇంపార్టెంట్ ప్లేసెస్ దగ్గర బైపాస్ రోడ్స్‌ను నిర్మించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, ఇది ప్రాముఖ్యం కలిగిన రోడ్డు కాబట్టే మొట్టమొదటిసారిగా రు.163 కోట్ల ఎ.డి.బి. ఆర్థిక సహాయంతో టేకప్ చేసారు. టేకప్ చేసేటపుడు 'టు లైన్' రోడ్డుగా ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిట్ చేసారు. వెంకటేశ్వర్లు గారు 'ఫోర్ లైన్' రోడ్డుగా డిజైన్ చేసారా అని అడిగారు, కాదని చెప్పాము. ఇది 'ఫోర్ లైన్' రోడ్‌గా చేసే అవకాశం వుందా అని అడిగారు. స్టేట్ ప్రాజక్ట్‌లో లేదు. నేషనల్ హైవేకు ట్రాన్స్‌ఫర్ చేయమని కొంతమంది శాసన సభ్యులు అడిగారు. ఆ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాసింది. ఆ విధంగా నేషనల్ హైవే వారు తీసుకుంటేనే 'ఫోర్ లైన్' రోడ్డుగా వచ్చే అవకాశం వుంది. జీవన్ రెడ్డిగారు, చంద్రశేఖర రావు గారు చెప్పినట్లుగా యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను ఐడెంటిఫై చేసి, కర్వ్స్‌ను రిమూవ్ చేయడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు కాని, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం వంటి పనులను కాని చేపట్టడం జరుగుతుందని, ఎక్కడ అవకాశం వుంటే అక్కడ యాక్సిడెంట్లను తగ్గించడానికి తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు అన్నీ తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.196 b (4948 J) is postponed at the request of the member.

## జీ రో అ వ ర్

డా. ఎం.తిప్పేస్వామి (పలమనేరు)ః అధ్యక్షా, ఇది చిత్తూరు జిల్లాలో 4 నియోజక వర్గాలకు సంబంధించిన సమస్య. పలమనేరు సబ్ డివిజన్‌లో డి.ఎస్.పి.గా పని చేస్తున్న కేశవ రాజు నాయుడు అనే వ్యక్తి బడుగు, బలహీన వర్గాల వారిని ఇబ్బంది పెడుతూ, భయపెడుతూ, వారి మీద అక్రమ కేసులు పెడుతున్నారు. ఆ డి.ఎస్.పి. చట్టాన్ని అతిక్రమించి, అంతా తానే అనుకుని, బలహీన వర్గాల వారిని భయపెడుతున్నారు. ఎవరికైనా అన్యాయం జరిగి న్యాయం కోసం వెళితే, నాకు సి.ఎం. తెలుసు, మంత్రులు తెలుసు, ఎం.పి. లు తెలుసు, ఎం.ఎల్.ఎ.లు తెలుసు అని వారిని భయపెడుతున్నారు. ఎస్.సి., ఎస్.టి.లు న్యాయం కోసం వెళితే, వారి మీద కౌంటర్ కేసులు పెడుతున్నారు.

రీసెంట్‌గా పలమనేరు దగ్గర బైరెడ్డిపల్లి గ్రామంలో ఒక సంఘటన జరిగితే, బలహీన వర్గాలకు చెందిన ఒక మహిళా జడ్.పి. చెయిర్‌పర్సన్‌ను అవమానపరచి ఆమె గవర్నమెంట్ కారును సీజ్ చేసారు. సింగిల్‌విండో ఆఫీస్ దగ్గర ఒక చిన్న గొడవ జరిగింది. జడ్.పి. చెయిర్‌పర్సన్ హజ్బెండ్, మిగతావారు తిట్టుకోవడం జరిగింది. వారి మీద కేసులు పెట్టిన తరువాత ఆ మేటర్‌కు ఏ మాత్రమూ సంబంధమూ లేని జడ్.పి. చెయిర్‌పర్సన్ ఇంటికి వెళ్లి, ఆమె కారు తీసుకొచ్చి సీజ్ చేసి ఆమెను అవమాన పరిచారు. ఆ జడ్.పి. చెయిర్‌పర్సన్‌కు గన్‌మెన్‌ను కూడా ఇవ్వలేదు. ఆ సంఘటనలో డి.ఎస్.పి. అతిగా ప్రవర్తించారు. ఆ డి.ఎస్.పి. గారిని సస్పెండ్ చేయాలి. లేనట్లయితే, బలహీన వర్గాలు, ఎస్.సి./ఎస్.టి.లు చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుచేత ఆయనను ముందుగా సస్పెండ్ చేసి, ఆ తరువాత విచారణ జరపాలి.

రెండు నెలల క్రితం ఒక ఎస్.సి.పై చాలా అన్యాయంగా కేసు పెట్టారు. ఏమైనా మాట్లాడితే నేను తెలంగాణా వాడిని, పిట్టను కాల్చినట్లు కాల్చి పారేస్తా అని చెప్పడం జరిగింది. అందుచేత ఆ డి.ఎస్.పి. పై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.గోపాల కృష్ణా రెడ్డి ః అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను, దానిని తప్పకుండా సంబంధిత మంత్రి గారికి పంపిస్తాను. ఇప్పటికే మాకు ప్రాథమికంగా తెలిసింది ఏమిటంటే, చైర్మన్ గారి కారు తీసుకుని పోయి, కాంగ్రెస్ వారిలోనే రెండు వర్గాలు కొట్టుకుంటే, కారు సీజ్ చేసారని అన్నారు. నేను నోట్ చేసుకున్నాను.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి (పెదపల్లి): అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో 6-3-2002 నాడు కొడుముంజ విలేజ్‌లో బ్లాస్టింగ్ జరిగింది. అందులో 16 మంది చనిపోవడం జరిగింది, అనేక ఇళ్లు నేలమట్టం కావడం జరిగింది. దాని తరువాత కరీంనగర్ జిల్లాలో స్టోన్ క్రషింగ్ యూనిట్లు, బ్లాస్టింగ్ మెటీరియల్ అంతా సీజ్ చేసి, ఎక్కడా యూనిట్లు నడవకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. కరీంనగర్ జిల్లాలో వరల్డ్ బ్యాంక్ ప్యాకేజ్ క్రింద ఎస్.ఆర్.ఎస్.పి. కెనాల్ లైనింగ్ వర్క్, రు.630 కోట్లతో నడుపుతున్నారు. అదే విధంగా జిల్లాలో రు.400 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ వర్క్స్ జరుగుతున్నాయి. మొత్తం రు.1000 కోట్ల ప్యాకేజ్ వర్క్స్ జరుగుతున్న సందర్భంలో స్టోన్ క్రషర్స్ నడవకపోవడం వల్ల బ్లాస్టింగ్ చేయకపోవడం వల్ల, పనులు ఆగిపోతున్నాయి. ఇవన్నీ టైమ్ బౌండ్ ప్రోగ్రామ్స్.

ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లు తగులబెట్టినట్లుగా, బ్లాస్టింగ్ జరిగిందని మిగతా అన్ని చోట్లా బ్లాస్టింగ్ నిషేధించడమనేది సరియైన పద్ధతి కాదు. ప్రభుత్వం నిర్దుష్టమైన ఆలోచన చేసి ఏ విధమైన పద్ధతిలో బ్లాస్టింగ్ పర్మిషన్ ఇస్తారని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. స్టోన్ క్రషింగ్ యూనిట్లు నడవక పోతే, వేసవి కాలం వస్తోంది, పొలాలు ఎండిపోతున్నాయి, బావులు త్రవ్వుకోవలసిన అవసరం వుంది. క్రషర్స్ నడవవలసిన అవసరం వుంది, బ్లాస్టింగ్ చేసుకోవలసిన అవసరం వుంది. ఏ రకమైన పర్మిషన్ ఇస్తారు, ఏ రకంగా కట్టుదిట్టం చేసి బ్లాస్టింగ్ మెటీరియల్‌ను అందిస్తారని ప్రభుత్వాన్ని అడుగుతూ, ప్రభుత్వం మా జిల్లాకు ఆ సదుపాయం కల్పించాలని కోరుతున్నాను. ఏ మంత్రులు నోట్ చేసుకున్నారో, ఎవరు స్పందించి సరియైన ఆదేశాలు ఇస్తారో తెలియదు. మీరు కొంచం రిస్క్ తీసుకుని సరియైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి చెప్పి తగిన చర్యలు తీసుకుంటాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this issue pertains to the Hon'ble Minister for Finance. It involves a fraud committed on the gullible unemployed youth. They were taken for a ride. In the Directorate of Insurance they were approached by Sri I.Jairaj, Director of Insurance. He has told more than 70 youth that they will be provided with employment.

He has forged various documents. For example one Mr. Shankar Rao is there. The record shows that he was working in the Archieves Department whereas he did not work over there. His Last Pay Certificate was also issued. It is also a fraud committed on him because the LPC did not disclose any P.F. amount or any other salary deductions made by the Department. Same is the case with another person who was also taken for a ride. He is Mr.Govinda Rao. The Director of Insurance forged all the documents. In fact he has created the service registers. One of these unemployed youths, Mr.Shankar Rao approahced the Director of A.C.B. also and told him all the details about what the Director of Insurance did. He has forged the documents of various departments. Madam, there was a G.O. issued by the Finance Department on 10.2.1998, issued by Smt.Sujatha Rao. The contents of the G.O. were also changed by the Director. This issue was brought to the notice of the Finance Minister. I would like to know from the Government why no action was taken against him. More than Rs.70 lakhs fraud has been committed by him. He has changed the G.O. He has changed the service registers. He has produced false documents. Based on them he was posted to various districts. I want to know whether the Government is going to suspend him and book a case against him.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, instantly I am not in a position to answer the issue raised. I request the Hon'ble Member to send those papers. I will attend to it.

SRI ASADUDDIN OWAISI: Madam, it has been reported to the Minsiter. Very big fraud has been committed. One Mr.Shankar Rao gave a representation to the Hon'ble Minister for Finance. He

has met the Director of A.C.B. also. Why is it that the Government has not taken action? At least the Government may suspend the Director.

ఉ. 11.20

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఎక్సైజ్ శాఖ మంత్రి గార్కి సంబంధించింది. అధ్యక్షా, ఉప్పుగుడ గీత కార్మికుల సొసైటీలో చాలా మంది ఉద్యోగులే ఉన్నారు. పేద గీత కార్మిక కుటుంబాలకు సభ్యత్వం ఇవ్వమంటే ఇవ్వడం లేదు. నేను ఈ విషయమై మంత్రి గార్కి రిప్రజంటేషన్ కూడా ఇచ్చాను. '' కల్లు దుకాణాలంటే అధికార్లకు హడల్ '', '' మద్యం సామ్రాజ్యంలో పి.డి. కిట్ '' ''కల్లు సొసైటీ రద్దు కోరుతూ దిష్టిబొమ్మ దగ్ధం '' '' ఉప్పుగుడ కల్లు కాంపౌండ్ దగ్గర ధర్నా'' పేపర్స్‌లో అనేక విధాలుగా వస్తున్నాయి. వాస్తవంగా కల్లుపై ఆధారపడిన కార్మికులు కొంత మంది మాఫియా గ్యాంగులుగా తయారై దీన్ని కబళిస్తున్నారు. దీని విషయంలో ఎ.పి. హై కోర్టు ఒక క్రిమినల్ అప్పీల్‌లో 1550/2000లో కేసు లేదని కొట్టేసినా సరే వారు సుప్రీమ్ కోర్టు వరకు తీసుకుపోతున్నారు. ఈ మద్యం సామ్రాజ్యాన్ని ఆక్రమించుకోవాలని, కల్లు వ్యాపారాన్ని ఏకఛత్రాదిపత్యం చేయాలని చేస్తున్నారు. ఎప్పుడు ప్రభుత్వానికి జవాబుదారీ తనం ఉందని, హైటెక్ ప్రభుత్వమని చెపుతారు. కనీసం మద్యానికి సంబంధించిన ఈ రకమైన గుండాయిజాన్ని అరికట్టలేకపోతున్నారు. ప్రత్యేకించి కొంత మంది ఇన్‌ఫ్లూయన్స్ చేసి, కావాలని ఈ సొసైటీలను కబళిస్తున్నారు. కొంత మందిని హత్య చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. పేదవారైన 'గౌడ్' లకు సభ్యత్వం ఇవ్వకుండా చూస్తున్నారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, ఇటీవల కాలంలో వర్ధమాన నటి ప్రత్యూష హత్యకి గురైన విషయం మనందరికి తెలుసు. ఆమె మరణం హత్యా, ఆత్మహత్య అనే అనుమానాలు చెలరేగడం జరిగింది. పోలీసు శాఖ ఉన్నతాధికార్లు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయడం జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో శాసనసభలో ఆ విషయాలపై చర్చించాము. అనంతరం ప్రభుత్వం సి.బి.ఐ. యింక్వయిరీకి ఆదేశించింది. ఆ యింక్వయిరీ టేకప్ చేయబోతున్నారు. On the other hand, Public Interest Litigation petition కూడా హైకోర్టులో చర్చకు వచ్చింది. ఈ విషయం పేపర్స్‌లో కూడా వచ్చింది. దురదృష్టకరం ఏమంటే, ప్రత్యూష తల్లి సరోజిని గార్కి అనేక బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. కేసులో నిజానిజాలు తేలడానికి మిగిలిన ఏకైక సాక్షి, సోర్సు ఈమే. ఈమెకు లైఫ్ త్రెట్ ఉంది. ఆమె ప్రత్యేకంగా నా దగ్గరకు వచ్చి, కళ్లనీళ్ల పర్యంతమై ఆమె బాధను వ్యక్తం చేశారు. నేను ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే, ఇది జీరో అవర్ ప్రస్తావనే అయినప్పటికి, కేసులో నిజా నిజాలు తేలాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా, కేసు ప్రాధాన్యత దృష్ట్యా సరోజిని గార్కి ఇప్పటికిప్పుడు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి, ప్రాపర్ సెక్యూరిటీనిచ్చి ఆమె జీవితం కాపాడాలని కోరుతున్నాను. ఈమె నల్గొండ జిల్లాలోని బొమ్మల రామారం జిల్లాపరిషత్ హై స్కూల్‌లో టీచరుగా పనిచేస్తున్నారు. రోజూ స్కూల్‌కి వెళ్లి వచ్చే క్రమంలో చంపేస్తామని ఆమెను బెదిరించడం జరుగుతోంది. ప్రభుత్వం, ఈమె విషయం ఒక స్పెషల్ కేసుగా భావించి, హైదరాబాద్‌కి షిఫ్ట్ చేయాలి. ఈమెకు, సెక్యూరిటీ అరేంజ్‌మెంట్స్ చేసి ఆమె జీవితం కాపాడాలని కోరుతున్నాను. ఆమె ముఖ్యమంత్రి గార్కి స్కూల్ షిఫ్ట్ విషయమై ధరఖాస్తు పెట్టుకొంది. అది తమరికి పంపిస్తాను. ఈ కేసు విషయంలో న్యాయాన్ని, నిజానిజాలను నిగ్గు తేల్చేందుకు సహకరించిన వారం అవుతాము. అందువల్ల జీరో అవర్‌లో ఏదో నోట్ చేసుకొన్నామనే విధంగా బేషజానికి ప్రభుత్వం పోకుండా,ఈ విషయమై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

SRI Y.RAMAKRISHNUDU : I will inform the Home Minister to take all precautions about what has been stated by the Hon'ble Member.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- ఈ కేసు సంచలనం సృష్టించింది. దీని తదనంతర పరిణామాలు మనందరకు తెలుసు. Once again I request the Minister to take action. హోం శాఖ మంత్రి గారు సభలో లేరన్న నెపం కరెక్టు కాదు. It is the collective responsibility of the Cabinet Ministers. అసలే ఆవేదనతో ఉన్న ఆమె రక్షణ కోసం ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

SRI Y.RAMAKRISHNUDU : Once again I repeat that we will take all precautions. I will inform the Home Minister. He is the concerned Minister. On behalf of the Government I am saying that we will take all precautions regarding her security.

శ్రీ ఎన్. గోపాలరావు(కొత్తూరు):- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా కొత్తూరు నియోజకవర్గం పరిధిలోని దరణి, కొత్తూరు మండలంలో గత మూడు సంవత్సరాల నుండి వర్షాభావ పరిస్థితులు ఉన్నందువల్ల పంటలు ఎండిపోయాయి. పంటలు లేక రైతులు వలస వెళ్లిపోయారు. ఈ రెండు మండలాల ప్రక్కన ఉన్న వంశధార నది ప్రవహిస్తున్నది. అయినప్పటికి, రైతుకి నీరు వెళ్లే అవకాశం లేదు. కాబట్టి ఎత్తిపోతల పథకాలను ప్రవేశపెట్టడం వల్ల అక్కడి రైతాంగానికి నీరు అందించవచ్చు. ఈ కార్యక్రమం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా.(శ్రీమతి) ఎస్. అరుణ (గుంటూరు-2):- అధ్యక్షా, ఇది గుంటూరు రైతు బజారుకి సంబంధించిన సబ్జక్టు. 5 సంవత్సరాల క్రితం ఒక రైతుబజారు రేకుల షెడ్‌లో ప్రారంభించారు. 150 మంది రైతులు తమ విక్రయాలు చేస్తున్నారు. రోజు రెండు వేల నుండి మూడు వేల వరకు కస్టమర్స్ రావడం జరుగుతోంది. కానీ, రోజు రోజుకి ఆ రేకుల షెడ శిధిలావస్థలో చేరుకొంది. దీనిని పక్కా బిల్డింగ్‌గా మార్చాల్సిన అవసరం ఉందని మార్కెటింగ్ మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు :- అధ్యక్షా, అరుణ గారు చెప్పింది నోట్ చేసుకొన్నాను. రైతు బజారు డెవలప్‌చేయడాని గట్టి చర్యలు తీసుకొంటాను.

## సభా కార్యక్రమము

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, ఈ విషయాన్ని ఏ మంత్రి గారు నోట్ చేసుకొంటారో కానీ, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. చీపురుపల్లి నియోజకవర్గంలోని జి సింగడం మండలంలో బాపుగ్రామం ఉంది. అక్కడ ఆరు వేల జనాభా ఉన్నారు. గత సంవత్సరం జనవరి నుండి ఏప్రియల్ వరకు ప్రతి రోజు ఆగ్రామంలో ఉన్న పూరి పాకలు పగలు 12 గంటల సమయంలో కాలిపోతున్నాయి. ఎందుకన్నది ఎవరికీ పట్టడం లేదు. మేము కలక్టరుగారి దృష్టికి, అధికార్ల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. కలక్టరు గారు కూడా హైదరాబాద్ నుండి సైంటిస్టులను తీసుకు వచ్చి పోలీసులు సి.బి. సి.ఐ.డి సెల్ పెట్టి ఆ గ్రామంలో ఫైర్ స్టేషన్‌ని పెట్టి ,ఈ నాలుగు మాసాల పాటు ఉంచి పర్యవేక్షిస్తున్నా, ప్రతి రోజు పగలు 12 గంటలకు పూరిళ్లు కాలిపోతున్నాయి.

ఉ. 11.30

ఇది గ్రామస్తులందరూ కూడా చాలా భయానికి గురై ఇళ్లలో కూడా పడుకోకుండా ఉంటున్నారు. ఆ గ్రామంలోని వారంతా చందాలు వేసుకుని ఎక్కడో ఒరిస్సాలో మంత్రగాళ్లు ఉన్నారనీ, లేకపోతే ఏవో పూజలు చేస్తారనీ అంటూ వారిని పిలిపించి

పూజలు చేసినప్పటికీ, అక్కడ వారుండగానే పట్టపగలు అంటే మధ్యాహ్నం 12.00 గంటలకు ఊరంతా కాలిపోవడం మొదలు పెట్టింది. అలా 4 మాసాలు అయిన తర్వాత , 207 ఇళ్లు కాలిపోవడం జరిగిన తర్వాత, పోయిన సంవత్సరం ఆ సంఘటనలు ఆగి పోయాయి. మళ్లీ అదే పరిస్థితి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో మొదలయింది. అదే గ్రామంలో ఇప్పటికి 280 ఇళ్లు కాలిపోయాయి. అలా ఎందుకు జరుగుతున్నదో ఎవరికీ అంతుబట్టడం లేదు. ఈ విషయాన్ని గత సంవత్సరం సభలో తమ ముందు ఉంచడం జరిగింది. ఆ గ్రామంలోని ప్రజలు ఈ కాలిపోవడాల మూలంగా ఇళ్లలో పడుకునేందుకు కూడా ప్రజలు బాగా భయపడుతున్నారు. ఇళ్లతోబాటు, పశువుల కొట్టాలు, పశువులు, ఎడ్లబండ్లు అన్నీ కాలిపోతున్నాయి. పశువులు చనిపోతున్నాయి. ఈ సంఘటనలు కూడా పగలు 12.00 గంటలకే జరుగుతున్నాయి. ఈ విచిత్రం ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదు. ఇళ్లు కాలిపోయిన వారు పేద వారు,వారికి ఇంటికి స్లాబ్ వేసుకునే పరిస్థితులు లేవు. కనుక కనీసం రేకులయినా వేసుకునేందుకు గాను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి సహాయం చేయాలనీ , వారికి పర్మిషను యివ్వాలనీ కోరుతున్నాను. రెండు సంవత్సరాల నుంచీ ఇలా జరుగుతున్నది కనుక దీనిని నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాల కృష్ణా రెడ్డి :- అధ్యక్షా, మండలాలు వెలుగు పథకం కింద డిపిఎపి కింద ఉన్నాయి. ఆ ఆఫీసరు గారికి దీనిని తెలియజేసి అక్కడి వారికి పర్మినెంట్ హౌసింగ్ కొరకు కావలసిన విధంగా చర్యలు తీసుకోమని చెబుతాము. అక్కడ ఈ విధంగా ఎందుకు జరుగుతున్నదో తప్పకుండా నేను తెలుసుకుంటాను.

శ్రీ గద్దె బాబూ రావు :- అధ్యక్షా, మొన్న జరిగిన ప్రమాదంలో 200 ఇళ్లు కాలిపోయాయి. గౌరవ మంత్రిగారు కలెక్టరుతో సహా అక్కడికి వచ్చి రెండు గంటల పాటు ఆ ప్రాంతాన్ని పర్యటించిన తరువాత కూడా మంత్రి సీతా రామ్ గారికి అసలు పరిస్థితి ఏమిటో అర్థం కాలేదు. దయచేసి మానవతా దృక్పథంతో వారికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి :- అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ పురపాలక సంఘం విషయంలో అక్కడ 1975 సంవత్సరంలో స్లమ్స్ క్లియరెన్స్ కొరకు ప్రభుత్వం భూమిని ఎక్వైర్ చేయడం జరిగింది. కాగజ్‌నగర్ ఎల్లగారు తోట సర్వే నెం . 75 నుంచి 78 వరకు, సర్వే నెం .83 నుంచి 88 వరకు ఈ ల్యాండును ఎక్వైర్ చేయడం జరిగింది. మొత్తం భూమి 9 ఎకరాల 6 గుంటలు. కేవలం రూ. 10 వేల చొప్పున అప్పుడు నిర్ణయించారు. అయితే రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల దానిని సరైన సమయంలో వారికి ఇవ్వవలసిన రూ. లక్షను ఇవ్వలేదు. అందువల్ల ప్రస్తుతం దాని ధర ఏలూరు కుంభకోణం కంటే ఎక్కువ కుంభకోణంలా పరిస్థితి రూ. కోటికి తేలింది. సుప్రీం కోర్ట్ వారి నుంచి కోటి రూపాయల కొరకు ఆర్డర్స్ వచ్చాయి. అందులో ఇప్పటి వరకు రూ. 48 లక్షలు పురపాలక సంఘం వారు కట్టారు. ఇంకా దాదాపు రూ. 68 లక్షలు ప్రభుత్వం ఎల్లగోరు ప్రొప్రైటర్స్‌కు ఇవ్వవలసి ఉంది . ఈ విషయమై పత్రికలలోరావడం , మునిసిపాలిటీ సంస్థలు వార్తలలో దీని గూర్చి ఎన్నో సార్లు చెప్పడం జరిగింది. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మునిసిపాలిటీల కట్ రోడ్ గ్రాంట్స్, అనుకుని ప్రొఫెషనల్ టాక్స్‌తో వచ్చే డబ్బుతో మేము ఎడ్జెస్ట్ చేస్తామని చెబుతున్నారు తప్ప , ప్రభుత్వం దీనిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈ తప్పు ప్రభుత్వ అధికారుల వల్ల జరిగింది కాబట్టి తక్షణం ఈ రూ. 68 లక్షల బ్యాలెన్స్‌ను వారికి ఇచ్చే విధంగా చేసి ఆ పురపాలక సంఘం ఇబ్బందులను దూరం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు పెద వాగు నుంచి త్రాగు నీరు సరఫరా అవుతుంది. వాటర్ సరఫరా ట్యాంకు కట్టారు. దాదాపు వారికి 3,062 చదరపు గజాల స్థలం ఇవ్వడం జరిగింది. మునిసిపల్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు ఆ స్థలం

యివ్వడం జరిగింది. అయితే  వాళ్లు డబ్బు ఇవ్వడం లేదు. భూమిని యిచ్చిన  వారికి ఈ డబ్బు యివ్వక పోవడం మూలంగా చాలా యిబ్బంది కలుగుతున్నది.  ముఖ్య మంత్రి గారి దృష్టికి ఈ విషయాలను తేవడం జరిగింది . కనుక పురపాలక సంఘా శాఖా మంత్రి రెవెన్యూ శాఖా మంత్రి గారూ అందరూ వెంటనే స్పందించి  బ్యాలెన్స్ అమౌంటును  చెల్లించవలసిందిగా ప్రభుత్వానికి నివేదిస్తున్నాను.

ఆర్డర్ కన్టెమ్ప్ట్  ఆఫ్ కోర్ట్‌లో వుంది కాబట్టి డబ్బును వెంటనే పే మెంట్ చేయాలని, వారిని బాధలనుండి  నుండి విముక్తి కలిగించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే  అక్కడ భూములను  15 వ తేదీన  వేలం వేస్తామని అన్నారు.  ఈ విధంగా ప్రతిసారీ వారు ఇబ్బందులకు గురి అవుతున్నారు.  ముందుగా పురపాలక శాఖామాత్యులు దీనికి సరైన సమాధానం చెప్పాలి. ప్రభుత్వం   మునిసిపాలిటీలను అప్పుల భారం నుంచి దూరం చేయాలని కోరుతున్నాను.  ఎవరైతే  ఈ విధంగా తప్పు చేయడానికి కారణమో, ఈ ఎవ్వార్డ్ భూమికి యివ్వవలసిన  రూ. లక్ష నుండి కోటి రూపాయలకు మారడానికి బాధ్యులుగా మారారో వారిని గుర్తించి వారిని ఈ విషయమై విచారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి.ఫరూక్ :-అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రకరణ రెడ్డి  గారు చెప్పినది ల్యాండు ఎక్విజేషనుకు సంబంధించింది .  సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.  ఇక డ్రింకింగు వాటరు గురించి వారు చెప్పారు.  దానిని గురించి తగు చర్యలు తీసుకుంటానని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. ధర్మారావు(హన్మకొండ) :- అధ్యక్షా, వరంగల్ జిల, హన్మకొండ నియోజక వర్గంలో  మాగనూరు  గ్రామ పంచాయత్ పరిధిలోని జడ్‌పిటిసిల ఎన్నికలలో గత సంవత్సరం  ఎన్నుకోబడిన బలహీన వర్గాల మహిళ శ్రీమతి అరుణకు జరిగిన అన్యాయం, ఆమె వేధింపులకు గురి కావడం  జరుగుతోంది.  అందువల్ల ఆమె ఆత్మహత్యా ప్రయత్నం చేశారు.  ఇప్పుడు  ఆమె అపస్మారక స్థితిలో వరంగల్‌లోని ఎమ్‌జిఎమ్ హాస్పటల్‌లో ట్రీట్‌మెంట్ పొందుతున్నారు.   ముఖ్యంగా ఈ విషయమై రెండు పేపర్లలో ప్రధాన శీర్షికగా ఈ విషయం వచ్చింది.   గత వారం రోజుల క్రితం ఆమె నా వద్దకు వచ్చారు.  అక్కడ ఎపిఎస్‌పి ఫోర్స్ బెటాలియన్‌కు సంబంధించిన ఒక అధికారి కమాండర్  ఆమెను బాగా మానసికంగా హింస పెడుతున్నాడని, తనకు చాలా ఇబ్బంది కలుగుతున్నదని ఆమె మనోవేదన వ్యక్తపరచారు.   అయితే ఈ వషంపూన్ని తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని నేను చెప్పాను.  అయినా  పదేపదే జరిగిన మానసిక హింస ద్వారా  కలిగిన క్షోభవల్ల ఆమె  హైదరాబాదు వచ్చి ఈ నెల 9వ తేదీన  ఎపిఎస్‌బి బెటాలియన్ ఐజి గారితో, డిఐజి గారితో ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది.  దాని తర్వాత 13 వ తారీకున  వరంగల్‌లో ఎపిఎస్‌బి బెటాలియన్ ఆఫీసరు ఇద్దరిని కూర్చోబెట్టి విషయాన్ని ఎంక్వైరీ చేస్తామని చెప్పారు.  అందుకు అతను  ముందుకు రాలేదు.  మళ్లీ ఆమె, ఆమె భర్త మరో ముగ్గురు  ఆడవారు ఇదే అసెంబ్లీకి వచ్చారు.  అక్కడ ఆమె హోమ్ మంత్రి గారికి స్వయంగా తనకు జరుగుతున్న అన్యాయాన్ని  గురించి  చెప్పారు.  వారు తనను ఏవిధంగా ఏడిపిస్తున్నదీ అనే విషయాలను స్పష్టంగా హోం మినిస్టరు గారికి స్వయంగా  రాత పూర్వకంగా  ఫిర్యాదు యివ్వడం జరిగింది.  అందులో తగు చర్య తీసుకోవలసిందిగా కోరడం జరిగింది.

ఉ.11.40

దానికి అనుగుణంగా  హోం మంత్రిగారు  ఎంక్వైరీ చేసి సంబంధించిన విషయాలు మొత్తం ఎపిఎస్‌పి బెటాలియన్ ఐ.జి.గారికి కూడా రాయడం  జరిగింది.  ఇది 15వ తారీఖున  జరిగింది, నిన్న ఉదయం మళ్లీ  15 నుంచి 17 తారీఖు లోపల అనేక ఫోన్లు రావడం , ఆమె తనకు జరిగిన ఇబ్బంది మళ్లీ  నా దృష్టికి మొన్న తీసుకురావడం జరిగింది.  మొన్న రాత్రి నా దృష్టికి తీసుకొని వచ్చిన తరువాత  నిన్న  ఉదయం హోం మంత్రిగారిని కలిసి  ఇదే విషయాన్ని ప్రస్తావంచాలనే అనుకొనేలోపల  నిన్న ఉదయం నేను హౌస్‌లో ఉన్నప్పుడు  ఉదయం 10.30 ప్రాంతంలో   మందుత్రాగి ఎంజిఎం ఆసుపత్రిలో అడ్మిట్ అయి

చనిపోయిన పరిస్థితులలో తనయొక్క భర్త నాకు ఫోను చేయడం జరిగింది. ఇది చాలా ఆంధోళనకరమైన విషయం . ఎపిఎస్‌పి బెటాలియన్‌లో పోలీస్ ఆఫీసర్సు, పోలీస్ కానిస్టేబుల్సు అందరు కలసి 1200 కుటుంబాలు ఉన్నాయి. ఈయొక్క ప్రజాప్రతినిధికి జరిగినటువంటి అన్యాయం తప్పనిసరిగా విచారణ జరిపించవలసిన అవసరం వున్నది. ఒక పోలీస్ ఆఫీసర్ భార్యకు ఈ రకంగా అన్యాయం జరిగితే సాధారణమైన మనిషి పరిస్థితి ఏమిటి? ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా నేను హోం మంత్రిగారిని కోరుతున్నాను. మహిళా ప్రజాప్రతినిధి మీద దౌర్జన్యంగా చేసిన విషయాన్ని తప్పనిసరిగా ఎంక్వైరీ చేయించి , తక్షణమే ఈ ఆఫీసరను ఆయొక్క స్థానం నుంచి తప్పించి ఎంక్వైరీకి ఆదేశించవలసిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. హోం మంత్రిగారి దృష్టికి తీసుకొనివెళ్లి సీరియస్‌గా యాక్షన్ తీసుకోబడుతుంది.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మీ(వెంకటగిరి): అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో విద్యానగర్ ఎన్‌బికెఆర్ సైన్సు అండ్ ఆర్ట్సు కాలేజిలో విద్యను అభ్యశిస్తున్నటువంటి బిసి విద్యార్థులకు 20002001 సంవత్సరానికి 4 నెలలుగా స్కాలర్‌షిప్పు మంజూరు కాలేదు. ప్రక్కన కొన్ని కాలేజిలకు స్కాలర్‌షిప్పు మంజూరు చేయడం జరిగింది. విద్యార్థులు మిక్కిలి ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంలో బిసి వెల్‌ఫేర్ డిపార్టుమెంటు కమీషనర్‌కు కళాశాల వారు గత సంవత్సరం అక్టోబరులో వివరించడం జరిగింది. బిసి విద్యార్థులకు రావలసిన సదరు 4 మాసాల స్కాలర్‌షిప్పు దాదాపు 3 లక్షల రూపాయలకు పైగా వుంది. సత్వరం మంజూరు అగునట్లుగా చూడగలరని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు అన్నీ నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు వెంటనే తీసుకుంటాము.

డా.ఆర్.రవీంద్రనాద్‌రెడ్డి(అలంపూర్):అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో మంత్రి దామోదరరెడ్డిగారి నియోజకవర్గం కమాలాపురం, జమ్మికుంట మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఒకటి ఉన్నది. ప్రభుత్వ డిగ్రీ కాలేజికి 25 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నది. అక్కడ పిజి కాలేజి ఓపెన్ చేయడానికి ప్రపోజల్సు ఉన్నాయి. 1985 సంవత్సరం నుంచి ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిపోతోంది. ల్యాండ్ గ్రాబర్సు భూమిని ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్సెస్, రెసిడెన్షియల్ హౌసెస్ కట్టుకుంటున్నారు. గ్రామపంచాయితికి సర్పంచిగా ఎవరు వస్తారో వారు కూడా తమ స్వార్ధ రాజకీయల కొరకు శాంక్షన్లు ఇచ్చి అక్కడ షాపింగ్ కాంప్లెక్సులు, ఇళ్లు కట్టుకోడానికి అవకాశం ఇస్తున్నారు. 1985లో విద్యార్ధి సంఘాలు వారు అందరు యాజిటేషన్ చేసి కలెక్టరుగారికి మెమొరాండం ఇస్తే 15 రోజుల్లో చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. తరువాత చర్యలు తీసుకోవడం మానివేశారు. సుమారుగా 3 కోట్ల రూపాయలు విలువగల భూమి పరుల హస్తగతంలో వున్నది. ఈ నాడు విద్యార్ధి సంఘాలు టిఎస్‌ఎస్ కార్యకర్తలు ఒక నెల రోజుల నుంచి రిలేనిరాహారదీక్షలు చేస్తున్నారు, మూడు రోజుల నుంచి అమరణనిరాహార దీక్షలు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భూమిని స్వాధీనపర్చుకోవలసిన అవసరం వుంది. హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారు దీని మీద చర్య తీసుకొని దాని చుట్టూ కాంపౌండ్ వాలు కట్టించి ఇల్లీగల్‌గా ఆక్యుపై చేసిన వారిని ఎవెక్షన్ చేయించవలసిందిగా కోరుతున్నాను. వెంటనే కలెక్టరుగారు అక్కడ నిరాహారదీక్ష చేస్తున్న వారికి హామీ ఇచ్చి నిరాహారదీక్ష నుంచి మాన్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, వారు చెప్పిన విషయం నోటు చేసుకున్నాను. హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి పంపిస్తాను.

# వ్యవసాయశాఖా మంత్రి స్టేట్‌మెంట్
# 15.3.02వ తేదీన కరీంనగర్ జిల్లాలో ప్రత్తి రైతుల ధర్నాగురించి

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో 2002, మార్చి 15వ తేదీ, శుక్రవారం నాడు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రత్తిని కొనుగోలు చేయడానికి నిరాకరించినందున, ప్రత్తి రైతులు నిరసన వ్యక్తం చేసి, ధర్నాలను నిర్వహించడానికి సంబంధించి గౌరవ ప్రతిపక్ష నాయకులు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి, గౌరవ శాసన సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానపు నోటీసును పురస్కరించుకొని మీ ఆదేశానుసారం ఈ క్రింది వివరణ ఇస్తున్నాను.

ప్రతి సంవత్సరం జూన్, జూలై నెలల్లో ప్రత్తి విత్తనాలు విత్తుకోవడంతో ప్రత్తిసాగు మొదలవుతుంది. సాధారణంగా ప్రత్తి విడిపించడం సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో మొదలవుతుంది డిశంబరు నుంచి మార్చి నెలల్లో ప్రత్తి అధికంగా మార్కెట్లో రావడం మొదలై, తదుపరి పోనుపోను తగ్గడం జరుగుతుంది.

కాటన్ కార్పొరేషన్ వారు కరీంనగర్‌లో మార్చి 15వ తేదీన కొనుగోళ్లు చేయనందున రైతులలో అశాంతి నెలకొన్నది. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం మార్కెఫెడ్ వారిని జోక్యం చేసుకోవలసిందిగా ఆదేశించగా, వారు 981 క్వింటాళ్ల ప్రత్తిని కొనుగోలు చేశారు. అదే విధంగా జిల్లా యంత్రాంగపు చొరవతో ప్రయివేటు వ్యాపారులు 1700 క్వింటాళ్ల ప్రత్తిని కొనుగోలు చేశారు. కరీంనగర్ జిల్లాలో20012002 సంవత్సరంలో88,600 హెక్టార్లలో ప్రత్తి సాగుకాబడి, 8 లక్షల86 వేల క్వింటాళ్ల ప్రత్తి ఉత్పత్తి కాగలదని ఆశించడమయింది. ఇప్పటివరకు కాటన్ కార్పొరేషన్ , మార్క్‌ఫెడ్, ప్రయివేటు వ్యాపారులు కలిసి 6 లక్షల 86 వేల క్వింటాళ్ల ప్రత్తిని కొనుగోలు చేశారు. కరీంనగర్ జిల్లాలోని రైతుల వద్ద దాదాపు 2 లక్షల క్వింటాళ్ల ప్రత్తి మిగిలి వుండవచ్చును.

ప్రస్తుత సంవత్సరము రాష్ట్రంలో ప్రత్తి పంట 10 లక్షల హెక్టార్లలో సాగుకాబడి, దాదాపు 25 లక్షల బేళ్ల ( ఒక బేలు 170 కిలోలు) దూది దిగుబడి రాగలదని అంచనా వేయబడింది. దీనికి అదనంగా ఇతర రాష్ట్రాల నుండి సుమారు2 లక్షల బేళ్ల దూది రావడం జరుగుతోంది. మార్కెట్లో ప్రత్తి ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉన్నందున, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు కేంద్ర ప్రభుత్వముతో చర్చించి, కాటన్ కార్పొరేషన్ వారిని మార్కెట్‌లో ప్రవేశింపచేసి, కొనుగోళ్లు చేసే ఏర్పాటు చేశారు. కాటన్ కొర్పొరేషన్ వారు 59 కొనుగోలు కేంద్రాలు తెరిచి,ఇప్పటివరకు 4 లక్షల 50 వేల బేళ్ల దూదిని కొనుగోలు చేశారు. ఇదికాక ప్రైవేటు వ్యాపారులు 14 లక్షల బేళ్ల దూదిని కొనుగోలు చేశారు. ఇవిపోను, ఇంకా రైతుల దగ్గర 8 లక్షల 50వేల బేళ్ల దూది ఉండవచ్చును. కాటన్ కార్పొరేషన్ వారు ఫైయిర్ యావరేజ్ క్వాలిటీ (ఊఅఖ) గల వివిధ రకాల ప్రత్తికి, క్వింటాలు 1675 నుంచి 1875 రూపాయలు కనీస మద్దతు ధరను చెల్లించేలా చూశారు.

గౌరవ ముఖ్యమంత్రిగారి జోక్యంవల్ల, కాటన్ కార్పొరేషను వారు, వ్యవసాయ మార్కెట్ కమిటీలలోను, తమ స్వంత కొనుగోలు కేంద్రాలలోను ప్రత్తిని కొనుగోలు చేసి, తమ స్వంత ఖర్చుతో మిల్లులకు తరలించడానికి అంగీకరించారు. రైతులకు సహాయపడడానికి వీలుగా, ప్రభుత్వం ముందుగా మార్కెటు కమిటి నిధుల నుండి చెల్లించి దరిమిలా, కాటన్ కార్పొరేషను వారినుండి తిరిగి రాబట్టుకోవాలని నిర్ణయించింది. అంతేకాక రైతులు, వారి నిల్వలను ఎటువంటి ఇబ్బందులులేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడానికి ప్రతి కేంద్రంలోను కొనుగోలు కార్యకలాపాలను తెలిపే ఒక నిర్దిష్ట షెడ్యూలు ప్రకటించడమయింది. రైతుల శ్రేయస్సును పారదర్శకమైన రీతిలో కాపాడే దిశగా నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించడానికై కాటన్ కార్పొరేషను, మార్కెట్ కమిటీ, మార్కెఫెడ్, రైతు ప్రతినిధులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రతికూల అంతర్జాతీయ మార్కెటు పరిస్థితుల దృష్ట్యా , దిగుమతులను తగ్గించేందుకు వీలుగా, దిగుమతి సుంకాన్ని ప్రస్తుతమున్న 5 శాతం నుండి 25 శాతానికి పెంచవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వాన్ని కోరారు. కేంద్రప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 10 శాతానికి పెంచింది ఈ దిగుమతి సుంకాన్ని 25 శాతానికి పెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి కోరడమయింది.

పంటకాలంలో ప్రతిసారి ప్రత్తి విడిపించినప్పుడు నాణ్యతా ప్రమాణాలైనటువంటి దూది పింజ పొడవు మరియు దూది నాణ్యత తగ్గే అవకాశముంది. కాబట్టి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో 4వ దఫావచ్చే ప్రత్తి నాణ్యతా ప్రమాణాల కనుగుణంగా లేనందువల్ల అటువంటి ప్రత్తిని కాటన్ కార్పొరేషన్ వారు కొనుగోలు చేయడానికి ముందుకు రావటం లేదు. అందువల్ల పింజ పొడవు 27 మిల్లీమీటర్లు మరియు పింజనాణ్యత 3 కంటే తక్కువ వున్న ప్రత్తిని కూడ నాణ్యతా ప్రమాణాలను సడలించి, కొనుగోలు చేసేందుకు వీలు కల్పించి, ప్రత్తి పండించే రాష్ట్ర రైతాంగాన్ని ఆదాకోవల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారుకేంద్ర జౌళి శాఖా మాత్యుల వారిని కోరడం జరిగింది.

ఉ.11.50

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి: అధ్యక్షా, ప్రత్తి రైతులు కరీంనగర్ జిల్లాలో ఆందోళన చేపట్టిన విషయం వ్యవసాయశాఖామాత్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే ఉన్నది. మొదట కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు క్వింటాలు రూ.1920 రేటుకు కొనుగోలు చేశారు. రానురాను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు కొనుగోలు తగ్గించి తరువాత మార్కెట్‌లో పూర్తిగా కొనని పరిస్థితి ఏర్పడింది. ఆదిలాబాద్ జిల్లాలో ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా ప్రత్తి పండించే రైతులు ఉన్నారు. గత సంవత్సరానికి, ఇప్పటికీ పోలిస్తే ఈ సంవత్సరం ప్రత్తి దిగుబడి చాలా తక్కువ వచ్చింది. వ్యవసాయశాఖామాత్యులు ఇప్పుడు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు ఇస్తున్న రేటు సుమారు రూ.1700 అని చెప్పారు. మేము మొన్ననే ఆదిలాబాద్ జిల్లాలో మార్కెట్ కమిటీని సందర్శించి జిల్లాకలెక్టర్‌తో మాట్లాడి అన్ని విషయాలను తెలుసుకోవటం జరిగింది. కేవలం అక్కడ క్వింటాలు రూ.900 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు నామమాత్రంగా రెండు రోజులు మాత్రమే కొనుగోళ్లు చేశారు. ప్రైవేటు వ్యాపారస్తులు రేట్లు తక్కువ చేసి కొనటంవలన రైతులు ఎంతో దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు.

నిర్మల్ డివిజన్‌లో గత 15 రోజులనుండి ఇప్పటివరకు నలుగురు ఆత్మహత్యలు చేసుకున్నారు. దిగుమతి సుంకాన్ని 25% పెంచమని కేంద్రాన్ని కోరగా 10% మాత్రమే పెంచారని చెబుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇంకా కాటన్ వస్తుంది. కనుక మరొక నెల రోజులపాటు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి అన్ని సెంటర్స్‌లో ప్రత్తి కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతిన్నాను. మార్క్‌ఫెడ్‌వారు మాత్రం ఆదిలాబాద్‌లో ఎక్కడా ప్రత్తి కొనుగోలు చేయటంలేదు. కేవలం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు మాత్రమే కొనుగోలు చేశారు కాబట్టి వారికి మరలా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి నెలరోజులపాటు అన్ని సెంటర్స్‌లో కొనుగోళ్లు జరిపించాలి. పింజ పొడవు 27 మిల్లీమీటర్లు ఉండాలని చెప్పారు. రైతుకు ఉన్న క్వాంటిటీ తప్ప నాణ్యత గురించి తెలియదు. నాణ్యత పోల్చే విషయంలో ఎక్స్‌పర్ట్స్ చెప్పింది తప్ప వారికి ఏమీ తెలియదు. దీనిని ముఖ్యమంత్రిగారు దృష్టిలో ఉంచుకోవాలి. రైతు అప్పుల ఊబిలో ఉన్నాడు. క్వింటాలు రూ.900కు ఖరీదుచేస్తున్నారు. ఇది చాలా అన్యాయమని నేను జిల్లాపరిషత్ స్టాండింగ్ కమిటి కౌన్సిల్ మెంబర్‌గా ఆ మీటింగ్‌లో చెప్పాను. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. కనుక నెల రోజులవరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు కొనుగోళ్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో గత వారం రోజులనుండి ప్రత్తి కొనుగోలులో ఏర్పడిన ప్రతిష్టంభనను రెండు, మూడు రోజుల క్రితం మంత్రిగారు వెళ్లి పరిశీలించటం జరిగింది. అక్కడి అధికారులతో మాట్లాడి కొంత కొనుగోలు చేపించినప్పటికీ అది తాత్కాలికంగా మాత్రమే పరిష్కారం అయినది. రైతులవద్ద ప్రత్తి నిల్వలు ఇంకా ఉన్నాయి. కాటన్ కార్పొరేషన్

ఆఫ్ ఇండియావారిచేతగాని, మార్క్‌ఫెడ్‌చేతగాని, ఇంకెవరిచేతనైనాగాని ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రత్తి కొనుగోళ్లు జరపవలసిన అవసరం ఉన్నది. ఈ సంవత్సరం ప్రత్తి పండలేదు. మందులు స్ప్రే చేసిన తరువాత రెండవ క్రాప్ వచ్చింది. ఆ కొద్ది పంటకు కూడా గిట్టుబాటుధర ఇవ్వకుండా కేవలం రూ.1000 లేక రూ.1200కు రైతులను మోసం చేసి కొనుగోళ్లు చేస్తున్నారు. ప్రత్తి రైతులు అనేక రకాలుగా దివాళా తీసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఏ మార్కెట్‌కు వెళ్లినా కొనుగోలు చేసే పరిస్థితులు లేవు. కరీంనగర్ రైతులందరూ రోడ్డు మీదకు వచ్చి వారం రోజులుగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే మా జిల్లా మంత్రులు కల్పించుకుని కొంత కొనుగోళ్లు జరిపించారు. కాని ఆ పద్ధతి సరైనది కాదు.

మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో క్వింటాలు రూ.1675 నుండి రూ.1875 వరకు కనీస మద్దతు ధర ఇప్పించాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. కాని ఇది ఎక్కడా జరిగినట్లు కన్పించటంలేదు. ప్రత్తి కొనుగోలుకు ప్రైవేటు ఏజన్సీలు ముందుకురానప్పుడు ప్రభుత్వమే ముందుకువచ్చి కొనుగోళ్లు జరిపించాలి. మహారాష్ట్రలో పండించిన ప్రత్తిని మొత్తాన్ని అక్కడి రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసింది. కేంద్రప్రభుత్వం మీద, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి మీద నెపం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్తికి మద్దతుధర అందించేవిధంగా కొనుగోలు చేయాలని కోరుతున్నాను. మొన్న నేను పేపర్లలో చూశాను. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు కొనుగోలు చేసిన ప్రత్తి నిల్వచేసుకోవటానికి ప్రభుత్వం గోడౌన్లు ఇవ్వలేకపోయిందని పేపర్లలో చూశాను. ఇది వాస్తవమా, కాదా అనే విషయం మంత్రిగారు తెలపాలి. ప్రత్తి పంటకు ఆల్టర్‌నేటివ్ క్రాప్ తీసుకువస్తామని చెబుతున్నారు. గోడౌన్లను ఏర్పాటుచేయకుండా ఉంటే ఏవిధంగా నిల్వచేస్తారు? ఇవన్నీ పట్టించుకోకుండా, ప్రత్తిరైతుల బాగోగులు పట్టించుకోకుండా చూస్తున్నాము. ఇది సరైనది కాదు. ''ఎద్దు ఏడిస్తే పంట ఆగదు, రైతు ఏడిస్తే జాతి ఆగదు''. కనుక రైతులను ఏడ్పించవద్దు. కరీంనగర్‌లో ప్రత్తి పండించే రైతులందరినీ ఆదుకోవాలి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, మొన్న మార్చ్ 15 నాడు ప్రత్తి రైతులందరూ వారు పండించిన పంట కొనుగోలుచేయాలని కలెక్టరేట్ ముందు పెద్దయెత్తున ధర్నాలు చేయడంవల్ల ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కళ్లుతెరవటం చాలా శోచనీయం. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు స్పందించటంలేదని మనందరకు తెలుసు. వరంగల్ జిల్లాలో స్పందించిన అధికారులను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు సస్పెండ్ చేశారు. ప్రత్తి రైతులు వారు పండించిన పంటను అంతా మార్కెట్‌లోకి తీసుకురావటం జరిగింది. రైతులను కాపాడాలనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు ఎక్కడా కన్పించటంలేదు. కరీంనగర్ కరువు ప్రాంతం. రైతులందరూ ఇటువంటి ప్రాంతంలో రోడ్లమీద పడటం చాలా శోచనీయం. గౌరవ మంత్రివర్యులు 981 క్వింటాలు, అదేవిధంగా 1700 క్వింటాలు మార్క్‌ఫెడ్ మరియు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారిద్వారా కొనుగోలు చేశామని చెప్పారు. ఏరోజున మీరు కొనుగోలు చేయటం జరిగిందని గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాము. వారు చెబుతున్న రేటు రూ.1675 నుండి రూ.1875. గౌరవ ముఖ్యమంత్రిగారి స్పందనవల్ల ఆ రేటు ప్రకారం కొనుగోలు చేశామని చెబుతున్నారు. నేను, రత్నాకరరావుగారు మార్కెట్‌కు వెళ్లి చూశాము. రూ.1100 నుండి రూ.1500 లోపు ధరకు మాత్రమే వారు కొనటం జరుగుతోంది. ఈరోజు రైతులు చాలా భయంకరమైన పరిస్థితుల్లో ఉన్నారు.

మ. 12.00

ఇప్పటివరకు కరీంనగర్ జిల్లాలో 50 మంది వరకు పత్తి రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.ప్రభుత్వం సక్రమంగా స్పందించకుండా పరిస్థితి ఇదేవిధంగా ఉంటే రేపు మరింత మంది రైతులు ఆత్మహత్య చేసుకునే ప్రమాదముంది. అదేవిధంగా కరీంనగర్ జిల్లా మార్కెట్‌యార్డులలో పత్తి పింజ నాణ్యత గురించి అడుగుతున్నారు. There is no scientific equipment to measure the quality. This has to be taken note by the Government. ఈవిధంగా అధికారులు నాణ్యత గురించి పట్టించుకుంటే రైతులు ఎక్కువగా నష్టపోయే పరిస్థితి ఉంది. నాణ్యత తక్కువగా ఉందని చెప్పి క్వింటల్‌కు రు.11 వందల నుంచి 15 వందల లోపే ధర ఇస్తున్నారు. ఇంకా రెండు లక్షల క్వింటళ్ల పత్తి మార్కెట్‌కు రావలసివుందని మంత్రి గారే తమ స్టేట్‌మెంట్లో

చెప్పారు. మరి దాని గురించి ఏమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. CCI వారికి కేంద్ర ప్రభుత్వం 11 క్వింటళ్లకు రు.2500 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు అధికారులు మాకు చెప్పడం జరిగింది. మా జిల్లా అసలే కరువు కాటకాలతో నిండివుండే అతి పేద జిల్లా. కాబట్టి మా జిల్లాలోని పత్తి రైతులను ఆదుకోవాలని, రైతులు అమ్మాలనుకున్న పత్తిని ఏ వెరైటీ అన్నది చూడకుండా వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.ప్రకాష్ రెడ్డి(నర్సంపేట)ః మా వరంగల్ జిల్లాలో పత్తి ఎక్కువగా పండించడం జరిగింది. ఈ పత్తి కొనుగోలు కోసం CCI కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ పింజ 27 మిల్లీమీటర్లు, నాణ్యత 3 ఉండాలనే నిబంధన పెట్టి ఖచ్చితంగా కొనుగోలు చేస్తుండడం వల్ల రైతుల వద్ద నుండే పత్తి అమ్ముడు కాకుండా ఉంది. ఈ విధంగా వరంగల్ మార్కెట్ నర్సంపేట మార్కెట్లలో పత్తి కొనుగోలు చేయకుండా నిలిపి వేసిన పత్తిని వెంటనే కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.సత్యనారాయణ గౌడ్ః అధ్యక్షా, జిల్లాలోని మార్కెట్ యార్డ్ల ద్వారా పత్తి కొనుగోలు చేయించడం జరుగుతున్నదని మంత్రి గారు చేసిన ప్రకటన వాస్తవం కాదు. అసలు కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించబడలేదని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మార్కెట్ యార్డ్లలోని కొనుగోలు కేంద్రాలలోని వ్యాపారులు రైతుల దగ్గర క్వింటల్‌కు రు.11 లేక 12 వందలకు కొనుగోలు చేసి దానిని CCI కొనుగోలు కేంద్రాలలో వారు ఎక్కువ ధరకు అమ్ముకొని రైతులకు మోసం చేస్తున్నారు. కాబట్టి వ్యాపారులు రైతులకు చేస్తున్న ఈ మోసాన్ని అరికట్టవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా ప్రస్తుతం అమలులో వున్న లిబరలైజేషన్ విధానం వల్ల మనం దిగుమతి సుంకాన్ని ఎంతైనా పెంచుకునే అవకాశముంది. ప్రస్తుతమున్న 10 శాతం దిగుమతి సుంకాన్ని 25 శాతం పెంచేలా కేంద్ర ప్రభుత్వ మీద ఒత్తిడి తీసుకువచ్చినట్లయితే దానివల్ల దిగుబడులు తగ్గిపోయి మన రైతులకు మేలు జరుగుతుంది. కాబట్టి దిగుమతి సుంకాన్ని 25 శాతం వరకు పెంచేలా చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా గత సంవత్సరంలో దాదాపు 15లక్షల క్వింటళ్ల పత్తి మన రాష్ట్రంలో ఉత్పత్తి కాగా ఈ సంవత్సరం అది ఏడెనిమిది లక్షల క్వింటళ్ల కంటే ఎక్కువ రాలేదు. దిగుబడులు తగ్గినప్పటికీ రైతులకు క్వింటల్‌కు 11, 12 వందల కంటే ఎక్కువ ధర రావడం లేదు. కాబట్టి పత్తి రైతులకు ప్రభుత్వం ప్రకటించినట్లు క్వింటల్‌కు రు.1875/లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జనాభాలో 65 శాతం ఉన్న రైతులను ఆదుకున్న తరువాతే ప్రభుత్వం ఇతర కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.దివాకర రావుః అధ్యక్షా, ఈమధ్య కాలంలో రైతులు వేసిన పంటలకు సరియైన దిగుబడి రాక, పండించిన పంటలకు సరియైన ధరలు రాక అప్పుల బాధతో నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ పత్తి రైతులకు సంబంధించిన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికిCCI కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఆ అధికారులు వ్యాపారస్తులతో కుమ్మక్కై రైతులను అమితంగా నష్టానికి గురిచేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆదిలాబాదు జిల్లాలో గత సంవత్సరం దాదాపు 15 లక్షల క్వింటళ్ల పత్తి ఉత్పత్తి కాగా CCI తమ కొనుగోలు కేంద్రాల ద్వారా లక్షా 50 వేల క్వింటళ్లు కొనుగోలు చేయడం జరిగింది. అయితే ఈ సంవత్సరం CCI వ్యాపారస్తులతో కుమ్మక్కై రైతుల వద్ద కొనుగోలు చేయడానికి శ్రద్ధ చూపించడం లేదు. గత సంవత్సరం ఆదిలాబాదు జిల్లాలో 15 లక్షల క్వింటళ్ల పత్తి ఉత్పత్తి కాగా ఈ సంవత్సరం అది ఎదిమిది లక్షల క్వింటళ్లకుతగ్గిపోయింది. జిల్లాలో పత్తి కొనుగోలు మొదట్లో క్వింటల్‌కు రు.2000 వరకు జరిగినప్పటికీ తరువాత రాను రాను అది తగ్గిపోయి ప్రస్తుతం రు.900 నుండి రు. వెయ్యి కంటే ఎక్కువ ధర లభించడం లేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి రైతుల పత్తి పంటను కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

(గౌ.మేడమ్ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ జి.గడ్డెన్న(ముథోల్)ః అధ్యక్షా మా ఆదిలాబాదు జిల్లాలోని భైంసా సగం జిల్లా. మా జిల్లాలో ఎక్కువ మంది రైతులు పత్తి పంట మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కువగా పత్తి పండించే జిల్లాలలో గుంటూరు మొదటిది కాగా ఆదిలాబాదు రెండవది. ఆ తరువాత భైంసా మూడవ స్థానంలో ఉంటుంది. భైంసా తరువాత జిల్లాలోని బోథ్, నిర్మల్, ముథోల్ అన్ని ప్రాంతాలలో కూడా రైతులు పత్తి పంట పైనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులు ఈ పత్తి పంట పండించడానికి చాలా ఖరీదైన విత్తనాలు కొనుగోలు చేసి వేస్తారు. అదేవిధంగా చాలా ఖరీదైన మందులు ఒక్కొక్క లీటర్ వెయ్యి రూపాయల చొప్పున కొనుగోలు చేసి ఈ పంటకు వేసి పండిస్తున్నారు. ఈవిధంగా పత్తి రైతులు మా జిల్లాలో ఎన్నో వేల రూపాయలు ఖర్చు పెట్టి పంట పండించినప్పటికీ.... మా జిల్లాలోనే కాదు ఏ జిల్లాలోనైనా సరే ఈ పత్తి పంట పండించడానికి ఎక్కువ డబ్బు ఖర్చు చేయవలసివుంటుంది. అలా ఎక్కువ డబ్బు ఖర్చు చేసి పండించినప్పటికీ ఆ పంటకు గాను రైతుకు గిట్టుబాటు ధర కాకపోయినా కనీసం పెట్టిన ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిన పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
మ 12.10

అందుకుని మీద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే, ఈరోజు మనం రైతుల వల్లే ఇక్కడికి వచ్చాం . ప్రస్తుతం ప్రత్తి ధర క్వింటాలు రూ. 900 నుంచి మొదలై రూ. 1200 వరకు వస్తోంది. న్యాయంగా అయితే క్వింటాలు రూ. 1700 నుంచి రూ. 1800లు అమ్మవలసి వుంది. రైతుల గురించే సిసిఐ ఏర్పాటు చేయడబడింది. సిసిఐ వాళ్లు వ్యాపారస్తులతో కుమ్మక్కై రైతులకు న్యాయం చేయడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో వున్నారో లేదో నాకు తెలియదు, ఆయన టి. వి. చూస్తున్నారో లేదో తెలియదు. దయచేసి ఆయన రైతుల గురించి కొంచెం పట్టించుకుని వారు పండించిన ప్రత్తికి క్వింటాలుకు కనీసం రూ.1800 లైనా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ)ః అధ్యక్షా, సిసిఐ వారు అడిగే ప్రమాణాలు గల పత్తి రైతుల దగ్గర లేదు కాబట్టి ప్రత్తి కొనడం తక్కువే వుంది. బైయర్స్ ఒత్తిడి వల్ల గాని, రీస్ట్రిక్షన్స్ మూలంగా గాని రైతుల దగ్గర నుంచి ప్రత్తిని తక్కువగానే కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా నాణ్యత లేకపోవడానికి వర్షాభావ పరిస్థితులు, ఎర్రనల్లి, శనగపచ్చ పురుగు తదితర కారణాలు అనేకం వున్నాయి. ముఖ్యమైన కారణమేమంటే, ప్రైవేటు వ్యాపారస్తులు రీసెర్చ్ హైబ్రిడ్ సీడ్స్ పేరు మీద ఈ సీడ్స్‌ను రైతాంగానికి ఇస్తున్నారు. అవి సరైన ఫలితాలు ఇవ్వడం లేదు. గొట్టిపాడు గ్రామంలో లామ్‌ఫార్మ్, గుంటూరు నుంచి సీడ్స్ తీసుకుని, బ్రహ్మాండంగా వాళ్ల సీడును వారే తయారుచేసుకుంటున్నారు. మా నియోజకవర్గంలో కంచికచెర్ల, నందిగామాలలో రైతుల దగ్గర మిలిపోయిన ముప్పై శాతం ప్రత్తిని సిసిఐ తోబాటు మార్క్‌ఫెడ్‌ను కూడా రంగంలోకి దించి, అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డుల ద్వారా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, గత సంవత్సరం క్వింటాలు రూ. 2500 లు పలికిన పత్తి ధర ఏకంగా ఈనాడు వెయ్యి రూపాయలకు పడిపోవడమన్నది వాస్తవంగా రైతలకు ఎంతో ఆందోళన కలిగిస్తోంది. దీనికి ప్రధాన కారణం మీకు తెలియంది కాదు. విదేశాల నుంచి ప్రతి దిగుమతులు పెరిగిపోవడం వల్ల మన దగ్గర నాణ్యత గల ప్రత్తి వున్నప్పటికీ మంచి ధర లభించడం లేదనే మాట వాస్తవం . దిగుమతి సుంకాన్ని 25శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కేవలం పది శాతానికి మాత్రమే పరిమితం చేస్తోందని చెప్పడం కొంత ఇబ్బందికరంగా అనిపిస్తోంది. వెంటనే ఈ దిగుమతి సుంకాన్ని పెంచి, విదేశాల నుంచి వచ్చే ప్రత్తి దిగుమతులను నిలుపగలిగినట్లయితే, మన ప్రాంతంలో వుండే రైతాంగాన్ని ఆదుకునే పరిస్థితి ఏర్పడుతుంది. మహారాష్ట్రలో సిసిఐకి తోడు మహారాష్ట్ర కాటన్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి, రైతాంగానికి రుణ

సదుపాయం కల్పించడంతోబాటుగా వారు పండించిన పంటను కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతోంది. అదే మన దగ్గర ఉదాహరణకు కరీంనగర్ జిల్లాలో గత మాసం రోజుల నుంచి పలుమార్లు ఆందోళన చేస్తే మొన్న మార్క్‌ఫెడ్ ద్వారా 980 క్వింటాళ్లు మాత్రమే ఖరీదు చేశారు. ఇంకా దాదాపు రెండు లక్షల క్వింటాళ్లు రైతాంగం దగ్గర మిగిలిపోయిందని మీరే లెక్కలు చెబుతున్నారు. ఉన్నటువంటి ప్రత్తిని క్వింటాలుకు రూ.1800 లు ఇచ్చి కొనుగోలు చేసినట్లయితే రైతాంగాన్ని ఆదుకొన్నట్లవుతుంది. గత సంవత్సరం కరీంనగర్ జిల్లాలో ఎక్సెల్ రకం ప్రత్తి విత్తనాన్ని పెడితే, దాని వల్ల సరైన పంట రాక జిల్లా రైతాంగం ఎంతో నష్టపోయింది. అయితే వరంగల్ జిల్లాలో ఈ ఎక్సెల్ రకం విత్తనాల మూలంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడం జరిగింది కాని కరీంనగర్ జిల్లాలో దీనివల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకూ వారికి సంబంధించి ఎటువంటి సహాయ కార్యక్రమాలు చేపట్టలేదు. రైతాంగాన్ని ఆదుకోవడానికి పూర్తిగా ఇప్పుడు జిల్లాలో వున్న మొత్తం ప్రత్తి నిలువలను మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ. 1800 ల చొప్పున కొనుగోలు చేసినపుడే రైతాంగానికి న్యాయం చేసినట్లు తలంచాల్సి వుంటుంది, కాబట్టి ఆవిధంగా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించారు. కొన్ని వివరాలు కూడా వారు కోరారు. ముఖ్యంగా గౌరవ సభ్యులకు మీద్వారా సవినయంగా మనవి చేసేదేమంటే వ్యవసాయ పంటలు వరిగాని, మిర్చి గాని, ఆయిల్‌ఫార్మ్ గాని ఏపంట అయినా సరే గిట్టుబాటు ధరలు లేక స్లంప్ వచ్చినపుడు సెంట్రల్ గవర్నమెంటు ఏజన్సీలను గాని, లేకపోతే స్టేట్ గవర్నమెంటు ఏజన్సీలను గాని రంగంలోకి దింపి రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ఈ ప్రభుత్వం మాగ్జిమమ్ ప్రయత్నం చేస్తోంది. ఈ సంవత్సరం కాటన్‌కు సంబంధించి అసలు ప్రపంచ వ్యాప్తంగా కూడా కాటన్ ధరలు తగ్గాయి. 1996-97లో దాదాపు 17 లక్షల బేళ్ల ప్రత్తి భారతదేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి ద్వారా వెళితే, ఆ తర్వాత క్రమేపీ ఆ తర్వాతి సంవత్సరం నుంచి నాలుగు లక్షల బేళ్ల ప్రత్తితో మొదలై గత రెండు, మూడేళ్లలో ఏకంగా 20 లక్షల బేళ్ల ప్రత్తి దిగుమతి అవుతూ వచ్చింది. దీని వల్ల స్లంప్ వచ్చింది. 1999-2000 కు ముందు ఇంపోర్ట్ డ్యూటీ అసలు ఏమీ లేదు, జీరో వుండేది. 99-2000 నుంచి మాత్రం అయిదు శాతం డ్యూటీ వేశారు. ఒక పది శాతం సర్‌ఛార్జ్ కూడా వుండేది. అయితే గత సంవత్సరం సర్‌ఛార్జ్‌ను తీసేశారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు నవంబర్ 9 వ తారీఖున సిసిఐ ఛైర్మన్‌ను హైదరాబాదుకు పిలిపించి, మా రాష్ట్రంలో ప్రత్తి రైతుల ప్రయోజనాలను కాపాడడానికి మీరు వెంటనే మార్కెట్‌లో ప్రవేశించాలి, అవసరమైన సెంటర్లు పెట్టి ప్రత్తిని కొనుగోలు చేయాలని ఆదేశించడం జరిగింది. వెంటనే వారు దానికి కావలసిన కార్యక్రమాలు తీసుకున్నారు. ఆరోజు సెంట్రల్ గవర్నమెంటులో వున్న టెక్స్‌టైల్ మినిస్టర్ గారితో, ఆర్థిక శాఖా మంత్రి గారితో మాట్లాడుతూ, మీరు ఈ అయిదు శాతం కాదు 25 శాతం వేయండి, మనకు బౌండ్ టారిఫ్ ప్రకారం ప్రైమరీ గూడ్స్ మీద వంద శాతం వరకు డబ్ల్యుటిఓ ఒప్పందం ప్రకారం వేయడానికి అవకాశం వుంటుంది, కనీసం 25శాతం వరకు పెంచి దిగుమతులను కొంత నిరుత్సాహ పరిచి భారతదేశంలో వున్న రైతుల ప్రయోజనాలను, మా రాష్ట్రంలో వున్న రైతుల ప్రయోజనాలను కాపాడాలని ముఖ్యమంత్రిగారు కోరారు. అయితే వారు జనవరి 9 నుంచి పది శాతం వరకు ఇంపోర్ట్ డ్యూటీ పెంచారు. ఈ విషయం తెలియగానే, వెంటనే ముఖ్యమంత్రిగారు 11 వ తారీఖున లెటర్ వ్రాశారు. పది శాతం మాత్రమే పెంచారు, దీని వల్ల ఆశించిన ప్రయోజనాలు చేకూరవు కాబట్టి మీరు 25 శాతం వరకు పెంచాలని లెటర్ వ్రాశారు. అలాగే ఫిబ్రవరి 18 నాడు సిసిఐ వాళ్లను పిలిపించి అగ్రికల్చర్ మార్కెట్స్, మీ పర్చేజ్ సెంటర్స్‌లోగాని, కొనుగోలు ప్రాంతాల నుంచి గాని ప్రత్తిని జిన్నింగ్ మిల్లులకు తీసుకరావడానికి మీరే రవాణా ఛార్జీలు చెల్లించాలని ఆదేశించడం జరిగింది. సిసిఐ కూడా 20 వ తారీఖు నుంచి ఆ ప్రకారంగా చేస్తూ వచ్చింది. ఈ ప్రకారంగా జరుగుతున్న సందర్భంలో ఏమైందంటే, ప్రత్తి మొదటి పికింగ్, రెండవ పికింగ్, మూడవ పికింగ్ ఈవిధంగా దఫదఫాలుగా చేశారు. అందులో చివరికి వచ్చేసరికి కొన్ని క్వాలిటీ పేరామీటర్సు రావు. స్టేపుల్ లెంగ్త్‌గాని, స్ట్రెంగ్త్‌గాని, ఫైన్‌నెస్‌గాని క్వాలిటీ పేరామీటర్స్‌లోకి రాకపోవడం వల్ల కొంత ఇబ్బంది వుంది. రైతులకు చెక్‌లు ఇస్తున్నపుడు, చిన్న రైతులకు సాధారణంగా బ్యాంకు ఎకౌంట్సు వుండవు, దాదాపు డబ్బులు రావడానికి అయిదు రోజులు పడుతుంది, ఈ పరిస్థితిని మధ్యలో దళారీలు ఉపయోగించకుంటున్న విషయం ముఖ్యమంత్రిగారి నోటీసుకు వెళితే, ఆయన వెంటనే స్పందించి ఏరోజైతే రైతు నుంచి ప్రత్తి కొనుగోలు చేశారో, ఆ

రైతుకు ఇవ్వవలసిన డబ్బు ఎంతో పట్టి వేసి ఇస్తే, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ నుంచే డబ్బులు ఇచ్చేలా, ఆ తర్వాత అగ్రికల్చర్ మార్కెటింగ్ వారికి సిసిఐ నుంచి రీయాంబర్స్‌మెంటు జరిగి విధంగా, రైతులకు సహాయం చేయడానికి కావలసిన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధంగా ప్రతి మార్కెట్ కమిటీలో జరుగుతోంది. ఎప్పుడైతే ఈ క్వాలిటీ పేరామీటర్స్ కు సంబంధించి వైరుధ్యం వచ్చిందో వెంటనే ముఖ్యమంత్రిగారు 16 వ తారీఖున ఉత్తరం వ్రాశారు.

మ. 12.20

అంతకు ముందు గౌరవ సభ్యులు రు. 900 అన్నారు. అది వాస్తవం కాదు. కరీంనగర్‌లో కూడా వాస్తవానికి మార్క్‌ఫెడ్ కొన్నది.క్వింటాలుకు రు. 15 వందల నుంచీ రు. 16 వందల వరకూ కొన్నది.

(ఇంటరప్షన్స్)

వినండి. మీరు చెప్పేది నేను విన్నాను. నేను చెప్పేది వినండి. ఓపిక పట్టండి. ప్రైవేట్ ట్రేడర్స్ రు. 12 వందల నుంచీ రు. 13 వందల వరకూ క్వింటాలుకు ఇచ్చారు. సి.సి.ఐ ఈ డిఫరెంట్ వెరైటీస్ ఆఫ్ కాటన్‌కు – అంటే స్టేపుల్ లెంగ్త్, మైక్రోనీర్ ఫైన్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకుని నాణ్యతలో ఒక వేళ కొంత తక్కువ ఉన్నా, కొంత ధర తగ్గించి ఇచ్చేట్లు గవర్నమెంట్ రిలాక్సేషన్ చేసింది. ఎఫ్.ఎ.క్యు అంటే ఫైన్ ఏవరేజ్ కాటన్‌కు క్వింటాల్‌కు రు. 1675 నుంచీ రు. 1875, రు. 1900 వరకూ క్వాలిటీ మీద డిపెండ్ అయి ఇచ్చే అవకాశం ఉంది. నాణ్యత కొంత తగ్గితే, దానిని కూడా దృష్టిలో పెట్టుకుని మూడు స్టెప్స్ తగ్గించారు. నాలుగవ పికింగ్‌లో సడలించిన ప్రమాణాలు కూడా రాని పరిస్థితి ఉంది. దాని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు సెంటర్‌లో కాన్షీరాం రాణా గారికి 16వ తేదీన లెటర్ వ్రాశారు. కొంత వరకూ తగ్గించారు కానీ, ఆ ప్రమాణాలు కూడా రావడం లేదు కనుక చివరిలో తీసే కాటన్‌కు ఆ ప్రమాణాలు కూడా రావడం లేదు కనుక తప్పకుండా ఇంకొంత తగ్గించి, రైతులు తెచ్చిన కాటన్‌ను మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయించాలని కోరడం జరిగింది. నేను నిన్న సాయంత్రం కూడా మా అధికారులతో మాట్లాడాను. ఫోన్‌లో రాణా గారితో ఫోన్‌లోపర్సనల్‌గా మాట్లాడాను. సి.సి.ఐ ఛైర్మన్‌గారితో మాట్లాడిన దానికి వారు ఆలోచిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. మన ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ వల్ల, కేంద్ర ప్రభుత్వం మీద పెడుతున్న వత్తిడి వల్ల మన రాష్ట్రంలో ఈ రోజున 4,50,000 బేళ్ల కాటన్‌ను కొనుగోలు చేసింది. గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ – మొత్తం అన్ని రాష్ట్రాలలో కలిపి 4,10,000 బేళ్లను కొనుగోలు చేస్తే, మన రాష్ట్రంలో మాత్రం 4,50,000 బేళ్లను కొనుగోలు చేశారు. గౌరవ సభ్యులకు మనవి చేసేది, మహారాష్ట్రలో మోనోపలీ కాటన్ ప్రొక్యూర్‌మెంట్ స్కీము నడుస్తోంది. అనేక దశాబ్దాలుగా ఉంది. దానిలో మొదట్లో మినిమం సపోర్ట్ ప్రైస్ ఇస్తారు. ప్రాసెస్ చేసిన తరువాత కొన్ని సందర్భాలలో నష్టం రావచ్చు. కానీ మహారాష్ట్రలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మోనోపలీ కాటన్ ప్రొక్యూర్‌మెంట్ స్కీము వెనక్కి పోయే పరిస్థితి లేదు. మార్క్‌ఫెడ్ ద్వారా అవసరం అయినప్పుడు మనం కూడా ఎంటర్ అవుతున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయి. చిట్టచివరిలో కాటన్‌కు క్వాలిటీ, పేరామీటర్స్ తక్కువగా ఉండడం వల్ల సి.సి.ఐతో కొనిపించాము. అట్లాగే ఏ మోడాలిటీస్ అవలంబించి దానిని కొనుగోలు చెయ్యాలి అనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానికి కావలసిన చర్యలు అతి త్వరలో తీసుకుంటాము. అంతర్జాతీయంగా ధరలు తగ్గిన పరిస్థితులలో కూడా మనకు ఎగుమతులలో ఇబ్బంది వస్తోంది. వాస్తవానికి కాటన్ ప్రైసెస్ మాత్రమే కాకుండా కాటన్ యార్న్ ప్రైసెస్ తగ్గడం వల్ల నిలువలు బాగా పెరిగిపోయాయి. మహారాష్ట్రలో 30 లక్షల బేళ్లు మిగిలి ఉంది. ఉన్నటువంటి గ్లూమీ సిట్యుయేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వ పరంగా చెయ్యవలసిన కార్యక్రమాలన్నీ కూడా చేస్తున్నాము. సెంట్రల్ గవర్నమెంట్ మీద వత్తిడి చేస్తున్నాము. ఉమామహేశ్వర రావుగారు చెప్పారు. మార్క్‌ఫెడ్‌ని కూడా పెట్టి అల్టిమేట్‌గా రైతుల ప్రయోజనాలు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నాము. మిర్చి విషయంలో కూడా మా స్టేట్ ఏజెన్సీ ఎంటర్ అయింది. రైతుల ప్రయోజనాలను కాపాడాలనే చూస్తున్నాము.

శ్రీ పి. లక్ష్మయ్య(జనగాం): అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలోనే కాంట్రడిక్షన్ ఉంది. ఒక వైపున ప్రపంచ వ్యాప్తంగా పత్తి ధరలు పడిపోవడం జరిగిందని చెబుతున్నారు. గత సంవత్సరం నాణ్యత విషయంలో వివాదం లేదు కానీ ఈ సంవత్సరం వివాదం వచ్చింది. ప్రభుత్వం, కొనుగోలుదారులు కుమ్మక్కయినారు. ప్రపంచ వ్యాప్తంగా పత్తి ధరలు పడిపోతే ఈ దేశంలో కూడా పడిపోతాయని అందరికీ తెలుసు. కానీ ఈ నెపంతో పత్తి కొనుగోలు కేంద్రాలలో రేటు ఇవ్వడం లేదని, మద్దతు ధరకు కొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా చలించలేదు. వారి రిపోర్ట్ ప్రకారమే సి.సి.ఐ 16 శాతం మాత్రమే కొనుగోలు చేసింది. మద్దతు ధర విషయంలో చూస్తే రు. 1675 నుంచి రు. 1860 వరకూ ఎక్కడా కొన్న దాఖలాలు లేవు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, మహారాష్ట్రలో రేటు లేదని, వారు మన వద్దకు వచ్చి అమ్ముతున్నారని ముఖ్యమంత్రిగారు అన్నారు. మహారాష్ట్రలో కాటన్ కార్పొరేషన్ కొనడం లేదు. మొత్తం కూడా రాష్ట్రప్రభుత్వమే రైతుల నుంచి మంచయినా, చెడయినా కొనుగోలు చేస్తున్నారు. అక్కడ గల రైతులు ఇబ్బంది పడడం లేదు. మనం కూడా ఆ పద్ధతి పెట్టుకోవాలని పదే పదే చెబుతున్నాము. మహారాష్ట్ర పద్ధతినే అవలంభించాలని కోరుతున్నాను. గత రెండు సంవత్సరాల నుంచీ చెబుతున్నాము. ప్రతి దానికీ కేంద్ర ప్రభుత్వానికి రాస్తున్నాము. వారిపై వత్తిడి తెస్తున్నాము అంటారు. మహారాష్ట్రలో సిసిఐ ఇన్‌వాల్వ్ కాలేదు. రాష్ట్రప్రభుత్వమే రైతులను ఆదుకుంటుంది. ఆ విధంగా ఈ ప్రభుత్వం ఎందుకు ఆదుకోదు? ఎన్.డి.ఎ గవర్నమెంట్ వచ్చిన తరువాతే 10 శాతం కస్టమ్స్ డ్యూటీ పెంచారు. ఆ రకంగా రైతులకు మేలు చెయ్యడం జరిగింది. మీరు ఇంకా కావాలని అంటున్నారు. అడుగుతాము. కానీ బేసిక్‌గా చెయ్యవలసినది చెయ్యాలి. చెక్ సిస్టమ్ తీసివేసి క్యాష్ ఇస్తామంటున్నారు. ఇంతకు ముందు క్యాష్ ఉంటే కాజేస్తున్నారు అని చెక్ సిస్టమ్ పెట్టారు. ఏది అవసరం ఉంటే అది పెట్టండి. చెక్స్ ఇచ్చేందుకే ఎంకరేజ్ చెయ్యండి.

శ్రీ ఎన్. రాజలింగం(చేర్యాల): అధ్యక్షా, వరంగల్ జిల్లాలో క్రమంగా వర్షపాతం తగ్గుతోంది. ఆ పరిస్థితిలో రైతాంగం గత్యంతరం లేక తక్కువ వర్షపాతంలో కూడా మనుగడ సాగించే పత్తి పైర్లు వేసుకోవడం జరుగుతోంది. గత సంవత్సరం 4 లక్షల ఎకరాలలో ఉంటే, ఈ సంవత్సరం 8 లక్షల ఎకరాలలో సేద్యం జరుగుతోంది. ప్రభుత్వ పరంగా ఈ పత్తి రైతుల కోసం సరైన నాణ్యత లోపించిన విత్తనాలు, నాణ్యత లోపించిన క్రిమి సంహారక మందులను సరఫరా చెయ్యడం వల్ల సరైన దిగుబడి రాని పరిస్థితి ఏర్పడింది. వర్షాలు రాని కారణంగా , చీడ పీడలకు లోనయి, పంట దిగుబడి తగ్గింది. ఎకరానికి 10 క్వింటాల్స్ వచ్చేది, 2క్వింటాల్స్‌కు తగ్గింది. సి.సి.ఐతో మధ్య దళారులు కుమ్మక్కు కావడం వల్ల మహారాష్ట్రలో క్వింటాల్‌కు రు. 2000కు పైగా ధర ఉంటే మన వద్ద రు. 1600, రు. 1700 లకు మించి లేదు. ఇప్పుడు రు. 1000 కూడా రాని పరిస్థితి ఉంది. మార్కెట్ వ్యవస్థ వైఫల్యం గురించి మార్కెటింగ్ మంత్రిగారు కొంత చూడాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకంగా మా జిల్లా గురించి శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

మ 12.30

**డా. జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఇచ్చినటువంటి సమాధానంలో ఈ నోట్‌లో మార్చి 15 వ తేదీ నాడు కరీంనగర్ జిల్లాలో సిసిఐ కొనుగోలు చేయలేదని చెప్పడం జరిగింది. మార్చి 15 న సిసిఐ ఎందుకు పాల్గొనలేదు? 14 వ తేదీ వరకు కొనుగోలు చేసిన సిసిఐ 15 వ తేదీ మాయం కావడానికి కారణం ఏమిటో చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. దాదాపు కొన్ని వేల మంది రైతులు కరీంనగర్ పట్టణంలో వారు మార్కెటుకు తీసుకువచ్చిన పత్తిని కొనుక్కోవడానికి ఎవరూ ముందుకు రాలేదని ధర్నా చేస్తే ఆరోజు మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో ప్రస్తావించడం జరిగింది. జీవనరెడ్డి గారు మనవి చేసినట్లు ఏవైతే కాటన్ ఇంపోర్ట్స్ ఈ దేశంలో పెరుగుతున్నాయో దాని వల్ల ఇంపోర్ట్ చేసుకున్న పత్తి ధర తక్కువ ఉండడం వల్ల మనం పండించిన పత్తికి ధర లేకుండా పోతోంది అని వారు వాపోవడం జరిగింది. మంత్రి గారు చెప్పినట్లుగా మొదటి సంవత్సరం 5 శాతం దీనిపైన ఇంపోర్ట్ డ్యూటీ పెంచారన్నారు. దాని తరువాత ముఖ్యమంత్రి గారు 20 శాతం పెంచమని కేంద్ర ప్రభుత్వాన్ని

** As asterisk before the name indicates confirnation by the Member.

కోరితే 10 శాతం పెంచారన్న మాట చెప్పడం జరిగింది. కాని వాస్తవం మీ ద్వారా మంత్రి గారిని చెప్పమని కోరుతున్నాను. ఇంపోర్ట్ చేసుకున్న పత్తి ధర మనం ఏదైతే కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ లేకపోతే మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌గా ఈనాడు రు.1825 లు క్వింటాలుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటికచడం జరిగింది. ఇంపోర్ట్ చేసుకున్న పత్తి ధర ఏదైతే ఉన్నదో అది మినిమమ్ సపోర్టు ప్రైస్ కన్న తక్కువ ఉన్నదా, ఎక్కువ ఉన్నదా, చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ ఆర్. పాపారావు:– అధ్యక్షా, రైతే వెన్నెముక అని కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని మనం అందరము కూడా అంటుంటాము. పత్తి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేకుండా ఉంది. గత 20 సంవత్సరాల క్రితం ఒక రైతుగా పత్తి పండించినప్పుడున్న ధర ఇప్పుడు మార్కెట్‌లో ఉంది. రైతుకు గిట్టుబాటు ధర లేనప్పుడు మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని ఆదుకోవలసిన బాధ్యత ఉంది. ఈ కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల వల్ల ఇవ్వాళ పత్తి రైతుకు గిట్టుబాటు ధర లేనందున ఆత్మహత్యలకు దారి తీస్తున్న పరిస్థితి. మీరు విజన్ 2020 లో చెప్పినట్లుగా లేదు. బడ్జెటు కేటాయింపులు లేవు. మంచి విత్తనాలు అందించలేకుండా ఉన్నారు.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి:– అధ్యక్షా, పత్తి పంట దిగుబడి తగ్గిన మాట వాస్తవమేనా?

MADAM SPEAKER: Please resume your seat. How many times do you want to speak?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డి గారు, లక్ష్మయ్యా గారు కొన్ని విషయాలు ప్రస్తావించారు.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి:– మేడమ్ నేను కంప్లీట్‌గా చెప్పలేదు. ఒక ఇంపార్టెంట్ విషయం చెప్పేది ఉంది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:– మీరు మాట్లాడారు కదా? మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇస్తే మిగిలిన వారికి కూడా ఇవ్వవలసి ఉంటుంది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు శాసన సభ్యులు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ చేయసాగారు)

మీకు మంత్రి గారి సమాధానం అవసరం లేదంటే నేను డిమాండ్స్‌లోకి వెళతాను. దయచేసి కూర్చోండి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు:– అధ్యక్షా, మహారాష్ట్రలో అక్కడ సిస్టం వేరు. చాలా సంవత్సరాల నుంచి ఇవాల్వ్ అయింది. ఒక్కొక్కప్పుడు ముందు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇచ్చి తరువాత ప్రాసెస్ చేసి అమ్మినా కూడా దాని పరిస్థితులను బట్టి కొంత అధికంగా ఇస్తున్నారు. మహారాష్ట్రలో యావరేజ్ ఫైనాన్షియల్ రీసోర్సెస్ ఎక్కువగా ఉంది. దాదాపు 20 సంవత్సరాల నుంచి చేసుకు వస్తున్నారు. కొత్త కాదు. కొన్ని కొన్ని సందర్భాలలో అక్కడ మన పక్కనే ఉన్న జిల్లాల నుంచి ఆదిలాబాద్ మార్కెటుకు తీసుకువచ్చి అమ్ముకునే పరిస్థితి చూస్తున్నాము. రాష్ట్రం అంతటా జరుగుతోంది.

రెండవది – సెంట్రల్ గవర్నమెంట్ మీద ఎందుకు భారం పెడుతున్నారు అని గౌరవ సభ్యులు అడిగారు. జనరల్‌గా మన కంట్రీ నుంచి ఎక్స్‌పోర్ట్ చేసినప్పుడు కానీ, ఇంపోర్ట్ చేసినప్పుడు కాని ప్రధానమైన పాత్ర సెంట్రల్ గవర్నమెంట్ తీసుకుంటుంది. అలాగే డ్యూ ఎన్‌హాన్స్ చేయాలన్నా, రెడ్యూస్ చేయాలన్నా ఇవన్నీ సెంట్రల్ గవర్నమెంట్ చేస్తుంటుంది. అందుచేత సెంట్రల్ గవర్నమెంట్‌ని మీరు పెంచండి, రెగ్యులేట్ చేసి ఇంపోర్ట్స్ కూడా రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది అన్నాము. అదే సమయంలో వారికి కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఎందుకంటే భారత దేశంలో నుంచి మళ్లీ టెక్స్‌టైల్స్ ఎక్స్‌పోర్ట్ కూడా జరగవలసిన అవసరం ఉంది. కాబట్టి ఆ ఫ్రంట్‌లో కాంపిటీటివ్‌గా ఉండవలసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మనకు రెండు కళ్లు ఎలాగో, అలాగే సెంట్రల్ గవర్నమెంట్ ఆ యాస్పెక్ట్‌లో ఆలోచించుకోవలసిన పరిస్థితులు ఉంటాయి. అయినప్పటికీ కూడా ఇంకా కొంత పెంచాలి. 10 శాతం పెంచడం వల్ల డిజైర్డ్ ఎసెట్ రాలేదు. తరువాత కాటన్ ఏరియా గురించి చెప్పారు. కాటన్ ఏరియా పెరుగుతోంది. ఇదివరకు గుంటూరు, ప్రకాశం జిల్లాలు నల్ల రేగడి నేలల్లో కాటన్ పెంచడానికి అనువైన నేలలు. Over a period of time రైతులు కొన్ని కొన్ని సందర్భాలలో నష్ట పోతున్నారు. అందుకని వారు ఆల్టర్నేటివ్ క్రాప్స్‌కు వెళుతున్నారు. తెలంగాణా రీజియన్‌లో ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఎర్ర నేలలు, చెల్కా నేలలు, దుబ్బ నేలలు ఉండడం వల్ల కాటన్ ఏరియా పెరుగుతోంది.

(అంతరాయం)

వాస్తవాలు అర్థం చేసుకోండి. అందులో కూడా వర్షాధారంగా స్యూటబుల్ కాని నేలల్లో, కనీసం ఇరిగేషన్ ఫెసిలిటీ లేని నేలల్లో కూడా వేస్తున్నారు. దాని వల్ల దిగుబడులలో చాలా తేడా వస్తున్నది. వాస్తవానికి చైనా లో హెక్టారుకు 1000 కిలోలు పండిస్తున్నారు. ఇక్కడ భారత దేశంలో సగటున సుమారు 450 కిలోలు ఉంది. మన ఏపిలో 270 కిలోలు ఉంది. ప్రపంచ సగటు కూడా 580 కిలోలు ఉంది. ఈల్డ్ పెంచడమే తప్ప కాంపిటీషన్ కాలేని పరిస్థితులున్నాయి. అలాగే మైక్రో యార్న్ లెస్ దేన్ 3 శాతం దానిని కుడా ఇందాక మాట్లాడినప్పుడు చెప్పడం జరిగింది.

రెండవది – సిసిఐ అలాగే ట్రేడర్స్ మధ్య కొల్యూడ్ అయిన సందర్భాలు ఉన్నాయని సందేహం వ్యక్తం చేశారు. అసలు చాలా పర్‌ఫెక్ట్ గా జరిగిందని చెప్పి నేను అనను కాని ఎక్కడైనా స్కోప్ ఉంటే ఉండవచ్చు. కాని రైతులు డైరెక్టుగా తీసుకు వచ్చి ఇచ్చే అవకాశం లేనప్పుడు మధ్యలో బ్రోకర్స్‌కు కాని మధ్య దళారులకు కాని ఇవ్వవలసిన అవసరం లేదు. డైరెక్టుగా రైతు తెచ్చుకుని వారే లాభం పొందే అవకాశం కల్పించబడింది. చివరగా క్వాలిటీపేరా మీటర్స్ రిలాక్స్ చేసినా ఆ క్వాలిటీ పేరామీటర్స్ కన్నా కూడా ఈ చివరి పికింగ్‌లో కొద్దిగా క్రిందకు వెళ్లే పరిస్థితి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో కూడా రైతుకు ఆ విధంగా వారు మార్కెటింగ్ చేసే దానిలో నిర్ణయాలు తీసుకుని ఈనాడు దానికి ముఖ్యమంత్రి గారు సెంట్రల్ మినిస్టర్ గారితో మాట్లాడారు. నేను కూడా మాట్లాడాను. అతి త్వరలో దాని పైన కాంక్రీట్ యాక్షన్ తీసుకుంటామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రత్తి అయిపోయే వరకు కూడా సిసిఐ రంగంలో ఉండి కొనుగోలు చేస్తుంది. అలాగే అవసరమైన చోట మార్క్‌ఫెడ్‌ను కూడా కొనసాగిస్తాము. అవసరం అయితే దాని ద్వారా కూడా కొనుగోలు చేయిస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– గడచిన రెండు మాసాలలో కేవలం ఒక్క నల్గొండ జిల్లాలో 11 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని ఇంద్రకరణ్ రెడి గారు చెప్పారు. ఒక్క నిర్మల్ డివిజన్‌లో కేవలం గడచిన 10 రోజులలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆత్మహత్యల పరంపం కొనసాగుతుంటే మంత్రి గారు అంటారు – ఈల్డ్ పెంచుకునే ఏర్పాట్లు రైతులు చేసుకోవాలని. ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఈల్డ్ పెంచుకోవాలి. ప్రొడక్షన్ ఎక్కువ రావాలి. ఆ వచ్చిన ప్రొడక్షన్‌కు ఎక్కువ ధర రావాలి. వీటికి సంబంధించి మీరు ఏ విధమైన బాధ్యతలు తీసుకుంటున్నారు? Totally you are absolving yourselves from the responsibility. ముఖ్యంగా గడచిన ప్రొక్యూర్‌మెంట్ సీజన్‌లో కూడా 3, 4

మాసాలుగా మార్క్‌ఫెడ్ చాలా చోట్ల ప్రైవేటు వ్యాపారస్తులు ఈ సిసిఐ యొక్క కబంధ హస్తాలలో ఇరుక్కుని ఉందని రుజువయింది.

మ.12.40

ప్రైవేట్ వ్యాపారస్థులు అడిగినప్పుడు సెంటర్స్ వుంటాయి. వారు వద్దు అంటే సెంటర్స్ వుండవు. రేట్స్ తగ్గించాలంటే CCI is playing at the hands of the Traders. ఏవిధమైన కారణం లేకుండానే కరీంనగర్‌లో వున్న సెంటర్‌ను 14వ తారీకు నుండి ఎత్తివేశారు. సెంటర్స్‌ను ఎత్తివేయాలనే అభిప్రాయం ట్రేడర్స్‌కు వున్న విధంగానే సిసిఐకి కూడా వుంది. సిసిఐ ఎప్పటికప్పుడు ఇంటర్‌ఫియర్ కాకపోతే , మినిమం సపోర్ట్ ప్రైస్ వచ్చే కార్యక్రమం చేయకపోతే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ఎప్పటికప్పుడు సెంటర్స్‌ను తెరవకపోతే రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయి. సెంటర్స్‌ను తెరవడంలో మార్క్‌ఫెడ్ ఎందుకు విఫలం అయింది? ఇంతవరకు ఒక్క టన్, ఒక్క క్వింటాల్ పత్తిని కూడా మార్క్‌ఫెడ్ కొనలేదు. మార్క్‌ఫెడ్ ఎందుకు వున్నది? ప్రతిసారి రైతులు వచ్చి బజార్నపడితే తప్ప, అసెంబ్లీలో మేము గొడవ చేస్తే తప్ప ఏ కొంచెం కూడా పట్టించుకోని పరిస్థితిలో వున్నారు. సిసిఐ ఒక్క అదిలాబాదు జిల్లాలో ఈ సంవత్సరం యిప్పటివరకు కొన్నది కేవలం 84,922 క్వింటాల్స్ పత్తి మాత్రమే. ప్రైవేట్ వారు 7,65,000 క్వింటాల్స్ కొన్నారు. అధ్యక్షా, దీన్ని బట్టి సిసిఐ ప్రెజెన్స్ నామమాత్రంగా వున్న విషయం అర్థం అవుతుంది. ఏదో ఒక రకంగా రేట్లు తగ్గించే కార్యక్రమంలో వారు కూడా భాగస్వాములు అయినారు. క్వాలిటీ గురించి మంత్రిగారు చెప్పింది ఒప్పుకుంటాము. సీజన్ చివరలో కొంత క్వాలిటీ తగ్గుతుంది. మినిమం సపోర్ట్ ప్రైస్ రు. 1800 రావలసి వుండగా కేవలం రు. 800 వచ్చే పరిస్థితి వుండదు. ఏ ఐదు శాతమో, పది శాతమో తగ్గుతే అర్థం చేసుకోవచ్చు. రు. 1800 బదులు రు. 1700, రు. 1650 వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. రు. 1800 యంఆర్‌పి వుంటే, కేవలం రు. 800, రు. 900 మాత్రమే వస్తోంది. వార్తాపత్రికలు కోకొల్లలుగా పుంఖానుపుంఖాలుగా వ్రాస్తున్నాయి. '' క్వింటాల్ పత్తి ధర రు. 800, వరంగల్ మార్కెట్ చోద్యం '' అని పత్రికల్లో వచ్చింది. అధ్యక్షా, చాలా ముఖ్యమైన సమస్యలు రెండు వున్నాయి. మన రాష్ట్రంలో స్పిన్నింగ్ మిల్ వోనర్స్ పత్తిని కొనుగోలు చేస్తే 4 శాతం పర్‌ఛేజ్ ట్యాక్స్ వుంటుంది. మన రాష్ట్రంలోని స్పిన్నింగ్ మిల్ వోనర్ బయటి రాష్ట్రాల నుండి పత్తిని కొనుగోలు చేస్తే 4 శాతం పర్‌ఛేజ్ ట్యాక్స్ వుండదు. ఈ రాష్ట్రప్రభుత్వం పర్‌ఛేజ్ ట్యాక్స్‌ను తీసివేస్తే రైతులకు వెసులుబాటుగా వుంటుంది కదా. ఎందుకు ఆ కార్యక్రమం చేయడం లేదు? ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా పెద్ద ఎత్తున రైతుల ప్రయోజనాలను ఆకాక్షించి కేంద్రప్రభుత్వానికి యింపోర్ట్ డ్యూటీని యిప్పుడున్న 5 శాతం నుండి 25 శాతానికి పెంచవలసిందిగా వ్రాసినట్లుగా తెలిపారు. మనకున్న పరిస్థితుల ప్రకారం డబ్ల్యుటివో నార్మ్స్ ప్రకారం నూటికి నూరు శాతం పెంచడానికి అవకాశం వుంది కదా. వంద శాతం పెంచే ఏర్పాటు ఎందుకు చేయరు? కేంద్రంలో మీకున్న యిన్‌ఫ్లూయెన్స్‌ను కోడెల శివప్రసాదరావు గారికి సంబంధించిన కేసులను విత్‌డ్రా చేయించడానికి వాడుకుంటారు తప్ప, ఇటువంటివాటికి ఎందుకు వాడుకోరు? నూరుశాతం యింపోర్ట్ డ్యూటీ పెంచే కార్యక్రమం ఎందుకు చేయలేకపోతున్నారు? రెండు కార్యక్రమాలను ఖచ్చితంగా చేయండి. ఈ రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం విధించిన నాలుగు శాతం పర్‌ఛేజ్ ట్యాక్స్‌ను వెంటనే తీసివేయాలి. యింపోర్ట్ డ్యూటీని నూటికి నూరు శాతం వేయడానికి అవకాశం వుంది కనుక నూరు శాతం యింపోర్ట్ డ్యూటీని వేయాలి. మార్క్‌ఫెడ్ ఎప్పటికప్పుడు యింటర్‌వీన్ అయ్యే కార్యక్రమం చేయాలి. సిసిఐ, మార్క్‌ఫెడ్ కొనుగోళ్లలో మినిమం సపోర్ట్ ప్రైస్ వచ్చే విధంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. మంత్రిగారు ఈ రెండువ అంశాలకు సంబంధించి ఖచ్చితంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి(నందికొట్కూరు): అధ్యక్షా, ఒక ముఖ్యమైన సజెషన్. ఆంధ్రరాష్ట్రంలో వరి తరువాత షుగర్‌కేన్, చిల్లీస్, పత్తి చాలా ఎక్కువ ఏరియాలో పండుతున్నాయి. ప్రతి జిల్లాలో రైతులు పత్తి పండిస్తున్నారు. ఈయొక్క పత్తికి, యింపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ పాలసీ ఆఫ్ ది యూనియన్ గవర్నమెంట్‌కు చాలావరకు సంబంధం వుంది. సిసిఐ ద్వారా కొనుగోలు చేసినా, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినా ఈ సమస్య తీరేది కాదు. ముఖ్యంగా సింథటిక్ ఫైబర్‌ను విపరీతంగా యింపోర్ట్

చేయడంవల్ల పత్తి రైతులు దెబ్బతింటున్నారు. మన రైతులు కాటన్ అమ్మలేకపోతున్నారు. కాటన్ మిల్స్ తయారు చేసే ప్రొడక్ట్స్‌ను మనం యింటర్‌నేషనల్ మార్కెట్‌లో అమ్ముకోలేని పరిస్థితి వుంది. నేను కోరేది ఏమంటే యూనియన్ గవర్నమెంట్ బౌండ్ టారిఫ్ రేట్ పెంచాలి. ముఖ్యంగా ఈయొక్క సింథటిక్ యార్న్ అనేది పెట్రోలియం యొక్క బై ప్రొడక్ట్. ఇక్కడ సింథటిక్ వస్త్రాలు తక్కువ రేటుకు తయారై మార్కెట్‌లోకి రావడంవల్ల , కాటన్ ద్వారా తయారయ్యే వస్త్రాలకు గిరాకీ తగ్గడంవల్ల రైతులు పండించిన కాటన్ కొనుగోలుతగ్గుతున్నది. మనం సింథటిక్ యార్న్‌ను కంట్రోల్ చేసి విదేశాలనుండి రాకుండా చేసినప్పుడే , కాటన్ యింపోర్ట్ కూడా తగ్గినప్పుడే , రైతులు పండించిన కాటన్‌కు గిరాకీ పెరిగి , పత్తి పండించే రైతు బ్రతకగలుగుతాడు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ఎందుకు రంగంలోకి రాలేదని అడిగారు. వాస్తవంగా మార్క్‌ఫెడ్ ఈ సంవత్సరం మెయిజ్, రెడ్‌గ్రామ్ కొనుగోలు చేసింది. ఛిల్లీస్ కొనుగోలు చేస్తోంది. టర్మరిక్ కొనుగోలు చేయడానికి కార్యక్రమం మొదలయింది. ఇప్పటివరకు, ఎక్కడయినా ప్రాబ్లంవస్తే తప్ప , లేనట్లయితే సిసిఐ మార్కెట్‌లో కొనుగోలు చేయడం మంచిదనే విధంగా జరుగుతూ వుంది. కానీ ఎక్కడైనా సమస్య వచ్చినప్పుడు, ఆ సమస్యను అధిగమించడానికి , రైతులకు సహాయం చేయడానికి మార్క్‌ఫెడ్ రంగంలోకి వచ్చి పర్‌ఛేజెస్ చేస్తోంది. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఈల్డ్ పెంచాలని అంటున్నారు. ప్రభుత్వం బాధ్యతను విస్మరిస్తోందని వారు అంటున్నారు. అది వాస్తవం కాదు. మేము పోయిన రైతు జన్మభూమి కార్యక్రమం సందర్భంగా అన్ని గ్రామాల్లో గ్రామసభలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఎర్ర నేలల్లో , రెయిన్ ఫెడ్ ఏరియాస్‌లో ఆల్టర్‌నేటివ్ క్రాప్స్ వేయవలసిందిగా చెప్పడమే కాకుండా కరపత్రాలను వేయడం ద్వారా కూడా క్రాప్స్ గురించి సజెస్ట్ చేస్తున్నాము. మొత్తంగా కాకపోయినా, క్రమేపీ తగ్గించవలసిన అవసరం వుంది. అనువుకానటువంటి నేలలో హైబ్రీడ్ కాటన్ వేయడంవల్ల సరియగు రిటర్న్స్ రాకుండానష్టాలు వస్తున్నాయి. అది వాస్తవం . అంతేకాని, ప్రత్యేకించి వారు చెప్పినట్లు సబ్‌స్టాండర్డ్ సీడ్స్, పెస్టిసైడ్స్ మూలాన కాదు. ఎక్కడయినా 1 పర్సెంట్, 0.5 శాతం వుంటే వుండవచ్చు. ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చే సందర్భంగా పర్సెంటేజ్‌ను సభ దృష్టికి తీసుకువచ్చాను. అందుకుని ఇప్పుడు రిపీట్ చేయడంలేదు. అక్కడున్న లోకల్ ఫార్మింగ్ సిట్యుయేషన్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయం చేయకపోవడం వల్ల యిబ్బంది కలుగుతోంది. కమిటీలలో కూడా సిసిఐ రిప్రజెంటేటివ్ మాత్రమే కాకుండా ఎగ్రికల్చర్ మార్కెట్ కమిటీ రిప్రజెంటేటివ్, రైతు రిప్రజెంటేటివ్, మార్క్‌ఫెడ్ రిప్రజెంటేటివ్ కూడా వుండి స్టేపుల్ లెంగ్త్, ఫైన్‌నెస్ మొదలగు పారామీటర్స్ ఫిక్స్ చేయాలని చెప్పడం జరిగింది. అన్ని విధాలా ట్రాన్స్‌పరెంట్‌గా, రైతు కూడా శాటిస్‌ఫై అయ్యే విధంగా పరిశీలన చేసి దాని ప్రకారం నిర్ణయించడం జరుగుతోంది. పారామీటర్స్ కంటే నాణ్యత తక్కువగా వుంటే రు. 900, రు. 1100 కాదు, రు. 1200 నుండి రు.1300 వరకు వెళ్లారు. ఈ కమిటీ ట్రేడర్స్‌తో నెగోషియేట్ చేయవచ్చు. చిట్టచివరిప్రయత్నంగా సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి కావలసిన సొల్యూషన్ ఎరైవ్ కావడానికి కావలసిన కృషి చేస్తాము అధ్యక్షా. ఇంటర్‌నేషనల్ మార్కెట్‌లో క్యాండీరేటు అంటే 3.65 క్వింటాల్స్ రేట్ రు. 16,000 వుంది. ఇంపోర్ట్ డ్యూటీ 10 శాతం వుంది. భారతదేశంలో రు. 4269 పర్ క్వింటాల్ ఆఫ్ లింత్ వుంది. అందువల్ల ఎగుమతి చేయలేకపోతున్నాము.

మ.12.50

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈదేశంలోకి పత్తి దిగుమతులు రాకుండా చేయడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా, లేదా అని స్పెసిఫిక్‌గా అడిగాము. అందుకోసం నూటికి నూరు శాతం యింపోర్ట్ డ్యూటీ వేసే అవకాశం వుందని చెప్పాము. పర్‌ఛేజ్ ట్యాక్ 4 శాతం వుండడంవల్ల లోకల్‌గా మిల్ వోనర్స్ కొనడం లేదు. వారు బయట నుండి కొనుగోలు చేస్తే 4 శాతం పర్‌ఛేజ్ ట్యాక్స్ లేదు. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన పత్తి కొంటే 4 శాతం ట్యాక్స్‌కు అట్రాక్ట్ అవుతున్నారు. అందువల్ల ఈ రాష్ట్రం నుండి కాకుండా యితర రాష్ట్రాల నుండి పత్తిని కొంటున్నారు. అందువల్ల పర్‌ఛేజ్ ట్యాక్స్ తీసివేస్తారా? ఈ రెండింటికీ జవాబు యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, మనం బౌండ్ టారిఫ్ ప్రైమరీ ప్రొడక్ట్స్ మీద నూరు శాతం పెంచాము. డబ్ల్యుటివో మనం చేసుకున్న ఎగ్రిమెంట్‌లో ఆ విధంగా యిన్‌ఫార్మ్ చేశాము. కానీ యిక్కడ రెండు విషయాలున్నాయి. ఒకటి ప్రొడ్యూసర్ యింటరెస్ట్ ప్రొటెక్ట్ చేయడం, రెండు, కంజూమర్ ఇంటరెస్ట్ ప్రొటెక్ట్ చేయడం . ఈనాడు కాటన్ టెక్స్‌టైల్ మిల్స్ వారికి మన దేశంలో సరిపడ లభించడం లేదు. అది కూడా ఒక ఫ్యాక్ట్ . కొంత దిగుమతి చేసుకోవలసి వస్తూ వుంది. కానీ కావలసిన దిగుమతుల కన్నా ఎక్కువ దిగుమతులు చేసుకున్నప్పుడు , మన రైతులు డిప్రెస్ అయ్యే అవకాశం వుంటుంది. బౌండ్ టారిఫ్ అనేది peak tarif అనేది. We are permitted for that. కానీ ఈలోపల మనం దాన్ని రెగ్యులేట్ చేసుకోవచ్చు. అయితే 10, 20, 30, 40, 50 అనే లైన్‌లో దాన్ని చేయాలి.

(ఇంటర్‌షన్స్ )

మన రాష్ట్ర ప్రభుత్వం మరలా కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అదేవిధంగా కరీంనగర్‌లో సెంటర్‌ను ఎత్తివేయలేదు. 14 వ తేదీనాడు కరీంనగర్‌లో ఎరైవల్స్ వచ్చాయి. ఈ శాంపిల్స్‌ను సిసిఐ అధికారి వరంగల్‌కు పంపించారు. ఆరిజల్ట్స్ చూసుకుంటే మైక్రోనార్ 3 శాతం వుండవలసింది 2.9 శాతం నుండి 2.7 శాతం వరకు వుండడంవల్ల , అతను అక్కడినుండి దాటుకున్నాడు. ఆ రకంగా అతని ఆబ్సెన్స్ వల్ల రైతులకు ఆగ్రహం కలిగింది. తదుపరి మార్క్‌ఫెడ్ వారు ఎంటర్ అయి సమస్యను పరిష్కరించడం జరిగింది.

( ఇంటర్‌షన్స్ )

కాటన్ సెస్ 4 శాతం వున్న దాన్ని తీసివేయాలని అడిగారు. అది పరిశీలన చేయవలసిన అవసరం వుంది.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చాలా స్పెసిఫిక్‌గా కొన్ని క్వశ్చన్స్ అడిగారు. ఒక్క దానికి కూడా సంతృప్తికరంగా సమాధానం లేదు. లక్షలాది క్వింటాల్స్ పత్తిని కొనుగోలు చేసేవారు లేక పత్తి రైతాంగం అందోళనతో వున్న విషయం సెంట్ పర్సెంట్ కరెక్ట్. వరంగల్, కరీంనగర్‌లలో ఎందుకు ఆందోళన జరుగుతోంది? పత్రికలు పనిగట్టుకొని ఎందుకు వ్రాస్తాయి? పత్తి రైతుల ఆందోళనను గురించి ఫోటో ఐటమ్స్ కూడా వస్తున్నాయి. ప్రభుత్వం వారు గతంలో రు. 100 కోట్లు పెడుతున్నట్లు, మార్కెట్ యింటర్‌వెన్షన్ వుంటుందని అనడం జరిగింది. రు. 10 కోట్లు ప్రపోజ్ చేస్తున్నట్లు ఈ బడ్జెట్‌లో చెప్పారు. మార్క్‌ఫెడ్ ఎందుకు ఇంటర్‌వీన్ కావడం లేదు? దానికి సమాధానం రాలేదు. సిసిఐ వస్తుందని చెబుతారు. పత్తి రైతుకు గిట్టుబాటు ధర సంగతి దేవుడెరుగు, కనీస మద్దతు ధర కూడా యిప్పించడంలో ఈ ప్రభుత్వం దారుణంగా విఫలమైన మాట నూటికి నూరు శాతం వాస్తవం . ప్రతిపక్షాలు చెవిన ఇల్లు కట్టుకొని యిన్ని విధాల చెబుతున్నా ప్రభుత్వం స్పష్టమైన హామీ యివ్వడం లేదు. మంత్రిగారు చెప్పే సమాధానం సంతృప్తికరంగా లేదు కాబట్టి , ఈ విషయంలో మా నిరసనను వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( టిఆర్‌యస్ సభ్యులు శ్రీ కె. చంద్రశేఖరరావు సభ నుండి వాకౌట్ చేశారు.)

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటర్‌షన్స్ )

మేడం స్పీకర్: మీరు చెప్పేది మీరు చెప్పారు, వారు చెప్పేది వారు చెప్పారు. నేను మిమ్మల్ని మాట్లాడడానికి ఎలౌ చేయను.

( ఇంటరప్షన్స్ )

MADAM SPEAKER: Matters posted under Rule 304 and Rule 74 are postponed. డిమాండ్స్ మీద డిస్కషన్ వుంది. నేను ఈ సబ్జెక్ట్‌పై ఎలౌ చేయను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: నేను ఎలౌ చేయను. ఇప్పుడు డిమాండ్స్ మీద డిస్కషన్, రామనారాయణరెడ్డిగారూ, మాట్లాడండి.

( ఇంటరప్షన్స్ )

ఐ కాల్డ్ రామనారాయణరెడ్డిగారు, వైండప్ చేయండి.

( కాంగ్రెస్ సభ్యులు తమ సీట్లను వదలి ముందుకు వచ్చారు. )

శ్రీ కె. వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి నుండి మాకు స్పష్టమైన హామీ కావాలి.

( కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరకు వెళ్లారు. )

మేడమ్ స్పీకర్: మీరు అడిగేది మీరు అడిగారు. వారు చెప్పేది వారు చెప్పారు. రోజూ పోడియం దగ్గరకు రావడం మంచిది కాదు. వాట్ ఈజ్ దిస్? ఇది ప్రాపర్ కాదు, ప్రతిరోజు పోడియం ముందుకు రావడం .

( కాంగ్రెస్ సభ్యులు మంత్రిగారితో స్పష్టమైన హామీ యిప్పించవలసిందిగా కోరుతూ స్పీకర్‌తో వాదనకు దిగారు)

మినిష్టర్ ఫర్ ఫారెస్ట్, అయ్యన్నపాత్రుడు గారూ మాట్లాడండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, రాష్ట్ర సాంకేతిక విజ్ఞానం మరియు పర్యావరణం డిమాండ్ నం . 51 సభ ముందు పెట్టడం జరిగింది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, ఈ శాఖలో ఈ క్రింది సంస్థలు వున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి, ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విజ్ఞాన కేంద్రం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పరిసరాల పరిరక్షణ పరిశోధన సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విజ్ఞాన సంస్థ.

( ఇంటరప్షన్స్ )

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రొటెస్ట్. అధ్యక్షా, మంత్రిగారు రెండు పేజీల స్టేట్‌మెంట్ యిచ్చారు. ఈ స్టేట్‌మెంట్ ప్రకారం రైతాంగానికి సంబంధించిన పత్తి విషయంలో ఆదుకుంటామని అంటున్నారమ్మా. నేను సబ్జెక్ట్‌లోకి వెళ్లడం లేదు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు, వీటన్నింటివల్ల రైతు ఎంతగానో నష్టపోవడం వల్ల తక్కువలో తక్కువ రెండు క్వింటాల్స్ కంటే వెళ్లలేదు. మూడు క్వింటాల్స్ రావడమే లేదు. నేను మొన్న కూడా తమ ద్వారా మనవి చేశాను. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు మా నక్రెకల్‌లో పర్‌ఛేజ్ చేస్తామని అన్నారు. కనీసం ఒక్క క్వింటాల్ పత్తికి కూడా రు. 1900 చొప్పున యివ్వలేదు. ఏమయినా అంటే పత్తిలో నాణ్యత లేదని అంటారు. ప్రభుత్వం ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోకపోవడానికి కారణం తగు శ్రద్ధ లేకపోవడమే. దిగుమతి సుంకాన్ని 5 శాతం నుండి 25 శాతానికి పెంచాము అని అంటున్నారు. ఇప్పటికే దాదాపు పత్తి అయిపోయింది. మరొక నెల రోజులు గడుస్తే పత్తి రైతు దగ్గర వుండదు. రైతుకు నష్టం వస్తుంది, మధ్యదళారీ లాభపడతాడు. ప్రభుత్వానికి మరొకసారి పరిశీలించవలసిందిగా మనవిచేస్తూ, రైతులకు మేలు చేయాలని కోరుతున్నాను. ఈప్రభుత్వం స్పష్టంగా లేనందున, మా సిపిఐ (యం) పక్షాన ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (యం) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు. )

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం .

( ఇంటరప్షన్స్ )

** శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, రాష్ట్ర సాంకేతిక విజ్ఞానం మరియు పర్యావరణం అధ్యక్షా. ఈశాఖలో కొన్ని సంస్థలు వున్నాయి. ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక విజ్ఞానమండలి, ఆంధ్రప్రదేశ్ శాస్త్ర విజ్ఞాన కేంద్రం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పరిసరాల పరిరక్షణ పరిశోధన సంస్థ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక విజ్ఞాన మండలి తాలూకు లక్ష్యాలు : సమాజంలోని అన్ని స్థాయిలలో , ముఖ్యంగా యువజనులలో శాస్త్రీయ దృక్పథం రూపొందించడం . రాష్ట్రంలో వాణిజ్య ప్రక్రియకు తోడ్పడడానికి, రాష్ట్రంలో పెట్టుబడి సామర్థ్యం పెంచడానికి, లభ్యంగా వున్న శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం ఇతరత్రా అవసరాలను నిర్ధారణ చేయడం . గ్రామీణాభివృద్ధి కొరకు సాంప్రదాయ, శాస్త్ర విజ్ఞాన పద్ధతులను అవలంబిస్తున్న వారిలో, గిరిజనులలో వున్న నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని పెంచడం .

( రైతుల ఆత్మహత్యలను ఆపాలి అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు . )

అధ్యక్షా, గ్రామీణ ఇంధన వనరులను, నూతన టెక్నాలజీని సమీకరించడం ద్వారా ప్రాథమిక అవసరాలపై దృష్టిని కేంద్రీకరించి , సాంప్రదాయేతర విధానాలను పరిరక్షించడం కోసం, నిర్వహణలో నైపుణ్యతను వెలికితీయడం కోసం ఈ సంస్థ ప్రయత్నం చేస్తున్నదని మనవిచేస్తున్నాను.

( రైతుల ఆత్మహత్యలను వెంటనే ఆపాలి అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు )

** As asterisk before the name indicates confirnation by the Member.

ఈ సంస్థలో ఈ క్రింది పథకాలు అమలులో వున్నాయి. సాంకేతిక మండల అభ్యుదయ ప్రణాళిక సమగ్ర గ్రామీణ ఇంధన కార్యక్రమం . శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాభివృద్ధి. అధ్యక్షా, సమగ్ర గ్రామీణ ఇంధన కార్యక్రమం కేంద్ర ప్రతిపాదిత పథకం . రాష్ట్రంలో 1986-87 నుండి అమలు అవుతోంది. సిబ్బంది జీతాలను కేంద్రప్రభుత్వమే భరిస్తుంది.

( కాంగ్రెస్ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మ.1.00

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు పోడియం దగ్గర నిలబడి, పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అని నినాదాలివ్వసాగారు)

అధ్యక్షా, 2001-02 సంవత్సరంలో 700 మంది గ్రామీణ యువతకు నైపుణ్యం కల పనిముట్లను ఇవ్వడం జరిగింది. 30 మండలాల్లో 1000 మందికి సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చడం జరిగిదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. సాంకేతిక సలహాలను ఇచ్చుటకు 9 సలహా కేంద్రాల్ని నెలకొల్పడం జరిగింది. ఎంపిక చేసిన మండలాల్లో 700 కుటుంబాలకు తక్కువ ఖరీదు కల్గిన వాటర్ ఫిల్టర్‌లను సరఫరా చేయడం జరిగింది. రాష్ట్రంలో మండల వ్యవస్థను ప్రభుత్వం అమలు చేసినపుడు ఆప్ కాస్ట్‌లో సమగ్ర గ్రామీణ అభివృద్ధి గిరిజన కార్యక్రమానికి బదులు సాంకేతిక మండలి అభ్యుదయ ప్రణాళికను రూపొందించడం జరిగింది.

(రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలిచ్చారు)

ఈ పథకం దారా అట్టడుగు స్థాయిలోని గిరిజన అభివృద్ది కార్యక్రమాల్లో సంబంధం గల వివిధ సంస్థలతో కలిసి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతున్నది. గిరిజనులు మరియు గ్రామీణ చేతి వృత్తుల వారిని అభివృద్ధి పరచడానికి ఐటిడిఎ, ఇతర సంబంధిత ఏజెన్సీలతోనూ, ఎన్.జి.ఓ.ల సమన్వయంతోనూ గిరిజన ప్రాంతాల్ల సాంప్రదాయ శాస్త్ర సాంకేతిక కారగ్రమాలు అమలు చేయడం జరుగుతుంది.......

(మినిస్టర్‌గారి సమాధానం మాకు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

ఇందులో కొన్ని గుర్తించిన అంశాలున్నాయి. ఆర్గానిక్ ఫార్మింగ్, వెదురు ఉత్పత్తులు, హ్యాండ్‌లూమ్స్ , నేచరల్ డైస్, లక్క బొమ్మల తయారీలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతున్నది.

(హౌజ్ ఆర్డర్‌లో లేనప్పుడు మంత్రిగారు ఎట్లా మాట్లాడాతారండీ అంటూ ప్రతిపక్ష సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

2002-03 లొ కూడ గిరిజనులు మరియు చేతి వృత్తుల వారి కొరకు మరిన్ని కార్యక్రమాలను ప్రతిపాదించడం జరిగింది. రాష్ట్రంలో సాంకేతిక విజ్ఞానంపై అవగాహన పెంచి , ఈ రంగంలో చేస్తున్న పరిశోధన ఫలితాల్ని తెలుసుకొని ప్రోత్సహించడం జరుగుతున్నది.

(స్పీకర్‌గారు మా మొర వినండి, మీరు కరుణించండి అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

పాఠశాల విద్యార్థులకు , ఉపాధ్యాయులకు శాస్త్ర విజ్ఞాన విషయాలపై అవగాహన,ఆలోచన కల్గించడం ఈ పథకం యొక్క ప్రధానోద్దేశ్యం . 2001-02 సంవత్సరంలో అమలుపరిచిన కొన్ని కార్యక్రమాలు ...

(అంతరాయం)

ఇది ఏమిటి అధ్యక్షా, ఇక్కడ కూడ సౌండ్ పొల్యూషన్....2001-02 సంవత్సరంలో శాస్త్ర పరిశోధనాల్లో వచ్చిన ఫలితాలను తెలిపి, వాటిపై అవగాహన కల్పించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు, అంతర్జాతీయంగా అర్హులైన శాస్త్రవేత్తలకు ఆర్థిక సహాయం ఈసంస్థ ద్వారా ఇవ్వడం జరుగుతున్నది. వరంగల్ , విజయవాడల్లో ప్రాంతీయ సైన్స్ కేంద్రాల్ని ఏర్పాటు చేయడం జరిగింది.

(ఇది అన్యాయం ఫారెస్టుమినిస్టర్‌గారు, మీరు ఏదో మాట్లాడితే ఎలా, రైతుల విషయం గురించి చెప్పండి అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

14వ విడత జన్మభూమి లోమూఢ నమ్మ కాలపై అవగాహన శిబిరాలను నిర్వహించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 1974 నీటి కాలుష్య నియంత్రణ చట్టం, 1981 వాయు కాలుష్య నియంత్రణ చట్టం, 1986 పర్యావరణ చట్టం అమలు చేయబడుతున్నాయి. ......

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- రోజూ ఇదేనా? ఇంకేమి అక్కర్లేదా ?

కాలుష్యనియంత్రణ కోసం సలహాలివ్వడం, చెరువులు, కుంటల్లో నీటి కాలుష్యపరిమాణాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించడం పి.సి.బి. ద్వారా చేయడం జరుగుతున్నది. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన విజన్ 2020 లో పర్యావరణ పరిరక్షణ కొరకు లక్ష్యాలను నిర్దేశించడం అయింది. నీటి యొక్కరీసైక్లింగ్, రి-యూజ్ పట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్నాం .

( వుయ్ వాంట్ జస్టిస్ అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులుఅంతరాయం కల్గించసాగారు)

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రంగులో ఉండే ప్లాస్టిక్ సంచులను నిషేధించడమయింది. అదేవిధంగా ప్లాస్టిక్ రీ సైక్లింగ్ కొరకు నియమావళి జారి చేయడం జరిగింది. పరిశ్రమల మీద నిఘా పెట్టడానికి గాను పి.సి.బి. ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. 350 పరిశ్రమలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. వీటిలో150 పరిశ్రమలకు క్లోజర్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. 160 పరిశ్రమల క్లోజర్‌కోసం కాలపరిమితి పెట్టడం జరిగింది. పి.సి.బి. వాళ్లు ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్వహిస్తున్నారు. అదే విధంగా ఎస్.ఎస్ఐ. యూనిట్లుగా తరపున కామన్ ట్రీట్‌మెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటివి జంట నగరాల్లో జీడిమెట్ల, పటాన్‌చెర్వు, బొల్లారంలో ఉన్నాయి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- డిమాండ్స్ ఏమి చేద్దాం?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :- అధ్యక్షా ఈ డిమాండ్‌పైన హరిబాబుగారు, రెడ్యానాయక్‌గారు,నర్సయ్యగారు మాట్లాడుతూ అనక సూచనల్ని ఇచ్చారు. జంట నగరాల్లో పొల్యూషన్ తగ్గించమని సూచించారు. .....

(పత్తి రైతుల్ని ఆదుకోవాలి అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

మేడమ్ స్పీకర్:-( మంత్రి గారిని ఉద్దేశించి )యు ప్లీజ్ క్యారీ ఆన్.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :-ఆల్‌రెడీ మన ముఖ్య మంత్రిగారి ఆధ్వర్యంలో ఒక సబ్‌కమిటీ వేయడం జరిగింది. వారు ఒక కార్యాచరణ ప్రణాళిక తయారుచేశారు. త్వరలోనే అమలు చేసి పొల్యూషన్ తగ్గించడం కోసం చర్యలు తీసుకొంటున్నాం . రెండవది, కొత్త పారిశ్రామిక వాడల్లో కామన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టాలని సూచించడం జరిగింది.

(అంతరాయం )

కొత్తగా వచ్చే పారిశ్రామిక వాడల్లో కామన్ ట్రీట్‌మెంట్ ప్లాంటు పెట్టాలని ఆదేశాలివ్వడం జరిగిందని చెప్పి మీద్వారా మనవి చేస్తున్నాను.
మ. 1.10

( ''పత్తి రైతుకు గిట్టు బాటు ధర కల్పించాలి, పత్తి రైతుల ఆత్మహత్యలను ఆపాలి'' అని కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు నుండి నినాదాలు.)

(అంతరాయం)

మూడవ సజెషను ఏమిటంటే, బయోమెడికల్ వేస్టేజి గురించి ప్రభుత్వం చర్యలు తీసుకున్నారా అని అడిగేరు. ఆంధ్రప్రదేశ్‌లో కాలుష్య పారిశ్రామిక నియంత్రణ మండలి వారు వ్యర్థ పదార్థాలను బయో మెడికల్ వేస్టేజిలో సూచించిన విధంగా హానికరం కాని విధంగా డిస్పోజ్ చేయాలని ఆసుపత్రుల వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా జంట నగరాలలో ఉండే బయోమెడికల్ డిస్పోజల్ కొరకు కామన్ ఫెసిలిటీస్‌కు ఏర్పాటు చేయడం జరిగింది. విజయవాడ, విశాఖపట్నం నగరాలలో కామన్ ట్రీట్‌మెంటు ఫెసిలిటీస్ కోసం ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అదే విధంగా నోముల నరసింహయ్య గారు – పిసిబి వారు బీబీనగరులో ఉన్న పరిశ్రమలను వేధిస్తున్నారని చెప్పారు. ఇందులో వాస్తవం లేదు. న్యాప్ లెదర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 1999లో నెలకొల్పారు. ఈ పరిశ్రమకు ట్రీట్‌మెంటు ప్లాంటు లేనందున

మూసివేయాలని ఆదేశించడం జరిగింది. దాన్ని 1996లో మూసివేయడం జరిగింది. 1997లో దాన్ని మళ్లీ తెరవడం చేయడం జరిగింది. కామన్ ట్రీట్‌మెంటు ప్లాంటు పెట్టడానికి సూచనలు చేయడం కూడా జరిగింది.

అలాగే ఒవైసీ గారు హైదరాబాదు సిటీలో వాతావరణం కాలుష్యం ఎక్కువగా ఉందన్నారు. నేను ముందే చెప్పాను, కాలుష్య నివారణ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని వేశాము. త్వరలో దానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది . పాత నగరంలో ఉన్న డాల్, రైస్, ఆయిల్ మిల్సు వల్ల కాలుష్యం వస్తోందని చెప్పారు. బహదూర్‌పురా ప్రాంతంలో రైస్, డాల్, ఆయిల్ ఇండస్ట్రీస్‌కు కొన్ని ఆదేశాలివ్వడం జరిగింది. వారు కంట్రోల్ చేయాలని ఆదేశాలివ్వడం జరిగింది. వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

("ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి, ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానం నశించాలి."అని కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు నినాదాలిచ్చారు.)

(అంతరాయం)

( అధ్యక్షా, హౌసు ఆర్డరులో లేదు అని కొందరు గౌరవ సభ్యులు అన్నారు.)

మేడమ్ స్పీకర్ :- కూర్చోండి. హౌసు ఆర్డరులో ఉంటుంది.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, ఇంకా అనేకమంది సభ్యులు మాట్లాడుతూ అనేక సూచనలిచ్చారు. వాటిని పరిగణనలోకి తీసుకుని రాబోయే రోజులలో ఇంప్లిమెంటు చేస్తాము.

కొంతమంది సభ్యులు కొన్ని కట్‌మోషన్సు ఇచ్చారు. కట్‌మోషను నెం. 192, 193,194,195,196 ఇచ్చారు. గౌరవ సభ్యులు ఆ కట్ మోషన్సును విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- మేడమ్ స్పీకర్, ఈ శాఖ ఎంతో ప్రాధాన్యత కలిగినది. చిన్ననీటి పారుదల ప్రాధాన్యత సంతరించుకున్నది.

ఇరిగేషను శాఖలో 40 హెక్టార్సు నుంచి 2 వేల వరకూ ఆయకట్టు కలిగిన నిర్మాణం జరుగుతుంది.

(" పత్తి రైతులను ఆదుకోవాలి, ఆత్మహత్యలను ఆపాలి"అని కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు నినాదాలిచ్చారు.)

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- మీరు కోఆపరేట్ చేయడం లేదు. నేనేం చేయాలి?

శ్రీ కె.ఇ. ప్రభాకర్ ః- రాష్ట్రంలో పరిస్థితి చూస్తే మొత్తం మీద 11,205 చిన్న నీటి పారుదల వనరులున్నాయి. వాటిలో దాదాపు 9,869 చెరువులు, 22 ఎత్తిపోతల పథకాలు, 683 ఆనకట్టలు, 571 వరద కాలవలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రాంతాల వారీగా లెక్కలు చూస్తే, ఆంధ్ర ప్రాంతంలో 4,731, రాయలసీమ ప్రాంతంలో 1,581, తెలంగాణా ప్రాంతంలో 4,893 వనరులు దీనిలో ఉన్నాయి. ఈ 11,205 వనరులలో కూడా రాష్ట్రం మొత్తం మీద ఇప్పటికే 30,22,500 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. ఒకసారి చూస్తే, కాంగ్రెసు పాలనలో ఏ విధంగా రైతులు ఇబ్బందులు పడ్డారో మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

1989 -90 నుంచి 1993-94 వరకూ నీటిపారుదలకు కేవలం రూ.223 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. దీని ద్వారా 1 లక్షా 10 వేల 202 ఎకరాలు మాత్రమే సాగు చేయగలిగారు. అదే తెలుగుదేశం గవర్నమెంటు వచ్చాక, 94-95 సంవత్సరం నుంచి 2000-01 వరకూ దాదాపు రూ.700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. దాని వల్ల దాదాపు 1 లక్షా 38 వేల 137 ఎకరాల కొత్తగా సాగులోకి తీసుకురావడం జరిగింది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః- డిమాండ్సు అక్కరలేదా మీకు?

శ్రీ కే.ఇ. ప్రభాకర్ ః- తెలుగుదేశం వచ్చాక 3,25,207 ఎకరాలను స్థిరీకరించడం జరిగింది. నీటిసంఘాల ఆధ్వర్యంలో కనీసం పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగింది. ఈపనులు పూర్తయితే 3,15,492 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడుతుంది. అంతేకాకుండా ఇది ప్రాంతాల వారీగా చూస్తే, ఆంధ్ర ప్రాంతంలో 1,621, రాయలసీమ ప్రాంతంలో 1,007, తెలంగాణాలో 2,320 పనులు చేపట్టబడినాయి.

(అంతరాయం)

కాంగ్రెసు వారి పాలనలో వారు వీటిని పట్టించుకున్న పాపాన పోలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక 4,948 చెరువులను పునరుద్ధరించడం జరిగింది. అంతేకాకుండా ఈసారి బడ్జెటులో ఈ పనులకు రూ.103 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపులు ఒకసారి చూస్తే, రూ.24.95 కోట్లు ఆంధ్ర ప్రాంతానికి, రూ.25.21 కోట్లు రాయలసీమకు, రూ.53.12 కోట్లు తెలంగాణాకు కేటాయించడం జరిగింది. తెలంగాణా ప్రాంతం ఎమ్మెల్యేలు తెలంగాణాకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. ఈసారి వారికి రూ.53.12 కోట్లు కేటాయించడం జరిగింది.

అంతేకాకుండా, ఈసారి ఈ బడ్జెటులో రూ. 1,93,703 ఎకరాలను స్థిరీకరించడం జరుగుతోంది. పే చేయడం కూడా జరిగింది.

ఎపిఆర్‌పి పనుల నాణ్యత తెలుసుకోడానికి సంచాలన, పరిశోధన కేంద్రం ద్వారా పనులు జరుగుతాయి. ఇసుకరాయి, సిమెంటు వాటి వివరాలను తెలియజేసే బోర్డులను పెట్టి, వాటి పనులు చేయించడం జరుగుతోంది.

ఇప్పటివరకు నాబార్డు ద్వారా పొందిన ఆర్థికసహాయం రు 260 కోట్లతో 169 పథకాలను చేపట్టడం జరిగింది . వీటిలో 103 పథకాలు పూర్తిగా 62 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి తేబడినది . ప్రస్తుతం ఆన్‌గోయింగ్ స్కీములు 66 ఉన్నాయి . ఇది కాకుండా ఆంధ్రప్రాంతానికి 12, రాయలసీమకు 27, తెలంగాణాకు 27 ఆన్ గోయింగ్ స్కీములు ఉన్నాయి . ఈసారి బడ్జెట్‌లో ఆర్ ఐ డి ఎఫ్ – 7 క్రింద 28 పథకాలకు రు 68 కోట్లు కేటాయించడం జరిగింది . ఇది కాకుండా భూగర్భ శాఖ ద్వారా మేము చాలావరకు నీరు మీరు మిగతా ప్రోగ్రాముల ద్వారా గానీ , ముఖ్యంగా మన ఒక విషయాన్ని గమనించవలసి ఉంది . బ్యాంకులో డిపాజిట్ చేయడం జరుగుతుంది గానీ . ...

( ఇంటరప్షన్స్ )

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు శ్రీ కె ఇ ప్రభాకర్, చిన్నతరహా సాగునీటి శాఖమంత్రి దగ్గరకు వెళ్లి ప్రత్తి రైతుల ఆత్మహత్యలపై నినాదాలు చేయసాగారు )

శ్రీ కె ఇ ప్రభాకర్ ః ఇది మంచి సబ్జక్టు . దయచేసి కూర్చోండి .

( రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, నివారించాలి )

మేడమ్ స్పీకర్ ః కొడతారండీ, ఏమిపనండీ ? ఆయనను చుట్టుకుపోతే ఆయన ఏమి చేస్తారండీ ? ఏమిటిది ? ఆయన చెప్పేది ఆయన చెబుతారు .

శ్రీ కె ఇ ప్రభాకర్ ః భూగర్భ జలాల శాతం ....

( ఇంటరప్షన్స్ )

మంచి సబ్జక్టు . దయచేసి కూర్చోండి . మేడమ్ స్పీకర్, ఈ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంటు ఈరోజు వరకు గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసినప్పటికీ, ఒక విషయం గమనించాలి . బ్యాంకులలో డబ్బు విత్‌డ్రా చేసుకుంటున్నాము గానీ సేవింగ్స్ ఇంతవరకు చేయలేదు .

మేడమ్ స్పీకర్ ః ప్లీజ్ ...

శ్రీ కె ఇ ప్రభాకర్ ః టిడిపి వచ్చిన తరువాత నీరు మీరు పథకం చేపట్టి ఈ విధంగా భూగర్భ జలాలను పెంపొందించిన విషయం మీదృష్టికి తెస్తున్నాను .

మేడమ్ స్పీకర్ ః ప్లీజ్, మినిస్టర్ ఫర్ మైనర్ ఇరిగేషన్ ...

శ్రీ కె ఇ ప్రభాకర్ ః 1975 సంవత్సరంలో ఒకసారి చూచినపుడు, వ్యవసాయ బావుల సంఖ్య 8 వేలు ఉంటే ఈనాడు 2001 నాటికి 22 లక్షల వరకు చేరుకుంది .

మేడమ్ స్పీకర్ ః ప్లీజ్ ...

శ్రీ కె ఇ ప్రభాకర్ ః నీటి వాడకం ఈ విధంగా పెరిగిందని చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను .

MADAM SPEAKER|: The House is Adjourned to meet again at 4.30 PM .

( The House was Adjourned at 1 .25 pm )

**(సభ తిరిగి సాయంత్రం గం. 4.31 ని.లకు సమావేశమైనది)**

**(గౌ. డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)**

**ప్రకటన**

**సభాసమక్షంలో ఉంచిన పత్రముల గురించి**

**1. లోక్‌సభలో ప్రవేశపెట్టిన 2000, రాజ్యాంగ రూపంలో (తొంభై ఒకటవ సవరణ) బిల్లు**

**2. లోక్‌సభ చర్చలు**

**3. రాజ్యసభ చర్చలు**

**4. పార్లమెంటు ఆమోదించిన రూపంలో, 2001, రాజ్యాంగ (ఎనభై నాల్గవ సవరణ) బిల్లు**

MR. DEPUTY SPEAKER: All the papers are deemed to have been laid on the Table.

"A copy in each of the following, as required under Rule 322 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly:

1. The Constitution (Ninety First Amendment) Bill, 2000 as introduced in Lok Sabha
2. Debates of the Lok Sabha
3. Debates of the Rajya Sabha
4. The Constitution (Eighty Fourth Amendment) Bill, 2001 as passed by the Houses of Parliament.

## 2002-2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

శ్రీ కె.ఇ.ప్రభాకర్ : అధ్యక్షా, ఉదయం మైనర్ ఇరిగేషన్ గురించి మొత్తం చెప్పడం జరిగింది. ఇప్పుడు భూగర్భ శాఖ గురించి వివరిస్తాను. 1975వ సంవత్సరంలో మన రాష్ట్రంలో కేవలం 8 లక్షల బోర్ బావులు వుంటే 2001 సంవత్సరానికి అవి 22 లక్షలకు చేరుకున్నాయి. దాని క్రింద అప్పట్లో 10 లక్షల ఎకరాలు సాగైతే, ఇప్పుడు 26 లక్షల ఎకరాలు సాగు అవుతున్నాయి. అప్పుడు 16% వరకు మనం వాడుకుంటే, ఇప్పుడు 42% వరకు మనం వాడుకుంటున్నాము. డిపాజిట్లను మనం వాడుకుంటూ పోతూనే వున్నాము కాని సేవింగ్స్ ఏమీ చేయలేకపోతున్నాము. 1994 నుంచి సేవింగ్స్ చేసే ఆలోచన తెలుగుదేశం ప్రభుత్వానికి వచ్చింది. అప్పటినుంచీ సేవింగ్స్ చేస్తున్నాము. సేవింగ్స్ చేస్తూ ఆ డిపాజిట్లను కూడా వాడుకుంటున్నాము.

ఈ డిపార్ట్‌మెంట్ పుట్టినప్పటినుంచీ అంటే, 1971 నుంచీ 1989-94 వరకు రు.46.43 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 1994-2001 సంవత్సరం వరకు చూస్తే రు.72 కోట్లు, ఈ సంవత్సరం రు.10 కోట్లు ఈ డిపార్ట్‌మెంట్‌కు పెట్టుకోవడం జరిగింది. ఈ విధంగా భూగర్భ శాఖలో చాలా వరకు ఆయకట్టలను పెంచడం జరిగింది. 1994 వరకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయడం, బోర్లు త్రవ్వడం, భూగర్భ జలాలను ఎక్కువ చేయడం జరిగింది. అదే విధంగా ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ద్వారా 1974 నుంచి 2001 వరకు మొత్తం 1126 స్కీమ్స్‌ను మనం నిర్మించుకోవడం జరిగింది. దీనికి రు.200 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. దయచేసి కాంగ్రెస్ సభ్యులు ఒకసారి గుర్తు చేసుకోవాలి. 1989-94 మధ్య కాలంలో కేవలం 211 స్కీమ్స్‌ను వారు నిర్మించడం జరిగింది. 97,676 ఎకరాలను సాగులోకి తీసుకురావడం జరిగింది. ఆ 5 సంవత్సరాలలో కేవలం 29.93 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 1995-01 మధ్య కాలంలో దాదాపుగా 459 లిఫ్ట్‌లను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. దాని క్రింద 1,61,102 ఎకరాలను రు.141 కోట్ల ఖర్చుతో సాగులోకి తీసుకురావడం జరిగింది.

అదే విధంగా కొన్ని డి-ఫంక్ట్ అయిన లిఫ్ట్‌లు కూడా వున్నాయి, అయితే రైతులు సమిష్టి బాధ్యత తీసుకోవాలి. మొత్తం బాధ్యత ప్రభుత్వానిదే వుండాలంటే కష్టమనే విషయం అందరికీ తెలిసిందే. 'వార్త' దినపత్రికలో మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు మ్యాజిక్ వచ్చా అని ప్రచురించడం జరిగింది. నాకు ఎటువంటి మ్యాజిక్ రాదు కాని, ఈ సారి బడ్జెట్‌లో అదనంగా రు.12.00 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని వారు చెప్పారు. అదనంగా ఈసారి బడ్జెట్‌లో రు.39 కోట్లను మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించడం జరిగింది. పోయిన సంవత్సరం రు.155 కోట్లు వుంటే, ఈ సంవత్సరం రు.194 కోట్లను మైనర్ ఇరిగేషన్ క్రిందకు తీసుకురావడం జరిగింది. 102 జి.ఒ. క్రింద రు.18 కోట్లతో 315 చెరువులను పునరుద్ధరించి 49,000 హెక్టార్లను సాగులోకి తీసుకురావడానికి ప్రతిపాదించడం జరిగింది.

ఈసారి బడ్జెట్‌లో ఎక్కువ అలోకేషన్ జరిగింది కాబట్టి, వివిధ పథకాల క్రింద అనేక పనులను చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది. 39 నుంచి 110 వరకు కట్ మోషన్లను గౌరవ సభ్యులు ఇవ్వడం జరిగింది. నేను అన్నిటికీ విపులంగానే సమాధానం ఇచ్చానని భావిస్తున్నాను. వరద రామారావు గారు కూడా ఆర్.ఐ.డి.ఎ.. ప్రోగ్రామ్ క్రింద ఎక్కువ

నిధులను కేటాయించమని కోరారు. రు.12.28 కోట్లతో 3,600 ఎకరాలను సాగులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకున్నాము. అదే విధంగా ఎల్లారెడ్డిగారు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద ఎక్కువ తీసుకోవాలని చెప్పారు. రు.17 కోట్లతో ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద 327 చెరువులను జిల్లాలో టేకప్ చేయడం జరిగింది. అంతే కాకుండా 2002-03 సంవత్సరంలో రు.8 కోట్లు అదనంగా ఆ జిల్లాకు కేటాయించడం జరిగింది. దయచేసి 39 నుంచి 110 వరకు ఇచ్చిన కట్ మోషన్లను ఉపసంహరించుకోవాలని, డిమాండ్స్‌ను పాస్ చేయాలని గౌరవ సభ్యులని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండ్స్ పైన దాదాపు 26 మంది సభ్యులు మాట్లాడారు. వారు చాలా అమూల్యమైన సూచనలను ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా రాష్ట్ర ప్రగతికి విశేషంగా దోహదపడే కార్యక్రమం ఇరిగేషన్. కాబట్టి ఇరిగేషన్ పైన చాలా బాగా గౌరవ సభ్యులందరూ స్పందించారు. వారికందరికీ కూడా, ప్రత్యేకంగా ఈ డిబేట్‌లో పాల్గొన్న వారికందరికీ కూడా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఈ రాష్ట్రంలో మేజర్ ఇరిగేషన్ క్రింద, మీడియం ఇరిగేషన్ క్రింద, ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్‌లను తొందరగా పూర్తి చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను తయారుచేసుకుంటూనే ఇప్పుడు వున్న ఎగ్జిస్టింగ్ సిస్టమ్స్ అన్నిటినీ మాడర్నైజ్ చేసి, గ్యాప్ ఆయకట్టను బ్రిడ్జ్ చేయడం, స్టెబిలైజేషన్ చేయాలనే ఆలోచనతో ప్రోగ్రామ్స్‌ను తీసుకోవడం జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

సా.4.40

ప్రధానముగా మన రాష్ట్రములో కృష్ణా, గోదావరి, పెన్న, తుంగభద్ర, నాగావళి, వంశధార మొదలైన ముఖ్యమైన నదులు ఉన్నాయి. ఈ ప్రాంతాలన్నీ కలిపి, మన రాష్ట్రములో 2746 టి.ఎమ్.సి.ఎఫ్.టి.ల వాటర్ అందుబాటులో ఉంది. 2746 టి.ఎమ్.సి.ఎఫ్.టి.ల వాటర్‌లో కంప్లీటైన ప్రాజక్టుల ద్వారా ప్రస్తుతం 1800 టి.ఎమ్.సి.ఎఫ్.టి.ల వాటర్‌ని ఉపయోగించుకొంటున్నాము. ఇంకా 654 టి.ఎమ్.సి.ఎఫ్.టి.ల వాటర్ మనం ఉపయోగించుకోవాల్సి ఉంది. దానికి గాను క్రొత్త ప్రాజక్టులను ప్రతిపాదించామన్న విషయం మీ దష్టికి తెస్తున్నాను.

మన రాష్ట్రములో వివిధ సోర్సెస్ ద్వారా, మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ క్రింద కలుపుకొని ఒక కోటి 5లక్షల 91వేల ఎకరాలను ఇరిగేషన్‌లోకి తీసుకురావడం జరిగింది. ఆక్చువల్‌గా అల్టిమేట్ ఐ.పి. క్రింద ఒక కోటి 70 లక్షలు మనం ప్రతిపాదించడం జరిగింది. అంటే అల్టిమేట్ ఐ.పి.కి, క్రియేటెడ్ ఐ.పి. కి ఇంకా చాలా గ్యాప్ ఉంది. ఆ గ్యాప్ బ్రిడ్జ్ చేసుకొంటూ, వెనుకబడిన ప్రాంతాలకు రైతులకు సాగునీరు అందించడానికి అవకాశం ఉంది. ప్రధానముగా ఇరిగేషన్ సిస్టమ్‌ని మనం తయారుచేసుకొన్నాము. ఇరిగేషన్ సిస్టమ్‌కి ఫుల్ కెపాసిటికి మనం ఆయకట్టుకి నీరు ఇవ్వలేకపోతున్నాము. కంటెంప్లేట్ ప్రాజక్టు క్రింద లోకలైజ్డ్ చేసినప్పుడు ఆయకట్లు ఉందో దానికి కూడా పూర్తిగా నీరు ఇవ్వలేకపోతున్నాము. అనేక కారణాలు ఉన్నాయి. ఒకటి, వాటర్ రియలైజేషన్ అనుకొన్న మేరకు కాకపోవడం, రెండు, కెనాల్ సిస్టమ్ సరిగా మెయింటేన్ చేయకపోవడం, మూడు, పార్టిసిపేటరీ మేనేజ్‌మెంట్‌లో వాటర్ మేనేజ్‌మెంట్‌లో పాల్గొనకపోవడం లాంటి వివిధ కారణాల వల్ల ఏదైతే ఆయకట్టు క్రియేట్ చేశామో దానికి సరిపోను టోటల్ ఆయకట్టు ఇరిగేషన్‌లోకి తీసుకురాలేకపోతున్నాము. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లాలో నిజాం సాగర్ ప్రాజక్టు ఉంది. 2లక్షల31వేల ఎకరాలకు దీనిని స్థిరీకరించడం జరిగింది. ప్రస్తుతం లక్ష20, 25 వేల కంటే ఎక్కువగా

నీరు ఇవ్వలేకపోతున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్.డి.ఎస్. ఉంది. రాజోలీబండ డైవర్షన్ స్కీమ్ 85వేల ఎకరాలను స్థిరీకరించడం జరిగింది, కానీ, 45వేల ఎకరాల కంటే ఎక్కువగా నీరు ఇవ్వలేకపోతున్నాము. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 1, కి సంబంధించి కూడా దాదాపు 6 లక్షల ఎకరాలకు పైన ఆయకట్టుని మనం డెవలప్ చేశాము. మొన్నటివరకు డెవలప్ చేసిన ఆయకుట్టుకి కూడా నీరు ఇవ్వలేకపోతున్నాము. కొన్ని గ్యాప్ ఆయకట్టులు ఉన్నాయి. వివిధ ప్రాంతాల్లో కూడా ఇరిగేషన్ పొటెన్షియాలిటి, ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేశాము. రీజియన్స్ మధ్య, జిల్లాల మధ్య ఇంబ్యాలెన్సెస్ ఉన్నాయి. అందుకని, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇంబ్యాలెన్సులను బ్యాలెన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తునే, క్రొత్త ప్రాజక్టుల రూపకల్పన చేస్తూ, రెండవ వైపు కంటెమ్ప్లేటెడ్ ప్రాజక్టుల క్రింద ఏదైతే ఆయకట్టు లోకలైజ్డ్, ఆ గ్యాప్ ఆయకట్టుని, దీనిని బ్రిడ్జ్ చేయడం, ఆ ఆయకుట్టుని స్టెబిలైజ్ చేయడం జరుగుతోందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ వారి స్టాటిస్టిక్స్ తీసుకొని, మనం ఐ.పి. క్రియేట్ చేయడంలో తగ్గిపోయామని గౌరవ సభ్యులు అన్నారు. అది వాస్తవం. I agree with the members. దాంట్లో డిస్‌ప్యూట్ లేదు. నేను ఇంతకు ముందు చెప్పిన కారణాల వల్ల ఐ.పి. తగ్గుతోంది. బోర్‌వెల్స్ క్రింద, ఓపెన్ వెల్స్ క్రింద ఐ.పి. పెరుగుతున్న మాట వాస్తవం. ఇరిగేషన్ సోర్సు క్రింద వివిధ కారణాల వల్ల ఐ.పి. తగ్గుతోంది. బోర్‌వెల్స్ క్రింద, ఓపెన్ వెల్స్ క్రింద ఐ.పి. పెరుగుతోంది.

భారత ప్రభుత్వ వాటర్ రిసోర్సెస్ శాఖ వారు 1996-97 లో వివిధ రాష్ట్రాల్లో ఏ విధంగా ఐ.పి.క్రియేట్ చేశాము, ఏ విధంగా ఇన్‌వెస్ట్‌మెంట్ చేశారని స్టాటిస్టిక్స్ ప్రకటించడం జరిగింది. ఆ స్టాటిస్టిక్స్‌లో ఐ.పి. క్రియేట్‌చేయడంలో కానీ, ఇరిగేషన్ పై ఇన్‌వెస్ట్ చేయడంలోగానీ ఆంధ్ర ప్రదేశ్ ప్రధమ స్థానంలో ఉందని చెప్పారని తెలియజేస్తున్నాను.

వివిధ జిల్లాల మధ్య, ప్రాంతాల మధ్య ఉన్న ఈ ఇరిగేషన్ పొటెన్షియాలిటీ ఇంబ్యాలెన్సెస్ ఉన్నాయో వాటిని బ్రిడ్జ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతాలు, తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కొన్ని ప్రాజక్టులను కంటెంప్లేట్ చేయడం జరిగింది. వీటిని చేపట్టడం జరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 1, స్టేజ్ 2 కానీ, ఎస్.ఆర్.బి.సి., తెలుగుగంగ, జూరాల, ఎ.ఎమ్.ఆర్. ప్రాజక్టులు, సోమశిల, వంశధార లాంటి వాటిని చేపట్టి ఈ ప్రాజక్టులన్నింటిని అమలు చేస్తున్నాము. అంతేకాకుండా, తెలంగాణాలో ఎగువ ప్రాంతాలకు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా particularly మహబూబ్‌నగర్‌లోని భీమ, కల్వకుర్తి, నెట్టెంపాడు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా, మీడియం ఇరిగేషన్ స్కీమ్ ద్వారా, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా స్టెబిలైజేషన్ ద్వారా ఈ గ్యాప్‌ని బ్రిడ్జ్ చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. ఈనాడు మీడియం ఇరిగేషన్‌కి సంబంధించిన విషయానికి వస్తే దాదాపు 15 ప్రాజక్టులు on going వి ఉన్నాయి. 18 ప్రాజక్టులు కంటెంప్లేట్ చేశాము. ఆరింటిని జె.బి.ఐ.సి. క్రింద పోస్ట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ ప్రాజక్టులు మనం కంటెంప్లేట్ చేశాము. ఈ ప్రాజక్టులు కంప్లీట్ కావాలంటే ఫండ్స్ మొబిలైజ్ చేసుకోవాలి. వెనుకబడిన ప్రాంతాల్లో చేపట్టిన ప్రాజక్టుల సత్వర నిర్మాణం కోసం, వివిధ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ని అప్రోచై ఫండ్స్ మొబిలైజ్ చేయడం జరిగింది. ప్రత్యేకంగా వరల్డ్ బ్యాంకు ద్వారా గానీ, వరల్డ్ బ్యాంకు ఎపిఆర్‌పి ద్వారాగానీ, ఎ.పి. హజార్డ్ మిటిగేషన్ ద్వారా గానీ, ఎ.ఐ.బి.పి., నాబార్డు ద్వారాగానీ, జె.బి.ఐ.సి. ద్వారా గానీ, వివిధ ప్రాజక్టులకు రూ.741 కోట్లు మొబిలైజ్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అందులో ఫండింగ్ ఏజన్సీల షేరు రూ.4658 కోట్లైతే, రాష్ట్ర ప్రభుత్వ షేరు రూ.2793 కోట్లని తెలియజేస్తున్నాను. ఈనాడు కంటెంప్లేట్ చేసిన ప్రాజక్టులను పూర్తి చేయాలన్న ఆలోచనతో ఈ ఫండ్స్‌ని మొబిలైజ్ చేయడం జరిగింది. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, తెలుగుదేశం హయాంలో ఇరిగేషన్ ప్రాజక్టులను ఇగ్నోర్ చేయడం జరిగిందని అన్నారు. ఇరిగేషన్ ప్రాజక్టులకు అలకేషన్ చేయడంలో ఆరోపణ వచ్చింది. 1989-94 మధ్య కాలంలో ఈ రాష్ట్రంలో సోర్సెస్ పై ఏమి ఖరు చేశారు, 1994-2001 లో ఇరిగేషన్‌పై ఏ రకంగా ఖర్చు చేశారన్న ఆలోచన చేస్తే 1989-94 మధ్య కాలంలో రూ.2379 కోట్లు మాత్రమె ఈ ప్రాజక్టులపై ఖర్చు చేశారు. లక్షా 57వేల6వందల ఎకరాలు ఐ.పి. క్రియేట్ చేశారు. అందుకు భిన్నంగా 1994-2001 మధ్య కాలంలో

రూ.6091 కోట్లని ఖర్చు చేసి 5లక్షల80వేల కొత్త ఆయకట్టుని తయారుచేయడమే కాకుండా పది లక్షల గ్యాప్ ఆయకట్టుని కూడా బ్రిడ్జ్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

**సా.4.50**

మీరు సప్లిమెంటరీలలో అడిగితే నేను చెబుతాను. తరువాత సమాధానం చెబుతాను. నేను డేటా ఇచ్చేది కరెక్ట్ కాదని ఒక వేళ నా డాటా తప్పు అని మీరు క్వశ్చన్ చేయవచ్చు. నాకు అభ్యంతరం లేదు. మీరు సప్లిమెంటరీలలో వారికి ఛాన్స్ ఇవ్వండి.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు స్పష్టంగా ఇన్ఫర్మేషన్ ఇచ్చి వాస్తవాన్ని చెబితే బాగుంటుంది. మేము దీనిలో రాష్ట్ర ఆదాయాన్ని కూడా చెప్పండని అడిగాము. ఏ సంవత్సరం ఎంత ఆదాయం వస్తున్నది? ఎంత శాతం ఇరిగేషనుకు ఖర్చు పెట్టారో చెబితే అంత స్పష్టంగా సక్రమం గా వాస్తవాలను తెలిపినట్లుగా వుంటుంది. ఆ వాస్తవాలను తెలుప వలసిందిగా కోరుతున్నాను.

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, నేను ఇంతకు ముందు కూడా రెండు సార్లు ఆర్థిక శాఖా మంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది. 5,6 సంవత్సరాల క్రితం మనకు ఇరిగేషన్‌లో పెట్టే అవకాశం ఉంది . గడచిన 6 లేక 7 సంవత్సరాలలో మనం ఎంత ఖర్చు పెట్టాము? కర్ణాటక, మహారాష్ట్ర వారు ఖర్చు పెట్టింది ఎంత అన్న విషయాలను చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, ఈ కెనాల్ ఇరిగేషన్ విషయంలో లాస్ట్ టైము రామకృష్ణుడు గారు చెప్పినపుడు అడిగాము. 1989-90 నుంచి ఇప్పటి వరకు మన యొక్క కెనాల్ ఇరిగేషన్ రెండున్నర లక్షల హెక్టార్స్ సఫలీ 5 లక్షల హెక్టార్స్ తగ్గింది . దానికి గల కారణాలు ఏమిటి? ఎందుకు తగ్గింది అంటే వారు ఆ రోజు ఒప్పుకోలేదు. తరువాత వారు ఒక లెటర్ రాసి పంపించారు. నేను తగ్గిందని చెప్పిన దానికి వారు ఒప్పుకున్నారు. కాబట్టి వారు చెబితే బాగుంటుంది. అదే విధంగా ఈ నాడు మన వద్ద ఉన్న వాటర్ సముద్రంలోకి పోకుండా దానిని యుటిలైజ్ చేయడం కోసం ప్రైవెటైజ్ చేయడం కోసం ఏదయినా డిస్కషను ఓపెన్ చేసి యుటిలిటి తేవడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా? డిస్కషనుకు యివ్వండి. కనీసం ఏ విధంగా యుటిలైజ్ చేయాలని అన్న వాటి మీద ఈ మధ్య చాలా ఆర్టికల్స్ ఇష్యూలు వచ్చాయి. దానిని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? డిస్కషనులో చర్చించడానికి ఆలోచన వుందా?

శ్రీ కె. చంద్రశేఖర రావు :- అధ్యక్షా, మంత్రి గారు రాష్ట్రానికి మొత్తం లెక్కలు చెబుతున్నారు. ఇరిగేషనుకు సంబంధించి ప్రాంతాల వాటా సమతుల్యం, దాని రేషనలైజేషన్ అంతా చెప్పారు. ఈ 6, 7 సంవత్సరాలదీ వారు చెబుతున్న మొత్తం లెక్కలలో ఏ ప్రాంతానికి ఎంత ఖర్చు చేశారు అన్నది చెబితే మంచిదని నా సలహా .

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు నేను రిప్లై ఇవ్వడానికి ముందే సప్లిమెంటరీ అడుగుతున్నారు. నేను చెప్పినది విన్న తర్వాత అడిగితే బాగుండేది. మీ సప్లిమెంటరీలన్నింటికీ నా రిప్లైలో సమాధానం దొరుకుతుంది సురేష్ రెడ్డి

గారూ 1989-94 లో మీరు ఎమ్ఎల్ఏగా వున్నారు. నిజామాబాద్‌లో ప్రాతినిధ్యం వహించారు. ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించిన విషయం కూడా నేను చెబుతాను. వాస్తవ విషయాలు మాత్రమే చెబుతాను. ప్రాజెక్టుల మీద ఖర్చు పెట్టిన విషయాలు చెబుతాను. డాటా లో చెబుతాను. ఇందుకు నేను కట్టుబడి వున్నాను. ఇందులో ఎక్కడైనా పొరపాటు వుంటే దానికి నేను బాధ్యత వహిస్తాను. 1989-94 సంవత్సరాలలో అంటే 5 సంవత్సరాల కాలంలో నేను ఏ పార్టీ ప్రభుత్వం అని చెప్పడం లేదు.

మైసూరా రెడ్డి గారూ మీకు ఎందుకు అనుమానం వస్తున్నది. 1989-94 లో ఐదు సంవత్సరాల కాలంలో రూ. 2,379 కోట్లు ఖర్చు చేసి లక్షా 57 వేల ఎకరాల న్యూ ఆయకట్ క్రియేట్ చేశారు. 1994-2001 సంవత్సరాలలో రూ. 6.91 కోట్లు ఖర్చు చేసి 5 లక్షల కొత్త ఆయకట్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా 10 లక్షల కొత్త ఆయకట్‌ను కూడా బ్రిడ్జ్ చేయడం జరిగింది అని తెలియజేస్తున్నాను. అదేవిధంగా 1989 -94 మధ్య కాలంలో వివిధ ప్రాజెక్టులపై ఏ విధంగా ఖర్చు పెట్టారు అనేది కూడా శాంపుల్‌గా చెబుతాను.

ఉదాహరణకు జూరాల ప్రాజెక్ట్ ఉంది. 1989-94 లో రూ. 129 కోట్లు ఖర్చు పెట్టారు. అదే 1995-01 లో రూ. 228 కోట్లు ఖర్చు పెట్టారు. ఎఎమ్ఆర్ ప్రాజెక్ట్ మీద, గోవర్ధన రెడ్డి గారూ మీరు వినాలి , దీని కింద 1989-94 లో రూ. 26.50 కోట్లు ఖర్చు పెడితే 1995-01 లో రూ. 334 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది .

ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్ -1 పై సురేష్ రెడ్డి గారు ఒకసారి వెరిఫై చేసుకోవాలి . ఎస్ఆర్ఎస్‌పి - 1 పైన 1989-94 లో రూ.241 కోట్లు ఖర్చు పెడితే ఎపి -3 ఎఐబిపి కలుపుకుని 1995-01 రూ. 942 కోట్లు ఖర్చు చేయడం జరిగింది . ఎస్ఆర్‌బిసి పైన 1989-94 లో రూ. 272 ఖర్చు పెడితే 1995-01 లో రూ. 576 ఖర్చు పెట్టడం జరిగింది. తెలుగు గంగ ప్రాజెక్ట్ 1989-94 లో రూ. 408 కోట్లు ఖర్చు చేస్తే 1995-01 లో రూ. 700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది సోమశిల ప్రాజెక్ట్ పై 1989-94 లో రూ. 50 కోట్లు ఖర్చు చేస్తే 1995- 01 లో రూ. 90 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

వివిధ ప్రాజెక్టులపై వాళ్లు అధికారంలో ఉన్నపుడు ఏ విధంగా ఖర్చు పెట్టారు, మేము అధికారంలోకి వచ్చిన తరువాత వీటికి ఏ విధంగా ప్రాధాన్యం యిచ్చి ఖర్చు పెట్టామో గణాంక వివరాలు చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మనం నిధులు ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చాము. ఎపి-3 ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నాము. దాని కంటే ముందు ఎపి -2 వచ్చింది అందులో ఎస్ఆర్ఎస్‌పి, ఎస్ఆర్‌బిసికి రెండింటికీ కూడా మనకు అప్పు వచ్చింది . రూ. 1660 కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంకు ఎపి-2 కింద శాంక్షను ఇచ్చింది. ఇది జూన్ 1994 కు ముగిసి పోయింది. రూ. 1660 కోట్లు ఎస్ఆర్ఎస్‌పి, ఎస్ఆర్‌బిసి కి మంజూరు వస్తే ఆ 5 సంవత్సరాల కాలంలో రూ. 552 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. అంటే రూ. 1100 కోట్లు లాప్స్ అయ్యాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంటే తెచ్చిన అప్పులను కూడా మనం వినియోగించుకోలేక పోయాము. రూ. 1660 కోట్లు అప్పు తెచ్చి రూ. 550 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.1100 లాప్స్ చేసి ప్రాజెక్ట్‌ను అక్కడే ఉంచడం జరిగిందని తెలియజేస్తున్నాను.

అలాగే తెచ్చిన అప్పును ఏ విధంగా ఉపయోగించారన్నదానిని మీ దృష్టికి తెస్తున్నాను. మిత్రులు అంటూ వుంటారు. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తెస్తున్నాము అంటున్నారు, వాటిని జాగ్రత్తగా వాడాలని . వాడుతున్నాము. వారి తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కానీ ఎపి -2 ప్రాజెక్ట్‌లకు ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన ఫండ్స్‌తో ఈ పనులు ఏ విధంగా చేశారు, ఏ విధంగా ఎక్సెస్ టెండర్స్ ఇచ్చారు అన్నది ఒకసారి తమ ద్వారా గౌరవ సభ్యులు ఆలోచించుకోవాలని తెలియజేస్తున్నాను. మొత్తం దాదాపు 33 పనులు మంజూరు చేస్తే అందులో ఆ 33 పనుల విలువ రూ. 230 కోట్లు అయితే ఎక్సెస్ టెండర్స్ ఎలవ్ చేయడం

ద్వారా రూ. 411 కోట్లు పోయింది. దాదాపుగా 78.8 శాతం సరాసరి ఎక్సెస్ టెండర్స్ ఎలవ్ చేశారు. వీరు చేసిన ఖర్చు ఎక్సెస్ టెండర్స్ మీద ఖర్చు చేశారని తప్ప మరొకటి కాదు.

సా.5.00

శ్రీ వి.వేణుగోపాలరెడ్డి(కావలి):అధ్యక్షా, కడియం శ్రీహరిగారు చెప్పినటువంటిది కరక్టుగా ఒప్పుకుంటాను. ఆ రోజు ఉన్నటువంటి షెడ్యూల్డు రేట్సు ఏమి? ఆరోజు ఎందుకు ఇవ్వలసివచ్చింది. ఈ రోజు ఉన్నటువంటి షెడ్యూల్డు రేట్సు ఏమిటి? ఆ రెండింటిని జోడించి చెప్పమనండి నేను, ఆయనతో ఏకీభవిస్తున్నాను . ఆ రోజు ఉన్న వాస్తవ పరిస్థితులను వదిలి ఒన్లీ ఎక్సెస్ టెండర్సు మాత్రమే అనేటటువంటి మాట మాట్లాడుతూ ఉన్నారు. ఆ రోజు ఉన్న షెడ్యూల్డు రేట్సు ఎమిటి? ఈ రోజు ఉన్నటువంటి షెడ్యూల్డు రేట్సు ఏమిటి? కావాలంటె రెండింటికి డిబేటు పెట్టమనండి దానికి అంగీకరిస్తాము.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, వేణుగోపాలరెడ్డిగారు అప్పుడు లేరు, వారికి ఈ విషయాలన్నీ తెలియవు, వారు తెలుసుకోవలసిన అవసరం వుంది. ఎపి 2 నుంచి తీసుకొచ్చిన నిధులను దాదాపు 78.8 ఎక్సెస్ టెండర్సు ఎలౌచేయడం ద్వారా ప్రజాధనాన్ని ఏ రకంగా దుర్వినియోగం అయిందో మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. 230 కోట్ల రూపాయలకు 411 కోట్ల రూపాయలు మనం ఎక్సస్ టెండర్సు ఇచ్చాము, ఒక ప్రత్యేకమైన టెండర్ల ఇది బహుశ మైసూరారెడ్డిగారికి,రాజశేఖరరెడ్డిగారికి తెలియదని నేను అనుకోవడం లేదు. 199194 సంవత్సరాలలో ఎస్ఆర్బిసి టెండర్సు లో యావరేజిన 78.8 శాతం ఎక్సస్ యాక్సెప్టు చేశాము. దానివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 230 కోట్ల రూపాయల పైన అదనంగా 180 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్సుకు ఇచ్చామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎస్ఆర్ఎస్పికి సంబంధించి మా లక్ష్మయ్యగారికి తెలుసే వుంటుంది అప్పుడు వారు మంత్రిగా పనిచేశారు. 174 కోట్ల రూపాయలకు 263 కోట్ల రూపాయలు టెండర్సు యాక్సెప్టు చేశారు దాదాపుగా 51 శాతం ఎక్సస్ యాక్సెప్టు చేశారు. ఒక పర్టిక్యులర్ వర్కులో 116 శాతం ఎక్సస్ టెండర్సు యాక్సెప్టు చేసిన విషయాన్ని వారికి తెలియంది కాదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకొని వచ్చిన నిధులను మనం సరిగా ఉపయోగించుకోలేకపోయాము. 1100 కోట్ల రూపాయలు ల్యాప్స్ చేశాము. ఉపయోగించిన నిధులను కూడా కాంట్రాక్టర్సుకు ఉపయోగపడే విధంగా ఎక్సస్ టెండర్సు ఇచ్చాము తప్పా, రాష్ట్ర ప్రజలకు కాని ఇరిగేషన్ సిష్టమ్‌కు కాని ఉపయెగపడే విధంగా చేయలేదనేదే మీ ద్వారా ప్రజల దృష్టికి తీసుకొనివస్తున్నాను. టెండర్సు రిఫార్మ్స్ తీసుకొని వచ్చిన తరువాత ఎపి 3లో నిధులను ఏ రకంగా ఉపయోగించలేనప్పుడు ఎస్ఆర్బిసిలో టెండర్సు పిల్చినా టోటల్‌గా 231 కోట్ల రూపాయలకు గాను 248 కోట్ల రూపాయలవరకు టెండర్సు యాక్సెప్టు చేశాము. అంటే 7.5 శాతం ఎక్సస్ ఇచ్చాము. 78 శాతం ఎక్కడ 7.5 శాతం ఎక్కడ ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. అదే విధంగా ఎపి 3, 1996 నుంచి ఇప్పటివరకు ఎస్ఆర్ఎస్పి క్రింద 440 కోట్ల రూపాయలకు టెండర్సు పిలిస్తే 484 కోట్ల రూపాయలకు వాటిని యాక్సెప్టు చేశాము. అంటే 10 శాతం ఎక్సప్ యాక్సెప్టు చేశాము. ఎపి 2 నుంచి నిధులు తీసుకొనివచ్చి గతంలో ఎక్సస్ టెండర్సు యాక్సెప్టు చేసి దుర్వినియోగం చేశారు. అది ఈసారి చేయకుండా టెండర్సు రిఫార్మ్స్ తీసుకొనివచ్చి 15 శాతం కంటే ఎక్సస్ ఎలౌ చేయకుండా ఆ నిధులు సక్రమంగా వినియోగిస్తున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాను. కెసి కెనాల్ మోడరనైజేషన్‌కు సంబంధించి జెబిఐసిలో కూడా ఇప్పటివరకు దాదాపుగా 436 కోట్ల రూపాయల విలువైన పనులకు టెండర్సు పిలిచాము. 474 కోట్ల రూపాయలకు యాక్సెప్టు చేశాము. అంటే 8.65 శాతం ఎక్సప్ టెండర్సుకు మాత్రమే యాక్సెప్టు చేయడం జరిగింది. ఇరిగేషన్ సిష్టమ్‌ను స్టెబులైజ్ చేయడానికి వీటిని మోడరనైజేషన్ చేయడానికి నేషనల్ వాటర్ మేనేజ్‌మెంటు, వరల్డు బ్యాంక్ ఫండెడ్ ప్రాజెక్టు ఒకటి మన రాష్ట్రానికి వచ్చింది. లోను ఎమౌంట్ 110 కోట్ల 26 లక్షల రూపాయలతో ఈ ప్రాజెక్టు కమిన్సు అయినది. 198889లో మొదలు అయి మార్చి 1995 నుంచి క్లోజ్ అయినది. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్సు 5, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్సు 5, మొత్తం 10 ప్రాజెక్ట్సు మోడరనైషేషన్ కొరకు 110 కోట్ల రూపాయలు రుణం తీసుకొనివస్తే అందులో 47 కోట్ల రూపాయలు మాత్రమే యూజ్ చేశారు. మిగతా ఎమౌంటు ల్యాప్సు అయినది. ఆ

రకంగా వరల్డు బ్యాంక్ నుంచి నిధులు తీసుకొని వస్తే రెండు ప్రాజెక్ట్సు కూడా నిధులు వినియోగించడంలో సరిగా చేయలేదని చెప్పి ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఆ నాడు అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టులపైన దృష్టి పెట్టకుండా ప్రాజెక్టుల కొరకు తెచ్చిన నిధులను సక్రమంగా వినియోగించకుండా నిధులను ఎక్సెస్ టెండర్సు ఇచ్చి ఏ రకంగా కాంట్రాక్టర్సుకు ఉపయోగపడ్డారో ఆలోచించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్సు టేకప్ చేయకుండా నిధులను వినియోగించకుండా ఈ రాష్ట్రానికి నష్టం కలిగించారని మీ ద్వారా గౌరవ ఖ్యులకు తెలియచేస్తున్నాను. ఈ నాడు గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా ఉండడానికి వెనకబడిన ప్రాంతాలలో ఈ యొక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్సు డెవలప్ చేయడానికి ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను డెవలప్ చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకొని అమలు చేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ప్రత్యేకంగా మన రాష్ట్రంలో అతి తక్కువ ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న జిల్లాలలో అదిలాబాద్ జిల్లా ఒకటి. గౌరవ సభ్యులు కూడా మాట్లాడుతూ అదిలాబాదు జిల్లాలో ఇరిగేషన్ సోర్‌సెస్ తక్కువగా ఉన్నాయని చెప్పారు, అది వాస్తవం . అందుకని అదిలాబాదు జిల్లాలో 1995 తరువాత చేపట్టి అమలుచేస్తున్న ప్రాజెక్ట్సుని, చేసిన ఖర్చును మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనిని కూడా వారు వెరిఫై చేసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. ఉదాహరణకు అదిలాబాదు జిల్లాలో మేజర్ ఇరిగేషన్‌లో సరస్వతి కెనాల్ క్రింద లోకలైజ్ ఆయకట్టు 35 వేల ఎకరాలు. వాస్తవంగా 28,500 ఎకరాలు మాత్రమే సాగులోకి వస్తుంది. ఇంకా గ్యాప్ ఆయకట్టు 14,500 ఎకరాలు ఉంది. దానికి గాను ఎఐబిపి క్రింద 16 కోట్ల 84 లక్షల 76 వేల రూపాయలు ఖర్చు చేసి డి 7, డి8, ద్వారా ఈ యొక్క 14,500 ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అందులో 5 వేల ఎకరాలు ఇచ్చాము. మిగతా 9,500 ఎకరాలకు ఈ జిల్లాలో 2002లో నీరు ఇస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఎఐబిపి క్రింద దాదాపు 6 పిస్పు్సు ఇరిగేషన్ స్కీమ్స్ అదిలాబాదులో టేకప్ చేయడం జరిగింది, 6 కోట్ల 16 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాము.4,200 హెక్టార్లకు సాగు నీరు ఇవ్వాలని ఆలోచన చేయడం జరిగింది. ఇవి అన్ని కూడా కమీషన్ చేయడం జరిగింది. కడెం ప్రాజెక్టు క్రింద 67,500 ఎకరాలు సాగులోకి ఉండవలసివుంటే వాస్తవంగా 1998 కంటే ముందు 32 వేల ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చింది. అయితే ఎపిఆర్‌పి ద్వారా మినిమమ్ రిహ్యాబిలిటేషన్ ప్రోగ్రాము క్రింద 19 వేల ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకురావడం జరిగింది. 200203, 200304 పిఫ్త్ కాంపోనెంటు ఎపిఇఆర్‌సి క్రింద 16 కోట్ల రూపాయలు ఖర్చు చేసి కడెం ప్రాజెక్టును మోడరనైజేషన్‌కు ప్రయత్నం చేస్తున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా సరస్వతి కెనాల్‌ను ఎస్ఆర్ఎస్‌బి స్టేజి 2 క్రింద సరస్వతి కెనాల్‌ను కడెం ప్రాజెక్టు వరకు ఎక్స్‌టెండ్ చేసి 79 వేల ఎకరాలు అదనపు ఆయకట్టుకు నీరు ఇచ్చే విధంగా స్టేజీ 2ను ప్లాన్ చేయడం జరిగింది. స్టేజి 2 ఈ రోజు ఎఐబిపికు ప్లాన్ చేయడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. 19982001 సంవత్సరంలో మూడు ఇరిగేషన్ ప్రాజెక్ట్సును అదిలాబాదు జిల్లాలో పూర్తి చేయడం జరిగింది. సిలవలవాగు, వట్టివాగు, సాత్నాల ప్రాజెక్టు దాదాపు 135 కోట్ల రూపాయలు ఖర్చు చేసి

39,760 ఎకరాలకు సాగునీరు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్సు ఉన్నాయి. వట్టివాగు, పురుషోత్తమరావు, సుద్దవాగు ప్రాజెక్ట్సుకు నాబార్డు అసిస్టెన్సు తీసుకున్నాము. 123 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అదనంగా 39,700 ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. అన్‌కంప్లీటెడ్ ప్రాజెక్ట్సు ఉన్నాయి, కొమరంభీమ్, గొల్లవాగు, రాళ్లవాగు , నీల్వాయి, పెద్దవాగు ప్రాజెక్ట్సు ఉన్నాయి. కొమరంభీమ్, గొల్లవాగు ప్రాజెక్ట్సును జెబిఐసిలో పెట్టడం జరిగిందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

సా.5.10

అంతే కాకుండా పెద్దవాగు, మత్తడి వాగు, జగన్నాథపూర్, దర్శనాపూర్, వీటన్నింటిని అదిలాబాదు జిల్లాలో మీడియం యిరిగేషన్ సోర్సెస్ ద్వారా టేకప్ చేయడానికి, ఇరిగేషన్ యిన్‌ఫ్రాస్టక్చర్ పెంచి అదిలాబాదు జిల్లాకు సాగునీటి వసతి కల్పించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. అదే విధంగా నిజమాబాదు జిల్లా వుంది. ఆ జిల్లాలో నిజాంసాగర్ ప్రాజెక్టు వుంది. నిజాంసాగర్ ప్రాజెక్ట్ 2 లక్షల 31 వేల ఎకరాల భూమికి సాగునీరు యివ్వవలసి వుంది. ఈనాడు వున్న పరిస్థితుల్లో రెండు, మూడు

సంవత్సరాల వరకు లక్షా 20 వేల ఎకరాల కంటే ఎక్కువ భూమికి సాగు నీరు యివ్వడం లేదు. 1974– 75 సంవత్సరాల్లో నేను నిజామాబాద్‌లో ఒక బ్యాంక్‌లో పనిచేసే అవకాశం కలిగింది. 1974– 75 సంవత్సరంలో నేను నిజామాబాద్‌లో వున్నప్పుడు నిజాంసాగర్ పరిస్థితి బాగా వుండేది. సాగునీరు ఆర్మూర్ వరకు వెళ్లేది. ఈనాడు నీరు ఆర్మూరు పైవరకు కూడా రాని పరిస్థితి వుంది. అలాంటి పరిస్థితుల్లో నిజాంసాగర్‌ను స్టెబిలైజ్ చేయాలనే ఆలోచనలో భాగంగా ఈయొక్క గ్యాప్ ఆయకట్‌ను ఫిలప్ చేయాలనే ఆలోచనతో , కళ్యాణి ప్రాజెక్ట్ సప్లిమెంట్ స్కీమ్ క్రింద శాంక్షన్ తీసుకొని, సింగీతం ప్రాజెక్టు ద్వారా 12 వేల గ్రామాలకు సాగునీరు అందించడం జరిగింది. లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ గురించి ఎప్పుడూ సురేష్‌రెడ్డిగారు అడుగుతూ వుంటారు. ''మీరు యల్ఐ స్కీమ్స్ టేకప్ చేయరు. వాటికి ఆమోదం తీసుకోరు. అవి పని చేయడం లేదు. మీరు పట్టించుకోవడం లేదు'' అని అనేవారు. ఆయొక్క పది యల్ఐ స్కీమ్స్ టేకప్ చేయడం జరిగింది. అందులో కొన్ని కమిషన్ చేశాము. మిగతావి వెంటనే కమిషన్ చేసి వచ్చే ఖరీఫ్ లోపల ఆయొక్క పది యల్ఐ స్కీమ్స్ ద్వారా 23,570 ఎకరాలకు సాగునీరు యివ్వడానికి చర్యలు తీసుకుంటామని తమద్వారా తెలియజేస్తున్నాను. ఈయొక్క నిజాంసాగర్ టెయిల్ ఎండ్ ఆయకట్‌కు వాటర్ యివ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్‌ను టేకప్ చేయాలనే ఆలోచన చేస్తోంది. అలీసాగర్ లిఫ్ట్ యిరిగేషన్, గుత్పా లిఫ్ట్ యిరిగేషన్ ప్రపోజ్ చేశాము. ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ అయింది. డిజైన్స్ కంప్లీట్ అయినాయి. వెంటనే రెండు యల్ఐ స్కీమ్స్‌ను చేపట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. అదే విధంగా లక్ష్మీ కెనాల్‌కు సంబంధించి ప్రత్యేకంగా రు. 18 కోట్లతో పథకాన్ని చేపట్టడం జరిగింది. దానిద్వారా 13,400 ఎకరాలకు సాగునీరు యివ్వవలసిన అవసరం వుంది. ఇప్పటివరకు 8000 ఎకరాలకు సాగునీరు యిచ్చాము. ఖరీఫ్‌లో మిగతా 5400 ఎకరాలకు సాగునీరు యిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా నిజమాబాద్ జిల్లాలో కౌలాస్నాల మీడియం యిరిగేషన్ ప్రాజెక్టును 1998లో పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు దాని క్రింద దాదాపు 9000 ఎకరాల భూమికి సాగునీరు యివ్వడం జరుగుతోంది. నిజామాబాద్ జిల్లాకు సంబంధించి ఇంటర్ స్టేట్ ప్రాజెక్ట్ అయిన లెండి ప్రాజెక్ట్ వుంది. దీని గురించి మహరాష్ట్రతో కూడా మాట్లాడడం జరిగింది. రు. 8 కోట్లు మనం కాంపొనెంట్ క్రింద వారికి పే చేయాలి. వారు ఎగ్రిమెంట్ చేయడానికి సిద్ధంగా వున్నారు. ఏప్రిల్ మాసంలో మేము బొంబాయి వెళ్లి మహరాష్ట్ర గవర్నమెంట్‌తో ఒప్పందం చేసుకొని రు. 8 కోట్లు చెల్లించి , లెండి ప్రాజెక్టును వెంటనే చేపడతామని తెలియజేస్తున్నాను. ఆ రకంగా నిజమాబాద్ జిల్లాలో నిజాంసాగర్ క్రింద వున్న ఆయకట్‌ను ఒకవైపు స్టెబిలైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తూనే మరొకవైపు సరస్వతి కెనాల్, లెండి ప్రాజెక్టులను టేకప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాలను గురించి మాట్లాడుతున్నాను. కరీంనగర్ జిల్లా విషయానికి వచ్చినప్పుడు, ఆ జిల్లా శాసనసభ్యులు కూడా యిక్కడే వున్నారు. కరీంనగర్ జిల్లా శాసనసభ్యులను నేను ఒక విషయం అడుగుతున్నాను. కరీంనగర్ జిల్లా శాసనసభ్యులు ఎపి 3 ప్రాజెక్ట్ క్రింద యస్ఆర్‌యస్‌పి మోడ్రనైజేషన్ వర్క్స్ చేపట్టకముందు మీ జిల్లాలో ఎంత ఆయకట్ యస్ఆర్‌యస్‌పి క్రింద వచ్చేది? ఈ మూడుసంవత్సరాల కాలంలో మోడ్రనైజేషన్ వర్క్స్ చేపట్టిన తరువాత మనం ఎంత ఆయకట్‌ను స్థిరీకరించగలిగామనేది ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మోడ్రనైజేషన్‌కు ముందు 2 లక్షల 50 వేల ఎకరాల భూమికి సాగునీరు యిస్తే, మోడ్రనైజేషన్ తరువాత 6 లక్షల ఎకరాల భూమికి ఒక్క కరీంనగర్ జిల్లాలోనే సాగునీరు యివ్వగలుగుతున్నాము. యస్ఆర్‌యస్‌పి క్రింద కరీంనగర్ జిల్లాలో ఫార్మర్స్ బాడీస్ చాలా ఎక్సలెంట్ జాబ్ చేస్తున్నాయి. డబ్లుడియస్, వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీస్ వారియొక్క జ్యూరిస్‌డిక్షన్‌లో చాలా చక్కగా పనిచేసి మంచి ఫలితాలను తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. శ్రీధర్ బాబుగారు యిక్కడ వున్నట్లయితే, నేను చెప్పే దానిలో తప్పు వుంటే డిస్‌ప్యూట్ చేయవలసిందిగా కోరుతున్నాను. మంథని డిస్ట్రిబ్యూటరీ క్రింద 29,600 ఎకరాల లోకలైజ్డ్ ఆయకట్ వుంటే , 8000 ఎకరాలకు మాత్రమే నీరు యిచ్చేవారు. చాలా సందర్భాల్లో, కాడా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు, అప్పట్లో రామిరెడ్డిగారు, ఆ తరువాత శ్రీధర్ బాబు గారు ఈ యిష్యూ రెయిజ్ చేసేవారు. తమకు 30 వేల ఎకరాల భూమికి నీరు రావలసి వుండగా,కనీసం ఏడు, ఎనిమిది వేల ఎకరాల భూమికి కూడా సాగు నీరు రావడం లేదు అని వారు చెప్పేవారు. ఈనాడు మోడ్రనైజేషన్ తరువాత మంథని డిస్ట్రిబ్యూటరీ ద్వారా 29,600 ఎకరాల లోకలైజ్డ్ ఆయకట్‌కు గాను, 20 వేల ఎకరాల భూమికి సాగునీరు యిస్తున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా తాడికల్ డిస్ట్రిబ్యూటరీ క్రింద 30 వేల

ఎకరాల లోకలైజ్డ్ ఆయకట్ వుంటే, 10 వేల ఎకరాలకు మాత్రమే నీరు యిచ్చేవారు. ఈనాడు మోడ్రనైజేషన్ తరువాత 24 వేల ఎకరాలకు సాగునీరు యిస్తున్నాము. గ్యాప్ ఆయకట్‌ను బ్రిడ్జ్ చేయడానికి ఎపి –3 ప్రాజెక్టును ఉపయోగించుకోవడం జరిగింది. ఈనాడు కరీంనగర్ జిల్లాలో ఎపి –3 మోడ్రనైజేషన్ ద్వారా అన్ని ప్రాంతాలకు , అంటే యస్ఆర్‌యస్‌పి లోకలైజ్డ్ ఆయకట్‌కు నీరు యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. వరంగల్ జిల్లాలో కాకతీయ కాలువ పొడిగింపు పనులను ఆనాడు చేపట్టాలని మేమందరం ఆందోళన చేస్తే , ఆనాడువున్న కొంతమంది పెద్ద మనుషులు '' శ్రీరాం సాగర్ పూడుకుపోయింది. అందులో నీరు లేదు. కాబట్టి కాకతీయ కాలువను 234 కిలోమీటర్ నుండి దిగువకు పొడిగించి ఉపయోగం లేదు '' అని చెప్పారు. 1994లో మేము మొట్టమొదట ఎంఎల్‌ఏలము అయిన తరువాత , మా జిల్లా ఎంఎల్‌ఏలము అందరం ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి , వరంగల్ జిల్లాలో కాకతీయ కాలువ పనులు ఆగిపోయి, ఆ జిల్లాలో యిరిగేషన్ సరిగా జరగడం లేదని, ప్రత్యేకంగా నిధులను కేటాయించి, వర్క్స్ టేకప్ చేసి వరంగల్ జిల్లాలో యిరిగేషన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న యన్. టి. రామారావుగారు, ఆ తరువాత చంద్రబాబునాయుడుగారు ఈయొక్క యస్ఆర్‌యస్‌పి స్టేజ్ వన్, మిగిలిపోయిన పనులు ఎఐబిపి క్రింద తీసుకున్న విషయం గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

దాదాపు రు. 505 కోట్లు ఎఐబిపి ద్వారా యస్ఆర్‌యస్‌పికి రుణంగా సంపాదించడం జరిగింది. ఒక్క వరంగల్ జిల్లాలోనే రు. 361 కోట్లు ఖర్చు చేస్తున్న విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను ఇంతకుమునుపే చెప్పాను. ఆనాడు వరంగల్ జిల్లాలో యస్ఆర్‌యస్‌పికి టోటల్‌గా ఎంత ఖర్చు చేశారు? ఈ ఐదు సంవత్సరాల్లో ఎంత ఖర్చు చేశారు అనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ మూడు, నాలుగు సంవత్సరాల్లో వరంగల్ జిల్లాలో డిబియం– 31, డిబియం– 38, డిబియం–40, డిబియం –48 పూర్తి చేసి సుమారు లక్షా 20 వేల ఎకరాల భూమికి నీరు యిస్తున్నాము. జూలై 2003 నాటికి ఈ పనులన్నీ పూర్తి చేసి వరంగల్ జిల్లాకు కాకతీయ కాల్వ, యస్ఆర్‌యస్‌పి ద్వారా 3 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు యిస్తున్నామని సవినయంగా మనవి చేస్తున్నాను.అదేవిధంగా ఈనాడు వరంగల్ జిల్లాకు సంబంధించినంతవరకు యస్ఆర్‌యస్‌పి పనులు కాలేదని చెప్పారు. యస్ఆర్‌యస్‌పి స్టేజ్–2 గురించి అడిగారు. దానికి శంఖుస్థాపన చేశాము. స్టేజ్–2 పనులకు సంబంధించి రు. 27 కోట్ల రూపాయల పనులకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వడం జరిగింది. అధ్యక్షా, స్టేజ్–2, యస్ఆర్‌యస్‌పికి సంబంధించి సిడబ్ల్యుసి క్లియరెన్స్ వచ్చింది. మొన్ననే రు. 27 కోట్ల పనులకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ వచ్చింది. 284 కిలోమీటర్ నుండి 295 కిలోమీటర్ వరకు ఈ కాలువ తవ్వకాలు చేయబోతున్నాము. చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ కాల్వ తవ్వకాలను చేపట్టాలని, ఆక్విడక్ట్ నిర్మాణం చేయకపోతే లాభం లేదని అన్నారు. డిటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారు చేశాము. డిజైన్స్ ఎప్రూవ్ అయినాయి. ఆక్విడక్ట్‌కు సంబంధించి కూడా త్వరలో టెండర్స్ పిలుస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.
సా.5.20

ప్రధానంగా ఈ SRSP Stag-II కు సి.డబ్ల్యుసి. క్లియరెన్స్ ఉంది కాబట్టి ఈ ప్రాజక్టులో కొంత భాగం వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో ఉంది కాబట్టి దీన్ని ఎ.ఐ.బి.పి. క్రింద పోస్ట్ చేయడం జరిగింది. దాన్ని 2005 లోపల పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా కాకతీయ కాలువకు సంబంధించి క్యారీయింగ్ కెపాసిటీపై చంద్రశేఖర రావు గారుకొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. వారి అనుమానాలు వాస్తవమే. నేను 1987లో రాజకీయాల్లోకి వచ్చినతరువాత నేను ఎమ్మెల్యేగా మరియు జిల్లా పార్టీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు గోదావరి జలాల వినియోగంపై పత్యేక శ్రద్ధ తీసుకొని ఆ విషయాన్ని సంబంధిత అధికార్ల మరియు అప్పటి మంత్రులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు మరియు మండవ వెంకటేశ్వర రావుగార్ల దృష్టికి తీసుకుపోయి ఈ SRSP Stage-II ను 284 కిలోమీటర్ల నుండి 347 కిలోమీటర్ల వరకు

తీసుకుపోవాలంటే ఆయకట్టులో అందుకు తగిన నీరు ఉండాలంటే మధ్యలో బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు లేవు కాబట్టి అందుకు గాను క్యారీయింగ్ కెపాసిటీ పెంచకపోతే ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఏర్పడవచ్చునన్న ఉద్దేశంతో ఈ SRSPకి ఎల్.ఎమ్.డి.కి మధ్య నల్గొండ జిల్లా వరకు గల 147 కిలోమీటర్ల పరిధికి వెళ్లాలంటే బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు ఉండాలని ప్రపోజ్ చేయించడం జరిగింది. అందుకు గాను క్యారీయింగ్ కెపాసిటీ పెంచకపోతే క్రిందనున్న ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఏర్పడవచ్చునని .పి.-శ్రీ ప్రాజక్ట్ క్రింద కాకతీయ కెనాల్ క్యారీయింగ్ కెపాసిటీని పెంచడానికి రు.72 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. అంతేకాకుండా అప్పుడున్న నీటి డిస్చార్జింగ్ కెపాసిటీ 8600 క్యూసెక్కులకు గాను 6000ల క్యూసెక్కులు మాత్రమే ఉన్నందువల దానిని మాడర్నైజేషన్ చేయించడం వల్ల దానిని 9700 క్యూసెక్కులకు పెంచుకోవడం జరిగింది.ఈ మాడర్నైజేషన్‌లో భాగంగా కెనాల్ బండ్స్‌ను రైజ్ చేయడం లైనింగ్ చేయడం జరిగింది. ఆ రకంగాకాకతీయ కెనాల్ క్యారీయింగ్‌కెపాసిటీని పెంచుకోవడం జరిగింది. దానివల్ల చివరిభూములకు కూడా నీరిచ్చే ఆలోచన చేస్తున్నాము. అదేవిధంగా తెలంగాణా ఎగువ ప్రాంతాలైనటువంటి వరంగల్, కరీమ్‌నగర్, మెదక్, నల్గొండ జిల్లాలలో ఉన్న ప్రాంతాలకు సాగునీరు ఇవ్వాలన్న ఒక మంచి ఆలోచనతో, సదాశయంతో గోదావరి జలాల వినియోగంతో గోదావరి పైనదేవాదుల వద్ద ఒక లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజక్ట్‌కు శంఖుస్థాపన చేయడం జరిగింది. అయితే చాలమంది అంటున్నారు... ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేశారు కాని దానికి తగిన ఎటువంటి నిధులు కూడా బడ్జెట్‌లో ప్రొవైడ్ చేయలేదని అన్నారు. అయితే వాస్తవంగా గోదావరి వాటర్ యుటిలైజేషన్ అనే హెడ్ క్రింద 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. దీనితో గోదావరినదిపైన ప్రాజక్ట్ ఇన్వెస్టిగేషన్ పనులు చేపడుతున్నాము. ఇప్పటికే వ్యాబ్‌కాస్ట్‌తో ఒక అంగీకారానికి రావడం జరిగింది. వారికి రు.4.15 కోట్లు చెల్లించడం జరిగింది. దాని ప్రకారం వాళ్లు ఒక డీటెయిల్డ్ ప్రాజక్ట్ రిపోర్టును గవర్నమెంటుకు సమర్పిస్తారు. ఆ రిపోర్ట్ రాగానే ఆ పనులు ప్రారంభించడం జరుగుతుంది. చాలా మందికి చాలన రకాలన అనుమానాలున్నాయి. గోదావరి ఒక లిఫ్ట్‌ఇరిగేషన్ స్కీమ్‌కు ఎన్ని రకాలైన ఆర్థిక, సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా వాటిని దృఢ నిశ్చయంతో ఎదుర్కొని అధిగమించి ఎట్టి పరిస్థితుల్లోనైనా తెలంగాణా ప్రాంతంలోని జిల్లాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లా కూడా పూర్తిగా వెనుకబడి ఉంది. అలాంటి జిల్లాకు రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ద్వారా 87500 ఎకరాలకు నీరందించవలసివుండగా నేను కేవలం 40 వేల ఎకరాలకు మాత్రమే నీరివ్వగలుగుతున్నాము. ఈ ఆర్డీయస్ ద్వారా పూర్తిగా 87500 ఎకరాలకు నీరందించేందుకు గాను జూరాల రైట్ బ్రాంచ్ కెనాల్ ద్వారా ఒక లింక్‌కెనాల్ త్రవ్వి దిగువనవున్న 30 వేల ఎకరాలకు సప్లిమెంట్ చేయడానికి కూడా ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఒక ప్రోగ్రామ్ తీసుకుంది.

ఈ ప్రోగ్రామ్‌ను జూలై,2002 నాటికి పూర్తి చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఆర్డీయస్ ద్వారా 87500 ఎకరాలకు నీరందించే ప్రయత్నం కూడా రూపొందించడం జరిగింది. కాబట్టి మొత్తం లోకలైజ్డ్ ఆయకట్టును సాగులోనికి తీసుకురావడం జరుగుతుంది. దీనిని ప్రభుత్వం ఒక ఛాలెంజ్‌గా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుంది. జూరాల ప్రాజక్టుకు సంబంధించి సభ్యులు కొన్ని అనుమానాలు లేవనెత్తారు. ఈ ప్రాజక్టును ఎ.ఐ.బి.పి. ద్వారా ఆర్థిక సహాయం తీసుకొని పూర్తి చేస్తాము. నిజానికి ఈ ప్రాజక్ట్ ద్వారా లక్షా రెండువేల ఎకరాలకు సాగు నీరివ్వవలసివుండగా ప్రస్తుతం 60 వేల ఎకరాలకు మాత్రమే నీరిస్తున్నాము. ఈ ప్రాజక్ట్ క్రింద జూలై, 2002 నాటికి అదనంగా మరో 20 వేల ఎకరాలకు నీరందిస్తాము. అదేవిధంగా జూలై,2003 నాటికి మొత్తం లక్షా రెండువేల ఎకరాలకు పూర్తిగా నీరివ్వగలమని తెలియజేస్తున్నాను.చంద్రశేఖర్ రావు గారు ఆర్డీయస్ లింక్ కెనాల్ ద్వారా 87500 ఎకరాలకే నీరివ్వలేనప్పుడు 30 వేల దిగువ ప్రాంతంలోని 30 వేలఎకరాలకు ఏవిధంగా సప్లిమెంట్ చేస్తారని అడిగారు. మేము దానికి కట్టుబడి ఉన్నాము. మేము చెప్పిన ప్రకారం జులై, 2003 నాటికి లక్షా రెండు వేల ఎకరాలకు సాగునీరిచ్చి మహబూబ్‌నగర్ జిల్లాను ఆదుకుంటాము. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాల్లో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చేపట్టాము. అందులో భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ వచ్చింది. నెట్టెంపాడు, కల్వకుర్తి స్కీమ్‌లకు సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ రాలేదు. అయినప్పటికీ ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకుని ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని ఆదేశించడంతో వాటికి ఇన్వెస్టిగేషన్ పనులను పూర్తిచేయించటం

జరిగింది. అంతేకాకుండా ఆ జిల్లా మంత్రులు మరియు శాసనసభ్యులు కలసి వాటిపై తక్కువ ఖర్చుతో, తక్కువ లిఫ్టలతో, తక్కువ హైట్‌తో ఒక ప్రాజెక్ట్‌ను వర్కవుట్ చేసే విధంగా ప్రైవేట్ ఇన్‌వెస్టిగేషన్ తయారుచేయించారు. ఆ ఇన్‌వెస్టిగేషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించటం జరిగింది. దానిని స్టడీ చేయటం జరుగుతున్నది. దాని తరువాత ఇన్‌వెస్టిగేషన్ పూర్తికాగానే మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు టేకప్ చేస్తామని తెలియచేస్తున్నాను.

SRI K. CHANDRASEKHARA RAO: The Hon'ble Minister is misleading the House. మంత్రిగారే పర్‌ఫెక్ట్‌గా చెబుతున్నారు. ఒక్క భీమా ప్రాజెక్ట్‌కు మాత్రమే సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ వచ్చిందని చెప్పారు. కల్వకుర్తికి, నెట్టెంపాడుకు రాలేదని చెప్పారు. వాటికి వాటర్ ఎలొకేషన్ కూడా లేదు. లేనిదానిగురించి కంప్లీట్ చేస్తామని చెప్పటం సభను తప్పుదోవ పట్టించటమేకాక మరొకటి కాదు. అసలు తీర్ధమే లేకపోతే సర్వే చేపిస్తాను, ఇన్‌వెస్టిగేషన్ చేపిస్తానని అనటం ప్రజలను మోసం చేయటం తప్ప మరొకటి కాదు. Is it not misleading the House? When the basic requirement is not there, how can you contemplate the project ? Which funding agency will give the money? How can the Planning Commission accept it? Whom are you going to make fools? Is it not misleading the Hous సా.5.30

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నేను సభను తప్పుదోవ పట్టించలేదు. సిడబ్ల్యుసి క్లియరెన్స్ భీమాకు వుందని మాత్రమే చెప్పాను. నెట్టెంపాడుకు, కల్వకుర్తికి సిడబ్ల్యుసి క్లియరెన్స్ వుందని నేను చెప్పలేదు. సిడబ్ల్యుసి క్లియరెన్స్ లేని తెలుగుగంగ, ఎయంఆర్ ప్రాజెక్టులను మనం చేపట్టి పూర్తి చేస్తున్నాము. చిత్తశుద్ధి వుంటే, కమిట్‌మెంట్ వుంటే చేయడానికి అవకాశం వుందని మాత్రమే చెప్పాను. ఆచిత్తశుద్ధినే కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టుల పట్ల ప్రదర్శిస్తున్నామని తెలియజేస్తున్నాను.

// అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు //

నేను హౌస్‌ను మిస్‌లీడ్ చేయడంలేదు. నేను గణాంక వివరాలు తెలియజేస్తున్నాను. ఇందులో ఏమయినా తప్పు వుందేమో చెప్పండి. రఘువీరారెడ్డిగారు " ఉన్నదే అందుకు" అని అన్నారు. వాళ్లకు అదే కార్యక్రమం కావచ్చు. వారికి గట్స్ వుంటే, డిస్‌ప్యూట్ చేయవచ్చు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, వన్ సబ్‌మిషన్. జూలై వరకు లక్షా 2 వేల ఎకరాలకు నీరు యిస్తామని చెబుతున్నారు. లక్షా 2 వేల ఎకరాలకు అదనంగా యిస్తున్నట్లుగా చెబితే బాగుండేది. కానీ గతంలో యిచ్చింది కూడా కలుపుకొని జూలై వరకు లక్షా 20 వేల ఎకరాలకు యిస్తామని చెప్పి సభను మిస్‌లీడ్ చేస్తున్నారు.

శ్రీ యన్. రఘువీరారెడ్డి(మడకసిర): వారు అనవసరంగా నా పేరు ఎత్తారు. అంతే కాకుండా వారు ఛాలెంజ్ కూడా చేశారు.

శ్రీ కడియం శ్రీహరి: నల్గొండ జిల్లా తెలంగాణా జిల్లాలలో వెనుకబడిన జిల్లా.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, శ్రీహరి గారి గంభీరోపాన్యాసం విని నేను తన్మయత్వం చెందాను. ఇప్పుడే శాసనసభ తలుపుల ద్వారా నీరు వచ్చాయేమో, రిపోర్టర్స్ పెన్స్ వదిలి వేసి వరి పైరు నాటుతున్నారేమో అనుకున్నాను. అసెంబ్లీ ఫ్లోర్ కూడా పచ్చగా పచ్చిక లాగా కనబడుతోంది. లక్షల లక్షల ఎకరాలు అని శ్రీహరి గారు చెబుతూ వుంటే, చివరికి అసెంబ్లీలో కూడా వరి నాట్లు వేస్తారేమో అనుకున్నాను. వారు ఆవిధంగా చెబుతున్నారు. మంత్రిగారు మాట్లాడుతున్న ల్యాంగ్వేజ్ కూడా, అన్‌పార్లమెంటరీ

అవునో, కాదో  మీరే చెప్పాలి.  వాటీజ్ గట్స్? ఇక్కడ మనం మాట్లాడుతూ వుంది సాగునీటి గురించి.  మీరు ఏమి చేయగలుగుతారో మీరు చెప్పండి.  మేము ఫెయిల్యూర్స్ గురించి చెబుతాము.  మేము మాట్లాడినా, మీరు మాట్లాడినా  , ఫైనల్‌గా రాష్ట్రంలోని రైతులకు మంచి జరగాలనే వుద్దేశంతోనే  మాట్లాడుతున్నాము.  '' గట్స్, దమ్ము'' ఇవి తేల్చుకోవడానికి అసెంబ్లీనా వేదిక?  ఇది ఏమిటి సర్?  దయచేసి వారిని విత్‌డ్రా చేసుకోమని చెప్పండి.  వాట్ ఈజ్ గట్స్?  వారికి పరిపాలించండి అని ప్రజలు ఓటు వేశారు.  మాకు పోరాటం చేయండి అని ఓట్లు వేశారు  జనం .  మా రోల్ మేము ప్లే చేస్తాము.  వారి రోల్ వారు ప్లే చేయాలి. అధ్యక్షా, గట్స్ ఏమిటి?  హోం మినిస్టర్ గారు  వారి పక్కనే వున్నారు.  ఆయన మీద కేస్ బుక్ చేయమనండి.

శ్రీ కడియం శ్రీహరి:  అధ్యక్షా, రఘువీరారెడ్డి గారితో వున్న సాన్నిహిత్యంతో అన్నాను. I will withdraw it.  నా దోస్త్ హర్ట్ అయితే నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను, నో ప్రాబ్లం . ''  దోస్త్, దోస్త్ నారాయే'' అన్నట్లు వద్దు రఘువీరా, మనం ఫ్రెండ్స్ .  I have already said.  I will withdraw. అధ్యక్షా, తెలంగాణా జిల్లాలలో పూర్తిగా వెనుకబడిన జిల్లా నల్గొండ జిల్లా.  నల్గొండ జిల్లాకు సంబంధించి ఎయంఆర్ ప్రాజెక్టు గురించి, యస్‌యల్‌బిసి గురించి ప్రతివారు మాట్లాడుతున్నారు.  చాలామంది సభ్యులు ఎయంఆర్ ప్రాజెక్టు గురించి మాట్లాడారు.  ఈ ప్రాజెక్టుకు సంబంధించి 2 లక్షల 20 వేల ఎకరాలకు  సాగునీరు యివ్వాలని ఆలోచన చేయడం జరిగింది.  ఇందులో అప్‌డేటెడ్ కాస్ట్  రు. 1260 కోట్లు.  ఇప్పటివరకు దాదాపు రు. 477 కోట్లు ఖర్చు చేశాము.  ఒక పంప్ ఎరక్షన్ పూర్తయింది.  రెండవ పంప్ ఎరక్షన్ 31 మార్చ్ నాటికి పూర్తి అవుతుంది.  మూడు, నాలుగవ పంప్‌లను కూడా ఫేజ్డ్ మ్యానర్‌లో  ఎరక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.  ఒక పంప్ పూర్తి చేసి ట్రయల్ రన్ చేయడం జరిగింది.  సక్సెస్‌ఫుల్‌గా ట్రయల్ రన్ జరిగింది.  నల్గొండ జిల్లా ప్రజలు యస్‌యల్‌బిసి ద్వారా, ఎయంఆర్ ప్రాజెక్ట్ ద్వారా  నీరు ఎప్పుడు వస్తుందా అని గత 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు.  ఎక్స్‌పరిమెంటల్ బేసిస్ మీద ట్రయల్ రన్ పూర్తి చెయడం ద్వారా, ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది, పూర్తి చేయగలము అనే ఆశను ఆ జిల్లా వాసులలో కలిగించగలిగాము.  ట్రయల్ రన్ ద్వారా వాటర్‌ను ఐతిపాముల  చెరువు దగ్గరకు తెచ్చి ట్యాంక్స్ నింపడం జరిగింది.  2002 జూలై నాటికి ఎయంఆర్ ప్రాజెక్ట్ ద్వారా 30 వేల ఎకరాలకు కాలువల ద్వారా సాగునీరు యివ్వడానికి  ఒక కార్యప్రణాళికను  తయారు చేయడం జరిగింది. ఈయొక్క నీటిని ట్రయల్ రన్ ద్వారా ఉదయసముద్రం దాకా తీసుకువెళ్లాము.  మూసీ నది దాకా కెనాల్ లెంగ్త్  రెండు కిలోమీటర్లు మిగిలిపోయినందున దాన్ని కంప్లీట్ చేయాలని గౌరవసభ్యులు నర్సింహయ్య గారు కోరారు.  దాన్ని పూర్తి చేస్తున్నామని తమ ద్వారా  గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.  అదే విధంగా లో లెవెల్ కెనాల్ గురించి అడిగారు.  లో లెవెల్ కెనాల్‌కు ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎలకేషన్ పెట్టాము.  ఆ పనులు చేపట్టబోతున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు, నర్సింహయ్యగారు, చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ '' నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ పైన లిఫ్ట్ స్కీమ్స్ వున్నాయి.  నాగార్జునసాగర్ రైట్ కెనాల్ పైన కూడా లిఫ్ట్ స్కీమ్స్ వున్నాయి.  రైట్ కెనాల్ మీద వున్న లిఫ్ట్ స్కీములను గవర్నమెంట్ మెయిన్‌టెయిన్ చేస్తుంది.  లెఫ్ట్ కెనాల్ పైన నల్గొండ, ఖమ్మం జిల్లాలలో వున్న  లిఫ్ట్ స్కీములను రైతులే మెయిన్‌టెయిన్ చేస్తున్నారు.  ఈ రకమైన డిస్పారిటీ  వుంది.పార్షియాలిటీ వుంది కనుక  దీన్ని తొలగించాలి'' అని కోరారు.  రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది.  నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ పైన వున్న మొత్తం 41 స్కీములను ప్రభుత్వమే హ్యాండోవర్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కె. చంద్రశేఖరరావు;  అధ్యక్షా,  వారు తిరిగి మిస్‌లీడ్ చేస్తున్నారు.

శ్రీ కడియం శ్రీహరి:  తరువాత అడగమనండి అధ్యక్షా.  నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌పై వున్న 41 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్‌కు సంబంధించి టేకోవర్ చేసుకున్నట్లు జీవో వుంది.  కావాలంటే జీవోలు సభ ముందు పెడతాను.  ఇంకా మిస్‌లీడింగ్ ఏమిటండీ.

శ్రీ కె. చంద్రశేఖరరావు: ఏదయినా చెప్పేటప్పుడు హేతుబద్ధంగా వుండాలి సర్. అసత్యం చెప్పినా అతికినట్లు వుండాలి. ఈ సెషన్‌కు వచ్చేముందు శ్రీహరి గారు రిప్లయ్ యిస్తారని తెలిసి ఫోన్‌లో కన్‌ఫర్మ్ చేసుకొని వస్తున్నాను. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద ఖమ్మం జిల్లా పెనుబూరు మండలంలో లిఫ్టులు వున్నాయి. రు. 17 లక్షల 55 వేలు కరెంట్ డ్యూస్ కట్టవలసిందిగా రైతులను వేధించుకు తింటున్నారు. నీరు బంద్ చేశారు. అక్కడ మామిడి, మిగతా పంటలు ఎండి పోతున్నాయి. ఆ మండలం శాశ్వత కరువు మండలం . ఆ లిఫ్టులు నాన్‌పేమెంట్ ఆఫ్ కరెంట్ బిల్స్ కారణంగా ఆగిపోతున్నాయి. ఇది ఫ్యాక్ట్. గతంలో మండవ వెంకటేశ్వరరావుగారు మేజర్ యిరిగేషన్ మంత్రిగా వున్నప్పుడు వారు కూడా హుజూర్‌నగర్‌లో ఈ విషయంలో స్టేట్‌మెంట్ యిచ్చారు. జీవోలు యిస్యూ చేసినట్లు గవర్నమెంట్ చెబుతున్నది. అక్కడ వాటర్ లేదు. వాస్తవంగా పొలాలు ఎండుతున్నాయి. తప్పు చెబితే I will resign my MLAship and get out of this Assembly. ఈ రకంగా మిస్‌లీడ్ చేయడం సబబు కాదు.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నేను చెప్పిన దానిలో హౌస్‌ను మిస్‌లీడ్ చేసే అంశం ఏముందో అర్థం కావడంలేదు. 41 స్కీమ్స్‌ను గవర్నమెంట్ టేకోవర్ చేసినట్లు నా దగ్గర జీవో వుంది. అధ్యక్షా, తమకు పంపుతున్నాను, వెరిఫై చేయండి. జీవో నంబర్ 115, డేటెడ్ 3.9.2001.

// ఇంటర్షప్షన్స్ //

అధ్యక్షా, వారు ఏమి మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు.యల్ఐ స్కీములను గవర్నమెంట్ టేకోవర్ చేయలేదని ఒకసారి, యల్ఐ స్కీమ్స్ తీసుకున్నారు కాని, కొంత అరికట్టాలని, నీరు యివ్వాలని మరొకసారి అంటున్నారు. What exactly you want? That I will examine. But what I am saying is that all the LI schemes which are there on NS Left Canal were taken over by the Government. Do you want to dispute this?

SRI P. LAXMAIAH: It is not a question of dispute. What is the point of taking and handing over?

SRI K ADIUM SRIHARI: Not necessary.

సా. 5.40

జి.వో. ఎంఎస్. నెం. 115, 3 సెప్టెంబర్, 01 లో నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు , water management and further maintenance of lift irrigation schemes by water users association కి సంబంధించి క్లియర్‌గా జి.వో ఇచ్చాము. ఏ ఏ ఎల్.ఐ స్కీములను కవర్ చేశామన్నది పేర్లతో సహా ఇక్కడ ఉన్నాయి. మీకు అందచేస్తున్నాను. నేను చెప్పే దానిలో తప్పు ఉంటే మీరే నిర్ణయం తీసుకోవాలి.

( గౌ. అధ్యక్షుల వారికి సంబంధిత పత్రాలు అందచేయడం జరిగింది.)

లిఫ్ట్ స్కీములను మరొకసారి సభ ద్వారా తెలియచేస్తాను. కె. చంద్రశేఖర రావుగారు చెప్పారు. ఎల్.ఐ స్కీముల క్రింద గల ఆయకట్టుకు నీరు రావడం లేదన్నారు. వెంటనే ఎగ్జామిన్ చేయిస్తాను. ఆయకట్టుకు నీరు రాకపోతే నీరు ఇచ్చే ఏర్పాటు చేస్తాను.డిస్‌ప్యారిటీ ఉంది, పార్షియాలిటీ ఉందని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దానిని సరిచేశాము. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద గల 241 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు టేకోవర్ చేశాము. వాటి రిపెయిర్ కోసం కొన్ని నిధులు ఇచ్చాము. కొన్ని ఏర్పాటు చేశాము. ఇంకా కొన్ని చెయ్యాల్సినవి ఉన్నాయి. జానారెడ్డిగారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు, నల్గొండ జిల్లా మంత్రి ఉమా మాధవ రెడ్డిగారు

డీటెయిల్డ్‌గా రెవ్యూ మీటింగ్ పెట్టమని అడిగారు. గతంలో వారితో కలసి పెట్టాను. ఏప్రెల్‌లో మరొకసారి ఎల్.ఐ స్కీముల గురించి చర్చించి, అవి ఫంక్షన్ అయ్యే విధంగా, నల్గొండ, ఖమ్మం జిల్లా ప్రజలకు లాభం కలిగేలా చర్యలు తీసుకుంటాను. అంతే కానీ ప్రజలను కానీ సభను కానీ మిస్‌లీడ్ చేసే ప్రయత్నం చెయ్యడం లేదు. ఫ్యాక్ట్స్ మాత్రమే మీ దృష్టికి తెస్తున్నాను. తెలంగాణా జిల్లాలలో ఖమ్మం ఉంది. ఈ జిల్లాలో నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా మీడియం ఇరిగేషన్ స్కీముల ద్వారా ఇప్పటి వరకూ తాల్చేరును కంప్లీట్ చేశాము. తాల్చేరు మీడియం ఇరిగేషన్ స్కీం ద్వారా 24,700 హెక్టార్లకు సాగు నీరు వచ్చింది. గుండ్లవాగు, పాలెం వాగు, ముర్రేడు వాగు, మోడికుంటవాగులను కాంటెంప్లేట్ చేశాము. ఆ విధంగా ఇరిగేషన్ సోర్సెస్ ఖమ్మం జిల్లాలో టేకప్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తక్కువగా ఉన్న జిల్లాలలో ఉత్తరాంధ్ర జిల్లాలు వస్తాయి. రీజియన్స్ మధ్య గల ఇంబ్యాలెన్స్‌లు, జిల్లాల మధ్య గల ఇంబ్యాలెన్స్‌లు తీసివేయడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలియచేస్తున్నాను. జిల్లాల వారీగా సమాచారం ఇస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. వంశధార స్టేజ్ 1 పూర్తి చేశాము. 1 లక్షా 40 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నాము. మిగతాది కూడా నాబార్డ్ నిధులతో పూర్తి చెయ్యాలని ఉంది. వంశధార స్టేజ్ 11 కు సి.డబ్ల్యు.సి క్లియరెన్స్ వచ్చింది.దానిని కూడా త్వరలో చేపట్టడానికి నిర్ణయం తీసుకున్నాము. ఈ సంవత్సరం ఎ.ఐ.బి.పిలో పెట్టి, కంప్లీట్ చేసే ఆలోచన ఉంది. పైడిగాం, నారాయణపురం, తోటపల్లి రెగ్యులేటర్ జె.బి.ఐ.సికి పెట్టడం జరిగింది. మద్దివలసను ఎ.ఐ.బి.పిలోటేకప్ చేశాము. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులలో మద్దివలస ముఖ్యమైనది. రు. 115 కోట్లు ఖర్చు చేసి 24,700 ఎకరాలకు సాగు నీరు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. విజయనగరం జిల్లాకు సంబంధించి జంజావతి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులలో ముఖ్యమైనది. దాని విషయంలో కూడా ఒరిస్సా ప్రభుత్వంతో ఒక అంగీకారానికి వచ్చాము. మన సీనియర్ అధికారులు, మా ప్రిన్సిపల్ సెక్రెటరీగారితో సహా భువనేశ్వర్ వెళ్లివచ్చారు. అగ్రిమెంట్ కాబోతున్నది. చిన్న ల్యాండ్ డిస్‌ప్యూట్ వల్ల ఆగింది. అది కూడా ఇన్‌ప్రిన్సిపుల్ సెటిల్ అయింది. త్వరలో జంజావతి ప్రాజెక్టును టేకప్ చేస్తాము. అక్కడ కూడా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను టేకప్ చెయ్యడం జరిగింది. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు తీసుకున్నాము. పెద్దేరు ప్రాజెక్టును విశాఖపట్నంలో రు. 38 కోట్లతో ఈ ప్రభుత్వం పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నది.

రాయలసీమ జిల్లాలకు వస్తే ఇక్కడ కూడా ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఉన్నాయి. అందుకే రాయలసీమ జిల్లాలలో పెద్దయెత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను టేకప్ చెయ్యాలనే ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు తెలుగు గంగను ప్రత్యేకంగా టేకప్ చేశారు. దాని ద్వారా ఒక వైపున చెన్నయ్‌కు మంచి నీరు ఇస్తున్నారు. రెండవ వైపు కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు ఇరిగేషన్ ఫెసిలిటీస్ కల్పించడానికి తెలుగుగంగను కంటెంప్లేట్ చేసిన విషయం కూడా మీ దృష్టికి తెస్తున్నాను. ప్రత్యేకంగా కర్నూలు జిల్లాకు సంబంధించి మేజర్ ఇరిగేషన్‌లో కె.సి కెనాల్ మాడర్నైజేషన్ వర్క్స్‌ను జె.బి.ఐ.సి ఆర్థిక సహాయంతో చేపట్టిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఆ వర్క్స్ జరుగుతున్నాయి. అవి కంప్లీట్ చేస్తే, కె.సి కెనాల్ క్రింద గ్యాప్ ఆయకట్‌ను పూర్తి చెయ్యడానికి వీలవుతుంది. శ్రీరాంసాగర్ రైట్ బ్రాంచ్ కెనాల్ ఉంది. దాని మీద చాలా ఎక్కువ మొత్తం ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేకపోయాము. అందుకే ఈ సంవత్సరం నీరు ఇవ్వాలని, జులై, 2003 నాటికి గోరకల్లు బైపాస్ ద్వారా ట్రయల్ రన్ గా పూర్తి చేసి, పాణ్యం ప్రక్కన గల నియోజక వర్గాలలో1 లక్ష ఎకరాలకు ఎస్.ఆర్.బి.సి ద్వారా సాగు నీరు ఇస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గోరకల్లు బైపాస్ స్ట్రక్చర్ నుంచి ఓక్ టన్నల్ వరకు ఈ సంవత్సరం సాగు లోకి వచ్చే విధంగా ప్లాన్ చేసుకోవడం జరిగింది. అదే విధంగా కర్నూలు జిల్లాలో గురు రాఘవేంద్ర రిజర్వాయర్ స్కీము, ఇతర ప్రాజెక్టులను పూర్తి చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. కడప జిల్లాకు సంబంధించి, కె.సి కెనాల్ మాడర్నైజేషన్ వర్క్స్ జరుగుతున్నాయి. తెలుగు గంగ క్రింద ఈ సంవత్సరం కడప జిల్లాలో దాదాపు 12,500 ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నాము. ఈ నాడు సబ్సిడీ రిజర్వాయర్ పనులు చేసుకుని, తెలుగుగంగకు, తెలుగు గంగ కెనాల్‌కు సబ్సిడీ రిజర్వాయర్ మధ్యన 1 కి.మి మిస్సింగ్ లింక్ ఉంది. ఆ త్రవ్వకాన్ని పూర్తి చేసి సబ్సిడీ రిజర్వాయర్‌ను పూర్తి చేసుకుని కడప జిల్లాకు ఈ సంవత్సరం రాబోయే ఖరీఫ్‌లో 12,500

ఎకరాలకు సాగు నీరు ఇవ్వడానికి పనులు జరుగుతున్నాయి. మోడర్నైజేషన్ ఆఫ్ కె.సి కెనాల్ ద్వారా 90 వేల ఎకరాలను స్టెబిలైజ్ చేసేందుకు నిర్ణయించాము. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కడపలో ఉంది. దీని మీద రెండు వాటర్ స్కీములు ఉన్నాయి. ఒకటి రాజీవ్ గాంధీ ఫౌండేషన్ స్కీముతో టేకప్ చేశారు. మరొకటి సత్యసాయి ట్రస్ట్ క్రింద టేకప్ చేశారు. చిత్రావతి ద్వారా పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఇవ్వాలనే ఆలోచన ఉంది. చిత్రావతిని చాలా సంవత్సరాలుగా ఇగ్నోర్ చేశారు. ఈ సంవత్సరం దానికి ఖర్చు చేసి కావలసిన విధంగా బండ్స్ స్ట్రెంగ్తెన్ చెయ్యడం కానీ ఇతర పనులు కూడా చేపట్టి, ఈ సంవత్సరం చిత్రావతి రిజర్వాయర్‌లో నీరు నిలువ చేసే విధంగా, పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఇచ్చే విధంగా రు. 10 కోట్లు ఈ సంవత్సరం ఖర్చు చెయ్యడానికి ప్రణాళిక రూపొందించాము. ప్రత్యేకించి, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నేను చూశాను. అది మల్టీపర్పస్ స్కీం. డ్రింకింగ్ వాటర్‌కు, ఇరిగేషన్‌కూ పనికి వస్తుంది. దానిని పూర్తి చెయ్యడానికి ప్రయారిటీగా తీసుకున్నాము. రాయలసీమ జిల్లాలలో అతి తక్కువ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గల జిల్లా అనంతపురం. ఇక్కడ ప్రధానంగా పి.ఎ.బి.ఆర్‌కు సంబంధించి చాలా సందర్భాలలో మాట్లాడాము. అక్కడ క్వాలిటీ వర్క్ జరగడం లేదు. దానిని కట్టుకున్నాము కానీ ఉపయోగించడం లేదని చాలా సార్లు మాట్లాడుకున్నాము. వాస్తవంగా 11. 1 టి.ఎం.సి వాటర్ స్టోర్ చేసుకుని కొంత పవర్‌కు, కొంత పి.ఎ.బిఆర్ ద్వారా మిడ్‌పెన్నార్‌కు వాటర్ వదిలి, దాని ద్వారా ఆయకట్టుకు నీరు ఇవ్వాలనే ఆలోచన చెయ్యడం జరిగింది. పి.ఎ.బి.ఆర్ ద్వారా ధర్మవరం వరకూ బ్రాంచ్ కెనాల్ తవ్వి దాని ద్వారా ఆయకట్టుకు నీరు ఇవ్వాలని అనుకున్నాము. పి.ఎ.బి.ఆర్ పనులు కూడా నాసి రకంగా ఉన్నాయని టెక్నికల్ రిపోర్ట్ రావడం వల్ల ఆ పనులు చెయ్యడానికి, సేఫ్టీ వర్క్స్‌ను చెయ్యడానికి, ఇన్‌కంప్లీట్ వర్క్స్‌ను చెయ్యడానికి ఆరున్నర కోట్ల రూపాయలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చాము. ఆ పనులన్నీ పూర్తి చేసి పి.ఎ.బి.ఆర్‌ని తీసుకువస్తాము. భైరవానితిప్ప గేట్స్ వెళ్లిపోయాయి. నేను స్వయంగా వెళ్లాను. నాతో పాటు అనంతపురం జిల్లా మంత్రిగారు నిమ్మల కిష్టప్ప గారు వచ్చారు.
సా 5.50

బైరవాని తిప్ప చూశాము. మద్దిలేరు కూడా చూశాము. మద్దిలేరులో కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. ఆ ప్రాబ్లమ్స్ ఇప్పుడు మేము అధిగమిస్తున్నాము. కొంత గ్రౌటింగ్ వర్క్ చేయవలసి ఉంది. ఆ యోగి వేమన ప్రాజెక్టు మద్దిలేరు ప్రాజెక్టు ఆ గ్రౌటింగ్ వర్క్స్ కంప్లీట్ చేసి వాటర్‌ను ఫుల్ లెవల్‌కు ఇంపౌండ్ చేసి వచ్చే సంవత్సరం అదనంగా 4 వేల ఎకరాలకు అంటే ఇప్పుడు 1000 ఎకరాలకు మాత్రమే ప్రాక్టికల్‌గా వాటర్ ఇచ్చాము. ఈ ఖరీఫ్‌లో 1000 ప్లస్ 4000 లు మొత్తం 5000 ఎకరాలకు సాగునీరు ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించబడింది. బైరవాని తిప్ప ప్రాజెక్టుకు 12 గేట్లు ఉన్నాయి. ఇప్పుడు 6 గేట్లు రీప్లేస్ చేయమన్నాము. వచ్చే సీజన్‌లో ఇంకో 6 గేట్లు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ రకంగా ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగింది.

వెనుకబడిన అనంతపురం జిల్లాలో మొన్నటికి మొన్న ముఖ్యమంత్రి గారు ఒక స్పెషల్ ప్యాకేజీ ఎనౌన్స్ చేశారు. ఆ ప్రత్యేకమైన ప్యాకేజీకి సంబంధించి మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌కు సంబంధించి, ఆ సోర్సెస్ స్ట్రెంగ్తెనింగ్ కాని, వాటి మోడరనైజేషన్ కాని దాదాపు రు.51.16 కోట్లు అనంతపురం జిల్లాకు ప్రకటించి స్పెషల్ ప్యాకేజ్‌గా పొందుపరచడం జరిగింది అని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా అనంతపురం జిల్లాకు సంబంధించినంతవరకు మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ స్ట్రెంగ్తెన్‌కు ఒక ప్రత్యేక ప్యాకేజ్‌ను వర్కవుట్ చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఏ.పి లో ప్రత్యేకంగా -----

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- హంద్రీ నీవా, గాలేరు నగరి గురించి చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి:- చెబుతాను. రాయలసీమ జిల్లాలో హంద్రీ నీవా సుజల స్రవంతి, గాలేరు నగరి సుజల స్రవంతి ఈ రెండు ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. హెచ్ఎన్ఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్‌కు సంబంధించి ఇన్వెస్టిగేషన్ వర్క్స్ జరుగుతున్నాయి. క్లియరెన్సు రావలసి ఉంది. క్లియరెన్సు కొరకు మేము ప్రయత్నం చేస్తున్నాము.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- మీరు మిస్‌లీడ్ చేస్తున్నారు. మీకు క్లియరెన్సు ఎక్కడ నుంచి వస్తుంది?

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి(తాడిపత్రి):- 40 టిఎమ్‌సి లు ఇస్తామన్నారు. రు.10 కోట్లు ఖర్చు పెడతామని బడ్జెటులో చూపిస్తున్నారు. కానీ ఖర్చు పెట్టడం లేదు అది చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి:- ఈ సంవత్సరం జిఎన్ఎస్ఎస్ కాని, హెచ్ఎన్ఎస్ఎస్ కాని దాదాపు రు.18, 14 కోట్లు బడ్జెటులో ఖర్చు పెట్టుకోవడం జరిగింది. ఈ హెచ్ఎన్ఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్ కు సంబంధించి క్లియరెన్సు రాగానే ఆ ప్రాజెక్టు వెంటనే చేపడతాము.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- He has to withdraw that. క్లియరెన్సు రాదు. సభను మభ్యపెడుతున్నారు. నిన్న చెప్పిన మాటలే ఈ రోజు తప్పుతున్నారు. క్లియరెన్సు ఎక్కడ నుంచి వస్తుంది? ఎందుకండీ ఉపయోగం లేకుండా మాట్లాడుతున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్స్‌లో అడగండి. మినిస్టర్ గారిని చెప్పనివ్వండి.

శ్రీ కడియం శ్రీహరి:- గాలేరు నగరికి సంబంధించి నిన్న మైసూరా రెడ్డి గారు ఒక ప్రశ్న వేశారు. జిఎన్ఎస్ఎస్‌కు సంబంధించి -----

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మైసూరా రెడ్డి గారూ, మంత్రి గారిని చెప్పనివ్వండి. క్లారిఫికేషన్స్‌లో మాట్లాడండి.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఈయనకు ఏం తెలుసండి? క్లియరెన్సు ఎక్కడి నుంచి వస్తుంది?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- ప్రజలను మోసం చేయడానికి చూస్తున్నారు. వోట్లు దండుకోవడానికా? ఎక్కడ నుంచి వస్తుంది క్లియరెన్సు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దివాకర్ రెడ్డి గారు మినిస్టర్ గారిని కంప్లీట్‌గా చెప్పనివ్వండి. తరువాత మీరు అడగండి.

(అంతరాయం)

మినిస్టర్ గారు చెప్పిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. మీరు డీటెయిల్డ్‌గా అడుగుదురు కాని. వారిని చెప్పనివ్వండి.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- క్లియరెన్సు అంటున్నారు. ఎక్కడి నుంచి వస్తుంది?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– అధ్యక్షా, అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. దానికి ఎక్కడి నుంచో నీళ్లు వస్తే తప్ప అది బాగుపడే పరిస్థితులలో లేదు. ఈ సంవత్సరం 75 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎన్‌టి రామారావు గారు ఒకసారి, చంద్రబాబు నాయుడు గారు ఒకసారి రెండు ఎలక్షన్స్‌లో రెండు సార్లు శంకుస్థాపన చేశారు హంద్రీ నీవా కోసం. ఎక్కడైతే తారు రోడ్డు ఉందో అక్కడ ఒక బారెడు, బారెడు మట్టి తీసి ఇది కెనాల్ అని చెప్పారు. గత 4, 5 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం కూడా బడ్జెటులో రు.10 కోట్లు కేటాయింపు చేస్తున్నారు. ఒక్క రాగి నయాపైసా ఖర్చు పెట్టిన పాపాన పోలేదు. ఇవ్వాళ ఇన్వెస్టిగేషన్ జరగాలి అంటున్నారు. క్లియరెన్సు వచ్చిన తరువాత మొదలు పెడతాము అంటున్నారు. క్లియరెన్సు వచ్చిన తరువాత మొదలు పెట్టేవాటికి 10 సంవత్సరాల క్రితం, 5 సంవత్సరాల క్రితం, రెండు సంవత్సరాల క్రితం ఒకసారి మూడు సార్లు ఎందుకు శంకుస్థాపన చేశారు? ఎవరిని మోసం చేయడానికి మీరు శంకుస్థాపన చేశారు? 40 టిఎమ్‌సిలతో హంద్రీ నీవా ఇస్తామని చెప్పిన ఈ పెద్దమనుషులు, ఈ గవర్నమెంట్ ఈనాడు దిక్కులు చూసే పరిస్థితిలో ఉన్నారు. ఒక్క రాగి నయపైసా ఖర్చు పెట్టలేదు. ఎలక్షన్స్ వచ్చినప్పుడు శంకుస్థాపన చేయడం. వోట్లు దండుకోవడం. దాని సంగతి చెప్పండి. ఏమిటి మీరు చేసేది యోగి వేమన? 40 వేల ఎకరాలకు వాటర్ ఇస్తాము అంటున్నారు. పిఏబిఆర్ 20 సంవత్సరాల నుంచి ఎక్కడ ఉంది? నీళ్ల సంగతి చెప్పమంటే రు. 6.00 కోట్లు ఇచ్చారు. రు. 4.00 కోట్లు ఇచ్చారు అంటే ఎవరికి కావాలి ఈ కోట్లు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్ గారు చెప్పిన తరువాత చెప్పండి. మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– ఇన్వెస్టిగేషన్ కాలేదు. ఏమీ కాలేదు. ప్రజలను మోసం చేయడానికి ఈ కార్యక్రమాలు మీరు తీసుకుంటున్నారు.

డా.ఎమ్. వి. మైసూరా రెడ్డి:– మంత్రి గారను నిన్న ఒకటి చెప్పారు. ఈ రోజు ఇంకొకటి చెబుతున్నారు. సత్యదూరమైన మాటలు చెబుతున్నారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– 40 టిఎమ్‌సి లు ఇస్తామని చెప్పారు. 5 టిఎమ్‌సి లు కూడా ఇవ్వలేదు. ఎలక్షన్స్ వచ్చినప్పుడల్లా శంకుస్థాపన చేస్తున్నారు. ఎందుకు? ప్రజలను మోసం చేయడానికా? ఒక పైలాన్‌కు రు.20 లక్షలు ఖర్చుపెట్టారు. 3 పైలాన్లకు రు.60 లక్షలు ఖర్చు పెట్టారు. ఎవరి కోసం ఖర్చు పెట్టారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్ గారు మొత్తం చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. మీకందరికీ క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇస్తాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– ఏ పరిస్థితులలో క్లియరెన్సు రాదు. ప్రతి బడ్జెట్‌లో రు.10 కోట్లు చూపిస్తున్నారు. ఒక్క నయాపైసా ఖర్చు పెట్టడం లేదు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– అధ్యక్షా, నిన్న గాలేరు నగరిప్రాజెక్టు మీద మాట్లాడుతూ మినిస్టర్ గారిని చాలా క్లారిఫికేషన్స్ ప్రశ్న రూపంలో అడిగాము. ఏమంటే కృష్ణా జలాల మీద సర్‌ప్లస్ వాటర్ ఉండేవి. గాలేరు నగరి ఇప్పుడేమంటున్నారు – క్లియరెన్సు వచ్చిన తరువాత ప్రాజెక్టులు మొదలు పెడతాము అంటున్నారు. మా జీవితంలో కాదు కదా మా పిల్లల జీవితాలలో కాదు. గాలేరు నగరి ప్రాజెక్టులు పెన్నా నది క్రింద క్లియరెన్సు తెచ్చుకుందాము అన్నారు. పెన్నా నది క్రింద క్లియరెన్సు తెచ్చుకుని మొదలు పెట్టాలి అనుకోకుండా ఇప్పుడే పనులు చేసుకోండి. ఇప్పుడు ఆల్‌మట్టిలో వారు చేసుకోలేదా పనులు . అలా చేసుకోండి. సిడబ్ల్యుసి ఎట్లా ఇస్తారు క్లియరెన్సు? మమ్ములను మభ్య పెట్టడం కాదా? ఎక్కడ నుంచి వస్తుంది? స్టేజ్ 1 క్రింద

చేసుకుందాము చేసి ఇస్తాము అన్నారు. అదే ఎలైన్‌మెంట్ చేసుకుంటాము, సెకండ్ స్టేజ్ క్రింద చిత్తూరు జిల్లా తీసుకుంటాము అంటే నిన్న కూడా నేను ఏమీ అనలేదు. ఎందుకంటే స్పీకర్ గారిని అడిగి క్వశ్చన్ వేయించుకున్నాము. కాబట్టి మేము రభస చేస్తే బాగుండదు అని ఊరుకున్నాము. అది 35 వేల ఎకరాలకు కుదించి ప్లాన్ తయారు చేస్తున్నారు. ఇది అన్యాయం. ఏమి కమిట్‌మెంట్? 1994 లో రు. 120 కోట్లు మంజూరు చేస్తే 1996 లో ఫౌండేషన్ స్టోన్ వేసి, ఇప్పటికీ భూసేకరణ చేయకుండా ఇప్పుడు క్లియరెన్సు వచ్చాక చేస్తాము అంటున్నారు. నిన్న చెప్పి మళ్లీ ఈ రోజు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్ గారు కంప్లీట్ చేశాక అడగండి. ఇప్పటికి 1 1/2 గంటలయింది. వారిని చెప్పనివ్వండి.

(అంతరాయం)

శ్రీ పి . లక్ష్మయ్య:- హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. ఒకవైపు క్లియరెన్సు వచ్చిన తరువాత అన్నారు. క్లియరెన్సు వచ్చిన ప్రాజెక్టులకు నయాపైసా ఖర్చు పెట్టలేదు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, అసలు హంద్రీ నీవా ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి కన్వర్ట్ చేసి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు క్రింద చేశారా? మీరు క్లియరెన్సు పంపించిన ఇరిగేషన్ ప్రాజెక్టు తీసి వేసి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టుగా పంపించారా? I am very specific, మినిస్టర్ గారు తమ జవాబులో చెప్పాలి. మార్పు చేసి సెంట్రల్ గవర్నమెంటుకు ప్రపోజల్స్ పంపించారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్ గారు కంప్లీట్ చేశాక అడగండి. చెబుతారు. తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- మీరు చేసినవి కంట్రాక్టర్లకు ఉపయోగపడుతుంది తప్ప ఏమీ లేదు.

శ్రీ కడియం శ్రీహరి:- కంట్రాక్టర్లకు ఉపయోగపడింది ఎవరు? ఎపి-2, ఏపి-3 ప్రాజెక్టులకు సంబంధించి చెప్పాను. ఇన్ని సంవత్సరాల నుంచి మీరు ఏమి చేశారు? జలాలను రాజకీయం చేసిన ఘనత మీకే దక్కింది. ఏదీ చేతకాదు అని అంటే నేను ఏమి చేసేది? నిన్న మైసూరా రెడ్డి గారు ఒక ప్రశ్న వేశారు. జిఎన్ఎస్ఎస్ కు సంబంధించి ఒక ప్రశ్న వేశారు. ఆ మొత్తం క్లియరెన్సు వచ్చాక కాదు స్టేజ్ -1 గండికోట రిజర్వాయర్ దిగువున టేకప్ చేద్దాము అనుకున్నారు. మెయిన్ ప్లాన్‌లో ఉన్న కాంపొనెంట్ గా తీసుకుని దీనిని టేకప్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దానిని చేస్తారా అని అడిగారు. చేస్తాము అని చెప్పాను. ఈ రోజుకు కూడా దానికి కట్టుబడి ఉన్నాము.

సా 6.00

డా. ఎం .వి .మైసూరారెడ్డిః 35వేల ఎకరాలకా లేక కడప జిల్లాలో వున్న ఆయకట్టుకా?

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, జిఎన్ఎస్ఎస్ కి సంబంధించి గాని, హెచ్ఎన్ఎస్ఎస్ కు సంబంధించి గాని రాష్ట్ర ప్రభుత్వం ఫౌండేషన్ వేసిన మాట వాస్తవం . ఆ ప్రాజెక్టులను టేకప్ చేయవలసిన అవసరం వుంది. మేము తప్పకుండా ఆ ప్రాజెక్టులను టేకప్ చేస్తామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మన రాష్ట్రంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ధవళేశ్వరం బ్యారేజీ, ప్రకాశం బ్యారేజీ, ఎన్ఎస్‌పి ప్రాజెక్టులు మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులుగా వున్నాయి. వీటి క్రింద వున్న ఆయకట్టును మోడ్రనైజ్ చేయడానికి, గ్యాప్ ఆయకట్టును బ్రిడ్జ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . ప్రత్యేకంగా ఈ

జిల్లాల్లో ఉదాహరణకు కృష్ణా జిల్లాలో లెఫ్ట్ కెనాలుకు సప్లిమెంటేషన్ క్రింద తారకరామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును తీసుకరావాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. దాన్ని త్వరలోనే టేకప్ చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రకాశం జిల్లాకు సంబంధించి ఈనాడు ప్రధానంగా ఎన్ఎస్పి రైట్ కెనాలు ద్వారా దాదాపు 4.50 లక్షల ఎకరాలు కృష్ణా వెస్టన్ డెల్టా క్రింద 72 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నాము. అక్కడ ప్రధానంగా గుండ్లకమ్మం ప్రాజెక్టును కాంటెప్లేట్ చేయడం జరిగింది. వెలిగోడు ప్రాజెక్టును కూడా కాంటెప్లేట్ చేయడం జరిగింది. ప్రకాశం జిల్లా కూడా వెనుకబడిన జిల్లా . జిల్లాలో ఈ రెండు ప్రాజెక్టులను టేకప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నెల్లూరు జిల్లాకు సంబంధించి ప్రధానంగా సోమశిల ప్రాజెక్టు వుంది. ఈ సోమశిల ప్రాజెక్టులో 78 టిఎంసిల నీటిని స్టోర్ చేయాలని ఆలోచన చేయడం జరిగింది. మొన్నటికి మొన్న 41 టిఎంసి ల వరకు స్టోర్ చేశాం . ఈ సోమశిల ప్రాజెక్టులో 78 టిఎంసిల నీటిని స్టోర్ చేసినట్లయితే నెల్లూరు జిల్లాలో అక్కడ వున్న నెల్లూరు ఆనకట్ట ద్వారా గాని, కానాపూర్ కెనాల్ ద్వారా గాని, సోమశిల రైట్, లెఫ్ట్ కెనాల్ ద్వారా గాని అడిషనల్ ఆయకట్టు వచ్చేందుకు వీలుంది. పెన్నార్ డెల్టా క్రింద సంగం ఆనకట్ట, నెల్లూరు ఆనకట్ట, కావలి – కానాపూర్ నార్త్ ఫీడర్, సౌత్‌ఫీడర్ ఛానల్స్ క్రింద దాదాపు 2.59 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం వుంది. ఆ రకంగా దానితోబాటుగా తెలుగుగంగ కెనాలు క్రింద 2.48 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం వుంది. ఒకవైపు నెల్లూరు జిల్లాకు, అదే విధంగా నెల్లూరు జిల్లా క్రింద పెన్నార్ డెల్టాను స్టెబిలైజ్ చేయడం, అదే విధంగా అడిషనల్ ఆయకట్టును క్రియేట్ చేయడానికి సోమశిల అత్యంత కీలకమైన ప్రాజెక్టు కాబట్టి దీన్ని ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టుల క్రింద పెట్టి, ఎఐబిపి క్రింద నిధులను సమీకరించి పూర్తి చేయాలని ఆలోచన చేస్తున్నాము. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేసుకుని ముందడుగు వేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా అనంతపూర్, చిత్తూరు, మెదక్, రంగారెడ్డి ఈ నాలుగు జిల్లాలలో మేజర్ ఇరిగేషన్ సోర్సెస్ గాని, మీడియం ఇరిగేషన్ సోర్సెస్ గాని చాలా తక్కువగా వున్నాయి. అందుకే ఈ నాలుగు జిల్లాల్లో మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ మీద కాన్‌సంట్రేట్ చేసి ప్రతి జిల్లాకు ఒక స్పెషల్ ప్యాకేజీని తయారుచేసి, ఈ నాలుగు జిల్లాల్లో పెద్ద ఎత్తున మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌ను, ట్యాంక్స్‌ను టేకప్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. 2002–2003 కు సంబంధించిన బడ్జెటు ఎస్టిమేట్స్‌లో ప్రధానంగా వర్క్సుకు రూ. 1792కోట్లు కేటాయించి, ఈ సంవత్సరమే వాటిని ఖర్చు చేసే విధంగా, అంటే ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండిచర్, ఇంట్రెస్ట్ పేమెంట్స్ కాకుండా కేవలం వర్క్సు మీదే రూ. 1792కోట్లు ఖర్చు పెట్టే విధంగా ప్రణాళిక తయారుచేసుకోవడం జరిగింది. నేను మా శాఖాధికారులతో, వివిధ ప్రాజెక్టులకు చెంది చీఫ్ ఇంజినీర్లతో, అడ్మినిస్ట్రేటర్స్‌తో మీటింగు పెట్టుకుని, వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో, ఈ పన్నెండు మాసాలలో, ప్రతి క్వార్టర్‌లో ఎంత ఖర్చు పెడతాము, మన ఫిజికల్ టార్గెట్ ఏమిటి? ఫైనాన్షియల్ టార్గెట్ ఏమిటి అనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాన్ని క్లోజ్‌గా మానీటర్ చేసి ఈరోజు ఈసభకు ఏసమాచారం అయితే ఇచ్చామో, ఏ విషయాన్ని అయితే చెప్పామో దాన్ని నిలబెట్టుకునేందుకు, ఆ లక్ష్యాలను చేరుకోవడానికి చిత్తశుద్ధితో పని చేస్తామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

2002–2003 సంవత్సరంలో దాదాపు 4.50 లక్షల ఎకరాల ఆయకట్టును అదనంగా క్రియేట్ చేయాలని, మరో అయిదు లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టును బ్రిడ్జ్ చేయాలని ప్లాన్ పెట్టుకున్నాం . ఆ ప్లాన్‌ను పూర్తి చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం . తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల గురించి ఆలోచించినపుడు ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ ఇంబ్యాలెన్సెస్ వున్న చోట వాటిని బ్రిడ్జ్ చేయడానికి ఈరోజు ప్రయత్నం చేస్తున్నాం . అందుకే తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో ప్రాజెక్టులకు ఇన్వెస్ట్‌మెంట్సు ఎక్కువగా చేస్తున్నాం . ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు తీసుకుని పూర్తి చేసినట్లయితే ఈ ఇంబ్యాలెన్సెస్‌ను భర్తీ చేయడానికి వీలవుతుంది. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఎస్ఆర్ఎస్పి ఫ్లడ్‌ఫ్లో ఛానల్ ఒకటి

వుంది. దీనికి సిడబ్ల్యుసి క్లియరెన్స్ రావడం జరిగింది. భూసేకరణకు సంబంధించిన ఇష్యూలను సార్టవుట్ చేయడానికి లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. లోక్ అదాలత్ రేట్లను ఫిక్స్ చేసి గవర్నమెంటుకు ఆర్డర్స్ పంపించింది. దాన్ని కూడా మేము యాక్సెప్ట్ చేస్తున్నాము. భూసేకరణ పనులను త్వరలోనే పూర్తి చేసి ఫ్లడ్‌ఫ్లో కెనాలును వెంటనే చేపడతామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. ఏవైతే కమిటెడ్ ప్రాజెక్టులున్నాయో, ఏ ఇంబ్యాలెన్స్‌నైతే బ్రిడ్జ్ చేయడానికి ప్రపోజ్ చేశామో, ఏ బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో అయితే మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు టేకప్ చేస్తున్నామో, వాటన్నింటి మీద స్పెషల్ ఫోకస్ పెట్టి తప్పకుండా ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

నిన్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రావుల రవీంద్రనాథ్‌రెడ్డిగారు, నాగం జనార్థన్‌రెడ్డిగారు, ఇతర జిల్లా శాసనసభ్యులు నన్ను అడిగారు. మా జిల్లాలో వున్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసుకోవడానికి జిల్లాకు చెందిన మంత్రులతో, శాసనసభ్యులతో ఒక కమిటి ఏర్పాటు చేయండి, ఆ కమిటి రెగ్యులర్‌గా మానీటర్ చేసి, మా జిల్లాలో వున్న ప్రాజెక్టులకు సంబంధించిన సాధకబాధకాలను తెలుసుకుని, ఎప్పటికపుడు వర్క్ ప్రోగ్రెస్‌ను రెవ్యూ చేసుకుని మీకు సహకారం అందిస్తామని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ప్రత్యేకంగా ఆ జిల్లా మంత్రులతో , శాసనసభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఆ జిల్లాలో వున్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల యొక్క వర్క్ ప్రోగ్రెస్‌ను రెవ్యూ చేసుకునే విధంగా త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఈసందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఒక ముఖ్యమైన విషయమేమంటే, ఈ మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సమస్యలు వస్తున్నాయి. రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. భూసేకరణ డిలే చేయడం వల్ల ప్రాజెక్టు కాస్ట్ పెరిగిపోతోంది. ఎప్పుడో 20, 30 సంవత్సరాల క్రింద మొదలు పెట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఈనాడు రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ గురించి మాట్లాడుతున్నాము. ఎక్కడైతే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తున్నాయో, ఎక్కడైతే ప్రజలు భూములు, ఇళ్లు కోల్పోతున్నారో, గ్రామాలను వదలిపెట్టే పరిస్థితి వస్తుందో, ఎక్కడైతే నీటి ముంపుకు గురవుతున్నారో, వారికి ప్రయారిటీ ఇవ్వాలని నా వ్యక్తిగత అభిప్రాయం. అది ప్రభుత్వ ఆలోచన కూడా. కాబట్టి ఈ కాంటెమ్ప్లేటెడ్ ప్రాజెక్టులను, భూసేకరణ, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ విషయాలను క్లోజ్‌గా మానీటర్ చేయడానికి రాష్ట్రస్థాయిలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. సిసిఎల్ఏ, మా సెక్రటరీ(ప్రాజెక్టులు), సెక్రటరీ(ఫైనాన్స్) – ప్రాజెక్టులకు సంబంధించిన అధికారి, వీరు సభ్యులుగా ఒక త్రీ మెన్ కమిటీని వేసి ఈ కమిటీ ద్వారా వివిధ ప్రాజెక్టులలో ఉత్పన్నం అయ్యే భూసేకరణ సమస్యలు, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ సమస్యల గురించి ప్రతి నెలకు ఒకసారి సమావేశమై, వాటిని ఎప్పటికపుడు సార్టవుట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలనుకుంటున్నాం . ముఖ్యమంత్రిగారు ఈవిధంగా త్రీ మెన్ కమిటీని ఏర్పాటు చేయడంలో సుముఖతను వ్యక్తం చేశారు. ప్రాజెక్టులన్నింటినీ స్పీడప్ చేయడానికి ఈ కమిటీ ద్వారా వీలవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రధానంగా భూసేకరణ, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్‌పై దృష్టిని సారించవలసి వుంది. దీనిపై మా డిపార్టుమెంటు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలంటే, భూసేకరణ విషయంలో గాని, ఇతర విషయాలలో గాని రాజకీయం చేయకుండా, ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని ప్రతి ఒక్కరినీ కోరుకుంటూ, ఈనాడు సభకు ఏవైతే వివరాలు అందించామో, ఏ లక్ష్యాన్ని అయితే ముందు పెట్టుకున్నామో, ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా తప్పకుండా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మరొక్కసారి గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

సా.6.10

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, డిమాండ్స్ మీద మొత్తం 26 మంది గౌరవసభ్యులు మాట్లాడటం జరిగింది. ఈనాడు ఏదైనా అభివృద్ధి సాధించాలంటే, మనం ప్రగతిపథంలో ముందుకు వెళ్లాలంటే పవర్ లేకుండా మనం ముందుకు వెళ్లలేము. ముఖ్యంగా మన రాష్ట్రంలో వ్యవసాయం బాగుండాలంటే పవర్ కావాలి. అదేవిధంగా ఇండస్ట్రీస్ రావాలంటే పవర్ కావాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇరిగేషన్‌పైన క్లారిఫికేషన్స్ అయిపోయిన తరువాత పవర్ మంత్రిగారు మాట్లాడితే బాగుంటుంది. ఇంతకుముందు ఇరిగేషన్ మంత్రిగారు మాట్లాడారు. All that is fresh in our minds. ముందు క్లారిఫికేషన్స్ పూర్తిచేద్దాము.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: పది నిమిషాల్లో అయిపోతుంది. అడిగేవారు రెండూ కలిపి అడగవచ్చు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ముందు క్లారిఫికేషన్స్ దయచేసి పూర్తిచేద్దాం. ఇది కుదరదండీ.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు మీడియం ఇరిగేషన్ మంత్రిగారు మాట్లాడారు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు మాట్లాడారు. వీటికి సంబంధించిన క్లారిఫికేషన్స్ తరువాత పవర్ సబ్జక్ట్ పెట్టండి. ఇప్పుడు దానిని కూడా దీంట్లో కలిపితే క్లారిటీ రాదు. మనం అనుకున్న టైమ్ అయిపోతుంది, సబ్బారాయుడుగారు ఏదీ అడగకుండా చేస్తారు. దయచేసి ఈ సబ్జక్ట్ అయిన తరువాత చూడండి. మంత్రిగారు పనులు అవుతున్నట్లు చెబుతున్నారు. అధ్యక్షా, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తక్కువ కేటాయించారు. ఆ అంకెలే చెబుతున్నాయి. ఈ సంవత్సరం తక్కువ కేటాయించి ఎక్కువ చేస్తున్నామంటే ఎట్లా? అందుకే ముందు దీనిపై క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు: డిమాండ్స్‌పై చర్చించేప్పుడు ఎప్పుడైనా గ్రూప్‌గానే చర్చిస్తాము. రిప్లై అయిన తరువాత గ్రూప్‌పైననే క్లారిఫికేషన్స్ అడుగుతున్నాము. సంబంధిత మంత్రులు ఒకరో, ఇద్దరో సమాధానం చెబుతారు. ఈ పద్ధతి మార్చడం పద్ధతి కాదని నా అభిప్రాయం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, కొంతమంది కొన్ని విషయాలు అడిగారు. మధ్యమధ్యలో లేచి అడుగుతున్నప్పుడు మీరు ఎలా చేశారు, అడిగించారు. మేము ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ మాత్రమే అడుగుతాము, జవాబు చెప్పాలి. మీరు ఒక పద్ధతి పెట్టుకుంటే ఆ పద్ధతి ప్రకారం వెళ్లాలి. మధ్యలో కొంతమందిని ఎలా చేసి కొంతమందిని ఎలా చేయకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మూడు సబ్జక్ట్స్‌కు సంబంధించి ముగ్గురు అడగవచ్చు. కానీయండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: ఈ సెక్టార్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ఈ బడ్జెట్‌లో మనం ప్రత్యేకంగా రూ.2,523.44 కోట్లు కేటాయించాము. గత సంవత్సరం కంటే 13% అదనంగా మనం కేటాయించాము. అదేవిధంగా సబ్సిడీ నిమిత్తం రూ.1792 కోట్లు మనం బడ్జెట్‌లో చూపించాము. ఇది కూడా గత సంవత్సరం కంటే 10% అదనం. ఈనాడు సంస్కరణల మూలంగా పవర్ సెక్టార్‌ను మనం బాగా ముందుకు తీసుకువెళ్లగలుగుతున్నాము. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.9,969 కోట్లు పెట్టుబడి సమకూర్చగలిగాము. ఈ 5 సంవత్సరాల్లో మొత్తం 2,951 మెగావాట్ల విద్యుత్‌ను అదనంగా యాడ్ చేశాము. మనకు ఉన్నటువంటి 784 ఇండస్ట్రీ ఫీడర్స్‌లో ఇప్పటికే 715 ఫీడర్స్‌ను సపరేట్‌గా ఎక్స్‌ప్రెస్ ఫీడర్స్‌గా మార్చుకున్నాము. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన జెన్‌కో పి.ఎల్.ఎఫ్. 85.63%గా నమోదైనది. వి.టి.పి.ఎస్.లో 90% పి.ఎల్.ఎఫ్., రాయలసీమ 89% పి.ఎల్.ఎఫ్., కె.టి.పి.ఎస్. 93.2% పి.ఎల్.ఎఫ్., ఎన్.టి.పి.సి.లో 79.8% పి.ఎల్.ఎఫ్. ఉన్నది. ఇండియా నేషనల్ యావరేజ్ చూస్తే 69.5%

పి.ఎల్.ఎఫ్. ఉన్న విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. మన పర్‌క్యాపిటా వినియోగం చూస్తే 1994-95లో 384 మిలియన్ యూనిట్స్ ఉండగా 2001-02లో 489 యూనిట్లకు పెంచిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. నష్టాల విషయం ఒక్కసారి చూస్తే 1998-99లో 38% ఉండగా దానిని 1999-2000 సంవత్సరంలో 36%కు తగ్గిం చటం జరిగింది. 2000-01లో 33.9% మరియు 2001-02లో 30.9%కు నష్టాలను తగ్గించటం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో విద్యుత్ లేని ప్రాంతం ఉండకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీల ఎలక్ట్రిఫికేషన్ పూర్తిచేస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా 15,000 హేబిటేషన్స్ ఎలక్ట్రిఫికేషన్ పూర్తికావలసి ఉన్నది. హరిజనవాడలు, గిరిజనతండాలు, బి.సి. కాలనీలు, వీకర్ సెక్షన్ ఏరియాస్ మొదలైన 5,100 నివాస ప్రాంతాలకు రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ.146 కోట్లతో ఎలక్ట్రిఫై చేసే కార్యక్రమం తీసుకోబోతున్నాము. మిగిలిన 10,000 ప్రాంతాలకు రూ.529 కోట్లతో రానున్న రెండు సంవత్సరాల్లో పూర్తిచేస్తాము.

రాంగ్ బిల్లింగ్ విషయంలో కన్‌జ్యూమర్స్‌కు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని అధిగమించటానికి అన్ని పట్టణాల్లో స్పాట్ బిల్లింగ్ విధానాన్ని అమలుచేస్తున్నాము. హైదరాబాద్‌లోను, అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో రానున్న రోజుల్లో కస్టమర్ కేర్ సెంటర్స్ పెట్టటానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ఆల్‌రెడీ హైదరాబాద్‌లో ఏర్పాటుచేశాము. 24 గంటలపాటు అన్ని రకాలైన సేవలను ఇది అందిస్తుంది. మొబైల్ ఫ్యూజ్ కాల్ బ్యాంక్స్ కూడా పెట్టటం జరిగింది. మీటర్ టెస్టింగ్ కొరకు మీటర్ టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటుచేసిన విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఈనాడు కన్‌జ్యూమర్స్‌కు ఉన్న సమస్యలను వారు వచ్చి చెప్పేవిధంగా కాకుండా ట్రాన్స్‌కోగాని, సిస్టమ్‌గాని ప్రజలవద్దకు వెళ్లాలని, కన్‌జ్యూమర్స్ ఇబ్బందులపట్ల పూర్తి అవగాహన కల్గి ఉం డాలని, సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో కన్‌జ్యూమర్ వీక్స్ ఏర్పాటుచేశాము. అక్టోబర్ 5 నుండి 11వ తేదీవరకు కన్‌జ్యూమర్ వీక్స్ ఏర్పాటుచేసుకున్నాము. ఇందులో 1,95,131 ఫిర్యాదులు వచ్చాయి.
సా.6.20

అందులో 58 వేల ఫిర్యాదులను మేము వారం రోజుల్లోనే పరిష్కారం చేశాం . మిగిలిన 1,36,253 ఫిర్యాదులను పరిష్కరించడానికి అన్ని చర్యలను తీసుకొంటున్నాం . వాటికి గాను నిధులు కూడ సమకూర్చాం .

ఎప్పుడు కూడ టారిఫ్ పెంచడం జరుగుతుంది. కాని మొట్టమొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో గత సంవత్సరం టారిఫ్ తగ్గించాం . అంతేకాకుండా అదనంగా 1068 కోట్ల రూపాయాల ఆదాయాన్ని సమకూర్చుకొన్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా సభకు తెలియచేస్తున్నాను......

(అంతరాయం)

ఆ విధంగా మనం బిల్లింగ్ కూడ పెంచుకుంటున్నాం . 2000-01 సం. లో 42,289 మిలియన్ యూనిట్ల అంటే 41 శాతం కొనుగోలు చేస్తే, 2001-02 సం .లో దానిని 43 శాతానికి పెంచాం . ఆ విధంగా 454 మిలియన్ యూనిట్లు తగ్గుదల, మీటరింగ్‌లో 600 మి.యూ. పెరుగుదల వల్ల రెండు శాతం మీటరింగ్ ఛార్జెస్ పెరిగాయాని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. అదే విధంగా క్రమశిక్షణా చర్యల్లో భాగంగా, 333 అధికారుల మీద క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరిగింది.

అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్స్ విషయానికి వస్తే, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయ రంగానికి పవర్ సప్లయ్ చేయాలని ముఖ్యమంత్రిగారు నారా చంద్రబాబునాయుడుగారు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా 19,40,971 కనెక్షన్లు ఉంటే, అందులో అనాథరైజ్డ్ 2,57,933 కలుపుకొని మొత్తం 21,98,911 అగ్రికల్చర్ కనెక్షన్స్ మన రాష్ట్రంలోనే ఉన్నాయని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. మీ అందరికీ తెలుసు మొన్న ఖరీఫ్ పంట కాలంలో డ్రై స్పెల్ వచ్చింది. వర్షాలు పడకపోవడం వల్ల అదనంగా పవర్ సప్లయ్ చేయవలసి వచ్చింది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్నప్పటికీ, ట్రాన్స్‌కో ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్నప్పటికీ రైతు సంక్షేమమే ప్రభుత్వం యొక్క ధ్యేయంగా , రైతు అభివృద్ధే ప్రభుత్వం యొక్క కర్తవ్యంగా భావించి, అదనంగా 800 కోట్ల రూ.లు వెచ్చించి ఇతర రాష్ట్రాల కంటె కూడ మన రాష్ట్రంలోనే ఎక్కువుగా విద్యుత్‌ను కొనుగోలు చేసి, రైతులకు సప్లయ్ చేసిన విషయాన్ని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.......

(అంతరాయం)

కాంగ్రెస్ సోదరులు నవ్వుతున్నారు. మీరు ఒకసారి నేను చెప్పే ఫిగర్స్ వినండి. ఫుడ్ గ్రేయిన్స్ ప్రొడక్షన్ చూసినపుడు, 1999-2000 లో 167 లక్షల టన్నులు అయితే అందులో 101 లక్షల టన్నులు కేవలం బోరు బావుల ద్వారానే ఉత్పత్తి అయింది. 2000-01 సం.లో 187 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయితే, అందులో 117 లక్షల టన్నులు బోరు బావుల ద్వారా వచ్చింది. 2001-02 లో 169 లక్షల టన్నుల ఫుడ్ గ్రేయిన్స్ వస్తే, అందులో 121 లక్షల టన్నులు బోరు బావుల ద్వారా వచ్చింది. అంటే బోరు బావులకు ఎఫెక్టివ్‌గా పవర్ సప్లయ్ చేయడం వల్లనే ఇది సాధ్యమయిందని ఈ సందర్భంగా సభకు తెలియచేస్తున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లాను మనం ఒకసారి కంపేర్ చేసుకొంటే, 1999-00 సం .లో 3.40 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 2000-01 లో 6.45 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయింది. అదే విధంగా కరీంనగర్ జిల్లాలో 1999-00 సం .లో 10.87 లక్షల టన్నులు, 2000-01 సం .లో 13.30 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగింది. వరంగల్ జిల్లాను మనం చూసినట్లయితే, 1999-00 సం .లో 5.8లక్షల టన్నులు, 2000-01 లో 9.58 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి చేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇరిగేషన్ సౌకర్యం లేని ఇటువంటి ప్రాంతాల్లో కూడ ఎన్నడూ లేని విధంగా దిగుబడులు వస్తున్నాయంటే బోర్లకు ఎఫెక్టివ్‌గా కరెంట్ సప్లయ్ చేయడం వల్లనే అని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- సార్, ఆయన అగ్రికల్చర్ డిమాండ్ గురించి చెపుతున్నారా, పవర్ డిమాండ్ గురించి చెపుతున్నారా?

(అంతరాయం)

శ్రీ కె . సుబ్బారాయుడు :- కొంచెం ఓపికగా వినండి సార్. .....

డా. ఎం. వి. మైసూరారెడ్డి : సార్ ఆయన అగ్రికల్చర్ మినిస్టరా?

శ్రీ కె .సుబ్బారాయుడు :- వినండి సార్. పవర్ ఈజ్ ఆల్ ఇన్ వన్. రాష్ట్రంలో ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, అగ్రికల్చర్ ఫీల్డ్ డెవలప్ కావాలన్నా, కరెంట్ అవసరం . కరెంట్ లేకపోతే మీరు కనీసం మీ ఇంట్లో కూడ ఉండలేరు. భారతదేశంలోనే ఈ రాష్ట్రం పవర్ సప్లయ్ విషయంలో ఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- వన్స్ మోర్.

డా.ఎం. వి. మైసూరారెడ్డి :- స్పీకర్ సార్, అధికాహారోత్పత్తి సాధించినందుకు పవర్ మినిస్టర్‌గారిని కంగ్రాట్స్ చేస్తున్నాను. కాని పాపం అధికాహారోత్పత్తిని సాధించే రైతులు, తొమ్మిది గంటలపాటు కరెంట్ సప్లయ్ లేక, ప్రతి మూడు గంటలకు ఒకసారి మోటార్లు వేసుకొంటే, అర్ధరాత్రి 12 గంటల వరకు పవర్ సప్లయ్ కొరకు ఎదురు చూస్తూ కాపలా కాస్తూ, సంసారం చేయకపోవడం వల్ల కుటుంబ నియంత్రణ జరుగుతున్నది. కాబట్టి కనీసం రైతులకు 9 గంటలపాటు నిరంతరాయంగా ఇస్తామని చెపితే మేము సంతోషిస్తాం .

శ్రీ కె. సుబ్బారాయుడు :- మైసూరారెడ్డిగారు అడిగిన క్లారిఫికేషన్‌కే నేను సమాధానం చెపుతున్నాను. 1999-00 సం .లో రాష్ట్ర వ్యాప్తంగా 167 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగితే, అందులో 101 లక్షల టన్నులు కేవలం బోరు బావుల ద్వారానే వచ్చిన విషయాన్ని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. అదే విధంగా 2000-01 లో రాష్ట్ర వ్యాప్తంగా 187 లక్షల టన్నులు వస్తే, బోర్ల ద్వారా 117 లక్షల టన్నులు ఆహారధాన్యాలు ఉత్పత్తి అయిన విషయాన్ని తెలియపరుస్తున్నాను. అదే విధంగా 2001-02 లో 167 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయితే, 121 లక్షల టన్నులు బోర్ల ద్వారా ఉత్పత్తి అయిందని నేను తెలియపరుస్తున్నాను. జరిగిన దానిని నేను రికార్డు పూర్వకంగా చెపుతున్నాను. నేను చెప్పిన దాంట్లో తప్పు ఉంటే క్లారిఫికేషన్స్‌ల్లో అడగండి. దానికి ఖచ్చితమైన సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- పాయింటాఫ్ ఆర్డర్.

శ్రీ కె. విజయరామారావు :- పవర్ మినిస్టర్‌గారు డిబేట్‌కు రిప్లయ్ ఇస్తున్నారు. అయితే మధ్యలో క్లారిఫికేషన్లు అడిగే దాని కన్నా, రిప్లయ్ పూర్తి అయ్యాక అడిగితే బాగుంటుంది. తరువాత, అగ్రికల్చర్‌కు, పవర్‌కు సంబంధం ఏమిటని అడిగారు. వారు క్లియర్‌గా చెప్పారు. బావులన్నీ కూడ పవర్డ్ బై ఎలక్ట్రిసిటీ. దాని మూలంగా ఉత్పత్తి జరిగిందనే విషయం చెపుతున్నారు. ఈవిధంగా మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, విజయరామారావుగారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. మొదటిది, మంత్రిగారు ఎప్పుడు ఏమి మాట్లాడినా సభ్యులకు అర్థం కానప్పుడు లేదా క్లారిఫికేషన్ కావాలనుకున్నప్పుడు అడిగేటటువంటి హక్కు సభ్యులకు ఉంది. అగ్రికల్చర్ ప్రొడక్షన్ ఎంత పెరిగింది అని మంత్రిగారుచెపుతుంటే మాకు డౌట్ వచ్చింది.
సా.6.30

వారు అగ్రికల్చర్‌కి సంబంధించింది మాట్లాడుతున్నారా, పవర్‌కి సంబంధించింది మాట్లాడుతున్నారా? బావులకు ఇన్ని గంటలు ఇస్తున్నామని అంటే అర్థం చేసుకుంటాం. ప్రొడక్షను పెరిగిందని స్టాటిస్టిక్సు ఇస్తున్నారు. వారిచ్చిన స్టాటిస్టిక్సు నా వద్ద ఉన్నాయి. బావులకు సంబంధించి 1990-91లో 10లక్షల 21 వేల హెక్టార్లుంటే, 1991-92లో 10లక్షల 66 వేల హెక్టార్సు, 1992-93లో 10 లక్షల 27 వేల హెక్టార్లు ఉండగా ఈరోజు అది 9 లక్షలకు తగ్గింది. వారిచ్చిన స్టాటిస్టిక్సే. ఈరోజు మన ఫైనాన్సు మినిస్టరు గారు పంపించిన వివరాలివి. ఎవరికి చెబుతున్నారు? ఎందుకండీ తప్పట్లు? కొట్టించుకుంటే కొట్టించుకోండి. లేకపోతే ఈ కాగితం తప్పని చెప్పండి.

శ్రీ కె. సుబ్బారాయుడు ః- క్లియర్‌గా చెబుతున్నాం. కొట్టించుకోవాలనేం లేదు. ఈ రోజు రాష్ట్రానికి ఏదో చేయాలి, ప్రజలకు ఏదో చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు వస్తోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఈ కాగితం మీకు పంపించమంటారా? Just now, I received from your Government, from your Minister.

శ్రీ కె. సుబ్బారాయుడు :- ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో పవర్ కన్‌సంప్షన్ లో రమారమి 40 శాతం రైతులకే ఇస్తున్నామని మీకు తెలియదా? తెలియకపోతే ఖచ్చితంగా చెబుతున్నాను. పవర్ సప్లయి చేయడానికి మన వద్ద లేకపోతే, ఇతర సోర్సుల నుంచి, రాష్ట్రాల నుంచి పవర్ తెచ్చి, ఫుడ్‌గ్రెయిన్స్ ఉత్పత్తి కోసం ఇస్తున్నాము. ఏదైనా క్లారిఫికేషన్సు కావాలంటే ఇంద్రసేనారెడ్డి గారికి చెబుతాను. ఇతర గౌరవ సభ్యులు చెప్పిన దానికి కూడా క్లారిఫికేషన్సు చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నేను పవర్ గురించి మాట్లాడటం లేదు. అధ్యక్షా, సుబ్బారాయుడు గారు పవర్ గురించి ఎక్స్‌ప్లెయిన్ చేస్తే, ఓపికగా మేము వింటాము. అదే రకంగా ఈ హౌసు యొక్క ఎంటర్టెయిన్‌మెంటు కార్యక్రమం ఈనెల 28వ తేదీన ఉంది. ఆ రోజు ఏకపాత్రాభినయం చేయమనండి. ఈ రోజు మాత్రం సబ్జెక్టు గురించి చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, బీజేపీ ఫ్లోర్ లీడర్ పెద్దలు ఇంద్రసేనారెడ్డి గారు ఆ రకంగా మాట్లాడటం సబబుగా లేదు. మంత్రి గారు డిమాండ్సుకు సమాధానం చెబుతూ వుంటే డ్రామాగా, ఏకపాత్రాభినయంగా అనడం ఫ్లోర్ లీడరు గా ఉండి, ఆయన ఆ రకంగా మాట్లాడటం సబబు కాదు. ఇంద్రసేనారెడ్డి గారిని రిక్వెస్టు చేస్తున్నాను, ఏ మాత్రం మంత్రి గారి మీద, మంత్రి వర్గం మీద, ప్రభుత్వం మీద గౌరవం ఉన్నా, You please withdraw your words. It is not good. It is not fair.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా,అదర్‌సైడ్ ఆ రకంగా హర్ట్ అయితే, విత్‌డ్రా చేసుకుంటున్నాను. సభ్యులు విషయాలు అడిగినపుడు అర్థం అయ్యేటట్లు నెమ్మదిగా చెప్పండి. వింటాం. చెవులకు మైకు పెట్టుకుని మరీ వింటున్నాం. దీనిలో కూడా వినబడకుండా వెనక చప్పట్లు కొడుతున్నారు. నెమ్మదిగా చెప్పండి. అలా చెబితే వినలేని పరిస్థితి మాకు లేదు.

( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ కె. సుబ్బారాయుడు :- పెద్దలు ఇంద్రసేనారెడ్డి గారి మీద అపారమైన గౌరవం ఉంది. అయితే నాకున్న బాధల్లా మేము చేస్తున్నవి వారికి తెలియడం లేదు. అందువల్ల నాకు బాధగా ఉంది. ఉదాహరణకు చెబుతున్నాను, ఈనాడు భారతదేశ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గారు 12-1-2002న ఢిల్లీలో ఒక స్టేట్‌మెంటిచ్చారు. పవర్ సెక్టారు విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు అభినందనలు అని అన్నది ఇంద్రసేనారెడ్డి గారికి మీద్వారా పంపిస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు :- పెద్దలు ఇంద్రసేనారెడ్డి గారి మీద అపారమైన గౌరవం ఉంది. అయితే నాకున్న బాధల్లా మేము చేస్తున్నవి వారికి తెలియడం లేదు. అందువల్ల నాకు బాధగా ఉంది. ఉదాహరణకు చెబుతున్నాను, ఈనాడు భారతదేశ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గారు 12-1-2002న ఢిల్లీలో ఒక స్టేట్‌మెంటిచ్చారు. పవర్ సెక్టారు విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు అభినందనలు అని అన్నది ఇంద్రసేనారెడ్డి గారికి మీద్వారా పంపిస్తున్నాను.

ముఖ్యంగా కొంతమంది గౌరవ సభ్యులు అన్ని పార్టీల నుంచి మాట్లాడటం జరిగింది. గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడేరు.

SRI N. INDRASENA REDDY: Let us exchange the papers. I am not disputing the statement given by the Prime Minister. But, I am talking about your statement. మినిస్టరు గారిచ్చింది నేను తీసుకుంటాను, నేను వారి మినిస్టరు గారిచ్చింది వారికి పంపిస్తాను.

శ్రీ కె. సుబ్బారాయుడు :– తప్పనిసరిగా చూస్తాను. ఎవరు మంచి సలహాలిచ్చినా 100 శాతం ఇంప్లిమెంటు చేస్తాం. ఈ పవర్ సెక్టారు బాగుపడాలి. తద్వారా సమాజానికి ఉపయోగపడాలి. వాటిని తప్పనిసరిగా పాటిస్తాము.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ, ఈనాడు 3.57 లక్షల దరఖాస్తులు చేసుకున్నవి పెండింగులో ఉన్నాయని, వాటిని ఏ విధంగా కంప్లీట్ చేస్తారని అడిగేరు. ఈనాడు మీకు తెలుసు, ఈ ఒక్క సంవత్సరంలోనే మనం రమారమి 2 లక్షల 50 వేలకు పైగా అనాధరైజుడు కనెక్షన్సును రెగ్యులరైజ్ చేశాము. 50 వేలు ప్రతి సంవత్సరం ఇస్తున్నాము. ఆ విధంగా ఇచ్చే 50 వేలల్లో సీనియారిటీ ద్వారా కంప్లీట్ అయ్యే విధంగా ప్రభుత్వపరంగా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ట్రాన్స్‌ఫార్మర్సు విషయంలో లోవోల్టేజి ఎక్కడ ఉందో అక్కడ ఇవ్వాలని కోరారు. తప్పనిసరిగా ఇంప్లిమెంటు ఆ విధంగా చేస్తాము.

ముఖ్యంగా ఒక మంచి సూచన, జూరాల ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దీనిని గురించి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. కర్ణాటక నుంచి క్లియరెన్సు తీసుకున్నాం. ఎన్వయిరెన్‌మెంటు క్లియరెన్సు తీసుకున్నాం. ఇది 147.6 మెగావాట్ల ప్రాజెక్టు. రూ.346 కోట్లతో అంచనా వేయడం జరిగింది. టెండర్సు పిలిచాము. త్వరలోనే కంప్లీట్ చేస్తాము.

గూడాల ప్రాజెక్టు గురించి చెప్పారు. సర్వే చేస్తున్నాము. వయబిలిటీ విషయంలో అన్ని రకాలుగా ఆలోచన చేసి, దాని మీద ముందుకు వెడతామని తెలియజేస్తున్నాను.

మినీ హైడల్ ప్రాజెక్టుల గురించి అడిగేరు. దానికి సబ్ కమిటీని వేయడం జరిగింది. త్వరలోనే ఆ సబ్ కమిటీ ఒక నిర్ణయం తీసుకుంటుంది వీటి విషయంలో. ఆ కార్యక్రమం కూడా పూర్తి చేస్తాము.

బీజేపీ నుంచి గౌరవ సభ్యులు హరిబాబు గారు మాట్లాడేరు. హరిబాబు గారు పవర్ విషయంలో బాగా అనుభవం ఉన్న వారు. చాలా వాల్యూబుల్ సజెషన్సు ఇస్తారని నేనాశించాను. వారు మాట్లాడుతున్నపుడు నా పక్కనున్న వారిని డిస్టర్బు చేయవద్దని కోరాను కూడా. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి రంగంలో ఉత్పత్తి పెరిగుతూ వుంటే లాభాలు వస్తాయి అని, పవర్ సెక్టారులో ఉత్పత్తి పెరిగితే నష్టాలు వస్తున్నాయని అన్నారు. ఈనాడు రూ.4, రూ.7 వసూలు చేస్తున్నారు, మీకు రూ.2 లకు పవరు వస్తోంది, దానికి కారణం ఏమిటి అని కోరడం జరిగింది. దాన్ని గురించి సభ్యులకు క్లారిఫికేషను ఇస్తాను.
సా . 6 . 40

డా కె హరిబాబు : అధ్యక్షా, నేను చెప్పింది నష్టాలు వస్తున్నాయని చెప్పలేదు . ఏ పారిశ్రామిక రంగంలోనయినా, ఏ వస్తువు ఉత్పత్తయినా, పెరుగుతూ ఉండే ధరలు తగ్గుతూ ఉంటాయి . కాని ఉత్పాదక శక్తి పెంచుకుంటూ పోతున్నాము, పవర్ సర్‌ప్లస్ కాబోతున్నామని చెబుతున్నారు . ఉత్పత్తి పెరిగినా, వినియోగదారుడికి రేట్లు పెరుగుతూ ఉన్నాయి . దయచేసి వచ్చిన లాభాన్ని కన్‌జ్యూమర్‌కు ఇవ్వండి . ఏప్రిల్ 1 నుండి రేట్లు పెంచవద్దని కోరాము తప్ప నష్టం వచ్చింది అని చెప్పలేదు . ఉత్పత్తి పెరిగినప్పుడు, పెరిగిన ఉత్పత్తి ద్వారా వినియోగదారుడికి రావలసిన లాభాన్ని చేర్చండి అని నేను చెప్పడం జరిగింది .

శ్రీ కె సుబ్బారాయుడు ః మీరు అన్న విషయాన్నే నేను చెప్పాను . ఈ రోజు కొంతమంది కన్‌జ్యూమర్స్ నుండి రు 4, 7 వసూలు చేస్తున్నాము . అయినప్పటికీ నష్టాలు వస్తున్నాయని బిజినెస్ పరంగా చూసినప్పుడు లాభాలు వస్తున్నాయని చెబుతున్నా రు . నేను కాదని అనడంలేదు . పవర్ సెక్టారు వ్యాపార పరంగా చేయడంలేదు . బిజినెస్ పరంగా ఇండస్ట్రీలో వస్తువు తయారయితే దానిపై 5, 10 శాతం లాభం వేసుకుని విక్రయించుకోడానికి డెవలపర్ ప్రయత్నం చేస్తారు . కాని ఇక్కడ మీకు తెలుసు . ఒక యూనిట్ రు 3 ల పైన ఖర్చుచేసి కన్‌జ్యూమర్ దగ్గరకు వెళ్లేప్పటికి 11 పైసల, 30 పైసలు, 1 . 35 పైసలు వస్తున్న విషయం గమనించాలి . మనం సప్లయిచేసే పవర్‌లో 70 శాతం సబ్సిడీ కన్జంప్షన్‌కు వెళ్లిన విషయం మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . డొమెస్టిక్‌లో చూచినపుడు రు 4, 5 లు ఉన్నప్పటికీ ఆ కన్‌జ్యూమర్స్ సంఖ్య కేవలం 5 శాతం అనే విషయాన్ని కూడా మనవిచేస్తున్నాను .

హరిబాబుగారు అడిగినదానికి రు 4, 7 వసూలు చేస్తున్నందువలన కన్‌జ్యూ మర్స్ పైన అధికభారం పడుతుందని అన్నారు . ఇటువంటి వినియోగదారులు 5 శాతం మంది మాత్రమే ఉన్నారు . 70 శాతం సబ్సిడీ ఇవ్వడంలో వెనక్కుపోయే ప్రసక్తి లేదు . ఉన విషయాన్ని , ప్రాక్టికల్‌గా జరుగుతున్న దానిని లెక్కల ప్రకారం చెబుతున్నాను . డౌట్ ఉంటే క్లారిఫికేషన్ అడగండి . దీంట్లో పొరబాబు ఉంటే నేను సరిదిద్దుకుంటాను, పట్టుదల గానీ వేరే ఉద్దేశ్యంగాని లేదు . ఉన్న సిస్టం ప్రకారం, కన్‌జ్యూమర్స్‌ను బట్టి, సప్లయిన బట్టి లెక్కల ప్రకారం ఏదయినా పొరబాబు ఉంటే సరిచేసుకోడానికి సిద్ధంగా ఉన్నాను . గౌరవసభ్యులు రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలో లో వోల్టేజి ఉందని చెప్పడం జరిగింది . నర్సంపేట, ములుగు లలో 133 కెవి స్టేషన్ల గురించి చెప్పారు . జవి 2002-2003 నాటికి తయారవుతాయి . బొడ్డుకొండలో 33 కెవి కావాలని అన్నారు . అది సంవత్సరంలో పూర్తి అయింది . ధర్మసాగరం, ఒంటిమిట్ట, జడాలపేట, దేశాయిపేట, జాంపేట లలో కూడా 33 కెవి సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాము . గిరిజన తండాల గురించి కూడా చెప్పారు . జనరల్ స్పీచ్‌లో దానిని గురించి చెప్పాను . 15 వేల హ్యాబిటేషన్స్‌ను వీటితో టై అప్ చేయడం జరిగింది . అది కాక సంవత్సరం వరంగల్ జిల్లాలో 2 137 కెవి సబ్ స్టేషన్లు, 30 33 కెవి సబ్ సేషన్లు పెడుతున్నామని ఈ గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . గౌరవసభ్యులు చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా నన్నూరు, మహబూబ్ నగర్‌లో తిమ్మాజీపేట, వరంగల్, మెదక్ జిల్లాల్లో కరంటుసప్లయిలో ఇంటరప్షన్స్ ఉన్నాయని చెప్పడం జరిగింది . దీనికి వెంటనే వెరిఫై చేయించితే, ఆదిలాబాద్ జిల్లాలోని నన్నూరులో 2,4,8 తేదలలో 1, 2 ఫీడర్స్‌లో ఇంటరప్షన్ వచిచనప్పుడు ఆల్టర్నేటివ్‌గా రికవర్ చేయడం జరిగింది . మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాల్లో చిన్న చిన్న ఇంటరప్షన్స్ వచ్చాయి . అది కూడా వెంటనే కవర్ చేయడం జరిగింది మెదక్ జిల్లాలో ఇంటరప్షన్ లేదనే విషయం మనవిచేస్తున్నాను . రైతుల అనాధరైజు అగ్రికల్చర్ కనెక్షన్లకు సంబంధించి ఎల్‌టి లైన్ విషయంలో డబ్బుల విషయం గురించి అడిగారు . ఏదయితే మనం ఈ కనెక్షన్లు ఇస్తున్నామే దీనికి ఎల్‌టి లైన్ పెట్టుకున్నాము . హెచ్ టి రైతులు పెట్టుకున్నారు . ఈ 2 లక్షల 57 వేల కనెక్షన్లను రెగ్యులరైజ్ చేసేప్పుడు హెచ్ టి ప్రభుత్వం పెట్టుకోవాలి . రైతులు రు 1000 పెట్టుకుని ఎల్‌టి లైన్ వరకు తీసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నాము . దాని గురించి ఎవరూ ఇబ్బంది పడేవిధంగా చెప్పడంలేదు . మా సమాచారం ప్రకారం ఇప్పటికే ఫంక్షన్ చేస్తున్న మోటార్ల 2 లక్షల 57 వేలకు 90 శాతం వరకు మెటీరియల్ ఉంటుంది . మళ్లీ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టమంటే రు 400, 500 కోట్ల వరకు డబ్బు వృధా అవుతుంది . దానివలన ప్రజలపై అదనంగా భారం పడుతుంది కాబట్టి , మీరు ఇచ్చిన సలహా ఆలోచన చేసి ఎక్కడయినా ఇబ్బంది ఉంటే దానిని పరిష్కరించడం జరుగుతుంది .

సింగరేణి కాలరీస్ స్కూల్స్ విషయం కూడా అడగడం జరిగింది . మొత్తం సింగరేణి కాలరీస్ 48 వేల 11 ఎకరాల 16 సెంట్ల భూమికి గాను కొంత డైరెక్ట్‌గా కొనుగోలు చేసిన పట్టాభూమి, కొంత రాష్ట్రప్రభుత్వం నుండి లీజుకు తీసుకుంది, మరికొంత ఫారెస్ట్ దగ్గర నుండి లీజుకు తీసుకోవడం జరిగింది . సింగరేణి కాలరీస్ పరంగా 17 స్కూల్స్, 2 కాలేజీలు

రన్ చేస్తున్నాము. 1990 లో 12 స్కూల్స్‌కు నామినల్ బేసిస్‌లో అక్కడ ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రు 1 కి పర్మిషన్ ఇవ్వడం జరిగింది . అది ఇప్పటికీ కొనసాగుతున్నది . మీరు చెప్పినట్లుగా సింగరేణి కాలరీస్ ప్రైవేటు సంస్థలు గోదావరిఖని, కరీంనగర్ జిల్లాలో 54, బెల్లంపల్లి ఆదిలాబాద్ జిల్లాలో 15, మందమర్రి ఆదిలాబాద్ జిల్లాలో 19, శ్రీరాంపూర్ ఆదిలాబాద్ జిల్లాలో 23, రామకృష్ణాపూర్ ఆదిలాబాద్ జిల్లాలో 25, ఇల్లెందు ఖమ్మం జిల్లాలో 25 మొత్తం 136 ప్రైవేటు స్కూల్స్ ఉన్నాయి . గతంలో వీటికి ఏ విధమైన లైసెన్సు ఫీజు వసూలు చేయలేదు . కేవలం రు . 2 కొత్తగా వసూలు చేశాము . ఇది ఎక్కువగా ఉందని చెప్పడం జరిగింది . గతంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా అక్కడి గౌరవ శాసనసభ్యులు, ఎం పిలు ఈ విషయం తీసుకుని రావడం జరిగింది . సిఎం గారికి రిపోర్టు ఇచ్చిన తరువాత నిలుపుదల చేయడం జరిగింది . దీనిని సరైన విధంగా విద్యాసంస్థలకు ఇబ్బంది లేకుండా సింగరేణి కంపెనీకి ఇబ్బంది లేకుండా సరైన మధ్యేమార్గంగా అమలుచేస్తామని తెలియజేస్తున్నాను .

సా.6.50

అదే విధంగా నాగేందర్‌గారు హైదరాబాదులో పవర్ జనరేషన్ స్టేషన్ గురించి అడగడం జరిగింది. అప్పుడు దానిని ఎన్.టి.పి.సి. ద్వారా నాఫ్తాతో నిర్మాణం చేయమని కోరిన మాట వాస్తవం. దానికి భూమి కూడా అక్వైర్ చేసాము. నాఫ్తా ధర పెరిగిపోవడం వల్ల దానిని పెండింగ్‌లో వుంచాము. భవిష్యత్తులో గ్యాస్ పైప్‌లైన్ వచ్చినపుడు దానిని గురించి తప్పకుండా ఆలోచిస్తాము. అలాగే కిరణ్ కుమార్ రెడ్డి గారు చాలా విషయాలను గురించి మాట్లాడడం జరిగింది. 41% అమ్మకాల గురించి అడిగారు. నా జనరల్ స్పీచ్‌లో నేను చెప్పాను.

డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏవైతే వున్నాయో, వాటిని 48 గంటలలో ఏర్పాటు చేయకపోతే వారికి నష్టపరిహారం చెల్లిస్తారా అని అడగడం జరిగింది. కిరణ్ కుమార్ రెడ్డి గారు ఆలోచించాలి. మొన్నటి వరకు 30% ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోయి పరిస్థితి వుంటే దానిని 19 శాతానికి తగ్గించాము, భవిష్యత్తులో దానిని జీరో శాతానికి తీసుకురావాలని మా ఉద్దేశ్యం. ఎక్కడా ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలిపోకుండా వుండే విధంగా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నాము. అలాగే పైర్ల విషయంలో ఒక్క మొక్క కూడా ఎండిపోకుండా వుండేలా ప్రయత్నాలు చేస్తున్నాము. అదే విధంగా పి.పి.ఎ.ల రెవ్యూ గురించి కోరడం జరిగింది. గడచిన కాలానికి ఇప్పటికీ మేము చాలా మార్పులు చేసాము. పూర్తిగా జవాబుదారీతనంతో వున్నాము, పూర్తి ట్రాన్స్‌పరెన్సీతో వున్నాము. సామాన్య ప్రజానీకానికి కూడా ఒక అవగాహన వుండాలనే ఉద్దేశ్యంతో ఎ.పి.ఇ.ఆర్.సి.ను ఏర్పాటు చేసాము.

ఏ చిన్న ప్రాజక్ట్ చేయాలన్నా ఎ.పి.ఇ.ఆర్.సి. ద్వారానే చేస్తున్నాము. ఎ.పి.ఇ.ఆర్.సి. ద్వారా ప్రజల అందరి ముందూ పెట్టి, వారితో డిస్కస్ చేసిన తరువాత అవి ముందుకు వస్తాయి కనుక పి.పి.ఎ.లను రివైజ్ చేయవలసిన అవసరం లేదు. ఎ.పి.ఇ.ఆర్.సి. అన్ని కార్యక్రమాలనూ చేస్తుంది కనుక కొత్తగా మనం ఆ విషయాలలో కల్పించుకోనక్కర లేదు. అలాగే మోటార్ ఇన్‌సూరెన్స్‌కు సంబంధించి మనం జనరల్‌గా ఆలోచిస్తాము. 1994 తరువాత మేము అధికారంలోకి వచ్చిన తరువాత 0.50 పైసలు వున్న టారిఫ్‌ను మేము రు.1.40 కు పెంచడం జరిగిందని మీరు చెప్పారు. ఈ సభ ద్వారా నేను తెలియజేయ దలచుకున్నది, ఆనాడు రియల్‌గా 0.50 పైసలు లేదు, 0.70 పైసలు వుంది.

గడచిన 5 సంవత్సరాల కాలంలో మీరు పెంచిన 0.70 పైసల నుంచి మేము మరొక 0.10 పైసలువ పెంచి దానిని 0.80 పైసలు చేసాము కాని రు.1.40 చేయలేదు. మా ప్రభుత్వం రెండవ సారి వచ్చిన తరువాత, బిఫోర్ లాస్ట్ ఇయర్ ఎ.పి.ఇ.ఆర్.సి. వచ్చిన తరువాత రు.1.35 చేసాము. ఒక విషయం మీరు గమనించాలి.

(శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిచే అంతరాయం)

కిరణ్ కుమార్ రెడ్డిగారూ, కొంచం ఓపిక పట్టండి, నేను ఇక్కడే వుంటాను, ఎక్కడకీ వెళ్లను. తెల్లవారే వరకూ వుంటాను, మీ డౌట్స్ అన్నీ క్లియర్ చేస్తాను. నేను చెప్పేది 1989లో మానుంచి మీరు అధికారాన్ని తీసుకున్నారు. అప్పుడు 0.70 పైసలు వున్న టారిఫ్‌ను, మీరు 1994లో అధికారాన్ని విడిచిపెట్టేటపుడు రు.1.40 పైసలు చేసింది మీరు అనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 100 శాతం మీరు ఆ రోజున కాంగ్రెస్ పార్టీ హయాంలో పెంచి ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెంచిందని చెప్పడం సరియైన విధానం కాదు. 1994 సంవత్సరం తరువాత 3 హెచ్.పి.కు 82 శాతం, 5 హెచ్.పి.కి 72 శాతం పెంచామనని మీరు చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు)ః ఎలక్షన్లలో గెలిచిన తరువాత ఇప్పుడు మీరు ఇచ్చిన ప్రపోజల్‌ను యాక్సెప్ట్ చేస్తే it is going to be 82.6% hike. అంటే, 1999 నుంచి ఇప్పటికి for 3 H.P. it is going to be 70% hike, for 7.5 H.P. it is going to be 50% hike and for 10 H.P. it is going to be 52.6% hike.

శ్రీ కె.సుబ్బారాయుడు ః అధ్యక్షా, సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి గారు చక్కటి క్లారిఫికేషన్ ఇచ్చారు. నేను కూడా ఒక చక్కటి క్లారిఫికేషన్ ఇస్తున్నాను. ఆనాడు వారు అధికారంలోకి వచ్చినపుడు వారు శాసన సభ్యులుగా వున్నారు, నేను అపోజిషన్‌లో శాసన సభ్యునిగా వున్నాను. మీరు ఆనాడు 5 హెచ్.పి.ని 50 శాతం పెంచారు, 10 హెచ్.పి.ని 400 శాతం పెంచారు. ఆనాడు మీరు రేట్లను పెంచి, రైతులకు ఉపయోగకరంగా వుండే విధంగా మేము కార్యక్రమాలను చేస్తూంటే మీరు ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదని మీకు తెలియజేస్తున్నాను. ఆ నాడు మీరు చేసింది రికార్డ్‌లలో వుంది, కావాలంటే మీకు పంపిస్తాను.

అదే విధంగా మరొక విషయం, ఎస్.ఎల్.బి.సి. గురించి మాట్లాడడం జరిగింది. దాని గురించి టోటల్‌గా క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఈ ప్రాజక్ట్‌ను మొట్టమొదటిసారిగా 1986 లో రు.418 కోట్ల అంచనాతో ప్రారంభించిన విషయం వాస్తవం. అయితే తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కువ శాతానికి టెండర్లను వేసి రు.418 కోట్ల అంచనా వ్యయంతో వున్న ప్రాజక్ట్ కాస్ట్‌ను రు.871 కోట్లకు పెంచింది కాంగ్రెస్ పార్టీయేనని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఆ విధంగా టెండర్లను పిలిచి ఎక్కువ శాతాన్ని కోట్ చేసినందువల్ల ప్రాజక్ట్ కాస్ట్ పెరిగిపోయింది. తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఆ ప్రభుత్వ హయాంలో ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ విధంగా జరిగింది, ఏమి చేయాలి అనే దానిపై నిర్ణయం తీసుకోమని చెప్పడం జరిగింది. అప్పుడు ఫ్లోర్ లీడర్స్‌గా వున్న కాంగ్రెస్ పార్టీ నుంచి పి.జనార్ధన రెడ్డి, సి.పి.ఐ. నుంచి సిహెచ్.విఠల్ రెడ్డి, సి.పి.ఎం. నుంచి బి.వెంకటేశ్వర రావు, బి.జె.పి. నుంచి విద్యాసాగర రావు, ఎ.ఐ.ఎం.ఎం. నుంచి అమానుల్లా ఖాన్, డెమాక్రటిక్ పార్టీ నుంచి స్వర్గీయ పురుషోత్తమరావు గారు, చీఫ్ విప్ ఆర్.చంద్రశేఖర రెడ్డి గారు సభ్యులు. ఆ కమిటీ నిర్ణయాలు తీసుకున్న తరువాత ఆ ప్రాజక్ట్ కంటిన్యూ అయింది, చాలా వరకు పనులు పూర్తయ్యాయనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రా.7.00

టెండర్లు పిలిచే విషయం, ప్రాజక్టు బాధ్యత కూడా మీరే ఆనాడు చేశారు. కార్యక్రమాన్ని మేము అమలు పరిచాము. గౌరవ సభ్యులతో కమిటి ఏర్పాటు చేసి, సభ్యులిచ్చిన రిపోర్టుని ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసిందని మనవి చేస్తున్నాను.

పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రకాశం బ్యారేజీ గురించి అడగడం జరిగింది. బ్యారేజీ సేఫ్టీ ఫస్ట్, పవర్ నెక్స్ట్ అని తెలియజేస్తున్నాను. బ్యారేజీ సేఫ్టీ విషయంలో పంపింగ్ అరేంజ్‌మెంట్స్‌ని, కూలింగ్ టవర్స్‌ని కూడా ఏర్పాటు చేసుకొన్నాము. పంద కోట్ల రూపాయలతో టై అప్ చేసి టెండర్లను పిలిచాము. 2003-04 నాటికి పూర్తిగా కంప్లీట్ చేస్తాము. బ్యారేజీ సేఫ్టీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అయ్యే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. నోముల నర్శింహయ్య గారు మాట్లాడుతూ, రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈనాడు వెస్ట్ బెంగాల్‌లో చూస్తే 5 హెచ్.పి.కి రూ.666లు, ఆపైన హెచ్.పి.కి రూ.1.63 పైసలు మీటర్‌పై ఉందని తెలియజేస్తున్నాను. ఓవైసి గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రైతులకు ఇచ్చే పవర్ సబ్సిడీని ఎత్తేస్తారా అని అడిగారు. రైతుల విషయంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంటుంది. రైతులను ఆదుకొంటుందని తెలియజేస్తున్నాను. కేసుల విషయమై కూడా ఆయన ప్రస్తావించారు. రాత్రివేళల్లో వచ్చి తనిఖీలు నిర్వహిస్తున్నారని కూడా అన్నారు. గత మూడు నెలల్లో హైదరాబాద్ నగరంలో 1591 కేసులు రిజిస్టరు కాగా, అందు ఓల్డ్ సిటిలో 441, సెంట్రల్ సర్కిల్‌లో 572, సికింద్రాబాద్ జూబ్లీహిల్స్ నార్త్ సర్కిల్‌లో 578 కేసులు నమోదు చేయడం జరిగింది. రాత్రి పూట కూడా తనిఖీలు రాష్ట్ర వ్యాప్తముగా ఎవ్విధంగానైతే నిర్వహిస్తున్నారో అదే విధంగా ఇక్కడ కూడా నిర్వహించడం జరుగుతోందని, తెఫ్ట్‌ని కంట్రోల్ చేయాలన్న ఉద్దేశ్యముతోనే వెళుతున్నాము కానీ, వేరే విధంగా కాదని తెలియజేస్తున్నాను. ఒక లైజాన్ ఆఫీసర్‌ని హైదరాబాద్ సిటికి వేయాలని ఆయన అడిగారు. చీఫ్ ఇంజనీర్ (మెట్రో) ఒకరు ఉన్నారని తెలియజేస్తున్నాను. మైనారిటీ కమ్యూనిటీకి చెందిన వారిని ఒక డైరెక్టరుగా వేయాలని కోరారు. జన్‌కో లో ఒక ఫైనాన్స్ డైరెక్టరు ఉన్నారని తెలియజేస్తున్నాను. గత బడ్జెటులో పవర్ సెక్టరులో రూ. 87 కోట్ల ఆదాయం చూపించారని, ఈనాడు రూ.497 కోట్లు పవర్ సెక్టరులో చూపించారని, పరోక్షంగా ఇది ట్యారిఫ్‌పై పడుతుందని, ఇన్‌డైరెక్టుగా వేస్తారా అన్న అనుమానం వారు వ్యక్తం చేశారు. ఇందులో వచ్చిన ఒక్క పైసా కూడా ట్యారిఫ్‌పై పడే పిరిస్థితి లేదు. జనరేషన్ విషయంలో క్యాప్టీవ్ సైడ్ , ఎట్లా చేయాలా అన్న ఆలోచనే తప్ప మరొకటి కాదు. ఇందులో ఒక్క పైసా భారం కూడా ట్యారిఫ్‌పై పడదని మనవి చేస్తున్నాను. ఈనాడు పవర్ సెక్టర్‌లో ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. కర్నాటకలో పవర్ షార్టేజీ ఉంది. రేటు విషయంలో చెపుతాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో మనం 7.3 శాతం ట్రాన్స్‌కొ ఎ.పి.ఆర్.సి.కి ప్రతిపాదనలు ఇస్తే , తమిళనాడులో 7శాతం అక్కడున్న కంపెనీకి ఇచ్చారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రేస్ ప్రభుత్వం ఉంది. అక్కడ 14శాతం ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఉత్తర ప్రదేశ్‌లో 10శాతం ప్రపోజల్స్ పంపించారు. హర్యానాలో 11 శాతం, కర్నాటకలో 30 శాతం, గుజరాత్‌లో17 శాతం ప్రపోజల్స్ పంపించడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రములో చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో పవర్ సెక్టర్‌ని భారతదేశంలోఒక మోడల్ సెక్టరుగా, చేయడానికి అనేక ఖచ్చితమైన చర్యలు తీసుకొంటున్నాము. ఆంధ్ర రాష్ట్రం సర్‌ప్లస్ పవర్‌కి వెళుతోంది. ఆగస్టు మాసం నుండి 24 గంటల సేపు పవర్ సప్లయి చేస్తామని సగర్వంగా చెపుతున్నాను. ఈ విషయంలో కేవలం ప్రభుత్వ బాధ్యతగానే కాకుండా మీరందరూ పరిపూర్ణమైన సహకారాన్ని అందజేయాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని, డిమాండ్స్‌ని పాస్ చేయాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, సుబ్బరాయుడు గార్ని ఒకటే క్లారిఫికేషన్ అడగదలచుకొన్నాను. సుబ్బరాయుడు గారు, ఏప్రియల్ ఒకటవ తేదీ నుండి కరెంటు రేట్లను పెంచుతారా ? లేదా ? చెప్పాలి. పెంచమని హామీ ఇస్తే సంతోషిస్తాము.

కడియం శ్రీహరి గారు చాలా విషయాలు మాట్లాడారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉండగా 1991-92వ సంవత్సరంలో వచ్చిన సైక్లోన్ రీ కన్‌స్ట్రక్షన్ ప్రోగ్రామ్‌లో జరిగిన పనుల్లో దాదాపు 78% షెడ్యూల్ రేట్లకంటే ఎక్సెస్‌గా వర్క్స్ అలాట్ చేయడం జరిగిందని, మేము అధికారంలో ఉన్నప్పుడు కేవలం 8 శాతం మాత్రమే ఎక్సెస్ రేట్లు వేయడం జరిగిందని అన్నారు.

ఛైర్మన్ :- రాజశేఖరరెడ్డి గారు మైక్ దగ్గర పెట్టుకొని మాట్లాడండి.

రా. 7.10

డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, మాకు మైకు మామూలుగా ఇవ్వరు కదా కట్ చేయడానికి .

షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ప్రతి 5 సంవత్సరాలకూ, ఆరు సంవత్సరాలకు రివైజ్ అవుతూ వుంటాయి. అలా అయినపుడు అంతకు ముందు వున్న రేట్లకు తక్కువలో తక్కువ రేటు కనీసం వంద రూపాయలు షెడ్యూలులో వుంటే 50 శాతం ఎక్కువ వేస్తే రూ. 150 కి వస్తుంది. కానీ అదే షెడ్యూల్‌లో రూ. 150 ఉంటే కనీసం 10 శాతం ఎక్కువ వేసినా రూ. 150 కన్నా పది శాతం పెరిగినా రూ. 150 కన్నా ఎక్కువ అవుతుంది. అంటే కనీసం రూ. 160 అయినా అవుతుంది. మేము ఏది చెప్పినా ఏదో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు ఘనకార్యాలను చేస్తున్నామని చెబుతున్నామని మీరు అంటున్నారు. ఒక వేళ కాంగ్రెసు పార్టీకి సంబంధించిన మంత్రులు కానీ, ముఖ్య మంత్రులుగానీ , మరొకరు గానీ ఏదైనా తప్పులు చేసి వుంటే మీరు రుజువు చేసి శిక్షించండి .

అధ్యక్షా, ఇదే హౌస్‌లో ఇంతకు ముందు మూడు నాలుగు సంవత్సరాల క్రితం అలగనూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు గురించి 30 శాతం, 25 శాతం ఎక్కువ రేట్లు ఇచ్చారు. అది ఆ రోజు టెండర్స్‌కు సంబంధించి టోటల్‌గా రింగ్ ఏర్పాటు చేసుకొన్నారు. దానికి సంబంధించి మీరు మళ్లీ రీటెండర్స్ పిలవండని మేము తక్కువ చేస్తామని కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ అప్పుడు ఇన్ రైటింగ్ ఇచ్చింది . కానీ ఆ రోజు అక్కడ బెనిఫిషరీ మీకు అనుకూలంగా మీ పార్టీకి సంబంధించిన వారు వున్నారు కాబట్టి మీరు అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు సంబంధించిన టెండర్స్‌ను మళ్లీ పిలవకపోవడం అవాస్తవమా? ఒక చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను చెప్పండి . కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు 1989-94 వరకు 5 సంవత్సరాల కాలంలో రూ. 2,300 కోట్లు మాత్రమే ఇరిగేషన్‌పైన ఖర్చు పెట్టింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 7 సంవత్సరాలలో రూ. 6 వేల కోట్లు ఖర్చు పెట్టిందని మీరు అంటున్నారు. రైట్ ఒప్పుకున్నాము. కానీ మీరు ఈ రూ. 6 వేల కోట్లు ఖర్చు పెట్టడానికి ఆ రోజు లేని అవకాశాలు కేంద్ర ప్రభుత్వం మీకు ఇప్పుడు చాలా ఇచ్చింది . ఉదాహరణకు ప్రధాన మంత్రిగా పి.వి. నరసింహా రావు గారు , ఆర్థిక మంత్రి గారు మన్ మోహన్ సింగ్ గారు రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కు సంబంధించి నాబార్డ్ ద్వారా రోడ్స్‌కు గానీ, పిఆర్ రోడ్స్, ఆర్ అండ్ బి రోడ్స్ గానీ ఇరిగేషన్‌కు గానీ పెద్ద ఎత్తున నాబార్డ్ నిధులు ఇచ్చే కార్యక్రమాన్ని చేసింది . ఆ డబ్బులతో కలిపి ఇది రూ. 6 వేల కోట్ల రూపాయలు.

అలాగే దేవగౌడ గారు ప్రధాన మంత్రిగా ఉన్నపు యాక్సిలరేటెడ్ ఇరిగేటెడ్ బెనిఫిట్ ప్రోగ్రాం ద్వారా మరి కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎక్కువగా మేలు చేయగలిగింది. కాబట్టి రూ. 6 వేల కోట్లు మీరు ఖర్చు పెట్టారు. ఈ రూ. 6 వేల కోట్లు మీకు వచ్చిన ఆదాయంలో ఎంత శాతం ? అంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు ఎంత శాతం అని, ఎంత ఎక్కువ పెట్టారు అన్న విషయాలకు పోవడం లేదు. ఇంతకు ముందు ఆర్థిక శాఖా మంత్రిగారిని అడిగాను, మిమ్ములను ఈ రోజు కూడా అడిగాను. చెబుతారా? చెప్పరు. మీరు గడచిన 7 సంవత్సరాలుగా రూ. 6 వేల కోట్లు ఖర్చు పెట్టాము ఇరిగేషన్‌కు సంబంధించి అంటున్నారు. ఇదే 7 సంవత్సరాలలో కర్ణాటక ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు టోటల్ గా ఖర్చు పెట్టారు. మహారాష్ట్ర రూ. 15 వేల కోట్లు ఖర్చు పెట్టిన విషయం అవాస్తవమా? శ్రీహరి గారు మాట్లాడిన మాటలు వింటూ ఉంటే నాకు ఒక సామెత గుర్తు వస్తున్నది.

“ ఏమి చేస్తున్నావమ్మా కోడలా” అని అత్త అడిగితే “ కింద పోసి ఎత్తుకుంటున్నాను” అని కోడలు అన్నదట. గ్రామీణ భాషలో చెప్పాలంటే “ ఒలకబోసి ఎత్తుకుంటున్నాను ” అని అర్థం . గడచిన 6,7 సంవత్సరాలుగా మీ లెక్కల ప్రకారం 6 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు వచ్చిందని మీరు అంటున్నారు. అదే 5 లక్షల 85 వేల ఎకరాలు కొత్త ఆయకట్టు అంటున్నారు.

కానీ మీరు కెనాల్ ఇరిగేషన్‌కు సంబంధించి గడచిన 6 సంవత్సరాలలో రెండున్నర లక్షల ఎకరాలు ఇరిగేషన్ పొటెన్షియల్ తగ్గింది అంటున్నారు. అది మీ నిర్వాకం . అంటే అంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు 1994 సంవత్సరం వరకు ఈ రాష్ట్రంలో క్రియేట్ చేయబడ్డ ఆయకట్టులో ఎనిమిదిన్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఇచ్చారు. అంటే అంతకు ముందు వున్న ఎగ్జిస్టింగ్ ఇరిగేషన్ సిస్టమ్స్ మీరు మేనేజ్ చేసి మీరు చేసుకోలేకపోయారు. అసమర్థతను మీరు చూపించినట్లు కాదా? ఇది మీ అసమర్థత అవునా కాదా? మీరు మాట్లాడే విషయాలు చూస్తే గాలేరు నగరీ , హంద్రీ నీవా, సుజల స్రవంతి కి కానీ సిడబ్ల్యుసి క్లియరెన్స్ లేదు. అవి వచ్చిన తర్వాత చేస్తామంటారు. కానీ సిడబ్ల్యుసి క్లియరెన్స్ ఎస్ఆర్ఎస్పి –2 స్టేజ్ ఫ్లడ్ ఫ్లో కి గానీ వచ్చినా గడచిన 6 సంవత్సరాలుగా ఎందుకు టేకప్ చేయలేదు. వాటికి సంబంధించిన ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి ఎందుకు ఏర్పాటు చేయలేదు? ఏదో ఒక విధంగా అప్పటికప్పుడు మాటలు చెప్పి కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప మీరు రాష్ట్రంలో ఇరిగేషన్ ను నిజంగా డెవలప్ చేసే చిత్తశుద్ధితో లేరని అర్థం అవుతోంది. ఇది యదార్థం అవునా కాదా?

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు :– అధ్యక్షా, నేను ఇరిగేషన్ మీద మాట్లాడుతూ అనేక విషయాలు స్పృశించాను. మంత్రిగారిని సూటిగా సమాధానం ఇవ్వమని అడిగాను. రిక్వెస్ట్ చేశాను. అయినా వారు ఆ విషయాలను స్పృశించలేదు. తెలంగాణా ప్రాంతం వెనుకబడింది . ఇక్కడి ప్రాజెక్ట్‌లకు రాలేదని చెప్పారు. తెలంగాణాకు సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు ఫెసిలిటీస్ కల్పించడంలో మొత్తం అంతా కూడా లిఫ్ట్‌లు చుట్టూ తిప్పుతున్నారు. అలా తిప్పడమే కాకుండా గ్రావిటి ద్వారా చేయడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు ప్రభుత్వం ఏమైనా చేస్తున్నదా అని వారిని అడగడం, వారి దృష్టికి తేవడం జరిగింది . మళ్లీ ఒకసారి దానికి మంత్రి గారిని స్ట్రెయిట్‌గా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి వారు చెప్పారు . నిజామాబాద్ కల్వకుర్తిలకు దేనికీ సిడబ్ల్యు సి క్లియరెన్స్ లేదని వారు చెప్పారు. అష్యూర్డ్ వాటర్ ఎలకేషన్ వుంటే తప్ప ఏజన్సీలు ముందుకు రావు. చిత్తశుద్ధి వుంటే చేయడం జరుగుతుందని వారు చెప్పారు. నిజానికి వారికి చిత్తశుద్ధి వుందా? గతంలో అనేక పర్యాయాలు ఈ విషయం ఇక్కడ చర్చకు వచ్చింది. మంత్రి గారు ఇంతకు ముందు ఇదే సభలో చెప్పారు. ఎస్ఆర్‌బిసి, ఎస్ఆర్ఎస్పి కి కలిపి ప్రపంచ బ్యాంకు లోను వస్తే వాటికి కలిపి దాని మీద జరిగిన తతంగం చెప్పారు.
రా.7.20

అది కొత్త ప్రాజెక్టు కానేకాదు, పార్టు ఆఫ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు అది అమలు చేయడం లేదు. ఇప్పటికే 2,3 దశాబ్దాలు ఆలశ్యం జరిగింది . లిఫ్టులు చుట్టూ తిప్పి బిల్లులు ప్రజల నెత్తిన వేసే గందరగోళం సృష్టించే బదులు గ్రావిటీ ద్వారా ఇచ్చే అవకాశం స్పష్టంగా వుంది. కాబట్టి ప్రాజెక్టు నుంచి సారంగం ద్వారా నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? లేదా? శ్రీశైలం నిర్వాసితులకు కర్నూలు జిల్లాలో వారి అందరికి ఉద్యోగాలు ఇచ్చారు. జి.ఒ. నెం .98 ఇష్యూచేసి 20 సంవత్సరాలు గడుస్తున్నా మహబూబ్‌నగర్ జిల్లా నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. సరైన నష్టపరిహారం రాలేదు. జి.ఒ. నెం .98 వెంటనే ఇంప్లిమెంటు చేస్తారా? చేస్తే ఎప్పటిలోగా చేస్తారు? ఇప్పటికే వారి బ్రతుకు పర్యాయపదంగా మారింది. దీనికి సంబంధించి కూడా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఆర్‌డిఎస్ క్రింద పంటలు ఉన్నాయని 1.9 టిఎంసి వాటర్ ఆల్‌రెడీ వుంది ఒక్క మాట కర్నాటక ప్రభుత్వాన్ని అడిగితే ఆ ప్రభుత్వం నీరు ఇవ్వడానికి సిద్ధంగా వుంది. పంటలను కాపాడండి అని చెప్పి పంటల వివరాలు, విస్తీర్ణ ఎకరాల వివరాలు గ్రామాల పేర్లు చెప్పినా కూడా మంత్రిగారు ప్రస్తావించకపోవడం దురదృష్టకరం . నీరు విడుదల చేయించి పంటలు కాపాడుతారా? లేదా? దయచేసి దాని మీద సూటిగా చెప్పాలని నేను కోరుతున్నాను. అదే విధంగా కాకతీయ కెనాల్‌కు 72 కోట్ల రూపాయలు దానిని పెంచడానికి అని చెప్పి మంత్రిగారు చెప్పారు. కాకతీయకెనాల్ వందలాది కిలోమీటర్లు ఉండేటటువంటిది. దాని క్యారింగ్ కెపాసిటీ ఎల్ఎండి వరకు 11,600 క్యూసెక్కులు డౌన్‌బిలో ఎల్ఎండి 8,600 క్యూసెక్కులు పెట్టారు. వాస్తవంగా ఎక్స్‌పర్ట్స్ చెప్పింది ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. ఎల్ఎండి వరకు ఒర్జినల్‌గా క్యారింగ్ కెపాసిటి 6వేల క్యూసెక్కులు మాత్రమే.

21 వేల క్యారింగ్ కెపాసిటీ ఉన్న నాగార్జునసాగర్ రైట్ కెనాల్ లక్ష్యాలను సాధించలేకపోతున్నప్పుడు 72 కోట్ల రూపాయలతో కాలువను వెడల్పు చేస్తాము అంటే నమ్మగలమా, ఇది వాస్తవమేనా దీని మీద మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు స్వయంగా ఇదే సభలో లైన్ కాస్టు రైతుల నుంచి వసూలుచేయమని చెప్పలేదని హౌస్‌లో అంగీకరించారు. ఇప్పుడు పవర్ మినిస్టరుగారు రైతులే వేసుకోవాలి లేకపోతే మళ్లీ 400 కోట్ల రూపాయలు టారిఫ్ పెంచవలసి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిలో పవర్ మినిస్టర్‌గారు చెప్పిన దానిలో సీరియస్‌గా డిఫరెన్సు వుంది . ముఖ్యమంత్రిగారు నిండు శాసన సభలో ఇచ్చిన వాగ్దానాన్ని ప్రజలకు ఇక్కడ నుంచి ఇచ్చినటువంటి మెసేజ్‌ని, లైన్ కాస్టు వసూలు చేస్తారా ? లేదా ట్రాన్సుకో భరిస్తుందా, దయచేసి స్ట్రెయిట్‌గా చెప్పండి, దానిని గోల్‌మాల్‌చేసే అవసరం లేదు.

సింగరేణి పాఠశాలలకు సంబంధించి కొన్ని పాఠశాలలకు ఒక్క రూపాయికి మాత్రమే ఎకరాల కొద్దీ భూమి ఇచ్చారు. కొన్ని పాఠశాలలు ఎక్కువగా అడిగారు అది భారం అని చెబితే చూస్తామని చెప్పారు. ఆ పాఠశాలలకు సమానంగా ఈ పాఠశాలలకు కూడా వర్తింపచేస్తారా? లేదా?

గత 4,5 సంవత్సరాలుగా గిరిజన తండాలలో, దళితవాడలలో స్ట్రీట్ లైట్సు ఇవ్వడానికి వీలులేదు.ఈ సభలో ఉన్న అందరు శాసన సభ్యులకు తెలుసు. అక్కడ గతంలో ఉండేవి. ఎస్.సి. కాంపొనెంటు పెట్టి ఈయొక్క వీధి దీపాల కోసం ప్రత్యేకంగా దళిత, గిరిజన వాడలకు పోల్సు, కండక్టర్సు ఇప్పించే ఏర్పాటు చేస్తారా? లేదా?

విద్యుత్ సప్లయి గురించి కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చాలా మంది మిత్రులు చెప్పారు. 9 గంటలు ఇన్‌స్యూర్ కావడం లేదు. పంటలు ఎండిపోతున్నాయి, మైసూరారెడ్డిగారు చెప్పినట్టు నిరంతరాయంగా ఇచ్చే ప్రయత్నం చేస్తారా? లేదా? తెలంగాణా ప్రాంత రైతాంగానికి ఇక్కడ ప్రాజెక్టులు లేకపోవడంవల్ల గత్యంతరం లేకపోవడం వల్ల ఎక్కువగా విద్యుత్ వాడుకొంటున్నారు. ఆ వాడకం కమర్షియల్ యూజ్ కాదు కాబట్టి తెలంగాణా రైతాంగానికి ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చే వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తారా? లేదా? దీని మీద సమాధానం కావాలని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రాజెక్టులకు సంబంధించిన విషయంలో మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. కాని మేము అడిగిన క్లారిటీ మాత్రం రాలేదు. దేవాదుల ప్రాజెక్టుకు 2002, జూన్ వరకు నీరు అందిస్తామని చెప్పి ప్రకటించారు అన్నీ పత్రికల్లో వచ్చింది . దానికి కేటాయింపులు లేవు, ఏ రూపంగా సాదిద్దామని అనుకుంటున్నారు. ప్లాన్ కూడా తయారు కాలేదని చెబుతున్నారు, ఇది మోసము కాదా? వెలుగోడు ప్రాజెక్టుకు సంబంధించిన జరిగిన అవకతవకల గురించి తమరి ద్వారా పెద్దగ్రంథం ఇచ్చాను, అవి మీ దృష్టిలోఉన్నాయా? లేదా? చెప్పలేదు. ఇప్పుడు ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి గతం కంటే ఎక్కువ విస్తీర్ణం చేశామని చెబుతున్నారు. వారిని అవమానపర్చాలని, గతంలో ఉన్న ప్రభుత్వాలను పొగడాలని కాదు , శ్రీరామ్‌సాగర్, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులాంటివి వారు ఏమైనా నిర్మించారా? వారు నిర్మించిందల్లా ఆంధ్రదేశానికి 40వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి పెట్టారు. అంతకు ముందు 6 సంవత్సరాలు ఎన్.టి.రామారావు, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కలుపుకొని 13 వేల కోట్ల రూపాయలు అప్పు మాత్రమే . అప్పు అయితే పెరిగిందని, ఇరిగేషన్ అంత పెరగలేదని, అప్పు భారం మోసేది పేద ప్రజలే. నూటికి 70 శాతం ప్రజలే ఆ రేషియోలో పెరగకపోవడానికి కారణం ఏమిటి? అన్నీ పెద్ద ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాము, నీరు ఎక్కువ చేస్తున్నాము చెప్పారు. ఎకనామిక్ సర్వే ప్రకారంగా గతంలో ఉన్నటువంటి వ్యూహ పత్రం విడుదల చేసింది బడ్జెటు కేటాయింపులు సంబంధించింది ఇంత డిఫరెన్సుయేటివ్ ఉండడానికి కారణం ఏమిటి? వారు విడుదల చేసిన వ్యూహ పత్రంలో ప్రజలు ఇరిగేషన్‌కు ఎక్కువ కోరినారని అన్నారని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. ఇరిగేషన్‌కు గత సంవత్సరం

కంటే తక్కువ బడ్జెటు ఎందుకు ఇచ్చారు? ఇది ప్రజలు ఇచ్చిన సూచినను వారు పాటించినట్లా? పాటించనట్లా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది అంటున్నారు. ఉదాహరణ ఒకటి చెబుతున్నాను, 1996 సంవత్సరంలో శ్రీరామ్‌సాగర్‌ప్రాజెక్టుకు
నల్గొండ జిల్లాలో తిరుమలగిరి వద్ద ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసి 1998 సంవత్సరానికి పూర్తి చేస్తామని చెప్పారు. ఇప్పుడు 2002 సంవత్సరంలో ఉన్నాము దానిలో గంటెడు మట్టి తీయలేదు, ఇది మోసమా? కాదా? గోదావరికి సంబంధించిన ఎక్కువ నీరును లిఫ్టు ద్వారా తెలంగాణాలో ఉన్న భూములను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. ఈ సర్వే పూర్తి చేశారా? శివరామకృష్ణయ్యగారు సవివరమైన సర్వేచేసి ప్రభుత్వానికి వివరాలు ఇస్తే , ఆ వివరాలను బుట్టదాఖలు చేసి వాటికి సంబంధించిన ఏరకమైన పనులు చేయలేదు. మంత్రిగారు ఈ శాఖను చేపట్టగానే మా ఎఎంఆర్ ప్రాజెక్టుకు వచ్చారు. వచ్చిన తరువాత అక్కంపల్లి, ఉదయసముద్రం పూర్తి చేస్తామని మా నోముల చెరువు దాకా నీరు వస్తాయని చెప్పారు. తీరాచూస్తే అక్కంపల్లి పూర్తికాలేదు, దానికి సంబంధించిన పత్రాలు అన్నీ తెచ్చిపెట్టాము, ఎవరు తెచ్చిపెట్టానారు అంటున్నారు. మా దగ్గర ఎప్పుడు అంటారు అధ్యక్షా, ఏమని అంటే ఒక భూస్వామి కొడుకు తండ్రి వదిలిపెట్టిన భూమిని అంతా అమ్మి వేసి ఆఖరికి కట్టించిన బంగళాకు కూడా సున్నం వేయకపోతే అందరు తిడుతున్నారు. అందరితిట్లు భ రించలేక దానికి సున్ను వేసినాడు. గల్లా ఎగరేసుకొంటూ తిరుగుతూ సున్నం వేసిన చూడు ఎంత బాగుందని ,ఉన్నది అంతా అమ్మివేసినాడు. వారు వేలాది కోట్ల రూపాయలు అప్పుతెచ్చి ఎస్ఎల్‌బిసి సొరంగం ద్వారా నీరు ఇవ్వడానికి ప్రయత్నం జరగలేదు ఏమి అని అంటే , అటువైపు చూపిస్తున్నారు. వారు చేసిన అప్పు ఎంత? అంతకు ముందు ఉన్న అప్పు ఎంత? సొరంగం మార్గం లేదు.
రా.7.30

శ్రీ నోముల నర్సిం హయ్య: కం. : ఒక మోటారు ఫిట్ చేశాము, ఇంకా మూడు ఉన్నాయి. లిఫ్టులు ఒకటొకటిగా, అంచలంచెలుగా చేస్తామంటున్నారు. దాని లైఫ్ 12 సంవత్సరాలు మాత్రమే. స్వర్గీయ రామరావుగారి పుణ్యమా అని అవి ఇచ్చారు. ఈ పెద్దలు అయితే అవి కూడా ఇచ్చేవారు కాదు. మండలస్థాయి, నియోజకవర్గస్థాయి అధికారపార్టీ నాయకులు మేము అడ్డుపడుతున్నామంటున్నారు. ఉదయసముద్రం పెంచకుండా అయిటిపాములచర్లకు నీరు రావు. అయిటిపాములచర్ల రైతులు అల్లాడుతున్నారు. అక్కడ ఉన్నటువంటి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ఓడిపోయిన ఎమ్.ఎల్.ఎ. తిరుగుతాడు. మంత్రిగారివద్ద మాట్లాడాను, ముఖ్యమంత్రివద్ద మాట్లాడాను అని వచ్చి చెబుతాడు. అయిటిపాములచర్లకు నీరు వెళ్లటంలేదు, ఉల్టా పాసగచర్లకు నీరు వస్తున్నాయని అనేకాసార్లు విజ్ఞప్తులు చేశాము. దయచేసి ఉదయసముద్రం పెంచండి, అప్పుడే మూసీ ప్రాజెక్ట్‌లోకి నీరు పోతుందని చెప్పాము. మీరు రెండున్నర కిలోమీటర్ల కాలువ త్రవ్వుతామని అన్నారు. దానికి షార్ట్ నోటీసులు పిలవమని చెప్పాము. జూన్ నెలలోపల చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఇప్పటికే మార్చ్ నెల అయిపోవస్తున్నది. తరువాత ఏప్రెల్, మే అంటే మధ్యలో రెండు నెలల సమయం మాత్రమే ఉన్నది. దయచేసి మీ మాటలకు కట్టుబడాలి. మాటలు మాత్రం రాష్ట్రం అంతటకూ వెళుతున్నాయి, చేతలు మాత్రం కనబడటంలేదు. పనులు పేపరు మీదనుండి బయటకు వెళ్లటంలేదు. దయచేసి చూడమని చెబుతున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లా నిర్దిష్టమైన ప్రణాళికతో ఎత్తిపోతల పథకాలను తీసుకుని ఆ జిల్లాను రక్షించే పరిస్థితి లేదు. ఉత్తరాంధ్ర ప్రాజెక్ట్‌లకు సంబంధించి మాట్లాడటంలేదు. రైతులను ఆదుకోవటానికి ఈవిధంగా ప్రయత్నిస్తున్నామని చెప్పటంలేదు. ప్రచారం మాత్రం కోకొల్లలుగా అవుతుంది. పనుల జరిపే విషయంలో మాత్రం ''ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు'' ఉంది. కేటాయింపులగురించి ఇంతకుముందే చెప్పాను. మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పలేదు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించి 1997-98లో రూ.101 లక్షలు కేటాయిస్తే రూ.60 లక్షలు మాత్రమే ఖర్చుచేశారు. అది ఇతర దేశాలనుండి తెచ్చిన అప్పు. రూ.40 కోట్లు తెచ్చారు. మొత్తం 45 ఫీట్స్ లోతు ఉండవలసినది ప్రస్తుతం 30 ఫీట్స్‌కు వచ్చింది. డీసిల్టింగ్ చేసి, క్రష్ గేట్స్ అన్నీ రిపెయిర్ చేస్తే తప్ప అక్కడ సిల్ట్ పోయే పరిస్థితి లేదు. ఇది మొత్తం పూడిపోయే పరిస్థితి ఉన్నది. ఇది ఆలోచించాలి. మైనర్ ఇరిగేషన్ మంత్రిగారిని ఒక్క విషయం అడుగుతున్నాను. రూ.17 కోట్లు మాత్రమే ఎక్కువ చేసి గతం కంటే రెట్టింపు సేద్యం నీరు

తెస్తామని చెప్పారు. వారి వద్ద పి.సి. సర్కార్‌లాగా మంత్రదండం ఏమైనా ఉన్నదా అని అడిగుతున్నాను. డబ్బు లేకుండా నీరు ఎట్లా తెస్తారని అడుగుతున్నాను. వారినుండి ఎటువంటి సమాధానం రాలేదు.

సుబ్బారాయుడుగారు మాట్లాడుతుంటే హౌస్ అంతా కోమాలోకి వెళ్లిపోయింది. వారిని ఒక్కటే ఒక్కటి అడుగుతున్నాను. విద్యుత్ పర్చేజెస్‌లలో తక్కువేమీ లేదు. గతంలో మనం 14% ఖర్చుచేస్తే ఇప్పుడు 21%కు పెరిగింది. పి.పి.ఎ.లకు చెల్లించే డబ్బు శాతం పెరుగుతుందిగాని మనం రైతాంగానికి ఇచ్చేది పెరగటంలేదు. మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. మొత్తం ఆంధ్రదేశంలో ఓ.వై.టి. క్రింద 2 లక్షల పైచిలుకు మోటార్స్ ఉన్నాయి. హార్స్ పవర్‌కు వెయ్యి రూపాయిల చొప్పున రైతాంగం పే చేయటం జరిగింది. ఇప్పటివరకు జానెడు వైరుగాని, ఒక్క పోల్‌గాని ఇవ్వలేదు. మేము చే శాము, మేము చేశాము అని అంటున్నారు. గాలికి కుప్ప ఎత్తుకునే పరిస్థితిలాగా తయారైనది. రెండు పోల్స్ మందం సర్వీస్ వైరు పెట్టుకుని రైతులు అల్లాడిపోతున్నారు. మెటీరియల్ ఇవ్వలేదు, ఒకసారి రెక్టిఫై చేసుకోవాలి.

132 కె.వి. సబ్‌స్టేషన్ ఇస్తామని అన్నారు. నా నియోజకవర్గంలోని సాలగౌరార మండలం చిత్తలూరులో గత వారం రోజులనుండి ఎ.డి., ఎ.ఇ.లు రైతుల మాదిరిగా రాత్రులు నిద్రపోవటం లేదు. వారు ఇంటికి వెళ్లి నిద్రపోతే రైతులు వెళ్లి లేపుతున్నారు. అక్కడ లోవోల్టేజ్ సమస్య ఉన్నది. సబ్‌స్టేషన్ కావాలంటూ ఇప్పటివరకు 100కు పైగా లేఖలు వ్రాశాము. మంత్రిగారు అన్నీ చేశానని చెబుతున్నారు, అడిగింది ఒక్కటి చేయలేదు. డి.ఎఫ్.ఐ.డి. ద్వారా కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. 2004 నాటికి వైర్స్, మోటర్స్ మార్చాలి. ఇప్పటికే 2002కు వచ్చాము. ఇది ఎప్పటికి అవుతుంది? మీటర్స్ ద్వారా 40% మాత్రమే కరెంట్ రీడింగ్ వస్తోంది, 60% ఫ్రీగా పోతోంది. శ్వేతపత్రాన్ని విడుదలచేసే ధైర్యం మీకు ఉందా, లేదా? మంత్రులకు పాపం సమాధానం దొరకదు కాబట్టి మంటలు ఎత్తుతున్నారు. ''మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి, చేతలు మాత్రం గడపలు దాటటంలేదు''. ప్రభుత్వాన్ని పొగడటం, వారిని వారు పొగుడుకోవటం కాకుండా రైతాంగాన్ని ఆదుకోవాలి. ''ఆత్మస్తుతి పరనింద'' తప్ప మరొకటి వారికి తెలియదు. నేను అడిగినవాటికి క్లియర్ క్లారిఫికేషన్స్ ఇవ్వాలని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ కె. హరిబాబు(విశాఖపట్నం-1): నలుగురు మంత్రులకు సంబంధించిన క్లారిఫికేషన్స్ అడగబోతున్నాను. మొదటగా విద్యుత్‌శాఖా మంత్రిగారికి విషయాలు మాట్లాడతాను. క్రాస్ సబ్సిడైజేషన్ మీద నాకు అవగాహన లేదని మాట్లాడారు. ఒక్క విషయం అడుగుతున్నాను. ఈ సంవత్సరం రాష్ట్రంలో దాదాపు 47,000 మిలియన్ యూనిట్లు విద్యుత్‌ను మనం సరఫరా చేస్తున్నాము. మీరు ఈ యూనిట్లను ఎంత ధరకు కొనుగోలు చేస్తున్నారు? ఎంత మీకు ఖర్చవుతుంది? ఏయే అవసరాలకు మీరు వీటిని సరఫరా చేస్తున్నారు? ఎంత వసూలు చేస్తున్నారు? ఏ రకంనుండి ఏ రకానికి మీరు క్రాస్ సబ్సిడి ఎంత ఇస్తున్నారు? ఇది మాకు అవగాహన కల్పించండి, ఆ వివరాలు చెప్పండి, ఆ వివరాలు ఇవ్వండని అడిగాను. మీరు చెప్పలేదు. మంత్రిగారు మాట్లాడుతూ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లాసెస్, ఎనర్జీ ఆడిట్‌ను సెంట్రలైజ్డ్‌గా హెడ్‌క్వార్టర్స్ ఆఫ్ ఎ.పి., ట్రాన్స్‌కోలో చేస్తున్నామని చెప్పారు. ఆ వివరాలు ఏవి? గతంలో ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఎంత ఉన్నాయి? మీరు ఎనర్జీ ఆడిట్ మొదలు పెట్టిన తరువాత సిస్టమ్ లాసెస్ ఎంతవరకు తగ్గించగలిగారు? ఈనాడు అవి ఏమేరకు ఉన్నాయి? ఆ వివరాలు మీరు సభకు ఇచ్చారా? ఈస్ట్రన్, సదరన్, సెంట్రల్, నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూటరీ కంపెనీస్ అయిన తరువాత ఎనర్జీ ఆడిట్ నిర్వహించటం జరుగుతోందని, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లాసెస్ మరియు ఎల్.టి.కి సంబంధించి ఆడిట్ చేస్తున్నామని చెప్పారు. ఎంత లాసెస్ ఉన్నాయి? డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లాసెస్ ఎంత? 40% ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, కమర్షియల్ లాసెస్ ఉన్నాయని మంత్రిగారు గతంలో చెప్పారు. రెండు సంవత్సరాలనుండి తీసుకున్న మెరుగైన చర్యల ద్వారా ఈ శాతాన్ని ఎంతమేరకు తగ్గించగలిగారు? ఈ శాతాన్ని తగ్గించగలిగితే, ఈ లాసెస్ తగ్గించగలిగితే దానియొక్క ఫలితాన్ని వినియోగదారులకు ఎంత ఇవ్వబోతున్నారు?
రా.7.40

రాష్ట్ర ప్రభుత్వం యొక్క బడ్జెట్ మీద పడే సబ్సిడీ భారాన్ని ఎంతవరకు తగ్గించగలుగుతున్నారు? ఆ భారాన్ని వినియోగదారులకు తగ్గిస్తారా? అలా తగ్గించగలిగితే ఏమేరకు తగ్గించగలరో చెప్పగలరు. మా ఉత్తరాంధ్ర ప్రాంతంలో డిస్ట్రిబ్యూటరీ కంపెనీస్ 80% పైగా మీటర్డ్ యూనిట్స్‌పైన డబ్బులు వసూలుచేస్తున్నారు. మా ప్రాంత ప్రజలు విద్యుత్‌శాఖతో సంపూర్ణంగా సహకరించటంవలన వారికి మెరుగైన సేవలను అందించటం కొరకు మా ప్రాంత డిస్ట్రిబ్యూటరీ కంపెనీలకు స్వయంప్రతిపత్తిని ఇచ్చే ఆలోచన చేస్తారా? దానివల్ల మెరుగైన సేవలను వినియోగదారులకు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారా? ఎప్పుడో రెండు సంవత్సరాల క్రితం మీటర్డ్ యూనిట్స్ 41 % ఉందని చెప్పారు. ఈ సంవత్సరం మీరిచ్చే47,000 మిలియన్ యూనిట్స్ విద్యుత్‌లో మీటర్డ్ యూనిట్స్ ఎంత శాతం ఉన్నాయి? రెండు సంవత్సరాల క్రితం ఉన్న 41% కంటే మెరుగుపరచుకోగలిగారా, లేదా? మెరుగుపరచుకున్నట్లయితే ఈ మీటర్డ్ యూనిట్స్ ద్వారా వచ్చే లాభాన్ని వినియోగదారులకు అందించటానికి సబ్సిడీలో ఎంత తగ్గిస్తారు? ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని శాసనసభ్యులకు క్లారిఫై చేయవలసిన అవసరం ఉన్నది. ఈరోజు సంస్కరణలకు మద్దతు పలికేవారిలో నేను మొట్టమొదటివాడను. సంస్కరణలను అమలుపరచటంద్వారా విద్యుత్‌శాఖ పనితీరును మెరుగుపరచి తద్వారా వినియోగదారులకు మేలు జరగాలనే ఆశ ఉన్నవాడిని నేను. సంస్కరణల ద్వారా వినియోగదారులకు మేలు కలగటంలేదు. సంస్కరణల మూలాన ఈ విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయన్న భావన ప్రజలకు కలగకూడదని ఈ వివరాలు అడుగుతున్నాను. సంస్కరణలకు విఘాతం కలుగకూడదని ఈ వివరాలు నేను అడుగుతున్నాను. దయచేసి విద్యుత్ శాఖ మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఇక మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించి లక్ష రూపాయలు అంతకంటే పైబడిన విలువగల పనుల వివరాలు తెలిపే ఒక పుస్తకాన్ని మంత్రిగారు ఇచ్చారు. లక్షల రూపాయల విలువచేసే పనులకు మీరు వేల రూపాయలు మాత్రమే కేటాయించటంవల్ల ఏమైనా ఫలితాలు ఉంటాయనుకుంటున్నారా? మీవద్ద డబ్బు లేకపోతే ఉన్న డబ్బుతోనే కొన్ని పనులనైనా సంపూర్ణంగా చేయగలిగే పనులను చేపట్టండి. ఇక సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి గారికి సంబంధించిన విషయం గురించి మాట్లాడతాను. ఆప్‌కాస్ట్ ద్వారా మెడిసినల్ ప్లాంట్స్ పెంపకం లాంటి చాలా కార్యక్రమాలు తీసుకుంటామన్నారు. మెడిసినల్ ప్లాంట్స్ అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ రోజు చాలా కంపెనీలు ఈ మెడిసినల్ ప్లాంట్స్ పెంచితే ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి అందరి చేతా పెంచేలా చేస్తున్నారు. కాని మార్కెటింగ్‌కు వచ్చేటప్పటికీ సరియైన ప్రోత్సాహం లేకుండా పోతున్నది. కాబట్టి మీ ఆప్‌కాస్ట్ ద్వారా ఏ రకమైన మెడిసినల్ ప్లాంట్స్ పెంచాలనుకుంటున్నారు? వాటి యొక్క ఆదాయమార్గాలను కూడా ఆలోచించి అప్రాప్రియేట్ మెడిసినల్ ప్లాంట్స్ పెంచడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి నేను చెప్పాను. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిందే. తెలంగాణాను అభివృద్ధి చేయవలసిందే. అదేవిధంగా రాయలసీమను అభివృద్ధి చేయవలసిందే. ఇందులో ఎవరూ అభ్యంతరపెట్టవలసిన అవసరం లేదు. అదేవిధంగా కోస్తా విషయంలో కూడా మీరు చర్యలు తీసుకోవలసిన అవసరముంది. జంజావతి ప్రాజక్టు కాని, వంశధార ఫేజ్–వన్ ఆఫ్ స్టేజ్ టు కాని వాటి గురించి కూడా పట్టించుకోవలసిన అవసరముందని నేను మనవిచేస్తున్నాను. కోస్తా ఏరియాలోని క్రిష్ణా డెల్టాను కూడా స్థిరీకరించే ఏర్పాట్లు చేయవలసిన అవసరముందని కూడా గుర్తు చేస్తున్నాను. క్రిష్ణా, గుంటూరు, ప్రకాశం ఏరియాలోని డెల్టా భూములను సస్యశ్యామలం చేసే పులిచింతల బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకోకపోతే.... అది అభివృద్ధి చెందిన ప్రాంతమని దాని గురించి పట్టించుకోకపోతే.. క్రిష్ణా, గుంటూరు జిల్లాలను ఎడారి ప్రాంతాలుగా మారిపోయే ప్రమాదం నుండి కాపాడవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజున పోలవరం ప్రాజక్ట్ ద్వారా గోదావరి నీటిని ఇవ్వాలన్న ప్రజల కోరికను కూడా తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను. విశాఖపట్నం యొక్క త్రాగునీటి అవసరాలకు కాని, పారిశ్రామిక అవసరాలకు గాని కావలసిన నీటి సరఫరాకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. చివరిగా మంత్రి గారిచ్చిన పాలసీ స్టేట్‌మెంట్ ప్రకారం ప్రాజక్టులు టేకప్ చేయాలంటే వాటికి లక్షా 50 వేల కోట్ల రూపాయలు కావాలి. అవి పూర్తి కావాలంటే వంద సంవత్సరాలు పడుతుంది. ఈ వనరులను సేకరించాలంటే ప్రభుత్వం వద్ద అన్ని వనరులు లేవు కాబట్టి ప్రయివేట్

పెట్టుబడులను సేకరించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? మరి ఏవిధంగా ఈ వనరులను సేకరిస్తారో తెలియజెయాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్యానల్ స్పీకర్ శ్రీ ఎమ్.వి.కృష్ణా రావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ జి.జయపాల్ యాదవ్(కల్వకుర్తి): అధ్యక్షా, ఈ మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ మరియు పవర్ మినిస్టర్లకు సంబంధించిన అంశాలతో మా మహబూబ్‌నగర్ జిల్లా ఎక్కువగా ముడివడి వుంది. ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లా అతి పేద జిల్లా. పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. ఎప్పుడూ కరువు కాటకాలతో సతమతమయ్యే జిల్లా. కాబట్టి మా జిల్లా సమస్యలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకురావడానికి నాకు ఎక్కువ టైమ్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

ఛైర్మన్: జయపాల్ యాదవ్ గారూ, ఇంకా 20 మంది మాట్లాడవలసిన వారున్నారు. రెండు నిమిషాలకంటే ఎక్కువ టైమ్ తీసుకోకుండా త్వరగా పూర్తి చేయండి.

శ్రీ జి.జయపాల్ యాదవ్: అధ్యక్షా, మా జిల్లా పూర్తిగా వెనుకబటిన జిల్లా కాబట్టి ముఖ్యమంత్రి గారు కాని, సంబంధిత మంత్రులు కాని మా జిల్లా మీద ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అందుకు మా జిల్లా తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.అదేవిధంగా మా జిల్లాకు సంబంధించిన పెండింగ్ఇరిగేషన్ ప్రాజక్టుకులకు సంబంధించి ప్రస్తావించి తెలుగుగంగ ప్రాజక్టును ఏవిధంగానైతే సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ లేకున్నా పనులు చేపట్టడం జరిగిందో ఆవిధంగా వాటిని పూర్తి చేస్తామని ఇరిగేషన్ మంత్రి గారు ప్రకటించడం చాల సంతోషం. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఈ ప్రాజక్టులన్నిటినీ పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా మా జిల్లాకు సంబంధించిన మంత్రులు, శాసనసభ్యులు కలిసి ఈ ప్రాజక్టులన్నిటిని తక్కువ ఖర్చుతో పూర్తి చేసేవిధంగా ఒక ప్రయివేట్ ఏజన్సీతో సర్వే చేయించి ఆ సర్వే రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఆ ప్రాజక్ట్ రిపోర్టును ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి వాటి నిర్మాణానికై వెంటనే చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ఆ ప్రాజక్టులకు సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ లేదు కాబట్టి నబార్డు, ఎ.ఐ.బి.పి. ద్వారా కాని లేకుంటే స్టేట్‌ఫండ్స్‌ను కనీసం ఒక్కొక్కదానికి 50 నుండి వంద కోట్ల రూపాయల వరకు కేటాయించి వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజక్టుల ద్వారా జిల్లాలో కేవలం సాగునీరే కాకుండా సుమారు 500 గ్రామాలకు త్రాగునీరు అందించే అవకాశముంది కాబట్టి వీటిని సత్వరమే చేపట్టవలసిన అవసరముంది. అదేవిధంగా మా పాలమూరు జిల్లాలో ఏటా పది లక్షల మంది జీవనోపాధి కోసం వలసలు పోతూ మా జిల్లా ప్రపంచాన్ని ఆకర్షించింది. అటువంటి ఈ జిల్లాలో కూడా ఇరిగేషన్ ప్రాజక్టులను సత్వరమే పూర్తి చేయడానికి మాధవరెడ్డి ప్రాజక్టు మాదిరిగానే అధికారులతో మరియు శాసనసభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా మైనర్ ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించి అమ్రబాద్ మండలంలోని మన్యంవారిపల్లి కానుగచెరువు కుమ్మరోనిపల్లి గ్రామంలో గలపెద్దచెరువు మాదారం తెగిపోయింది. వాటిని ఇకమీదట తెగిపోకుండా శాశ్వత మరమ్మతులు చేయించవలసిన అవసరముంది. అదేవిధంగా మిడ్జిల్ మండలంలోని సహదేవ సముద్రం ఫీడర్ ఛానల్ మంజూరు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. దానిని వెంటనే మంజూరు చేయించాలని కోరుతున్నాను. ఇక పవర్ మినిస్టర్ గారికి సంబంధించి మా జిల్లాలో ప్రతిపాదించిన 33/11 కె.వి., 132/11 కె.వి., 220 కె.వి., అదేవిధంగా 400 కె.వి. సబ్ స్టేషన్లను, పవర్ స్టేషన్లను వెంటనే మంజూరు చేసి మా జిల్లాను లోవోల్టేజి సమస్య నుండి శాశ్వతంగా విముక్తులు చేయవలసిందిగా కోరుతున్నాను.

నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

రా 7.50

శ్రీ కె. దయాకర్ రెడ్డి(అమరచింత)ః అధ్యక్షా, చాలా సంతోషం . గత 50 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకుల నిర్లక్ష్యానికి గురైన మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నటువంటి చిన్న, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రికి మరియు ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. నిన్న గాక మొన్న మన్నెవాగు డైవర్షన్ ఛానల్‌కు ఆర్డర్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . అయితే మంత్రిగారు స్పష్టంగా కొన్ని విషయాలు చెప్పలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి ఆ జిల్లా మంత్రులు, శాసనసభ్యులతో ఒక కమిటీ వేస్తామని చెప్పారు, అయితే ఒక నిర్దిష్టమైన ప్రణాళిక గాని, ఎప్పటిలోగా ఆ కమిటీని వేస్తారని గాని, ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టులన్నింటినీ స్థిరీకరించడం జరుగుతుందని గాని వారు చెప్పలేదు. ఎలిమినేటి మాధవరెడ్డిగారి కెనాల్‌కు సంబంధించి ఒక కమిటీ వేసి ఏ పద్ధతిలో చేశారో, ఆ విధంగా కూడా వీటిని చేస్తామని మంత్రిగారు చెప్పలేదు. మంత్రిగారు ఒక చిన్న మాట కూడా మరిచిపోయినట్లున్నారు. వారు చెప్పినటువంటి ఏ ప్రాజెక్టులకు గాని, ఇక్కడ చర్చలు జరుగుతున్న చాలా ప్రాజెక్టులకు గాని నికరమైన జలాలు లేవు. ఒక అమరచింత నియోజకవర్గంలో వున్నటువంటి కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు మాత్రమే 2.84 టిఎంసిల నికర జలాలున్నాయి. 1956లో ఈ ప్రాజెక్టు ను ప్రారంభించినప్పటికీ మొత్తం పదిహేడు సార్లలో ఏడు సార్లు మాత్రమే నీరు వచ్చింది, పది సార్లు నీరు రాలేదు. అక్కడ వున్నటువంటి 15వేల ఎకరాల ఆయకట్టు ఈరోజు వరకు కూడా పూర్తిగా గాని, సగంగాని, 25శాతం గాని స్థిరీకరణకు నోచుకోలేదు. అలాంటి పరిస్థితుల్లో ఎల్లోకేటెడ్ వాటర్‌ను అమరచింతకు 40, 50 కిలోమీటర్ల దూరంలో పారుతున్న కృష్ణా నది జలాలను ఎత్తిపోతల ద్వారా సాధించడానికి అక్కడ వున్న రైతులు గాని వనపర్తి నియోజకవర్గం రైతులు గాని, ఆనాడు శాసనసభ్యులుగా వున్న రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు గాని, ఈనాడు శాసనసభ్యులుగా వున్న చిన్నారెడ్డిగారు గాని, నేను గాని ప్రయత్నం చేస్తున్న పరిస్థితుల్లో, మంత్రిగారు ఈ కోయిల్ సాగర్ గురించి ఏమీ చెప్పలేదు. దయచేసి ఈ ప్రాజెక్టుకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, నాగార్జునసాగర్ మెయిన్ కెనాలు నిర్మాణ సమయంలో చోటుచేసుకున్న అవకతవకల వల్ల కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఖమ్మం , నల్గొండ జిల్లాల్లో చివరి భూములకు చెందిన రైతాంగాని కోట్ల రూపాయల నష్టం జరిగింది. కెనాలు లైనింగ్ కోసం, మోడ్రనైజేషన్ కోసం మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఏ సంస్థల నుంచి నిధులు తీసుకొస్తున్నారు? మంత్రిగారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా పులిచింతల రిజర్వాయర్ రాజకీయ కారణాల వల్ల గాని, ఏదైనా ప్రాంతీయ కారణాల వల్ల గాని రాకపోవడం వల్ల రైతాంగం చాలా ఇబ్బందులు పడుతోంది. నాగార్జునసాగర్‌లో రైట్, లెఫ్ట్ కెనాల్స్ క్రింద గ్యారంటీగా జూన్‌లో నీరు తీసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి, వెంటనే పులిచింతల ప్రాజెక్టు నిర్మాణ పనులు మొదలు పెట్టడానికి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని వంశధార రెండవ దశ ఇంటర్ స్టేట్ ప్రాబ్లం వల్ల ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం దాని మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టినప్పటికీ ఆ కార్యక్రమం జరగడం లేదు. అసలు ఒరిస్సా, ఆంధ్ర సరిహద్దుల్లో వుండే ఆ సమస్య ఎంతవరకు పరిష్కారం జరిగింది? అది జరగని పక్షంలో ప్రత్యామ్నాయంగా మన రాష్ట్రానికి సంబంధించిన ప్రాంతంలో ప్రత్యేక రిజర్వాయర్‌ను ఏర్పాటు చేసి తద్వారా ఈ రైతాంగానికి మేలు చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా?

అలాగే విద్యుత్ శాఖా మంత్రిగారిని రెండు విషయాలు అడుగుతున్నాను. ఇంతకుముందే గౌరవ సభ్యులు హరిబాబు గారు చెప్పారు. ఉత్తర ఆంధ్ర ప్రాంతంలో గల విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో వాడుతున్న ప్రతి యూనిట్‌కు

కూడా బిల్లుల చెల్లింపు జరుగుతోంది. కాని మేము చాలా ఇబ్బందుకు గురవుతున్నాం . రాష్ట్రంలో ఒక్కొక్క జిల్లాలో 220 కెవి సబ్‌స్టేషన్స్ రెండు, మూడున్నాయి. ఎంత అన్యాయమంటే, శ్రీకాకుళం జిల్లాలో ఒక్క 220 కెవి సబ్‌స్టేషన్ కూడా లేదు. చాలా అన్యాయం జరుగుతోంది కాబట్టి మంత్రిగారు ప్రత్యేకమైన దృష్టిని పెట్టి వెంటనే శ్రీకాకుళం జిల్లాకు ఒక 220 కెవి సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో తీరప్రాంతం ఎక్కువగా వుంది. మత్స్యకారుల గ్రామాలు ఎక్కువగా వున్నాయి. ఆ గ్రామాల్లో 20, 30 సంవత్సరాల క్రితం వైరింగ్ చేశారు, అవి సముద్రం గాలికి తెగిపోయి అక్కడి ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి దానికి ప్రత్యామ్నాయంగా ఒక ప్రాజెక్టును మంజూరు చేసి, శ్రీ కాకుళం జిల్లాలోని మత్స్యకారుల గ్రామాలన్నింటిలో కూడా వైరింగ్ మార్చే కార్యక్రమం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. మా జిల్లా ప్రజలంతా మంచి వారు, బిల్లులు సక్రమంగా చెల్లిస్తున్నారు కాబట్టి ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి దీన్ని చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

రా.8.00

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః అధ్యక్షా, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు చాలా డీటెయిల్డ్‌గా జవాబు చెప్పారు. అయితే వారి సమాధానంలో ఒక ప్రధానమైన అంశాన్ని ప్రస్తావించలేదు. గోదావరి వాటర్ యుటిలైజేషన్ విషయంలో ప్రత్యేకంగా చెప్పడం వారు మరిచపోయినట్లున్నారు. మీరు గవర్నర్ ప్రసంగంలో క్లియర్‌గా చెప్పారు. గోదావరిపై వున్న అన్ని ప్రాజెక్టులను కూడా జాతీయ ప్రాజెక్టులుగా డిక్లేర్ చేయడానికి రెలెంట్‌లెస్‌గా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ కూడా నేషనల్ ప్రాజెక్టులుగా డిక్లేర్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం దగ్గర ఎన్ని మాసాలు, సంవత్సరాల సమయం తీసుకుంటారు? ఆ ప్రయత్నం వల్ల ఫలితాలు రాకపోతే మీరు ఆల్టర్నేటివ్ మెజర్స్ ఏమి తీసుకుంటున్నారు? ఆ మెజర్స్ చేపట్టగలుగుతారా? రెండవదేమంటే గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీకి సంబంధించి ముఖ్యమంత్రిగారి ఛైర్మన్‌షిప్‌లో మీరు ఒక కమిటీని ఏర్పాటు చేశారు, ఆ కమిటీలో సంబంధిత శాసనసభ్యులను సభ్యులుగా తీసుకుంటారా?

శ్రీ సన్యాసి అప్పల నాయుడు(గజపతినగరం)ః అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని నా నియోజకవర్గంలో ఆంధ్ర రిజర్వాయర్ క్రింద 14 గ్రామాలలో నాలుగువేల ఎకరాలకు నీరు ఇచ్చే హైకెనాల్ గురించి ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుందా? లేదా? రెండవది, సుమారు కోటి రూపాయలు ఖర్చు పెడితే 14 గ్రామాలలో నాలుగువేల ఎకరాలకు నీరు ఇచ్చే కాలువను, ఒర్జినల్ ఎస్టిమేట్‌లో రూ. 42కోట్లు ఖర్చు పెట్టినపుడు ఎందుకు దాన్ని చేర్చలేదు? అంతేగాకుండా రూ. 42కోట్లు ఖర్చు పెడితే కేవలం 2700 ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చింది. కాని ఇప్పుడు కేవలం కోటి రూపాయలు ఖర్చు పెడితే నాలుగువేల ఎకరాలు సాగులోకి వస్తుంది. అటువంటి దాన్ని ఒర్జినల్ ఎస్టిమేట్‌లో ఎందుకు చేర్చలేదు? మూడవదేమంటే, గత శాసనసభ సమావేశాలలో ప్రశ్న రూపంలో అడిగినపుడు అప్పటి మంత్రివర్యులు మండవ వెంకటేశ్వరరావుగారు దీన్ని రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు తీసుకున్న చర్యలేమిటి? ఈ సంవత్సరం డిమాండ్స్‌లో గౌరవ సభ్యులు వరద రామారావుగారు మాట్లాడుతూ దీని గురించి ప్రస్తావించారు. మంత్రిగారు దానికి సంబంధించి ఏ రకమైన సమాధానం ఇవ్వలేదు. కాబట్టి ప్రభుత్వ తాలూకు చిత్తశుద్ధిపై మాకు అనుమానంగా వుంది. మాకు న్యాయం చేయవలసిన అవసరం వుంది. బడ్జెటులో కేటాయింపులు ఏమీ చేయలేదు. నీరు వదలే సమయంలో ముఖ్యమంత్రిగారు సభలో హామీ ఇచ్చారు, దాని మీద చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. జగన్మోహన్ రావుః అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రిగారికి సంబంధించినది. తోటపల్లి బ్యారేజీ కమ్ రిజర్వాయర్ గురించి ఇక్కడ చాలాసార్లు చర్చ జరిగింది. ఆ బ్యారేజీని కట్టి తొంభై సంవత్సరాలు అయిపోయింది, దాని లైఫ్ అయిపోయింది, ఏమైనా వరదలు వస్తే కొట్టుకపోతుంది. అరభై వేల ఎకరాలు దాని క్రింద సాగు అవుతోంది. మీరు ఎప్పటిలోగా దానికి సంబంధించిన పనులు ప్రారంభించి పూర్తి చేస్తారు?

చిత్రకోట – బొడ్డువలస రిజర్వాయర్‌కు గౌరవనీయులైన కె. ఇ. కృష్ణమూర్తిగారు మైనర్ ఇరిగేషన్ మంత్రిగా వున్నపుడు గ్రాంటు ఇవ్వడం జరిగింది. దానికి ఒక చుక్క నీరు కూడా రావడం లేదు. ఆ ప్రక్కన వున్న వీఆర్ఎస్ నుంచి కాలువను త్రవ్వి దానికి నీరు ఇచ్చే ఏర్పాటు చేస్తారా? పార్గన్ ఆనకట్ట మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు . ఇది నా నియోజకవర్గం క్రిందకు వస్తుంది. దాని లెఫ్ట్ సైడ్ కెనాల్ ర్‌బేస్ పూర్తిగా 1990లో కొట్టుకపోయింది. ఇంతవరకు దానికి సంబంధించి అతీగతీ లేదు. దాన్ని చేస్తారా?

మరొక విషయం పవర్ మినిష్టర్‌గార్కి సంబంధించింది. విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ఎపాయింట్‌మెంటు విషయంలో మీరు స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వలేదు. వారిని ఎక్కడ పెట్టాలన్నది సమస్యగా వుంది, మీరు నియోజకవర్గంలో శాసనసభ్యులు ఛైర్మన్‌గా ఒక కమిటీని పెట్టారు, ఆ అధికారం వారికి ఇస్తారా? 35 సంవత్సరాలు దాటిన వారికి అవకాశం వుందా? లేదా? ఈ రెండు విషయాలు చెప్పండి.

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి(రాయదుర్గ్)ః అధ్యక్షా, ఇంతకుముందు మంత్రిగారు మాట్లాడుతూ పిఏబిఆర్ ప్రాజెక్టు గురించి చెప్పారు. దానికి కావలసిన విషయాలన్నింటినీ చెప్పారు గాని పది టిఎంసి ల నీటిని కేటాయించే విషయం మాత్రం చెప్పలేదు. దయచేసి ఆ నీటి కేటాయింపు గురించి చెప్పాలి. రెండవదేమంటే, ఫ్లడ్‌ఫ్లో కెనాలు విషయం అసలు ప్రస్తావనకే రాలేదు. ఇంతకుముందు చాలా సార్లు రెప్రజెంట్ చేశాం, కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆ కార్యక్రమం తీసుకుంటామన్నారు కాని దాన్ని చేయలేదు. దాని గురించి కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను. మూడవది, మొన్న మేము కమిటీ టూర్‌లో తమిళనాడుకు వెళ్లాం . అక్కడ నిరవధికంగా ఒక రోజుకు పధ్నాలుగు గంటలు రైతులకు కరెంటును ఉచితంగా ఇస్తున్నారు. కనీసం మన రాష్ట్రంలో సబ్సిడీ రేట్ల క్రింద ఇచ్చే తొమ్మిది గంటలపాటు కరెంటైనా నిరవధికంగా, లో ఓల్టేజీ లేకుండా, తొమ్మిది గంటల సమయంలో అయిదారు సార్లు పోకుండా, ఇంటరప్షన్స్ లేకుండా ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా? దయచేసి విద్యుత్ శాఖా మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఇరిగేషన్ మినిష్టర్ గారికి చిన్న రిక్వెస్ట్ ఏమంటే, ఈరోజు మన దగ్గర కొన్ని వందల టిఎంసిల నీరు సముద్రం పాలవుతోంది. వాటిని వినియోగించుకోవాలంటే మనకు కొన్ని వేల కోట్ల రూపాయలు కావాలి. ప్రజల దగ్గర, బ్యాంకుల దగ్గర డబ్బు వుంది. దాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రైవేటు పార్టీస్ తరపున కెనాల్స్ గాని, ట్యాంక్స్, ప్రాజెక్టులు గాని తీసుకొచ్చి దాని వల్ల ఇరిగేషన్ పెంచి ఈ దేశ సంపద పెంచడం కోసం, ఆ దిశలో చర్చ ఒకటి మొదలు పెట్టండి. సాధ్యాసాధ్యాలను మనం చర్చిస్తే బాగుంటుంది. సపోర్టు చేస్తున్నామా, అపోజ్ చేస్తున్నామా అనేది కాకుండా డిస్కస్ చేస్తే, ఎక్స్‌పర్ట్స్ దీంట్లో అభిప్రాయాలు చెబుతారు. మంచి చెడులు బయటకు వస్తాయి. అటువంటి చర్చ ప్రారంభం చేయడానికి ఇబ్బంది వుందా? అటువంటి చర్చను ప్రారంభించాలని కోరుతున్నాను.

One line question to Hon'ble Minister for Energy - Sri. Subbarayudu. వారు ఇప్పుడు వేస్తున్న భారం కంటె అధికంగా రేపు ఏప్రిల్ ఫస్ట్ నుంచి ప్రజల మీద భారం మోపడం లేదు, విద్యుత్ ఛార్జీలను పెంచమని వాగ్దానం చేస్తారా?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ఈ డిమాండ్స్‌లో 50వేల పంపు సెట్ కనెక్షన్స్ ఇస్తామని చెప్పారు. థెఫ్ట్ క్రింద సరెండర్ చేసుకున్న వాటిల్లో 2.57 లక్షల కనెక్షన్స్ ఇస్తామన్నారు. ఈ 50వేలల్లో ఎన్ని రిలీజ్ చేశారు? అదే విధంగా ఈ 2.57లక్షల్లో ఎన్ని రిలీజ్ చేశారు. ఏదైతే మెటీరియల్ కాస్ట్ ఒక్కొక్క పోల్‌కు రూ. 6500 లు అవుతోందో, దాన్ని రైతు భరించినపుడు అది రైతు సొంతం అవుతుందా? లేక మీకు వస్తుందా? కాలిపోయిన 48 గంటల్లో ట్రాన్స్‌ఫార్మర్స్‌ను పెడతామని అంటున్నారు, 48 గంటలు కాదు, 96 గంటల తర్వాత పెట్టకుంటె రైతుకు నష్టపరిహారం ఇవ్వడానికి మీరు సిద్ధంగా వున్నారా? ఎండ్ ఆఫ్ ది ఇయర్‌లో ఎక్సెస్ పవర్ వస్తుందని అంటున్నారు, రైతులకు 18గంటల పాటు కరెంటును ఇవ్వడానికి మీరు రెడీగా వున్నారా? లేక ఎక్కువ డబ్బు వచ్చే ఇండస్ట్రీస్‌కు గాని, లేదా అన్ ప్రొడక్టివ్ యాక్టివిటీ అయిన డొమెస్టిక్ కన్‌జమ్షన్‌కు ఇవ్వడానికి వున్నారా?

శ్రీ వి. వరదరామారావు( తెర్లాం)ః అధ్యక్షా, నేను ఇరిగేషన్ డిమాండ్స్‌లో ప్రస్తావించి విషయానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. పారజ్ ఆనకట్ట క్రింద నా నియోజకవర్గంలో వస్తున్న రైట్‌సైడ్ కెనాల్‌కు గత 20 సంవత్సరాల నుంచి నీళ్లు రావడం లేదు. అక్కడ మూడు నాలుగు సంవత్సరాలు వరుసగా కరువు బారిన పడ్డారు. దాని మీద 1994-99 వరకు రూ. 70లక్షలు ఖర్చు చూపించారు, అది వాస్తవం అని గాని, నీరు ఇస్తామని గాని ఏమీ చెప్పలేదు మంత్రిగారు. తోటపల్లి రిజర్వాయర్ క్రింద, వరుసగా ఏళ్ల తరబడి కరువు బారిన పడుతున్న జిల్లాలో, 1.20 లక్షల ఎకరాలను సాగులోకి తేవడానికి రూ. 400 కోట్లు ప్రాజెక్టుకు శాంక్షన్ అయిందన్నారు. దాని ప్రస్తావన ఏమీ చేయలేదు. మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎం . ఎస్. పార్థసారధి(కదిరి)ః అధ్యక్షా, బడ్జెటులో చూస్తే, రాయలసీమకు మరొకసారి అన్యాయం జరుగుతోందనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఇంతవరకు రాయలసీమ ప్రాజెక్టులకు సంబంధించి అటు కాంగ్రెస్ పరిపాలనలోగాని, ఇటు తెలుగుదేశం ప్రభుత్వం లో గాని కేటాయింపులు మాత్రం జరిగాయి గాని దానికి సరైన ఖర్చు మాత్రం జరుగలేదు. దీనికి సంబంధించి ఒక ఉదాహరణ చెప్పాలనుకుంటున్నాను. హంద్రీ-నీవా ప్రాజెక్టుకు సంబంధించి 1992-93లో కాంగ్రెస్ హయాంలో రూ. 9కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 82 లక్షలు మాత్రమే ఖర్చు చేశా. 93-94లో రూ. 10కోట్లు కేటాయించి రూ. 1కోటి మాత్రమే ఖర్చు చేశారు. 94-95లో రూ. 9కోట్లు కేటాయించి రూ. 1.16కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అదే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత 96-97లో రూ. 250కోట్లు కేటాయింపులు చేసి రూ. 1.73కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈవిధంగా చూస్తే ఇప్పటి వరకు అంటే 1992 నుంచి 2001 వరకు హంద్రీ నీవాకు రూ. 615కోట్లు కేటాయిస్తే, ఇప్పటి వరకు ఖర్చు పెట్టింది రూ. 18కోట్లు మాత్రమే . మా ప్రాంతంలో హంద్రీ-నీవా, గాలేరు-నగరి, గురు రాఘవేంద్ర కాలువ, ఇందిరా ప్రియదర్శిని, జరికోన, జిల్లేడుబండ, వెలిగోడు ప్రాజెక్టులు వున్నాయి. హంద్రీ-నీవా ప్రాజెక్టుకు స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు 1989లో శంఖుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ హయాంలో రూ. 33 కోట్లకు టెండర్లు పిలిస్తే, ప్రభుత్వం మారితే ఆ ప్రభుత్వం దాన్ని పూర్తిగా రద్దు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం కూడా దాన్ని టేకప్ చేయలేదు. ఆరోజు 1989లో హంద్రీ-నీవా ప్రాజెక్టు రూ. 1500 కోట్లతో పూర్తి అయ్యేది. ఈ రోజు దాని కాస్ట్ రూ. 3000 కోట్ల కు చేరుకుంది. ఆరోజు హంద్రీ-నీవాకు రూ. 1500 కో ట్లు ఖర్చు చేసివుంటే, రాయలసీమ ప్రాంత రైతులకు 6.50 లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చి, దాదాపు రూ. 6500కోట్ల విలువ చేసే పంటలు పండే అవకాశం వుండేది. మనం పెట్టిన పెట్టుబడి కన్నా ఆరింతలు, ఏడింతలు ఎక్కువగా ఉపయోగం జరిగేది. కాబట్టి రాయలసీమలో వున్న ప్రాజెక్టులన్నింటినీ త్వరగా టేకప్ చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రెస్కోలకు సంబంధించి ఒక విషయం చెప్పదలుచుకున్నాను. ఈరోజు ట్రాన్స్‌ఫార్మర్స్ ట్రాన్స్‌కోలో అనేకంగా ఇస్తున్నారు. మా రెస్కో పరిస్థితి చాలా దుర్భరంగా వుంది. దాన్ని ట్రాన్స్‌కోలో విలీనం చేయమని మంత్రిగారిని కోరాం, ట్రాన్స్‌కో ఎం .డి. రమాకాంత్ రెడ్డి గారిని అడిగాము. దురదృష్టవశాత్తు ఆ నష్టాలు మాకు సంబంధం లేదని అంటున్నారు. గత

ప్రభుత్వాలు చేస్తున్న అనేక నష్టాలను మీరు భరిస్తున్నారు కాబట్టి మా రెస్కోను ఈ నష్టాల ఊబిలోంచి బయటపడేయాలి. అక్కడి రైతుల ఇబ్బందులు తొలగాలంటే, దాన్ని ఖచ్చితంగా ట్రాన్స్‌కో లో విలీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ, దానికి సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః అధ్యక్షా, వంశధార రైట్ మెయిన్ కెనాలు విషయంలో ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చింది, అవసరమైన అన్ని క్లియరెన్స్‌లు వచ్చాయి, ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్ కూడా ఏమీ లేదు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అక్కడి కి వచ్చినపుడు కూడా దాన్ని చూశారు. దీన్ని ఎఐబిపిలో లింకప్ చేస్తామన్నారు. ప్రస్తుతం ల్యాండ్ అక్విజిషన్‌కు రూ. 5కోట్లు ఇవ్వాలని డిపార్టుమెంటు వారు కోరారు కాబట్టి, ఆ రూ. 5కోట్లను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట)ః అధ్యక్షా, ఇప్పుడే మంత్రిగారు మాట్లాడుతూ, గాలేరు-నగరి సుజల స్రవంతి గురించి చెప్పారు. గాలేరు-నగరికి కృష్ణా నది జలాలను శ్రీశైలం నుంచి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ద్వారా తీసుకొచ్చి, 9 రిజర్వాయర్లను ఏర్పాటు చేసి కడప జిల్లాలో దాదాపు 1.30లక్షల ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.60లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 38వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని 1993లో డిజైన్ చేయడం జరిగింది.

రా 8.10

కాని గాలేరు నగరి ఇప్పుడు గండికోట రిజర్వాయర్‌గా ప్రారంభం చేసి అక్కడికే కుదించడం జరిగిందా? లేకపోతే మిగిలిన 8 రిజర్వాయర్లను అనుసంధానం చేసి కడప జిల్లాలో ఒక నియోజక వర్గంలోనే వదిలేసి తూర్పున ఉన్న 8 నియోజక వర్గాలకు తిరిగి తిరుపతిలో కళ్యాణ్ డ్యామ్ వరకు ఏర్పాటు చేసిన డ్యామ్‌ను ఏదైనా మార్పులు చేశారా? దీనికి ఫేజ్-1, ఫేజ్-2 పెట్టినప్పుడు మిగిలిన దానికి కూడా గండికోట రిజర్వాయర్ ఎఫ్ ఆర్ లెవల్ లో రైల్వే బ్రిడ్జి ఒకవైపున లోతట్టుగా 206 డౌన్ ఉన్నది. చాలా తీవ్రమైన సమస్య. ఎఫ్ ఆర్ లెవల్ పెట్టినప్పుడు దానికి తగిన 9 రిజర్వాయర్లను నింపే సామర్థ్యం కలిగి ఉంటుందా? 212 ఎఫ్ ఆర్ లెవల్ పెట్టినప్పుడు అదనంగా ప్రభుత్వానికి ఎంత భారం పడుతుంది? అసలు గాలేరు నగరి పూర్తి అవుతుందా, లేదా? మిగిలిన బండ్స్ ఎప్పుడు పూర్తి చేస్తారు? రెండవది – మా జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కు మండవ వెంకటేశ్వర రావు గారు పోయిన సంవత్సరం వచ్చి ప్రారంభం చేశారు. 20 వేల ఎకరాల అయకట్‌కు చేశారు.

డా. డి. శివరామ్(కందుకూరు):- అధ్యక్షా, మూడు రోజుల నుంచి ఈ డిస్కషన్ వింటున్నాము. తెలంగాణా అంటున్నారు. రాయలసీమ అంటున్నారు. కృష్ణా జిల్లాలో కూడా వెనుకబడిన ప్రాంతం అంటున్నారు. మా పాత నెల్లూరు జిల్లా గోడు చెబుతాను వినండి. 1950 లో నెహ్రూ గారు ఆనాడు ఉన్న నాయకులు సాగర్ ప్రాజెక్టును రూపొందించినప్పుడు పాత నెల్లూరు జిల్లాకు కూడా వాటర్ ఇచ్చిన మాట వాస్తవమా? ఆనాడు ఉన్న రిపోర్టులు అన్ని బయటకు తీసుకుని వస్తే నెల్లూరు జిల్లాలో సగం దూరం వరకు సాగర్ రైట్ కెనాల్ రావలసిన ఆవశ్యకతను ప్రప్రథమంగా రూపొందించి ఉన్న మాట వాస్తవమా, కాదా? ఇప్పుడు చాలా కొత్త కొత్త ప్రాబ్లమ్స్ అన్నీ తీసుకుంటున్నారు. కొత్త కొత్త ప్రాజెక్టులు తీసుకుంటున్నారు.

(అంతరాయం)

అక్కడ అలాంటి గ్రావిటీ ప్రకారం వస్తుంది. ఇంకో 50 కి.మీ పోతే దానికి చేసే అవకాశం వస్తుంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతం ప్రకాశం. ఎంతసేపటికీ కృష్ణా జిల్లా చూపిస్తున్నారు. పాత గుంటూరు జిల్లా చూపిస్తున్నారు. మా పాత నెల్లూరు జిల్లా కాని పాత కర్నూలు జిల్లా కాని పూర్తిగా మర్చిపోతున్నారు. మేము అందరికంటే వెనుకబడి ఉన్నాము. వెలిగొండ ప్రాజెక్టు గురించి శంకుస్థాపనలు అయ్యాయి కాని ఎలాంటి ప్రోగ్రెస్ ఇప్పటి వరకు జరగని మాట వాస్తవం ఔనా, కాదా?

(మైకు తీసి వేయబడింది) సర్ దయచేసి రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి.

చైర్మన్:- ఇలా అందరికీ అంతంతసేపు అవకాశం ఇచ్చుకుంటూ పోతే ఇవ్వాళ్టికి కాదు. అందరు తమ హేండ్స్ రెయిజ్ చేస్తున్నారు. ఎవరికివ్వాలి? ఎంతమందికి, ఎంతసేపు ఇవ్వాలి?

(అంతరాయం)

శ్రీమతి హైమవతీ దేవి, శోభ(శృంగవరపుకోట):- అధ్యక్షా, ఎస్ కోట నియోజక వర్గం వేపాడు మండలం, రైవాడ రిజర్వాయర్ రైతులకు కట్టించడం అయింది. రైవాడ నుంచి స్టీల్‌ప్లాంట్‌కి తాగునీరు కోసం ఇవ్వడం జరిగింది. ఏలేరు వచ్చిన తరువాత ఆ నీరు వేపాడ మండలంలో రైవాడ నుంచి 4 వేల ఎకరాలకు ఇస్తామని చెప్పారు. అయితే ఈ రోజు అక్కడ సఫిషియంట్ నీరు ఉందని డిపార్టుమెంటు వారు చెప్పినా కూడా నీరు ఇవ్వకుండా పూర్తిగా 14 టిఎమ్‌సిలు వైజాగ్‌కు ఇవ్వవలసి ఉన్నా సరే ఈనాడు 27 టిఎమ్‌సి లు నీరు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ సఫిషియంట్ వాటర్ ఉందని చెప్పారు. సరయిన పరిశీలన చేసి వేపాడ మండలంలో ఉన్న ప్రజలకు మంచి నీరు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నా నియోజక వ ర్గంలో వెంగళరాయ సాగర్ ఉంది. దాదాపు రు.80 లక్షలు ఖర్చు అవుతాయని చెప్పి డిపార్టుమెంటు వారు చెప్పినా దాని ఇంప్రూవ్‌మెంట్ కోసం చర్యలు తీసుకోలేదు. వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను. వెంగళరాయ సాగర్ విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత అంతకు ముందు ఎటువంటి ప్రాజెక్టులు లేనప్పటికి ఆంధ్ర ప్రాజెక్టు తరువాత ఇప్పుడు వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు పెండింగ్ ఉన్న పెద్దగడ్డ, తారకరామ రిజర్వాయర్లు కూడా త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను. జపాన్ టీమ్ కూడా వచ్చి విజిట్ చేయడం జరిగింది. దానిని ఇవ్వమని చెప్పి కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్(బోథ్):- అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించినది. మా ఆదిలాబాదు జిల్లాలో మన రాష్ట్రానికి, మహారాష్ట్రకు సంబంధించిన పెనుగంగ ఉమ్మడి ప్రాజెక్టు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆల్‌రెడీ టెండర్స్ కూడా పిలిచినట్లుగా మాకు సమాచారం ఉంది. మా జిల్లాలో దాదాపు 40 వేల ఎకరాలు ఈ పెనుగంగ ప్రాజెక్టు వల్ల సాగుకు రావడానికి ఆస్కారం ఉంది. గతంలో మన ప్రభుత్వం తరఫు నుంచి మంత్రి వర్యులు మండవ వెంకటేశ్వర రావు గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు ఇద్దరూ కూడా మహారాష్ట్ర ప్రభుత్వంతో రెండు, మూడు సార్లు డిస్కషన్‌కు వెళ్లడం జరిగింది. కాని ఇప్పటివరకు మన ప్రభుత్వం ఈ విషయంలో ఏ స్టేజ్‌లో ఉందో దయచేసి మంత్రి గారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఇంకో విషయం అధ్యక్షా. నా నియోజక వర్గంలో 1999 లో మా జిల్లాలో 11 మైనర్ ఇరిగేషన్ చెరువులకు జీఓ కూడా విడుదల చేయడం జరిగింది. నా నియోజక వర్గంలో గుండాల చెరువు కు రు.90.00 లక్షలు మంజూరు చేస్తూ జీఓ విడుదల చేశారు కాని టెండర్స్ కాని, పనులు కాని చేపట్టలేదు. త్వరలో దాని పనులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(నల్లమడ):- అధ్యక్షా, నల్లమడ నియోజక వర్గంలో కనకల్లు, కదిరి రూరల్, నల్లచెరువు మండలంలో దాదాపు 100 గ్రామాలకు తాగునీటికి, 10 వేల ఎకరాల సాగునీటికి ఇవ్వాలనే ఉద్దేశంతో ఒక రిజర్వాయర్‌కు ప్రతిపాదన చేయడం అయింది. గత సంవత్సరం సెప్టెంబర్ 11 న ముఖ్యమంత్రి గారు స్వయంగా హామీ ఇచ్చారు. దాని ఎస్టిమేషన్ కాస్ట్ రు.18 కోట్లు మాత్రమే. అంత తక్కువ వ్యయంతో ఎక్కువగా ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పటిలోగా చేపడతారు? దీనికి టెక్నికల్ శాంక్షన్ అయింది. సిజి ప్రాజెక్టుకు ఉన్న గేట్లకు రిపేర్ల గురించి దాదాపు రు.32 లక్షలతో

ప్రతిపాదనలు పంపాము. ఆ ప్రతిపాదనలు ఏ దశలో ఉన్నాయి? నిధులు ఎప్పుడు మంజూరు చేస్తారు? దక్షిణ భారత దేశంలో చాలా వెనుకబడిన ప్రాంతం అనంతపురం జిల్లా. తాగునీటి కోసం చాలా ఇబ్బంది కరంగా ఉంది. ప్రభుత్వం రు.60 కోట్లు మంజూరు చేసింది. ఈ తాగునీటికి మూలం వచ్చి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. దీని నిర్మాణం అతి త్వరలో చేపట్టాలి. మంత్రి గారు డబ్బులు ఇచ్చాము అన్నారు. అది త్వరగా చేపట్టకపోతే సత్యసాయి పథకాలు కాని, తాగునీటి పథకాలు కాని నిష్ప్రయోజనం అయ్యే అవకాశం ఉంది. దానిని త్వరగా చేపట్టాలని కోరుతున్నాను.
రా. 8-20

శ్రీ కె. సత్యనారాయణగౌడ్:- అధ్యక్షా, నా నియోజక వర్గం .................

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, విజయనగరం జిల్లా , శ్రీకాకుళం జిల్లా ఈ రెండు వెనుకబడ్డ జిల్లాల్లో బిల్డింగులు కట్టడంలో నెంబర్ వన్‌గా వున్నాయి. 100కి 100 మంది బిల్డింగులు కడుతున్నారు. అలాగే తెఫ్ట్‌లు లేకుండా వుండే దానిలో కూడా నెంబర్ వన్‌లో వున్నాయి. తోటపల్లి రిజర్వాయర్‌ను ప్రారంభించడానికి చర్యలు ఎప్పుడు తీసుకుంటారు?

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్:- నా నియోజక వర్గం నిర్లక్ష్యానికి గురైంది. నా నియోజక వర్గానికి సంబంధించిన విషయాలు చెప్పడానికి అవకాశం ఇవ్వకుండా ఎంత సేపు అధికార పార్టీ వాళ్లకే అవకాశం ఇస్తున్నారు.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ కె. సత్యనారాయణ గౌడ్‌గారు మేజర్ ఇరిగేషన్ శాఖా మాత్యుల వద్దకు వెళ్లి వినతిపత్రం సమర్పించడం జరిగింది)

శ్రీ గద్దె బాబూరావు:- ఇబ్బందికరమైన పరిస్థితి. ఆయన ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదు.

ఛైర్మన్:- ఆయనకు కోపం వచ్చింది. ఏమి చేస్తాము. ఆయనకు ఒక్కడికే ప్రాబ్లం వున్నట్లు మాట్లాడుతున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, మీరు బ్యాలెన్సింగ్‌గా అవకాశాలు ఇవ్వడం లేదు. అధికార పక్షానికే ఎక్కువ అవకాశాలు ఇస్తున్నారు. ప్రతిపక్షానికి అవకాశాలు తక్కువగా వస్తున్నాయి. అలాగాకుండా రెండు వైపులా సమానంగా అవకాశాలు ఇవ్వండి. అధికార పక్షం వాళ్లకే వరుసగా 6, 7 మందికి ఇస్తున్నారు. ఈ పద్ధతి బాగా లేదు.

ఛైర్మన్:- నేను అందరికి అవకాశం ఇస్తున్నాను. మీరు ఒక్కరే కాదు గదా?

శ్రీ గద్దె బాబూరావు:- ప్రతిపక్షానికి ఎన్ని సార్లు అవకాశం ఇచ్చారో రికార్డులు చూడండి.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, this type of behaviour of the Member is highly objectionable and against the parliamentary practices. I request the Hon'ble Leader of the Opposition to kindly curtail his party members. I appeal to the members to behave in accordance with the parliamentary norms and practices.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు క్లారిఫికెషన్స్ అడుగుతున్నాము. వరుసగా అధికారపక్షం వాళ్లకే, 5,6 మందికి అవకాశం ఇచ్చుకుంటూ పోతున్నారు. మా పక్షానికికూడా ఒక అవకాశం ఇవ్వమని మేము చాలాసార్లు అడిగినా మీరు ఇవ్వరు. మా వైపు చూడరు. ఒక విషయం నేను అడుగుతున్నాను. ఇప్పుడు మంత్రులు వాళ్లే. సెక్రటేరియట్ నిండా

తెలుగుదేశం శాసన సభ్యులే వుంటారు. మంత్రుల ఛేంబర్స్‌లో వాళ్లే వుంటారు. గవర్నమెంట్ అంతా వారిదే. మంత్రుల రూముల నిండా వాళ్లే వుంటారు. అలాంటప్పుడు వారికి క్లారిఫికేషన్స్ ఎందుకు? ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వాళ్లకు అవకాశం ఇవ్వకుంటే ఎలా? ఇంకొకటి దయచేసి గమనించండి. క్లారిఫికేషన్స్ మేము క్లారిఫికేషన్స్ మాదిరి అడుగుతాము. అధికార పక్షం వాళ్లు చర్చల మాదిరి చేస్తారు.

ఛైర్మన్:- మీరు కూడా అలాగే మాట్లాడుతారు. నేను అందరికి ఛాన్స్ ఇస్తున్నాను.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, any member of this august House has got right to catch your eye and ask for a clarification and the Government can react to it. I don't know as to what the Hon'ble Leader of the Opposition is saying? He is saying that the members from the treasury benches should not ask for clarifications. What is this? Is this the ruling? All the members have got equal right.

శ్రీ కాగిత వెంకటరావు(మల్లేశ్వరం):- అధ్యక్షా, క్లారిఫికేషన్స్ అన్ని పార్టీల సభ్యులకు ఇస్తున్నారు. ఎవరు మాట్లాడుతున్నా వారి, వారి నియోజక వర్గానికి సంబంధించిన విషయాలు చెబుతున్నారు. కానీ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ మీరందరు సెక్రటేరియట్‌లో వుంటారు, మంత్రుల ఛేంబర్స్‌ల్లో వుంటారు, తెలుగుదేశం పార్టీల్లో పనులు చేయించుకుంటూ వుంటారు, ఇక్కడ మాట్లాడకూడదనే మాటను విత్‌డ్రా చేసుకోవాలి. మేము కూడా నియోజక వర్గాల నుంచి గెలిచి వచ్చిన వాళ్లమే. మాకు సమస్యలు వున్నాయి. మాట్లాడే అవకాశం మాకు కావాలి. మా హక్కులను కాపాడవలసిన అవసరం వున్నది. సత్యనారాయణగౌడ్‌గారు రైజ్ చేసిన దానిని వారు ఖండించకపోగా ఈ రకంగా మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి:- రాజశేఖరరెడ్డి అలా అనలేదు.

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ కె. సత్యనారాయణగౌడ్ వారి స్థానం వదిలి ముందుకు వచ్చి తమకు అవకాశం ఇవ్వనందుకు ఆవేదన వ్యక్తం చేయసాగారు)

ఛైర్మన్:- ఇదేమి పద్ధతి. మీరు మీ స్థానానికి వెళ్లండి. మీకు అవకాశం వస్తుంది.

డా. ఎం. తిప్పేస్వామి:- అధ్యక్షా , ఇది మైనర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించినది. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గం బంగారుపల్లి దగ్గర, దగ్గర రెండు కోట్ల రూపాయలతో నాలుగు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి 20 సంవత్సరాలు పూర్తి అయినా కేవలం కాల్వలు త్రవ్వని కారణంగా ఆరు వేల ఎకరాల భూమి సాగులోకి రాలేదు.

తుంబా ప్రాజెక్టు 1979వ సంవత్సరంలో పూర్తి అయింది. దాని క్రింద దగ్గర, దగ్గర 2,200 ఎకరాలు సాగవుతుంది. కానీ కేవలం కాల్వలు కట్టకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం వలన ఇప్పటి వరకు కూడా ఒకే ఒక్క ఎకరానికి కూడా నీరు అందడం లేదు.

చీకల చెరువు 1982వ సంవత్సరములో పూర్తి అయినా కూడా ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా నీరు పారలేదు.

తుర చెరువు ఆలియాస్ వెంగళరాయసాగర్ 1982వ సంవత్సరంలో పూర్తయింది. దాని క్రింద 660 ఎకరాలు సాగవుతుంది. కానీ కేవలం కాల్వలు నిర్మించడానికి డబ్బు శాంక్షన్ చేయని కారణంగా ఇప్పటి వరకు అక్కడి రైతులకు ఒక్క చుక్క నీరు కూడా అందడం లేదు.

గుట్టల వాగు పూర్తయిపోయి చాలా సంవత్సరాలైన దాని క్రింద భూములకు కూడా నీరు అందడం లేదు.

చెంగళరాయగారి కాలువ ద్వారా 10 చెరువులకు నీరు చేరుతుంది. వీటి క్రింద ఆరు వేల ఎకరాలకు నీరు వచ్చే అవకాశం వున్నా కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఒక్క ఎకరానికి కూడా నీరు పారని పరిస్థితి వున్నది. రైతు సంక్షేమం గురించి రోజూ మాట్లాడే ప్రభుత్వం ఇప్పటికైనా సరే ఆ రైతులకు నీరు ఇస్తుందా, లేదా? ఒక్క మండలంలో ఆరు ప్రాజెక్టులు కట్టి 20 సంవత్సరాలు అయినా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలన అక్కడి రైతులకు ఒక చుక్క నీరు ఇవ్వలేక పోతున్నారు.

శ్రీ కె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఎ.ఎం.ఆర్. ప్రాజెక్టుకు సంబంధించి ఒక మోటర్ స్టార్ట్ అయ్యింది. ఈ సంవత్సరం దాని క్రింద వున్న తుంగమూర్తి చెరువు పనులు చేస్తామని చెప్పడం జరిగింది. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఆ ఒక్క మోట ర్‌ను ఆపు చేయకుండా కంటిన్యూయస్‌గా నడపాలని కోరుతున్నాను. ఆ ఫ్యూక్స్ డిజైన్‌లో తప్పు చేయడం వలన ఇంతవరకు ఏ ఒక్క చెరువుకు రెండు, మూడు అడుగుల వరకుకూడా నీరు రాలేదు. ఇంత ఖర్చు పెట్టి ఇంతలిఫ్ట్ చేసినా కుడా అది నిరుపయోగంగా మారిపోయింది. కనీసం ఈ సమ్మర్ వరకు కంటిన్యూయస్‌గా మోటర్ నడపాలని కోరుతున్నాను.

అలాగే నల్గొండ జిల్లాలో 9 గంటలు పవర్ రావడం లేదు. ఒక వేళ పవర్ ఇచ్చినా 6, 7 గంటలు టైమింగ్స్ అనేది లేకుండా అప్పుడొక గంట, ఇప్పుడొక గంట పవర్ ఇవ్వడంతో క్రింది పొలాలకు నీరు చేరడం లేదు. అందుచేత కంటిన్యుయెస్‌గా 9 గంటలు పవర్ సప్లయ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. నల్గొండ జిల్లాలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ విపరీతంగా కాలి పోతున్నాయి. 24 గంటలలో రిపేరీ చేస్తామని మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. నాలుగు రోజులైనా రిపేరీ చేయడం లేదు. ఎస్.ఇ.గారిని కారణం అడిగితే ఆ రిపేరీ చేసే వాళ్లకు గత సంవత్సర కాలం నుంచీ పేమెంట్స్ లేనందున వాళ్లు చేయలేకపోతున్నారని సంబంధిత అధికారి చెబుతున్నారు. వారికి కూడా ఆ సంవత్సర కాలం నుంచీ ఇవ్వవలసిన పేమెంట్స్ ఎప్పుడు రిలీజ్ చేస్తారు? ఫెయిలైన ట్రాన్స్‌ఫార్మర్స్ 24 గంటలలో రిపేరీ చేయించాలని పవర్ మంత్రిగారిని కోరుతున్నాను.
రా. 8-30

శ్రీ వై.జి. శివరామరెడ్డి(ఉరవకొండ):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఇంతకు ముందు రెండు డివిజన్స్ శాంక్షన్ చేసినవి ఇప్పుడు కాన్సిల్ ఎరుకు చేయవలసి వచ్చింది?

ఆంత్రేజ వాగు 40 డివిజన్ సామర్థ్యంతో పూర్తి చేసే అభిప్రాయం ప్రభుత్వానికి వున్నదా?

హెచ్ఎల్‌సికి అనుబంధంగా వున్న కనేకల్ ట్యాంక్‌ను స్ట్రెంగ్తన్ చేసి ఒకటిన్నర మీటర్స్ హైట్‌కు పెంచడానికి డబ్బులు ఏమైనా ఎలకేట్ చేశారా? చేస్తే ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

గుత్తి బ్రాంచ్ కెనాల్‌కు ఇంతకు ముందు నాబార్డ్ నిధులు రూ. 10 కోట్లు శాంక్షన్ అయినది వాస్తవమేనా? అందులో రూ. 4 కోట్లు ఖర్చు పెట్టి మిగిలిన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. సుమారుగా 14,000 ఎకరాలు సాగులోకి వచ్చే ఈ కెనాల్‌కు ఇప్పుడైనా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి ఈ సంవత్సరంలో పూర్తి చేసే అభిప్రాయం ఏమైనా వున్నదా? ఎంత ఎలకేట్ చేశారు?

కడేకుర్తి ట్యాంకుకు ఇంతకు ముందు రూ. 20 లక్షలు కేటాయించడం జరిగింది. దానిని ఈ సంవత్సరం నాబాడ్‌కు పంపించారు. ఆ డబ్బు ఖర్చు పెట్టలేదు. డబ్బు ఎలకేట్ చేసి త్వరలో పూర్తి చేసే అభిప్రాయం ఏమైనా వున్నదా?

శ్రీరాంపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకానికి ఎంత డబ్బు ఎలాట్ చేయడం జరిగింది? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

పవర్ మినిస్టర్‌గారికి సంబంధించినది. ఉరవకొండ 130 కెవి సబ్ స్టేషన్ లో ఓల్టేజ్ ప్రాబ్లం తీరుస్తారా?

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్:- అధ్యక్షా, వెంకటరావుగారు ఎందుకు తప్పు అనుకున్నారో నాకు అర్థం కాలేదు. నా నియోజక వర్గం నిర్లక్ష్యానికి గురైన విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఆలోచన తోటి నేను నా స్థానాన్ని వదిలి ముందుకు దూసుకురావడం జరిగింది. తప్పు వుంటే క్షమించాలని కోరుతున్నాను. నాకు రూల్స్, రెగ్యులేషన్స్ తెలియవు.

గొల్లపల్లి మండలంలోని 8 గ్రామాలలోని భూమి ఎస్ఆర్ఎస్‌పి ద్వారా సాగవుతున్నది. దాని ప్రక్కన వుపన్న వాగు ద్వారా నీరు వృదాగా పోతున్నది. దానికి చిన్న, చిన్న మాటులు పెట్టినట్లయితే బాగుంటుంది. మా నియోజక వర్గంలో చిన్న సప్లిమెంటరి స్కీమ్స్ నిర్లక్ష్యానికి గురి చేయబడ్డాయి. ఒక్కొక్క స్కీమ్‌కు రూ. 2 లక్షలు లేదా రూ. 3 లక్షలు అంతా కలిసి రూ. 40 లక్షలలోపే ఖర్చు పెడితే 2 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఇరిగేట్ అయ్యే అవకాశం వున్నది కాబట్టి పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

నాగంపేట, ఆర్లకొండ, చొప్పదండి గ్రామాలను ప్రభుత్వం లోకలైజేషన్‌గా గుర్తించిన దాని ఎందుకు పూర్తి చేయలేదు? అక్కడ ముంపుకు గురైన భూములకు నష్టపరిహారం రైతులు కోరడం లేదు. కావున ఆ రెండు గ్రామాలను పరిశీలనలోకి తీసుకోవాలి.

శ్రీ పి. కిష్టారెడ్డి:- అధ్యక్షా, మెదక్ జిల్లా సింగూరు ప్రాజెక్టు క్రింద 32,000 హెక్టార్ల భూమి ముంపుకు గురైంది. ప్రభుత్వం ఎన్నో సార్లు హౌస్‌లో ఎస్యూరెన్స్ ఇచ్చి కూడా ఇంతవరకు రూ. 70 కోట్లు ఇవ్వలేదు. అది ఎప్పుడు ఇస్తారు?

పునరావాసం కల్పించే విషయంలో సెప్టెంబర్ సమావేశాలులో ఎస్యూరెన్స్ ఇచ్చారు కాని ఇంతవంకు పునరావాసం కల్పించ లేదు. ఎప్పుడుకల్పిస్తారు?

40 వేల ఎకరాలకు సింగూర్ ప్రాజెక్టు నుంచి సాగు నీరు ఇస్తామని చెప్పారు. ఎప్పటిలోగా ఇస్తారు?

సుప్రీం కోర్టు, హైకోర్లు డిసైడ్ చేసిన సిమిలర్ కేసులను లోక్అదాలత్‌లో పెట్టి డిసైడ్ చేసి నష్టపరిహారం ఇస్తామని అన్నారు. సింగూర్ ప్రాజెక్టు క్రింద మునిగిపోయిన భూములకు ఎప్పటిలోగా నష్ట పరిహారం ఇస్తారు?

శ్రీ ఎన్. రాజలింగం:- అధ్యక్షా, మా జిల్లా భారీ నిటిపారుదల శాఖా మంత్రిగారికి మరియు మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సుబ్బారాయుడగారి పవర్ శాఖకు సంబంధించి రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను.

1984వ సంవత్సరములో ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి ఒక ఉద్యమం చేశాము. 1993వ సంవత్సరములో వెయ్యి కోట్ల రూపాయలతోటి శంకు స్థాపన చేయడం జరిగింది. తీరా చూస్తే ఉద్యమం చేపట్టిన చెర్యాల ప్రాంతం అందులో చేర్చబడలేదు. ప్రస్తుతం మా జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు భారీ నీటిపారుదల శాఖా మాత్యులు అవడం మా అదృష్టంగా భావిస్తున్నాము. వ్యయం ఇప్పుడు రెండు కోట్ల రూపాయలకు పెరిగింది. ఆ స్కీములో మా చెర్యాల చేర్చబడలేదు. మరి చేర్చే ఉద్దేశ్యం వున్నదా?

పవర్ మంత్రిగారు మా జిల్లా డిడిఆర్‌సి ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్నారు. నల్గొండ జిల్లా కొలనుపాక 132 కెవి సబ్ స్టేషన్ నుంచి ముష్టాల 132 కెవి సబ్ స్టేషన్‌కు సింగిల్ సర్క్యూట్ సిస్టం మీద పవర్ రావలసిన అవసరం వున్నది. ఈ మధ్యనే రెండు సార్లు ఆ సింగిల్ సర్క్యూట్ సిస్టం డిస్టర్బ్ అయి నియోజక వర్గం మొత్తం 30 గంటలు గుడ్డి చీకటి ఏర్పడింది. మంత్రిగారికి పర్శనల్‌గా రిప్రజెంటేషన్ ఇచ్చినా చర్య తీసుకోవడం లేదు. 35 ఎంవి సబ్ స్టేషన్స్ రెండు వున్నాయి. 16 ఎంవి సబ్ స్టేషన్ ఒకటి వున్నది. దానికి ,35 ఎంవి మిషన్ అమర్చి లో ఓల్టేజ్ ప్రాబ్లం నుంచి బైట పడవేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI YOUNIS SULTAN: This is regarding major irrigation. The Government is planning to have the World Bank loan for projects utilising Godavari waters. There is an apprehension that the Dummagudem Project which is originally meant for multi-purpose will be converted into hydel project. The Hon'ble Chief Minister announced an amount of Rs.550 crores a year back for Dummagudem Project. Let the Hon'ble Minister clarify whether is it not a fact that in 1993 the Congress, when it was in power, had made a survey for multi-purpose lift irrigation 7th stage going upto Nagarjunasagar right canal. I have given representation also. The district people want the diversion of lift irrigation to cater to the drinking water needs of Sujathanagar, Yellandu, Kothagudem and Khammam. Regarding power previously, the Minister for Power has already promised that an extent of 10,000 tribal land under Kinnerasani project will be given. What I want to know is when this scheme is going to be taken up and when water is going to be released.

రా.8.40

శ్రీ ఎం . హనుమంతరావు (మంగళగిరి):- అధ్యక్షా, ఇది మంగళగిరి నియోజకవర్గానికి సంబంధించిన అంశం . కొండవీటి వాగు ముంపు నివారణ గురించి లోగడ మండవ వేంకటేశ్వరరావుగారు మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఆ వాగును పరిశీలించడం జరిగింది. పరిశీలన చేసిన తరువాత, ఇంతవరకు ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. మంగళగిరి, తాటికొండ నియోజకవర్గాల్లో మూడు వేల ఎకరాలకు పైగా ముంపుకు గురవుతూ ఉంటుంది. దాని విషయాన్ని ఇంతవరకు పరిశీలించలేదు. దానికి మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. గడ్డెన్న :- అధ్యక్షా, నేను ఎక్కువ మాట్లేదేదిమి లేదు. చాల నష్టపడ్డవాళ్లం, కష్టపడ్డవాళ్లం . ప్రాజెక్టులో మునిగిపోయిన వాళ్లం కూడా. మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారి రిప్లయ్ వింటుంటే మాకు చాల ఆశ కల్గుతున్నది. వారు మా పట్ల దయతో, అభిమానంతో, సానుభూతితో మాట్లాడాలి. మాట్లాడిన మాటలు అమలు చేయాలి. మీ ద్వారా వారికి రిక్వెస్టు చేస్తున్నాను. అదే విధంగా మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి కూడ చెపుతున్నాను. చెరువుల క్రింద ఉన్న ఆయకట్టు ప్రస్తుతం సాగు కావడం లేదు. ముందుగా చెరువుల్ని, కాలువల్ని మంచిగా చేయాలి. తరువాత సుబ్బారాయుడు గారు ఎక్కువ మాటలు చెప్పుతారు. ఎక్కువ మాటలు చెప్పడంలో అర్థం లేదు. చెప్పిన దానిసే చెప్పడంలో అర్థం లేదు. మాకు ట్రాన్స్‌ఫార్మర్లు తక్కువుగాఉన్నాయి, మోటార్లు ఎక్కువుగా ఉన్నాయి. రైతుకు తొందరగా కరెంట్ ఇవ్వాలి. అందరు మినిస్టర్లు కూడ సానుభూతితో చెప్పాలి. పట్టిగా మాటలు చెప్పడం కాదు చేసి చూపించాలి.

శ్రీ ఎం. మారెప్ప (ఆకలూరు):- అధ్యక్షా, మీ ద్వారా మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి మనవి చేస్తున్నాను. హెచ్.ఎల్.సి.కి సంబంధించి ఎ.బి.సి. డివిజన్‌ను గుంతకల్ నుండి ఆలూరుకు మార్చే ప్రతిపాదన ఉందా? ఉంటే దానిని ఎప్పటిలోగా

చేస్తారు?అలాగే, ఎల్.ఎల్.సి. సబ్ డివిజన్‌ను హోళగుంద నుండి ఆదోనికి మార్చారు. అనంతపురం జిల్లాలో ప్రభుత్వ కార్యాలయం ఉండి కెనాల్, ఆయకట్టు, రైతులంతా కర్నూలు జిల్లాలో ఉన్నారు. ప్రతి చిన్న విషయానికి 150 కి.మీ. దూరంలో ఉన్న అనంతపురం జిల్లాకు వెళ్లవలసి వస్తున్నది. ఈ విషయం గురించి డిడిఆర్‌సిలో తీర్మానం కూడ చేయడం జరిగింది. బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేసినటువంటి ఎల్.ఎల్.సి.. సబ్ డివిజన్‌ను ఆదోని నియోజకవర్గానికి మార్పు చేయడం వల్ల ఎల్.ఎల్.సి. రైతులు చాల ఇబ్బంది పడుతున్నారు. ఆ సబ్ డివిజన్‌ను మళ్లీ ఆదోని నుండి హోళగుందకు మార్చే ప్రతిపాదన ఉందా? ఎ.బి.సి. కెనాల్ వద్ద నగడోన్ గ్రామం వద్ద 20 వ కి.మీ. వద్ద బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మించే ప్రతిపాదన ఉందా? హగరివాగు వద్ద ఎత్తిపోతల వాగును బొల్లూరు, అమృతాపురం, సిద్దాపురం గ్రామాల వద్ద కట్టే ఆలోచన ఉందా లేదా మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు):- స్పీకర్ సార్, ఎలక్ట్రిసిటీ మినిస్టర్‌గారికి సంబంధించినది. చంద్రబాబునాయుడు కొత్తగా ముఖ్యమంత్రి అయ్యాక ఆర్.టి.పి.పి. మొదటి దశను ప్రారంభించడం జరిగింది. అప్పుడే రెండవ దశను కూడ త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. కాని ఇంతవరకు రెండవ యూనిట్ పనులు ప్రారంభించలేదు. 1998-99 లో చైనా కంపెనీ వాళ్లకు ఇచ్చామని చెపుతున్నారు. వాళ్లు ఇంతవరకు రాలేదు. మాకు తెలిసిన మేరకు, చైనా కంపెనీకి ఇవ్వవలసిన గ్యారంటీని అటు స్టేట్ గవర్నమెంట్ గాని, ఇటు సెంట్రల్ గవర్నమెంట్ గాని ఇవ్వలేదని, అందుకే వాళ్లు ముందుకు రాలేదని చెపుతున్నారు. అక్కడ ఆల్‌రెడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. ఈ విషయమై మీరు చాలసార్లు అసెంబ్లీలో వాగ్దానాలు చేయడం జరిగింది. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో ఆర్.టి.పి.పి. రెండవ దశ పూర్తయితే, తక్కువ ధరతోనే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు . ప్రభుత్వం చెప్పిన మాటల్ని నిలబెట్టుకోవాలి కదా ! అయిదారు సంవత్సరాలయింది ఇంతవరకు మొదలుపెట్టలేదు. నేను ఎలక్ట్రిసిటీ మినిస్టర్‌గారిని కోరుతున్నాను వెంటనే రెండవ యూనిట్ పనులు చేపట్టమని.

శ్రీ సంకినేని వేంకటేశ్వరరావు (తుంగతుర్తి):- అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. ఎస్.ఆర్.ఎస్.పి. రెండవ దశలోని 284వ కి.మీ. నుండి 347వ కి.మీ. వరకు 63 కి.మీ.కెనాల్ వరంగల్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి 1996 మార్చి 7వ తారీఖున ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేయడం జరిగింది. పోయిన బడ్జెట్‌లో 20 కోట్ల రూ.లు పెచ్చించి, 284 నుండి 288వ కి.మీ. వరకు పనుల నిమిత్తం జనవరి 28వ తారీఖున టెండర్లు పిలవడం జరిగింది. 288 నుండి 295వ కి.మీ. వరకు ఫైనాన్స్ క్లియరెన్స్ కూడ రావడం జరిగింది. దీనికి 1300, 1400 కోట్ల రూ.లు వ్యయం అవుతుంది. 5 లక్షల ఎకరాల ఆయకట్టు సేద్యంలోకి వస్తుంది. దీనికి సంబంధించి నా నియోజకవర్గంలో కూడ శంఖుస్థాపన చేయడం జరిగింది. అయితే ఎస్ఆర్ఎస్పి లో నీరు లేదు. ఈ రోజున అడ్జస్టింగ్ ఆయకట్టు రావడానికి ఏదయితే లోయర్ మానేర్ డామ్ ఉందో, అది జూలై,ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఓవర్ ఫ్లో అవుతుంది. గోదావరి జలాలు ఓవర్ ఫ్లో అవుతాయి. ఈ 63 కి.మీ. కాలువ పనులకు గాను, ఒక్కొక్క కి.మీ.కు రెండు కోట్ల రూపాయలు వ్యయం చేయడం జరుగుతున్నది. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన చెరువులను కాని, పంచాయితీరాజ్ చెరువులు కాని నింపడానికి ఫీడర్ ఛానల్స్ ద్వారా నీరు ఇచ్చినట్లయితే బాగుటుంది.

శ్రీమతి పి. సాయికల్పనా దేవి (గిద్దలూరు):- ఇది మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి సంబంధించినది. ప్రకాశం జిల్లాలో 23 మండలాలు, కడప జిల్లాలో 2 మండలాలు, నెల్లూరు జిల్లాలో 4 మండలాల ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించేందుకు గాను తెలుగుదేశం ప్రభుత్వం 1996లో వెలుగొండ ప్రాజెక్టును 1200 కోట్ల రూ.ల అంచనాలతో రూపొందించడం జరిగింది. 43.5 టి.ఎం .సి.ల మిగులు జలాలతో నీటి సమస్యను తీర్చాలని చేపట్టడం జరిగింది. ఇన్ని సంవత్సరాలు అయినా ఈ ప్రాజెక్టు ప్రస్తుతం ఏ దశలో ఉందో కూడ తెలియడం లేదు. దీనిని మూడు స్టేజీల్లో కంప్లీట్ చేయవలసి ఉంది. ఫస్ట్ స్టేజ్‌లో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలి. దానికి గాను సుంకేశుల, పట్టిపడిగ, కాకర్ల వద్ద ఉన్న గ్యాప్ పూడ్చాలి. దీనికి గాను 137 కోట్ల రూ.లు కూడ మంజూరు

అయింది. అది ఇప్పుడు ఏ దశలో ఉందో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత రెండవ స్టేజ్‌లో 18.8 కి.మీ. టన్నెల్ సర్వేను ఏప్రిల్ నెలాఖరు కల్లా పూర్తి చేస్తే బాగుంటుంది. దాని కొరకు ఈ ఏడాది బడ్జెట్‌లో 2 కోట్ల 43 లక్షల రూ.లు అలొకేషన్ ఉంది. దానిని వెచ్చించి తొందరగా సర్వే పూర్తి చేస్తారా? వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి గాను ఈ ఏడాది బడ్జెట్‌లో 480 లక్షల రూ.లు కేటాయించారు. 480 లక్షలు బదులు 480 కోట్ల రూ.లు కేటాయించి ఉంటే ప్రజలు సంతోషించే వాళ్లు. మమ్మల్ని ప్రజలు అడుగుతున్నారు. ఈ ప్రాజెక్టు గురించి మీరు అసెంబ్లీలో ప్రస్తావించడం లేదని. కాబట్టి దీనికి మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సుభద్ర (ఆసిఫాబాద్):- అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని నా నియోజకవర్గంలోని తిర్యాణి మండలంలో 27 కోట్ల రూ.ల వ్యయంతో చెలిమల వాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. దీని క్రింద ఆరు వేల ఎకరాలకు సాగునీటిని అందించాలని అంచనా వేయడం జరిగింది. అయితే ప్రస్తుతం మూడు వేల ఎకరాలకు కూడ నీరు పారడం లేదు. ఈ ప్రాజెక్టుకు ఉన్న మేయిన్ గేట్స్ సరిగ్గా ఫిక్స్ చేయకపోవడం వల్ల వాటర్ అంతా లీక్ అయిపోయి, నీరు వృధాగా పోతున్నది. అదే విధంగా లెఫ్ట్ కెనాల్ గట్టుకు దగ్గరగా ఉండటం వల్ల పైన వచ్చిన మట్టితో కాలువ పూడిపోతూ, క్రింద వరకు నీరు పోనీ పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని అండర్ టన్నల్ ద్వారా నిర్మించాలని కోరుతున్నాను.
రా.8.50

శ్రీ ఎన్. గోపాలరావు :- అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి సంబంధించినది. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు నియోజకవర్గం జంపరకోట రిజర్వాయరును 1985లో ప్రారంభించడం జరిగింది . ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 2 వేల ఎకరాలు గిరిజనులకు సంబంధించినది సాగులోకి వస్తుంది. దీనికి సంబంధించి సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల ఇది ఇంతవరకూ పూర్తి కాలేదు. 1985లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు నేటి వరకూ పూర్తి కాలేదు. కాబట్టి ఈ బడ్జెటులో కేటాయింపులు చేసి 2 వేల ఎకరాల గిరిజనుల భూములను సాగులోకి తేవాలని కోరుతూ, ఎన్ని నిధులు దీనికి కేటాయించారని అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, సంతోషం, చివరలోనైనా ఇచ్చారు. ఇది మా భద్రాచలం లో మేజరు ఇరిగేషనుకు సంబంధించింది. మొన్న మంత్రి గారి దృష్టికి తెచ్చినప్పటికీ దీనిని ప్రస్తావించలేదు వారు. చింతూరు మండలం చీలేరు నదిపై నేలకోట వద్ద మోతుగూడెం హైడల్ ప్రాజెక్టు కట్టడానికి 1970లో సర్వే చేయడం వీలుంటుందని చెప్పడం జరిగింది. రూ.100 కోట్లతో ఆ ప్రాజెక్టు చింతూరు, విఆర్ పురం, కూనవరం 3 మండలాల ప్రజానీకానికి సాగునీరు 250 గ్రామాలకు అంచనా వేసిన ప్రభుత్వం దీనిని గురించి అడిగితే మంత్రి గారు ఏమీ చెప్పలేదు. దీనిని గురించి చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి (మక్తల్):- అధ్యక్షా, మహబూబునగరు ప్రాజెక్ట్సు విషయంలో మేజర్ ఇరిగేషను మంత్రి గారు స్పందించిన తీరుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సంగంబండ ప్రాజెక్టు బీమా ప్రాజెక్టులో అంతర్భాగమని అందరికీ తెలుసు. ఆ ప్రాజెక్టు జెబిఐసి కింద ప్రతిపాదించడం జరిగింది. అంతవరకూ ప్లాను బడ్జెటులో కనీసం రూ.20 కోట్లు లేక 30 కోట్లు కేటాయిస్తారా? అంతేకాకుండా, సర్కిల్ ఆఫీసు, డివిజనల్ ఆఫీసు ఇంకా మారలేదు. మక్తల్ హెడ్‌క్వార్టర్సుగా మార్చాలని కోరుతున్నాను. దయచేసి త్వరగా మార్చాలి.

శ్రీ రెడ్డి సత్యనారాయణ ః– అధ్యక్షా, ఈ అసెంబ్లీలో రాను రాను ముసలివాళ్లకు న్యాయం జరగడం లేదు. గతంలో నేను ప్రస్తావించాను. పోలవరం ప్రాజెక్టు అటు ఉభయగోదావరి జిల్లాలకు, ఇటు ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాకు చాలా కావలసినటువంటిది. గోదావరి జలాలు వృధాగా పోతున్నాయి. అటువంటి ప్రాముఖ్యత కలిగిన ఈ పోలవరం ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా విశాఖపట్నం జిల్లాలో ఏజెన్సీలో అనేక గ్రామాలకు కరెంటు సౌకర్యం లేదు. మైదాన ప్రాంతంలో కొన్ని గ్రామాలకు కరెంటు ఉంది. మిగతా గ్రామాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

అలాగే నా నియోజకవర్గంలో ఎన్టీఆర్ ప్రాజెక్టు పని చాలావరకూ చురుకుగా జరుగుతోంది. అయితే పాత ఆయకట్టు కలపకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. కాబట్టి పాత ఆయకట్టుకు కూడా ప్రాముఖ్యత నివ్వాలి.

ముఖ్యంగా 10 సంవత్సరాల నుంచి చాలా వరకూ బకాయిలు చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్లు పలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ బకాయిలను చెల్లించాల్సిందిగా మైనర్ ఇరిగేషను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు ః–అధ్యక్షా, డిమాండు నెం 51 పైన గౌరవ సభ్యులు హరిబాబు గారొక్కరే క్లారిఫికేషను అడగడం జరిగింది. మెడిసినల్ ప్లాంట్సు గురించి క్లారిఫికేషను అడిగేరు. ఆప్కాస్టు ద్వారా మెడిసినల్ ప్లాంట్సును ఇంప్రూవ్ చేయడానికి, రైతుకు అవగాహన తీసుకురావడానికి సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. సర్పముష్టి, అశ్వగంధ, నేలవేము వంటి మందు మొక్కలను పెంచితే రైతులకు లాభసాటిగా ఉంటుంది. ఇటువంటి ప్రాజెక్టును చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యాచరణ పథకాన్ని తయారుచేయడం జరిగింది. రాబోయే రోజులలో ఈ ప్రణాళికను సిద్ధం చేయడానికి అన్ని ఏర్పాట్లూ చేయడం జరిగింది.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ ః– అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలామంది చాలా క్లారిఫికేషన్సు అడిగేరు. నోముల నరసింహయ్య గారు కేవలం రూ.17 కోట్లు అన్నారు. అది సత్యదూరమైన విషయం. గత సంవత్సరం రూ.155 కోట్లు అయితే, ఈ సంవత్సరం రూ.194.13 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ విధంగా రు.39.13 కోట్లు అదనంగా ఈ బడ్జెటులో పెట్టుకోవడం జరిగింది.

అంతేకాకుండా హరిబాబు గారు లక్ష రూపాయల ప్రాజెక్టులకు కేవలం రూ.5 వేలు, 10 వేలు కేటాయించడం జరిగింది అన్నారు. అన్ని చెరువులనూ పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఈ బడ్జెటును కేటాయించడం జరిగింది. మిగతా పనులు చేపట్టి, అన్ని చెరువులూ పూర్తి చేయడం జరుగుతుంది.

అంతే కాకుండా గౌరవ సభ్యులు శోభహైమవతీ దేవి గారు విజయసాగర్ ప్రాజెక్టు గురించి చెప్పారు. నాగేష్ గారు 1999లో జీఓ ఇష్యూ చేశారు. గుండాల చెరువు గురించి టెండర్సు పిలుస్తామని చెబుతున్నాను.

తిప్పేస్వామి గారు 4 చెరువుల గురించి అడిగేరు. రూ.20 కోట్లు ఖర్చు చేసి, 6 వేల ఎకరాలకు నీరందించలేకపోతున్నారని అన్నారు. త్వరలోనే ఆ కాలవ పనులు పూర్తి చేస్తామని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

శివరామిరెడ్డి గారు నాబార్డులో లిఫ్ట్ ఇరిగేషను ప్రపోజల్సు పంపిస్తారా అని అడిగేరు. ఫీజిబిలిటీ ఉంటే నాబార్డుకు ఆర్ఐడిఎఫ్ 8 కింద తప్పకుండా పంపిస్తామని తెలియజేస్తున్నాను.

పెద్దలు గడ్డెన్న గారు చెప్పారు, చెరువుల పూర్తి ఆయకట్టు రావడం లేదని. ఎపిఆర్‌పి మినిమం రీహాబిలిటేషను ప్రోగ్రాములో ఈ పనులు పూర్తి చేసి, ఆయకట్టు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

మారెప్ప గారు అగురువాగు ఎత్తిపోతల గురించి అడిగేరు. ఇంతవరకూ ఆ ప్రతిపాదన లేదు. త్వరలో ఇన్‌వెస్టిగేషను డిపార్టుమెంటుకు ఈ పని అప్పగించి, ఆ ప్రతిపాదన తెప్పించుకుంటాము.

శ్రీ ఎన్. గోపాలరావు జంపరకోట గురించి అడిగేరు.

అలాగే జైపాల్ యాదవ్ గారు సహదేవ సముద్రానికి నీరందించడానికి ఇన్వెస్టిగేషను చేశారా అని అడిగేరు. ఇన్వెస్టిగేషను పూర్తి చేయడం జరిగింది. అది సి.ఇ. పరిశీలనలో ఉంది.

అంతేకాకుండా జగన్మోహనరావు గారు చిత్రకోట వద్ద ముద్దవలస గురించి అడిగేరు. దానిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అదే కాకుండా, నర్సింహయ్య గారు మాట్లాడుతూ, గౌరవ మంత్రి గారు రెట్టింపు ఆయకట్టు చేస్తారని చెప్పడం జరిగిందన్నారు. నేను రెట్టింపు అనలేదు. ఈసారి 2002-03 సంవత్సరానికి 39,984 ఎకరాలు సాగులోకి తేవాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అంతేకాకుండా 2,39,904 ఎకరాలను స్థిరీకరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, కొందరు కట్ మోషన్సు ఇచ్చారు. దయచేసి వాటిని విత్‌డ్రా చేసుకుని, ఈ డిమాండును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

రా. 9-00

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు చాలా క్లారిఫికేషన్స్ అడిగారు. వీటన్నిటికి వివరంగా చెప్పాలంటే సమయం ఎక్కువ తీసుకుంటుంది. ఒక వేళ ఎవ్వరి పేర్లు మెన్షన్ చేయకుండా జనరల్‌గా మాట్లాడమంటే మాట్లాడుతాను. పేర్లు చెప్పలేదని ఎవ్వరైనా బాధ పడితే ఇబ్బందిగా వుంటుంది. ప్రధానంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇరిగేషన్‌కు బడ్జెట్ తక్కువగా కేటాయించారని చెప్పారు. అది వాస్తవం కాదు. గత సంవత్సరం ప్లాన్ మరియు నాన్ ప్లాన్ కలుపుకుని 3 వేల 294 కోట్ల 37 లక్షల రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరం ప్లాన్ మరియు నాన్ ప్లాన్ కలుపుకుని 3 వేల 516 కోట్ల 66 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా ఏ రీజియన్‌లో ఏ రకంగా ఎక్స్‌పెండిచర్ చేస్తున్నారని అడిగారు. వాస్తవంగా 1995-2001 ముందు కాలంలో 6 వేల 91 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. దానిలో ఆంధ్రా రీజియన్‌లో 1 వెయ్యి 468 కోట్లు, రాయలసీమ రీజియన్‌లో 1 వెయ్యి 948 కోట్లు, తెలంగాణా రీజియన్‌లో 2 వేల 674 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. తెలంగాణా రీజియన్‌లో, రాయలసీమ రీజియన్‌లో ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు ఎక్కువగా వున్నాయి కాబట్టి ఈ ప్రాంతాలలో ఎక్కువ ఖర్చు జరిగింది. ప్రత్యేకంగా రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ సైక్లోన్ రిలీఫ్ వర్క్స్ గురించి చెప్పారని అన్నారు. నేను సైక్లో రిలీఫ్ వర్క్స్ గురించి చెప్పలేదు. నేను ఎ.పి. టు ప్రాజెక్టుకు సంబంధించి ఎస్.ఆర్.బి.సి. మరియు ఎస్.ఆర్.ఎస్.పి.కి వచ్చిన ప్రాజెక్ట్ లోన్ ఎమౌంట్ పూర్తిగా యుటిలైజ్ చేయలేదు. యుటిలైజ్ చేసిన ఎమౌంట్‌కు కూడా ఎక్సెస్ టెండర్స్ ఇచ్చిందని నేను చెప్పాను. అది వాస్తవం. అదే విధంగా షెడ్యూల్ రేట్స్‌కు

సంబంధించి ప్రతి సంవత్సరం ఎస్.ఎస్.ఆర్. రేట్లు మారుతూ వుంటాయి. ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఎస్.ఎస్.ఆర్. రేట్లు క్రొత్తగా వస్తూ వుంటాయి. కాబట్టి ఆ ఎస్.ఎస్.ఆర్. రేట్స్ ఎస్టిమేటెడ్ కాస్ట్ ప్రతి సంవత్సరం మారుతూ వుంటుంది.

అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కె.సి. కెనాల్ మోడర్నైజేషన్ క్రింద జె.బి.ఐ.సి. సహాయంతో తీసుకుంటున్నాము. దీని ఎస్టిమేటెడ్ వ్యాల్యూ 52 కోట్ల 30 లక్షల రూపాయలు. అందులో టెండర్ కాంట్రాక్ట్ వ్యాల్యూ 59 కోట్ల 70 లక్షల రూపాయలు వుంటే ఎక్సెస్ 14.15 కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది. అది టెండర్ రిఫార్మ్స్‌లో, టెండర్ గైడ్‌లైన్స్‌లో వస్తుందని తెలియజేసుకుంటున్నాను. అ దే విధంగా ప్రత్యేకంగా వారు కంపారిటివ్ ఎక్స్‌పెండిచర్ స్టేట్‌మెంట్ అడిగారు. నాలుగు సంవత్సరాల సమాచారం నా దగ్గర వున్నది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ఏ రకంగా ఖర్చు పెట్టింది ప్లాన్ మరియు నాన్ ప్లాన్ రెండు కలుపుకుని చెబుతున్నాను. 1998-99లో కర్నాటక 1 వెయ్యి 448 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఆంధ్రప్రదేశ్ 2 వేల 435 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. 1999-2000 కర్నాటక 1 వెయ్యి 450 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఆంధ్రప్రదేశ్ 2 వేల 681 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. 2000-2001 కర్నాటక 1 వెయ్యి 846 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఆంధ్రప్రదేశ్ 3 వేల 13 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. 2001-2002కు గాను కర్నాటక 1 వెయ్యి 604 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఆంధ్ర ప్రదేశ్ 3 వేల 29 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఈ నాలుగు సంవత్సరాలకు గాను కర్నాటకలో 6 వేల 353 కోట్ల 93 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లో 11 వేల 160 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. అయితే కర్నాటక ప్రభుత్వం క్రొత్తగా రెండు జల నిగమ్స్‌ను ఏర్పాటు చేసింది. వాటి ద్వారా ఫండ్స్ మొబలైజ్ చేసే ఆలోచన చేస్తున్నారు. కానీ ఇప్పటికి వున్న ఎక్స్‌పెండిచర్‌లో మాత్రం మనం కర్నాటక ప్రభుత్వం కంటే ఎక్కువ ఖర్చు చేశామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 కు సంబంధించి మరియు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి సి.డబ్లు.సి. క్లియరెన్స్ వున్న పనులు సరిగ్గా చేపట్టలేదని చెప్పారు. అది వాస్తవం కాదు. ఈ సంవత్సరం ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ టుకు సంబంధించి, ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి వర్క్స్ టేకప్ చేస్తున్నాము. టెండర్స్ కూడా పిలవడం జరిగింది. ప్రధానంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించి గ్రావిటీ ద్వారా ఎక్కడైతే ఇరిగేషన్‌కు నీరు ఇవ్వడానికి అవకాశాలు వున్నాయో ఆ గ్రావిటీ ద్వారా ఇవ్వకుండా లిఫ్ట్ ద్వారా ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. వాస్తవంగా గ్రావిటీ ద్వారా నీరు ఇవ్వడం ప్రభుత్వానికి అడ్వాన్టేజ్. లిఫ్ట్ ద్వారా నీరు ఇవ్వడం అంటే ఎక్కువ ఎక్స్‌పెండిచర్‌తో కూడుకున్నది. రికరింగ్ ఎక్స్‌పెండిచర్ వస్తుంది కాబట్టి గ్రావిటీ ద్వారా ఏ మేరకు వీలు వుంటే ఆ మేరకు నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రత్యేకంగా నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా గార్ల ప్రాంతానికి నీరు ఇవ్వడానికి అవకాశం వున్నదని చెప్పారు. తప్పకుండా దానిని ఎగ్జామిన్ చేస్తాము. వాస్తవంగా ఎన్.ఎస్.పి. లెఫ్ట్ కెనాల్ కాంటూర్ చేయవలసి వున్నది. కాంటూర్ రైట్ సైడకు మనం ఇరిగేట్ చేస్తున్నాము. ఎన్.ఎస్.పి. లెఫ్ట్ కెనాల్‌కు గార్ల వున్నది కాబట్టి ఆ కాంటూర్‌లో గార్ల రాలేదు. అందుకొరకు ఇవ్వలేదేమో అనుకుంటున్నాను.

అదే విధంగా భీమా ప్రాజెక్టుకు సంబంధించి తంగిడి విలేజ్‌లో ఈ ప్రాజెక్టును మొదలు పెట్టినట్లయితే మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రావిటీ ద్వారా నీరు తీసుకునే అవకాశం వున్నదని చెప్పారు. వాస్తవంగా ఈ ఇష్యూను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబునల్ క్రింద పెట్టడం జరిగింది. అయితే కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ దీనిని నెగెటివ్ చేసింది. 1-11-1956 కంటే ముందు ఈ ప్రాజెక్టును మొదలు పెట్టలేదు కాబట్టి అప్పుడు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ దీనిని పరిగణనలోకి తీసుకోలేదు. మన అభ్యర్థనను కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ రిజెక్ట్ చేసిన విషయం గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఏ.ఎం.ఆర్. ప్రాజెక్టుకు సంబంధించి ఎస్.ఎల్.బి.సి. టన్నల్ ద్వారా వాటర్ తీసుకురావడానికి బదులుగా లిఫ్ట్ ద్వారా వాటర్ తీసుకువస్తున్నారా అనే ప్రశ్న వచ్చింది. లిఫ్ట్ ద్వారా వాటర్ తీసుకురావాలని అప్పటి రాజకీయపార్టీలు ఒక అవగాహనకు వచ్చారు. నాకు గుర్తు వున్నంతవరకు నర్రా రాఘవరెడ్డిగారు సి.పి.ఎం. లీడర్‌గా వున్న సమయంలో మీరు ఏమైనా చెయ్యండి, లిఫ్ట్ ద్వారా మాకు వాటర్ ఇవ్వమని అనేక సందర్భాలలో ఈ అసెంబ్లీలో మాట్లాడడం నేను విన్నాను. ఆ నాడు వున్న రాజకీయపార్టీల అవగాహన మేరకు లిఫ్ట్ ద్వారా వాటర్ తీసుకురావడం జరిగింది. టన్నల్‌యొక్క

ఆలోచన ఇప్పటికి కూడా ప్రభుత్వం విరమించుకోలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇమీడియట్‌గా నల్గొండ జిల్లాకు నీరు ఇవ్వాలి కాబట్టి లిఫ్ట్ ఇరిగేషనకు ఆ రోజు ఆలోచన చేశాము. **The proposal to get water through tunnel is still under the active consideration of the Government.** అదే విధంగా కాకతీయ కెనాల్‌కు సంబంధించి నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి 22,000 క్యూసెక్స్ క్యారీయింగ్ కెపాసిటీ అని చంద్రశేఖరరావుగారు చెబుతున్నది కరెక్ట్ కాదు. 14,000 క్యూసెక్స్‌కు డిజైన్ చేసిన కెనాల్ నుండి 11,500 లేదా 12,000 క్యూసెక్స్ మాత్రమే డ్రా చేస్తున్నారు. వారు చెప్పినట్లుగా 22,000 క్యూసెక్స్ డ్రా చేయడం లేదు. కాకతీయ కెనాల్‌కు సంబంధించి ఇప్పుడు మోడర్నైజేషన్ ద్వారా ఆల్‌రడీ వర్క్స్ జరుగుతున్నాయి. 72 కోట్ల రూపాయలతో కాకతీయ కెనాల్ క్యారీయింగ్ కెపాసిటీ పెంచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ టు వర్క్ మొదలు పెట్టలేదని చెప్పారు. నేను ఇప్పటికీ చెబుతున్నాను. ఆల్‌రడీ టెండర్స్ పిలిచాము. యాక్విడెట్ డిజైన్స్ పూర్తి అయ్యాయి. దానికి కూడా టెండర్స్ పిలుస్తున్నాము. దానితో బాటుగా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి మొన్న ముఖ్య మంత్రిగారు వచ్చి నప్పుడు వెంటనే దానిని పూర్తి చేస్తామని చెప్పారు.
రా.9.10

అక్కంపల్లి రిజర్వాయర్‌కు నేను వెళ్లింది నెల రోజుల క్రితమే. నెల రోజులలో అది పూర్తి చేయగలిగితే ఈ సమస్య వుండేదే కాదు. సభ్యులు ఏమి ఆలోచించి మాట్లాడతారో తెలియదు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించిన మొత్తం వర్క్సుకు టెండర్లు పిలవడం జరిగింది, అగ్రిమెంట్ కూడా జరిగింది, పనులు ప్రోగ్రెస్‌లో వున్నాయి. నేను ఆనాడు చెప్పింది, జూలై, 2002 నాటికి అక్కంపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామనే తప్ప వారం రోజులలో ప్రాజక్ట్ పూర్తి చేస్తామని చెప్పలేదు. అది వాస్తవం కాదు కూడా. ఆ రోజు నేను మాట్లాడినపుడు సభ్యులు కూడా వున్నారు. ఎందుకో తప్పుగా అర్థం చేసుకున్నట్లుగా నేను భావిస్తున్నాను.

ఎ.ఎం.ఆర్. ప్రాజక్ట్‌కు సంబంధించి, మూసీ రివర్‌కు 2.5 కిలో మీటర్ల మేరకు మిస్సింగ్ లింక్స్ వుంటే దానిని వెంటనే చేపడతాము, జూన్ లోపల దానిని పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మరొకసారి తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రధానంగా పోలవరం ప్రాజక్ట్, ఇచ్చంపల్లి ప్రాజక్ట్ – ఈ రెండూ కూడా నేషనల్ ప్రాజక్ట్‌ల క్రింద కేంద్ర ప్రభుత్వాన్ని డిక్లేర్ చేయమని ఒప్పించాలి, ఆ ప్రయత్నం ఎంతవరకూ వచ్చిందని అన్నారు. వాస్తవంగా గవర్నర్ గారి అడ్రస్‌లో ఆ విషయాన్ని పొందుపరచడం జరిగింది. పోలవరం ప్రాజక్ట్, ఇచ్చంపల్లి ప్రాజక్ట్ – ఈ రెండింటినీ కూడా నేషనల్ ప్రాజక్ట్‌లుగా తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తున్నాము, రిప్రజెంట్ చేస్తున్నాము, ఆ ప్రయత్నం ముఖ్యమంత్రిగారు చేస్తారని మనవి చేసుకుంటున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయం హరిబాబుగారూ, ఇంద్రసేనా రెడ్డిగారూ అదే చెప్పారు. పబ్లిక్ పార్టిసిపేషన్‌తో కనుక ప్రాజక్ట్‌లను టేకప్ చేస్తే బాగుంటుందేమో అని అన్నారు. ఇది ప్రజల ముందర పెడితే బాగుంటుందని అన్నారు. దానిపైన ప్రభుత్వం ఏ రకమైన నిర్ణయం తీసుకోలేదు, దాని గురించి ఆలోచిస్తున్నాము. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన అన్ని ప్రాజక్ట్‌ల గురించి – కోయిల్‌సాగర్ కాని, బీమా కాని, కల్వకుర్తి కాని, నెట్టెంపాడు కాని, వీటికి సంబంధించి రెయిజ్ చేసారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఇరిగేషన్ ప్రాజక్ట్స్ ప్రోగ్రెస్‌ను రెవ్యూ చేయడానికి ఆ జిల్లాకు సంబంధించిన ఎం.ఎల్.ఎ.లు, మంత్రులతో ఒక కమిటీ వేయమని అడిగారు. ఇప్పుడు మరొక్కసారి చెబుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన మంత్రులు, ఎం.ఎల్.ఎ.లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి, అక్కడ వర్క్స్ అన్నిటినీ రెవ్యూ చేసుకునే అవకాశం కల్పిస్తాము.

అదే విధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన లెఫ్ట్, రైట్ కెనాల్స్ మాడర్నైజేషన్ చేయవలసిన అవసరం వుంది. టెయిల్ ఎండ్‌కు వాటర్ రావడం లేదని అడిగారు. ఆ ప్రపోజల్ ప్రభుత్వం దగ్గర వుంది, దానిని యాక్టివ్‌గా కన్సిడర్ చేస్తున్నాము, వరల్డ్ బ్యాంక్‌తో డిస్కస్ చేయడం జరిగింది, తప్పకుండా దానిని గురించి ఆలోచిస్తాము.

వంశధార స్టేజ్-2 కు సంబంధంచి, ఫేజ్-1 కు క్లియరెన్స్ సి.డబ్ల్యు.సి. ద్వారా వచ్చింది. వంశధార ఫేజ్-1 ప్రాజక్ట్‌ను తప్పకుండా టేకప్ చేస్తాము. ఆంధ్ర రిజర్వాయర్‌కు సంబంధించి వరద రామారావు గారు, అప్పల నాయుడు గారు ఇద్దరూ అడిగారు. రు.1.26 లక్షలు ఖర్చవుతుందని అన్నారు. ఏప్రిల్ లోనే దానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇప్పించి, ఆ వర్క్స్ టేకప్ చేస్తాము.

అదే విధంగా జగన్మోహన్ రావు గారు తోటపల్లి రిజర్వాయర్ గురించి అడిగారు, దానికి టోటల్ ఎస్టిమేషన్స్ కంప్లీట్ చేయడం జరిగింది. దానికి సంబందించిన శాంక్షన్, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కొరకు జె.వి.ఎస్.కు పెట్టడం జరిగింది. అదే విధంగా అనంతపురంకు సంబంధించిన పారలెల్ కెనాల్‌కు సంబంధించిన ఇస్యూపై ఇప్పటికి రెండు మూడు సార్లు స్వయంగా ముఖ్యమంత్రిగారు కర్ణాటక ముఖ్యమంత్రిగారితో మాట్లాడడం జరిగింది, లేఖలు కూడా వ్రాసాము. కాని అక్కడ నుంచి అనుకూలమైన సమాధానం రాలేదు. మేము అనంతపురంకు వెళ్లినపుడు స్థానిక ఎం.ఎల్.ఎ.లు, మంత్రులు కూడా ...........

SRI N.RAGHUVEERA REDDY: Sir, he is misleading the House. కర్ణాటక ప్రభుత్వం రెడీగా వుంది.

CHAIRMAN: The information he got, he is placing before the House.

శ్రీ కడియం శ్రీహరి : ఈ బడ్జెట్ సమావేశాలు ముగియగానే అనంతపురం జిల్లాకు సంబంధింన మొత్తం శాసన సభ్యులను నేను బెంగుళూరుకు తీసుకుని వెళ్లి .....

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మనం పోతే ఏమవుతుంది సార్, ముఖ్యమంత్రిగారు పోవాలి. మీ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీకి హామీ ఇచ్చారు. What happened to that? Let him lead. Let the Chief Minister lead the team. ఇదంతా ఆషామాషీగా తీసుకోవద్దు.

శ్రీ కడియం శ్రీహరి : ఒ. కె. అధ్యక్షా, అనంతపురంకు సంబంధించిన పారలెల్ కెనాల్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పైన రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తున్నాము. అదే విధంగా పారలెల్ కెనాల్‌ను సాధించడానకి ముఖ్యమంత్రిగారితో స్వయంగా డెలిగేషన్ తీసుకుపోవడానికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడేది లేదు. అదే విధంగా హెచ్.ఎన్.ఎస్.ఎస్., జి.ఎన్.ఎస్.ఎస్. కు సంబంధించి చాలా మంది సభ్యులు అడిగారు. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. జి.ఎన్.ఎస్.ఎస్. ఫస్ట్ ఫేజ్‌లో ఏదైతే డెసిషన్ తీసుకున్నామో, ఆ వర్క్స్ టేకప్ చేయడానికి నిర్ణయం తీసుకుని, హెచ్.ఎన్.ఎస్.ఎస్., కు కూడా ఈ సారి బడ్జెట్ కేటాయించడం జరిగింది, తప్పకుండా పనులను చేపడతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : ప్రతి సంవత్సరమూ చూపిస్తున్నారు, ప్రాక్టికల్‌గా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదు.

శ్రీ కడియం శ్రీహరి : ఈ సారి తప్పకుండా టేకప్ చేస్తాము. ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజక్ట్ గురించి శివరామ్ గారు అడిగారు. వెలుగొండ ప్రాజక్ట్‌కు సంబంధించి సి.డబ్ల్యు.సి.కి ఒక రిపోర్ట్ వెళ్లింది. కొన్ని అబ్జెక్షన్స్ రెయిజ్ చేసారు, అడిషనల్ పాయింట్స్ అడిగారు. అవి కూడా అటెండ్ అయి, తిరిగి వాటికి సంబంధించిన సి.డబ్ల్యు.సి. వారికి రిపోర్ట్ పంపించడం జరుగుతుంది. అలాగే ప్రధానంగా ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి చెర్యాల, జనగామ ప్రాంతాల గురించి ఇప్పుడు వున్న ప్రణాళికలో లేదనే సమస్యను లేవనెత్తారు. దానిని కూడా ఇన్‌క్లూడ్ చేసే విధంగా చర్యలు తీసుకోమని అన్నారు. వరంగల్ జిల్లాలోని ఎగువ ప్రాంతాలైన చెర్యాల, జనగామ ప్రాంతాలు కూడా కవర్ అయ్యే విధంగా ప్లాన్‌ను రీ-డిజైన్ చేస్తాము.

అదే విధంగా ఇంకా చాలా మంది సభ్యులు చాలా విషయాలను అడిగారు. గౌరవ సభ్యులు సత్యనారాయణ గారు ఎస్.ఆర్.ఎస్.పి. క్రింద కొన్ని ఆనకట్టలు కడితే 2000 ఎకరాలకు నీరు అందే అవకాశం వుందని అన్నారు. దానికి మొత్తం రు.40.00 లక్షలు ఖర్చవుతుందని అన్నారు. దానిని ఎగ్జామిన్ చేయించి, మీరు చెప్పినట్లుగా రు.40.00 లక్షలతో 2000 ఎకరాలకు నీరు అందించే అవకాశం వుంటే, తప్పకుండా దానిని టేకప్ చేస్తాము. ఇంకా చాలా మంది సభ్యులు చాలా విషయాలను గురించి అడిగారు. మరొకసారి ఆర్.డి.ఎస్., జూరాల కు సంబంధించి నేను రిపీట్ చేస్తున్నాను. ఆర్.డి.ఎస్. ద్వారా 87,500 ఎకరాలకు నీటిని అందించే విషయాన్ని ఆలోచిస్తున్నాము. జూరాల కంటెంప్లేటెడ్ ఆయకట్టలోని 1.02 లక్షల ఎకరాలకు నీరు అందించే ప్రయత్నాలు చేస్తున్నాము. జూరాల ప్రాజక్ట్‌కు లెఫ్ట్, రైట్ కెనాల్ లైనింగ్ పనులు చేపడదామని అనుకుంటున్నాము.

అదే విధంగా దుమ్ముగూడెం ప్రాజక్ట్‌ను ఓన్లీ పవర్ ప్రాజక్ట్‌గా ఆలోచిస్తున్నారా అని అన్నారు. అది వాస్తవం కాదు. దాని క్రింద పవర్ జనరేషన్ వుంది, ఇరిగేషన్ కూడా వుంది, దానిని మార్పు చేయడం లేదు. అలాగే 2, 3 విషయాలు మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తక్కువగా వున్న జిల్లాలు ఏమైతే వున్నాయో, మెదక్, రంగారెడ్డి, అనంతపూర్, చిత్తూరు జిల్లాలకు ప్రత్యేకంగా మైనర్ ఇరిగేషన్‌కు స్పెషల్ ప్యాకేజెస్ తయారుచేద్దాము, మీరు అసెంబ్లీలో అనౌన్స్ చేయమని సి.ఎం. గారు అన్నారు. వారి తరపున నేను చెబుతున్నాను. ఈ 4 జిల్లాలలో మైనర్ ఇరిగేషన్‌కు స్పెషల్ ప్యాకేజెస్ తయాయ చేస్తున్నాము.

ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే, నేను ఇంతకు ముందే ప్రకటించాను, ఇప్పుడు కూడా తెలియజేస్తున్నాను. ఆన్ గోయింగ్ ప్రాజక్ట్స్ కాని, కంటెంప్లేటెడ్ ప్రాజక్ట్స్ కాని స్పీడీ వర్క్స్ వుండాలంటే ఒక హై పవర్ కమిటీ వుండాలని ఆలోచన చేయడం జరిగింది. దానికి సి.సి.ఎల్.ఎ. మెంబర్‌గా ఒకరు, సెక్రటరీ, ఇరిగేషన్ ప్రాజక్ట్స్ మెంబర్‌గాను, సెక్రటరీ, ఫైనాన్స్, ప్రాజక్ట్స్ చూసే వారిని ఒక మెంబర్ గాను ఒక హై పవర్ కమిటీని వేసి, ప్రతి నెలకు ఒకసారి వారు సమావేశాన్ని ఏర్పాటు చేసి, ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్స్ కాని, రిలీఫ్ అండ్ రీహాబిలిటేషన్ కు సంబందించిన సమస్యలను కాని ఎప్పటికప్పుడు సార్టవుట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మీ ద్వారా తెలియజేసుకుంటూ, ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేయడానికి వివిధ ప్రాంతాలలో వివిధ జిల్లాలలో వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో వున్న ఇంబాలెన్సెస్‌ను బ్రిడ్జ్ చేయడానికి మేము ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని తెలియజేసుకుంటున్నాను.

దాదాపుగా చాలా మంది సభ్యులు 1 నుంచి 39 వరకు కట్ మోషన్స్ ఇచ్చారు. వాటిని దయచేసి విత్‌డ్రా చేసుకుని, ఇరిగేషన్ బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.
రా.9.20

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, పవర్ మినిస్టర్ గారు , ఏప్రియల్ ఒకటవ తేదీ నుండి ఛార్జిలను పెంచుతున్నారా? లేదా ? వ్యవసాయదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తారా ? లేదా? చెప్పమనండి. విద్యుత్ ఛార్జీలు పెంచవద్దని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ కె. సుబ్బరాయుడు :- నర్సింహయ్య గారు మాట్లాడుతూ, 132 కె.వి. సబ్ గురించి అడిగారు. అది కంప్లీట్ చేస్తాము. అదే విధంగా, హరిబాబుగారు మాట్లాడుతూ, డిస్కమ్స్‌ని అటానమస్‌గా చేస్తారా అని అడిగారు. తప్పనిసరిగా డిస్కమ్స్‌ని అటానమస్‌గా చేస్తున్నాము. ఆల్‌రెడీ ఎమ్.డి. గారు, డైరెక్టరుగారు ఉన్నారు. ట్రాన్స్‌మిషన్ లాసెస్ విషయం కూడా అడగడం జరిగింది.2000-01వ సంవత్సరంలో 9.8శాతం ఉంటే, 2002వ సంవత్సరంలో 8.9 శాతానికి తగ్గించాము. అంటే 1.62% కి తగ్గించాము. ఆ విధంగా డిస్ట్రిబ్యూషన్ నష్టాలు 27.19% ఉంటే 2001-02ల నాటికి 22.8శాతం అంటే 4.38శాతం వరకు తగ్గించగలిగాము. మొత్తం మీద ఆరు శాతం నష్టాన్ని తగ్గించ గలిగాము. జగన్మోహనరావు గారు మాట్లాడుతూ, విలేజీ వర్కర్స్ విషయం చెప్పారు. దీనికి విషయమై ఆల్‌రెడీ ఒక కమిటీని ఏర్పాటు చేశాము. డిస్ట్రిక్ట్ పంచాయితీ ఆఫీసరు, డివిజనల్ పంచాయితీ ఆఫీసరు, ఆపరేషన్స్ ఎస్.ఇ.లు మెంబర్స్‌గా ఉన్నారు. వయస్సు విషయమై అడిగారు. దీని గురించి కూడా ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. వేణుగోపాల రెడ్డి గారు 9గంటల సేపు విద్యుత్ సరఫరా విషయమై అడిగారు. ఇప్పుడు ఎ మరియు బి క్యాటగిరిల క్రింద సప్లయి చేస్తున్నాము. ఒక గ్రూప్ క్రింద ఆల్‌రెడీ 9 గంటలసేపు విద్యుత్ సరఫరా చేస్తున్నాము. రెండవ గ్రూపు క్రింద చేయాలంటే ఉన్న ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌ని ఇంప్రూవ్ చేయాల్సిన అవసరం ఉంది. దాని గురించి కూడా తప్పకుండా ఆలోచిస్తాను. పార్థసారధి గారు మాట్లాడుతూ ' రెస్కో 'లను 'ట్రాన్స్‌కో'లో విలీనం చేస్తారా అని అడిగారు. ఇది ప్రభుత్వం యొక్క ఆలోచనలో కూడా ఉంది. త్వరలో నిర్ణయం తీసుకొంటామని తెలియజేస్తున్నాను. కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, 48 గంటల్లో ట్రాన్స్‌ఫారం పెట్టడం లేదన్న విషయం చెప్పారు. ఈనాడు మిమ్మల్ని కూడా కాన్‌స్టిట్యుయెన్సీ పవర్ కమిటికి ఛైర్మన్‌గా వేయడం జరిగింది. ఎక్కడైతే ఎమ్.ఎల్.ఏ.లు ఇంట్రస్ట్ తీసుకొని పని చేస్తున్నారో అక్కడ 12 గంటలో, 24 గంటల్లో వస్తున్నాయి. కొన్ని చోట్ల 48 గంటల్లో వస్తున్నాయి. నాకున్న సమాచారం ప్రకారం మీరు మీటింగ్స్ కూడా పెట్టలేదు. తప్పకుండా మీటింగ్ పెట్టండి. అడగండి, ప్రభుత్వ పరంగా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. రాయలసీమ రెండవ దశ గురించి వరదరాజుల రెడ్డి గారు అడిగారు. అది ఎ.పి.ఆర్.సి. దగ్గర ఉంది. ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తాము. గడ్డెన్న గారు మాట్లాడుతూ వారి ఏరియాలో ఎలక్ట్రికల్ మోటార్లు ఉన్నందున, ట్రాన్స్‌ఫారాలు కావాలనీ, లో ఓల్టేజీ సమస్య ఉందని చెప్పారు. ట్రాన్స్‌ఫారాలు సప్లయి చేసి లో ఓల్టెజీ సమస్య లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని తెలియజేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలిలో 220 కె.వి. సబ్ స్టేషన్ కావాలని అచ్చన్నాయుడు గారు అన్నారు. దీనిని ఎ.పి.ఆర్.ఎల్2 లో ప్రపోజ్ చేశాము. తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను. రాజలింగం గారు మాట్లాడుతూ, వరంగల్‌లో 132 కె.వి. సెకండ్ లైన్ ఇవ్వాలని అన్నారు. దానిని తప్పకుండా అమలు చేస్తామని తెలియజేస్తున్నాను. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, నల్గొండలో రోలింగ్ స్టాకు రీపేర్స్ సెంటర్లు ఉన్నాయని వారికి బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిలు ఎవరికి ఉన్నా ఒక పద్ధతి ప్రకారంగా క్లియర్ చేస్తామని తెలియజేస్తున్నాను. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, తెలంగాణా విషయంలో కొంత వెనకబాటు తనం ఉందని, అందువల్ల లైన్స్, ఫ్రీ విద్యుత్ సప్లయి విషయం గురించి చెప్పారు. తెలంగాణా విషయంలో పవర్ సెక్టర్‌లో మ్యాగ్జిమం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 400కె.వి. సబ్ స్టేషన్స్ మూడు నిర్మాణం చేస్తే, ఒకటి తెలంగాణాకి, 200 కె.వి. సబ్ స్టేషన్స్ రాష్ట్రం మొత్తం మీద 64 ఉంటే అందు 27 తెలంగాణాలో, 132 కె.వి. సబ్ స్టేషన్ రాష్ట్రం మొత్తంలో 184 ఉంటే, తెలంగాణాలో 84 ఉన్నాయి. 33 కె.వి. సబ్ స్టేషన్స్ రాష్ట్రం మొత్తంలో 2093 ఉంటే 1045 తెలంగాణాలో ఏర్పాటుచేయడం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్స్ రాష్ట్ర వ్యాప్తముగా 1838 ఉంటే తెలంగాణాలో ఒక లక్ష725 తెలంగాణాలోఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తముగా 21,97,206 వ్యవసాయ బావులు ఉంటే తెలంగాణాలో 13లక్షల25వేల13 అగ్రికల్చర్ కనెక్షన్స్ ఉన్నాయని, టోటల్‌గా మన పవర్ సెక్టర్‌లో పెట్టే పెట్టుబడిలో ఇంచుమించు 50శాతం పెట్టుబడులు తెలంగాణాలో పెడుతున్నాము. అక్కడ రియల్ నీడ్ ఉంది. కాబట్టే చేస్తున్నామని తెలియజేస్తున్నాను. లైన్స్ విషయంలో చాలా చెప్పడం జరిగింది. ఎంతవరకు

సహకరించాలో సహకరించగలమని తెలియజేస్తున్నాను. ఇప్పుడు డిస్ కనెక్ట్ చేయమని ఎక్కడా ఆదేశాలు ఇవ్వలేదు. లైన్స్ వేసుకొంటున్నారు కాబట్టి ప్రస్తుతానికి రైతులకు ఇబ్బంది ఉండదు. స్కూల్స్ విషయంలో చెప్పడం జరిగింది.. తప్పనిసరిగా సింగరేణి ఏరియాలో స్కూల్స్‌లో ఒక విధానం ఉండే విధంగా అందరికి ఆమోదయోగ్యంగా ఉండేట్లు ఏర్పాటు చేస్తాము. ఉరవకొండలో 130 కె..వి. సబ్ స్టేషన్ కావాలని సభ్యులు శివరామిరెడ్డి అడిగారు. ఇది ఆర్.ఎ..సి.కి పంపించాము. తప్పక సాంక్షన్ చేస్తామని తెలియజేస్తున్నాను. కొంత మంది పెద్దలు మాట్లాడుతూ, ట్యారిఫ్ విషయం చెప్పారు. ప్రభుత్వ పరంగా రూ.1700 కోట్లు బడ్జెటులో సబ్సిడీ క్రింద పెట్టాము. గత సంవత్సరం రూ.1600 కోట్లు బడ్జెటులో పెట్టాము. డ్రై స్పెల్ రావడం వల్ల, వాటర్ లేకపోవడం వల్ల, మళ్లీ రూ.800 కోట్లు ఇచ్చి సపోర్టు చేసిన విషయం గమనించాలని కోరుతున్నాను. కన్స్యూమర్ని ఆదుకోడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నాము. మధ్యప్రదేశ్‌లో కాంగ్రేస్ ప్రభుత్వం ఉంది. అక్కడ రెగ్యులేటరీ కమీషన్ వారికి 14శాతం ప్రపోజల్స్ ఆప్రభుత్వం పంపించడం జరిగింది. ఉత్తర ప్రదేశ్‌లో 10.18శాతం ప్రపోజల్స్ పంపించారు. హర్యానాలో 11 శాతం, కర్నాటకలో 30 శాతం, గుజరాత్‌లో17.4 శాతం ప్రపోజల్స్ పంపించడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రములో చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో పవర్ సెక్టర్‌ని భారతదేశంలోఒక మోడల్ సెక్టరుగా, చేయడానికి అనేక ఖచ్చితమైన చర్యలు తీసుకొంటున్నాము. వీలైనంత వరకు కన్స్యూమర్‌పై అధిక భారం పడకుండా అన్ని రకాలైన చర్యలు తీసుకొంటున్నాము. ట్రాన్స్‌కో అధికారులు, డిస్కమ్ అధికారులు, టోటల్ సిబ్బంది కమింట్‌మెంట్‌తో సర్వీసెస్ ప్రజలకు ఇవ్వాలని అనుకొంటున్నారు. ప్రభుత్వం కూడా పూర్తిగా సహకరిస్తుంది. దీనిని సద్వినియోగం చేసుకోవాలి. ఈనాడు భారత దేశములో ఏ కన్స్యూమర్‌కి అందని బెటర్ సర్వీసెస్ పవర్ సెక్టరులో మన రాష్ట్రంలో అంధిస్తున్నామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ మంచి ఉద్దేశ్యముతో చేసిన కార్యక్రమాన్ని పూర్తిగా సహకారం అందించి కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకోవాలని, డిమాండ్స్‌ని ఆమోదించాలని కోరుతున్నాను.

**రా.9.30**

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఇరిగేషను విషయంలో గతంలో ఇదే శాసనసభలో అనేక పర్యాయాలు చర్చలు జరగడం, బడ్జెటులో డబ్బు కేటాయిస్తూ మళ్లీ రిలీజు చేయకుండా ఉండటం – ఇలా ఇది ఒక నిరంతర ప్రక్రియ. గత అనేక సందర్భాలలో గవర్నరు స్పీచి, బడ్జెటు ప్రసంగం, డిమాండ్సుల్లో నిర్దిష్టంగా కృష్ణా నదిలో మా వాటా ఎంతో చెప్పరు. గోదావరిలో మా వాటా ఎంతో చెప్పరు. తెలంగాణా ప్రాజెక్టులకు నికర జలాల వాటా ఇచ్చారా? ఎస్ఆర్‌బిసి లాగా చిత్తశుద్ధి వుంటే చేస్తామంటారు. గతంలో ఉన్న వివక్షత ఇంకా ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని స్పష్టమువుతోంది.

మంత్రి గారిని అడిగేను, 27 వేల ఎకరాల పంటలున్నాయని నెత్తీ, నోరూ మొత్తుకుని చెప్పాను. ఈరోజు నీరు విడుదల చేయించమని అడిగితే, దానికి త్రాగునీరు కావాలనా అన్నారు. త్రాగునీరు ప్రశ్నే లేదు. దీని మీద ప్రభుత్వం ముందుకు రాకపోవడం దురదృష్టకరం. ప్రభుత్వం యొక్క ఈ వైఖరికి నా నిరశన తెలియజేస్తున్నాను.

అదే విధంగా విద్యుత్తు విషయంలో కూడ కనీసం దళిత వాడలకు, గిరిజనవాడలకు స్ట్రీట్ లైట్సు గత ఐదారు సంవత్సరాల నుంచి ఇవ్వడం లేదని, ఎస్‌సి కాంపొనెంటు ద్వారా కూడా అమలు చేయడం లేదని అంటే దాన్ని గురించి ఒక్క ముక్క చెప్పలేదు.

వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇవ్వమని అంటే ప్రభుత్వం పదే పదే ఇతర రాష్ట్రాలతో పోల్చి చెప్పడం జరిగింది. ఆయా రాష్ట్రాలలో వారి కండిషన్సు వారికుంటాయి. వారు ఇక్కడి పరిస్థితి చెప్పారు 132 కెవి ఉన్నాయని. ఉచిత విద్యుత్తు గురించి ప్రభుత్వం నుంచి మొండి వైఖరి ఉంది.

ఇందుకు నిరసనగా వాకవుట్ చేస్తున్నాము.

(శ్రీ కె. చంద్రశేఖర రావు సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః- అధ్యక్షా, విద్యుచ్ఛక్తికి సంబంధించి సుబ్బారాయుడు గారు హర్షధ్వానాలు చేయించుకుంటున్నారు. నేనొకటే అడుగుతాను. వెయ్యి మిలియన్ యూనిట్సు ఖరీదు చేయకపోవడం వల్ల జన్‌కో నుంచి ఇతర జల విద్యుత్తుల నుంచి వందల కోట్ల రూపాయల భారం పడుతుంది. పిపిఎ లకు కొనకుండా డబ్బు ఇవ్వవలసివస్తుంది. దానిని రద్దు చేస్తారా అంటే లేదన్నారు.

ఇంకో విషయం. విలేజ్ హెల్పర్ల గురించి స్పెసిఫిక్‌గా అడిగితే వాళ్ల ఊసే ఎత్తు లేదు. అధ్యక్షా, మేమడుగుతున్నాం, ఏప్రిల్ 1 నుంచి కరెంటు ఛార్జీలు పెంచుతున్నారా లేదా? 6 శాతం పెరిగింది కానీ టెలిఫోను రంగంలో ప్రైవేటు వాళ్లు వస్తే రేట్సు తగ్గాయి. ప్రైవేటు వాళ్లు వచ్చేక, సర్‌ప్లస్ వచ్చేక ఎందుకు పెరిగాయి? వారు వివరణ ఇవ్వలేదు. ఇది పూర్తిగా ప్రజలను మభ్య పెట్టడమే.

అధ్యక్షా, ప్రాజెక్టులకు సంబంధించి, దేవాదుల విషయంలో టైంబౌండు ప్రోగ్రాముతో పూర్తి చేయకపోవడం వల్ల ప్రణాళికా వ్యయం రెట్టింపు అవుతుంది. వాటిని సరి చేసుకోమంటే వివరణ లేదు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎంత చెప్పినా వాళ్ల పద్ధతులలో ఏదో ప్రచారం చేసుకోవాలనే ఆలోచనలోనే ఉంది. ప్రజల నుంచి ఎంత వసూలు చేస్తున్నారో అందులో 10 శాతం ఖర్చు పెట్టడం లేదు. ప్రజలను మోసం చేస్తున్నారు. మభ్య పెడుతున్నారు. అందుకని ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తున్నాను. టైంబౌండు ప్రోగ్రాము చేయకపోవడానికి నిరశనగా సిపిఐ ఎం పక్షాన మేము వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ(ఎం) పార్టీకి చెందిన సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః- అధ్యక్షా, ఈ ప్రభుత్వం మోసం చేస్తూ, చేతకాకపోయినా చేతనయినట్లు ప్రవర్తిస్తూ ప్రజలను ఓట్ల కోసం ఆశపెడుతూ, శంకుస్థాపనలు చేస్తూ, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలనేది లేకుండా కేవలం ఓట్ల కోసం పని చేస్తున్న ఈ ఇరిగేషను డిపార్టుమెంటు అవకతవకలకు నిరసన తెలియజేస్తున్నాము.

అట్లాగే కరెంటు విషయంలో కూడా ప్రభుత్వం ఎలాంటి నిర్దిష్టమైన జవాబు చెప్పకపోవడం, ఏప్రిల్ ఫస్టు నుంచి పెంచుతారా పెంచరా అన్నదానికి సమాధానం రానందున మా నిరశన తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- అధ్యక్షా, మేము ఎలక్ట్రిసిటీ బోర్డు విషయంలో చాలా స్పష్టంగా చెప్పాము. దానిలో ఉండే నష్టాలను తగ్గించుకోవాలి, ఎఫిషియెన్సీ పెంచుకోవాలి అని. ఈరోజు అనేక కనెక్షన్సు కట్ చేసినట్లు వాళ్ల రికార్డుల్లో ఉంది. కాని వాళ్లకు కరెంటు ఇస్తూనేవున్నారు. రెస్పాన్సిబిలిటీస్ ఫిక్సు చేయాలని అన్నాం. అదేమాత్రం చేయలేదు.

వాల్యూ యాడెడ్ ఇష్యూస్‌ను ఇంప్రూవ్ చేయాలని చెప్పాము. చేయలేదు. మా డిపార్టుమెంటు బాగా పని చేస్తోందని మాట్లాడిన ధోరణి బాగా కనిపించింది కానీ చేతలలో మాత్రం మంత్రి గారు చూపించలేదు. ఏది ఏమయినా కనీసం సబ్సిడీ

ఇస్తున్నామని చెప్పారు. ఏప్రిల్ 1 నుంచి రేట్లు పెంచుతున్నారని ప్రచారం జరిగింది. పేపర్లలో వచ్చింది. మేము పెంచబోమని, అధిక భారం మోపమని మంత్రి గారు చెబుతారని ఆశించాము. ఆ సమాధానం రానందున వారింకా పెంచే ఇంటెన్షన్‌తో, అదే ధోరణిలో కనిపిస్తున్నందున అందుకు నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాము.

**CHAIRMAN : Now, I would put Cut-Motions to vote.**

**The question is :**

**CHAIRMAN : Now, I would ask the respective Ministers to move their Demands.**

## 2002-2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **LI** (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం
అభ్యర్థన నెం . **XLVIII** (48) – చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . **XLVI** (46) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల వరద నియంత్రణ
అభ్యర్థన నెం . **XLIX** (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

**1) SRI CH. AYYANNA PATRUDU : Sir, with your permission, I beg to move :**

**" That the Government be granted a sum not exceeding Rs.3,09,38,000/- under Demand No. LI (51) - Science, Technology and Environment.**

**2) SRI K.E. PRABHAKAR : Sir, with your permission, I beg to move :**

**" That the Government be granted a sum not exceeding Rs.277,20,15,000/- under Demand No. XLVIII (48) - Minor Irrigation.**

**3) SRI KADIAM SRI HARI : Sir, with your permission, I beg to move :**

**" That the Government be granted a sum not exceeding Rs.3010,44,30,000/- under Demand No. XLVI (46) - Major Irigation, Drainage and Flod Control.**

**4) SRI K. SUBBARAYUDU : Sir, with you permission, I beg to move :**

**" That the Government be granted a sum not exceeding Rs.2568,39,22,000/- under Demand No.XLIX (49) - Power Development"**

**CHAIRMAN : Now, the question is :**

**" That the Government be granted a sum not exceeding Rs.3,09,38,000/- under Demand No. LI (51) - Science, Technology and Environment."**

**" That the Government be granted a sum not exceeding Rs.277,20,15,000/- under Demand No. XLVIII (48) - Minor Irrigation.**

**" That the Government be granted a sum not exceeding Rs.3010,44,30,000/- under Demand No. XLVI (46) - Major Irigation, Drainage and Flod Control.**

**" That the Government be granted a sum not exceeding Rs.2568,39,22,000/- under Demand No.XLIX (49) - Power Development"**

**(PAUSE)**

**The Motion was adopted and the Demands were granted.**

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 9-34 PM to meet again a 8-30 AM on Wednesday, the 20th of March, 2002. )**